


www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI



ఆదివారం | 12-5-2024 | పేజీలు: 18 + 28 పేజీల ఆదివారం అనుబంధం | వెల (Price) : Rs. 8.00 | సంపుటి (Volume) : 65 సంచిక (Issue) : 26 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంతరుతువు, వైశాఖమాసం, శుక్లపక్షం; తిథి: పంచమి రా. 2.04 తదుపరి షష్ఠి; నక్షత్రం: ఆర్ద్ర ఉ. 10.26 తదుపరి పునర్వసు; వర్జ్యం: రా. 10.54-12.34; దుర్ముహూర్తం: సా. 4.52-5.44; అమృతఘడియలు: లేవు; రాహుకాలం: సా. 4.30-6.00; సూర్యోదయం: 5.47; సూర్యాస్తమయం: 6.35 | విజయవాడ సిటీ**

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru



తెలుగు జాతి లక్ష్యం... నినాదం
వికసిత ఆంధ్రప్రదేశ్ - వికసిత భారత్

పూర్తి మేనిఫెస్టో కోసం స్కాన్ చేయండి



అన్నివిధాలా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవితాలలో
ప్రగతి వెలుగులు నింపేందుకు... రాష్ట్రాన్ని స్వర్ణయుగంలోకి తీసుకువెళ్లేందుకు మోదీ గ్యారెంటీ -
బాబు ష్యూరిటీ - పవన్ సిన్సియారిటీతో కూడిన డబుల్ ఇంజన్ సర్కార్‌ను తెచ్చుకుందాం

బాబు ష్యూరిటీ

- యువతకు **20 లక్షల ఉద్యోగాలు** / నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి
- స్కూలుకి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి **రూ.15,000**
- ప్రతి రైతుకు ఏటా **రూ.20,000** ఆర్థిక సాయం
- ప్రతి మహిళకి నెలకు **రూ.1500** (19 సం॥ నుంచి 59 సం॥ వరకు)
- ప్రతి ఇంటికి ఏడాదికి **ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు**
- మహిళలకు **ఉచిత బస్సు ప్రయాణం**
- నెలనెలా ఇంటివద్దకే **రూ.4000 పింఛన్**
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు **50 ఏళ్లకే పింఛన్**
- జూలై 2024లో ఇంటివద్దకే **రూ.7000 పింఛన్**

మోదీ గ్యారెంటీ

- ప్రపంచంలో భారతదేశాన్ని మూడవ అతిపెద్ద ఆర్థికశక్తిగా తీర్చిదిద్దుతాం. దేశంలో ఆంధ్రప్రదేశ్‌ను బలమైన ఆర్థికశక్తిగా అభివృద్ధి చేస్తాం
- **ఏపీని మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా తయారు** చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- పారదర్శకంగా ప్రభుత్వ నియామకాలు. రాష్ట్రంలో **ఉన్నత విద్యాకేంద్రాల ఏర్పాటు**
- అణగారిన వర్గాల విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు
- **ముద్ర యోజన :** మహిళల స్వయం ఉపాధికి, వ్యాపారాలకు 20 లక్షల వరకు రుణాలు
- **విశ్వకర్మ యోజన :** చేతి వృత్తిదారులకు నైపుణ్య శిక్షణ, పూచీకత్తులేని రుణాలు, మార్కెటింగ్ సాయం
- విద్యుత్ బిల్లులు తగ్గించేందుకు **సూర్య ఘర్ పథకం**
- మధ్యతరగతి వారి **సొంతింటి కల నెరవేరుస్తాం**

LAND TITLING ACT

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు
ప్రజల ఆస్తులకు రక్షణ

No. 1712/Elec.A/A2/2024-75

ఎన్డీయే కూటమికి ఓటేద్దాం - బాబును మళ్ళీ రప్పిద్దాం

నేటి మ్యాచ్‌లు

చెన్నై x రాజస్థాన్	మ.3.30 గం. నుంచి
బెంగళూరు x ఢిల్లీ	రాత్రి 7.30 గం. నుంచి

ఇప్పటికి వీరే..

పరుగులు	వికెట్లు
విరాట్ కోహ్లి (బెంగళూరు)	బుమ్రా (ముంబై)
634 (12	20 (13 మ్యాచ్‌లు)




పంత్‌పై ఓ మ్యాచ్ సస్పెన్షన్



న్యూఢిల్లీ: ప్లేఆఫ్స్ చేరాలంటే విగిలిన రెండు మ్యాచ్‌ల్లో కచ్చితంగా గెలవాల్సిన క్లిష్ట పరిస్థితుల్లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు షాక్ తగిలింది. ఆ జట్టు కెప్టెన్ రిషభ్ పంత్‌పై భారీ జరిమానాతోపాటు ఓ మ్యాచ్ సస్పెన్షన్‌ను విధించారు. డీసీ జట్టు ఇప్పటికే రెండుసార్లు స్లో ఓవర్ రేట్‌కు పాల్పడగా, గత మంగళవారం రాజస్థాన్‌పై కూడా పునరావృతమైంది. దీంతో ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించినందుకు పంత్‌కు రూ.30 లక్షల జరిమానాతోపాటు ఓ మ్యాచ్ నిషేధం విధించారు. అలాగే ఇతర ఆటగాళ్లు కూడా రూ.12 లక్షలు లేదా మ్యాచ్ ఫీజులో 50శాతం.. వీటిలో ఏది తక్కువైతే దానిని ఫైన్‌గా కట్టాల్సి ఉంటుందని పాలకమండలి వెల్లడించింది. మరోవైపు ఢిల్లీ జట్టు మ్యాచ్ రెఫరీ నిర్ణయాన్ని సవాల్ చేసినా ఫలితం లేకపోయింది. కాగా ఆదివారం బెంగళూరు జట్టుతో జరిగే మ్యాచ్‌కు పంత్ స్థానంలో అక్షర్ పటేల్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించారు.

అమన్‌కు పారిస్ బెర్త్

పూనియా అవుట్
ఒలింపిక్ క్వాలిఫయింగ్ రెజ్లింగ్ టోర్నీ

ఇస్తాంబుల్ (టర్కీ): స్టార్ రెజ్లర్ దీపక్ పూనియా పారిస్ ఒలింపిక్ ఆశలు గల్లంతయ్యాయి. ఇక్కడ జరుగుతున్న ఒలింపిక్ వరల్డ్ క్వాలిఫయింగ్ టోర్నీ తొలి రౌండ్‌లో ఓడి విశ్వక్రీడల అవకాశాన్ని అతడు చేజార్చుకున్నాడు. మరోవైపు యువ రెజ్లర్ అమన్ సెహ్రావత్ అంచనాలను నిలబెట్టుకొని 57 కి. విభాగంలో సెమీస్‌లో నెగ్గి పారిస్ టిక్కెట్ దక్కించుకున్నాడు. శనివారం రాత్రి జరిగిన సెమీస్‌లో అమన్ 12-2తో చాంగ్‌సాంగ్ హన్ (ఉత్తరకొరియా)ను చిత్తు చేసి విశ్వక్రీడలకు అర్హత సాధించాడు. 65కి.ల సెమీస్‌లో సుజీత్ కల్‌కల్ 1-6తో మంగోలియాకు చెందిన బలమైన ప్రత్యర్థి తుల్గా చేతిలో ఓడిపోయాడు. అయితే ఆదివారం అతడు రెండు బౌట్లలో విజయం సాధిస్తే పారిస్ బెర్త్ లభిస్తుంది. తొలి బౌట్‌లో యుషెన్ లిన్ (చైనా)పై ఆధిక్యంలో ఉండీ 4-6తో దీపక్ పూనియా పరాజయం పాలయ్యాడు. 57 కేజీల విభాగంలో అమన్ మొదటి బౌట్‌లో 10-4తో వాలెంటినోవ్‌ను చిత్తు చేశాడు.

కోల్‌కతాదే

ప్లేఆఫ్స్‌లో చోటు

ముంబై ఇండియన్స్‌పై విజయం

రాణించిన వెంకటేశ్ అయ్యర్

తొలి అడుగు

1 టీ20 క్రికెట్‌లో అత్యధిక డకౌట్లు (44) అయిన బ్యాటర్‌గా సునీల్ నరైన్



కోల్‌కతా: అత్యంత రసవత్తరంగా సాగుతున్న తాజా ఐపీఎల్‌లో ఎట్టకేలకు ప్లేఆఫ్స్‌లో చేరిన తొలి జట్టేదో తేలిపోయింది. వరుసగా నాలుగు విజయాలతో జోరు చూపిన కోల్‌కతా నైట్‌రైడర్స్ ఇతర టీమ్స్‌కన్నా ముందే బెర్త్ దక్కించుకుంది. శనివారం ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కేకేఆర్ 18 రన్స్ తేడాతో నెగ్గింది. దీంతో 18 పాయింట్లతో ఈ జట్టు అధికారికంగా ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించింది. భారీ వర్షం కారణంగా రాత్రి 9.15 గంటలకు ఆరంభమైన మ్యాచ్‌ను 16 ఓవర్లకు కుదించారు. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లకు 157 పరుగులు చేసింది. వెంకటేశ్ అయ్యర్ (21 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో 42), నితీశ్ రాణా (23 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్‌తో 33) రాణించారు. పీయూష్, బుమ్రాలకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో ముంబై 16 ఓవర్లలో 8 వికెట్లకు 139 పరుగులు చేసి ఓడింది. ఇషాన్ (22 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 40), తిలక్ (17 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 32) మాత్రమే ఆకట్టుకున్నారు. వరుణ్, రస్సెల్, హర్షిత్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి.

ఓపెనర్లదే పోరాటం: ముంబై ఇండియన్స్ తమ ఛేదనను దీటుగానే ఆరంభించింది. ఓపెనర్లు ఇషాన్, రోహిత్ (19) తొలి వికెట్‌కు 65 పరుగులు జోడించారు. అయితే మొదటి ఏడు ఓవర్ల వరకే జట్టు పోటీలో ఉంది. ఇషాన్ నిష్క్రమణ తర్వాత ఒక్కసారిగా తడబడి మూల్యం చెల్లించుకుంది. ఓపెనర్ల ధాటికి పవర్‌ప్లేలోనే జట్టు 59 పరుగులు సాధించింది. నాలుగో ఓవర్‌లో 4,4,6తో 15 రన్స్ రాబట్టిన ఇషాన్, ఆ వెంటనే నరైన్ ఓవర్‌లోనూ 4,6తో ఆకట్టుకున్నాడు. అయితే ఆత్మవిశ్వాసంతో కనిపించిన ఇషాన్‌ను నరైన్, రోహిత్‌ను మరో స్పిన్నర్ వరుణ్ వరుస ఓవర్లలో అవుట్ చేయడంతో పతనం ఆరంభమైంది. సూర్యకుమార్ (11), కూడా ఎక్కువసేపు క్రీజులో నిలువలేకపోయాడు. ఈ సమయంలో రన్‌రేట్ పెరిగిపోవడంతో ఒత్తిడికి లోనైన హార్దిక్ (2), డేవిడ్ (0) వికెట్లను చేజార్చుకున్నారు. 14వ ఓవర్‌లో తిలక్ 4,6,4తో 16 రన్స్. 15వ ఓవర్‌లో నమన్ (17) 6,6,4తో 19 రన్స్ అందించారు. దీంతో 6 బంతుల్లో 22 పరుగులు కావాల్సి ఉండగా.. పేసర్ హర్షిత్ తొలి మూడు బంతుల్లోనే నమన్, తిలక్ వికెట్లు తీసి షాకిచ్చాడు.

ఆదుకున్న వెంకటేశ్: టాస్ కోల్పోయి కోల్‌కతా బ్యాటింగ్‌కు దిగగా.. సూపర్ ఫామ్‌లో ఉన్న ఓపెనర్లు సాల్ట్ (6), నరైన్ (0) తొలి రెండు ఓవర్లలోనే వెనుదిరిగారు. పేసర్లు తుషార, బుమ్రా ఈ వికెట్లు తీశారు. అటు వెంకటేశ్ అయ్యర్ మాత్రం ఎదురుదాడితో బౌలర్లపై ఒత్తిడి పెంచాడు. వేగంగా పరుగులు సాధించాలన్న లక్ష్యంతో బ్యాటింగ్ సాగించి రెండు కీలక భాగస్వామ్యాలు అందించాడు. నాలుగో ఓవర్‌లో అతడు 4,6,4తో 15 రన్స్ సమకూర్చాడు. కెప్టెన్ శ్రేయాస్ (7) ఐదో ఓవర్‌లోనే అవుట్ కావడంతో మూడో వికెట్‌కు 30 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఇక సీజన్‌లో తొలిసారి స్థానం దక్కించుకున్న నితీశ్ రాణా వేగం కనబరుస్తూ ఎనిమిదో ఓవర్‌లో 4,6తో ఆకట్టుకున్నాడు. తర్వాతి ఓవర్‌లోనే వెంకటేశ్‌ను స్పిన్నర్ చావ్లా దెబ్బతీశాడు. ఐదో వికెట్‌కు వీరు 37 పరుగులు అందించారు. ఆ తర్వాత బరిలోకి దిగిన రస్సెల్ కూడా వేగంగా ఆడుతూ చావ్లా ఓవర్లలో భారీ షాట్లతో చెలరేగాడు. అయితే 12వ ఓవర్‌లో రెండు ఫోర్లతో జోరు మీదున్న రాణా.. తిలక్ వర్మ నేరుగా విసిరిన త్రోతో పెవిలియన్‌కు చేరాల్సి వచ్చింది. దీంతో ఐదో వికెట్‌కు 39 పరుగుల భాగస్వామ్యానికి తెర పడింది. ఇక చావ్లా ఓవర్‌లో మరో సిక్సర్ బాదిన రస్సెల్‌ను అతడే పెవిలియన్‌కు చేర్చగా కేకేఆర్ 125/6తో నిలిచింది. ఆ తర్వాత రింకూ (20) క్రీజులో ఉన్నా చివరి మూడు ఓవర్లలో 32 పరుగులే సాధించగలిగింది. ఆఖరి ఓవర్‌లో బుమ్రా.. రింకూ వికెట్ తీయగా, అటు కోల్‌కతా 150+ స్కోరుతో ఫర్వాలేదనిపించింది.

స్కోరుబోర్డు

కోల్‌కతా: సాల్ట్ (సి) కాంబోజ్ (బి) తుషార 6, నరైన్ (బి) బుమ్రా 0, వెంకటేశ్ (సి) సూర్య (బి) చావ్లా 42, శ్రేయాస్ (బి) కాంబోజ్ 7, రాణా (రనౌట్/తిలక్ వర్మ) 33, రస్సెల్ (సి) కాంబోజ్ (బి) చావ్లా 24, రింకూ (సి) ఇషాన్ (బి) బుమ్రా 20, రమణ్ దీప్ (నాటౌట్) 17, స్టార్క్ (నాటౌట్) 2, **ఎక్స్‌ట్రాలు : 6, మొత్తం: 16 ఓవర్లలో 157/7; వికెట్లపతనం:** 1-6, 2-10, 3-40, 4-77, 5-116, 6-125, 7-148; **బౌలింగ్:** తుషార 3-0-31-1, బుమ్రా 4-0-39-2, కాంబోజ్ 3-0-24-1, హార్దిక్ 3-0-32-0, చావ్లా 3-0-28-2.

ముంబై: ఇషాన్ (సి) రింకూ (బి) నరైన్ 40, రోహిత్ (సి) నరైన్ (బి) వరుణ్ 19, సూర్యకుమార్ (సి) రమణ్‌దీప్ (బి) రస్సెల్ 11, తిలక్ వర్మ (సి) సాల్ట్ (బి) హర్షిత్ 32, హార్దిక్ (సి) వైభవ్ (బి) వరుణ్ 2, డేవిడ్ (సి) శ్రేయాస్ (బి) రస్సెల్ 0 నేహల్ (రనౌట్/స్టార్క్-సాల్ట్) 3, నమన్ ధిర్ (సి) రింకూ (బి) హర్షిత్ 17, కాంబోజ్ (నాటౌట్) 2, చావ్లా (నాటౌట్) 1, **ఎక్స్‌ట్రాలు : 12, మొత్తం 16 ఓవర్లలో 139/8;వికెట్లపతనం :** 1-65, 2-67, 3-87, 4-91, 5-92, 6-117, 7-136, 8-137 ; **బౌలింగ్ :** వైభవ్ 2-0-16-0, స్టార్క్ 1-0-11-0, హర్షిత్ 3-0-34-2, నరైన్ 3-0-21-1, వరుణ్ 4-0-17-2, రస్సెల్ 3-0-34-2.

పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	ఫ.తే	పా	నె.రరే
కోల్‌కతా	12	9	3	0	18	1.428
రాజస్థాన్	11	8	3	0	16	0.476
హైదరాబాద్	12	7	5	0	14	0.406
చెన్నై	12	6	6	0	12	0.491
ఢిల్లీ	12	6	6	0	12	-0.316
లఖ్‌నవూ	12	6	6	0	12	-0.769
బెంగళూరు	12	5	7	0	10	0.217
గుజరాత్	12	5	7	0	10	-1.063
ముంబై	13	4	9	0	8	-0.271
పంజాబ్	12	4	8	0	8	-0.423



కళ్లన్నీ నీరజ్‌పైనే..

నేటినుంచి ఫెడరేషన్ కప్ అథ్లెటిక్స్

భువనేశ్వర్: చాలా సంవత్సరాల తర్వాత ఫెడరేషన్ కప్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ స్టార్ కళ సంతరించుకుంటోంది. జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా ఆదివారం ఇక్కడ ప్రారంభమయ్యే ఈ నాలుగు రోజుల మీట్‌లో తలపడబోతున్నాడు. 2021 తర్వాత స్వదేశంలో ఓ చాంపియన్‌షిప్ బరిలో నీరజ్ తొలిసారి బరిలో దిగనుండడం విశేషం. 14న పురుషుల జావెలిన్ త్రో క్వాలిఫికేషన్ రౌండ్, 15న ఫైనల్ జరుగుతాయి. షాట్‌పుటర్ తజిందర్ పాల్ సింగ్ తూర్, కిశోర్ జెనా (జావెలిన్ త్రో), అమోజ్ జాకబ్, మహ్మద్ అజ్మల్ (పురుషుల 400మీ.), జస్విన్ ఆల్డ్రిన్ (పురుషుల లాంగ్ జంప్), ప్రవీణ్ చిత్రవేల్, అబూబాకర్ (పురుషుల ట్రిపుల్‌జంప్)తోపాటు తెలుగు రన్నర్ జ్యోతిశ్రీ దండిక మహిళల 4X400మీ. రిలేలో పాల్గొంటోంది.

అదే నా ఆఖరి టెస్ట్

ఇంగ్లండ్ పేసర్ అండర్సన్



లండన్: ఇంగ్లండ్ దిగ్గజ బౌలర్ జేమ్స్ అండర్సన్ తన సుదీర్ఘ టెస్ట్ కెరీర్‌కు వీడ్కోలు పలకనున్నాడు. జూలై 10 నుంచి లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్-వెస్టిండీస్ జట్ల మధ్య తొలి టెస్ట్ జరగనుంది. ఆ మ్యాచే తనకు చివరిదని 41 ఏళ్ల అండర్సన్ శనివారం వెల్లడించాడు. 'ఈ వేసవిలో లార్డ్స్‌లో విండీస్‌తో జరిగే టెస్టే నాకు ఆఖరిది' అని ఇన్‌స్టాలో అతడు ప్రకటించాడు. '20 ఏళ్లపాటు ఇంగ్లండ్‌కు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉంది. బాల్యం నుంచే నాకు క్రికెట్ అంటే ఆసక్తి. ఇంగ్లండ్ జట్టును వీడనుండడం బాధాకరమే. కానీ నాలాగే ఇతర ఆటగాళ్లకు కూడా తమ కలను నెరవేర్చుకొనే అవకాశం ఇవ్వాలి' అని అండర్సన్ పేర్కొన్నాడు. 2003లో సుదీర్ఘ ఫార్మాట్‌లో అరంగేట్రం చేసిన అండర్సన్ 187 టెస్ట్‌ల్లో 700 వికెట్లు పడగొట్టాడు.

రెండు విడతలుగా రంజీ ట్రోఫీ

- సీకే నాయుడులో టాస్ ఉండబోదు
- దేశవాళీ క్రికెట్‌లో ప్రక్షాళన



న్యూఢిల్లీ: ఈ ఏడాది నుంచి దేశవాళీ క్రికెట్‌లో మార్పులు చోటు చేసుకోనున్నాయి. దీనిలో భాగంగా రాహుల్ ద్రవిడ్, లక్ష్మణ్, అజిత్ అగార్కర్, బీసీసీఐ జీఎం అభయ్ కురువిల్లా నేతృత్వంలోని వర్కింగ్ గ్రూప్ తమ ప్రతిపాదనలను బోర్డు కార్యదర్శి జైషాకు సమర్పించింది. దీనిప్రకారం.. రంజీ ట్రోఫీ ఒకేసారి కాకుండా రెండు విడతలుగా నిర్వహించనున్నారు. అక్టోబరు రెండో వారం నుంచి ముందుగా ఐదు లీగ్ మ్యాచ్‌లు జరుగుతాయి. అంతేకాకుండా మ్యాచ్‌ల మధ్య నాలుగు రోజులపాటు విరామం ఉంటుంది. నవంబరు మధ్య నుంచి జనవరి ఆరంభం దాకా సయ్యద్ ముస్తాక్ అలీ, విజయ్ హజారే ట్రోఫీ పరిమిత ఓవర్ల మ్యాచ్‌లు జరుగుతాయి. ఇవి ముగిశాక రంజీ ట్రోఫీ చివరి రెండు లీగ్ రౌండ్లతోపాటు నాకౌట్ మ్యాచ్‌లు కూడా మార్చి తొలి వారం వరకు జరుగుతాయి. ఇదిలావుండగా సీకే నాయుడు ట్రోఫీలో ప్రయోగాత్మకంగా టాస్‌ను ఎత్తివేయనున్నారు. దీంతో పర్యాటక జట్టుకు తమ ఇష్టప్రకారం బ్యాటింగ్ లేదా బౌలింగ్ తీసుకునే అవకాశం ఉంటుంది. ఇది సక్సెస్ అయితే రంజీల్లోనూ అమలు చేస్తారు.

కార్ల్‌సన్ చేతిలో అర్జున్ ఓటమి

వార్సా (పోలెండ్) : సూపర్ బెట్ చెస్ టోర్నీ బ్లిట్జ్ తొమ్మిదో రౌండ్‌లో వరల్డ్ నెం.1 మాగ్నస్ కార్ల్‌సన్ చేతిలో తెలుగు గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఇరిగేసి పరాజయం పాలయ్యాడు. నల్లపావులతో బరిలోకి దిగిన అర్జున్‌పై 90 సుదీర్ఘ ఎత్తుల అనంతరం కానీ కార్ల్‌సన్ విజయం సాధించలేకపోయాడు. ఈ రౌండ్‌లో కీమర్ చేతిలో ప్రజ్ఞానంద కూడా పరాజయం చవిచూశాడు. అబుసతొరోవ్‌పై వీ, షెవ్‌చెంకోపై దుడా గెలుపొందగా, గుకేష్-అనీష్ గిరి మధ్య గేమ్ డ్రాగా ముగిసింది. తొమ్మిదో రౌండ్ ముగిసే సరికి.. వీ ఈ (20.5) అగ్రస్థానంలో నిలిచాడు. కార్ల్‌సన్ (18) రెండు, ప్రజ్ఞానంద (14.5) మూడు, అర్జున్ (14) నాలుగో స్థానంలో కొనసాగుతున్నారు. గుకేష్ (9.5) ఆఖరి స్థానంలో నిలిచాడు. ఆదివారం జరిగే మరో తొమ్మిది రౌండ్ల బ్లిట్జ్ గేమ్‌ల అనంతరం విజేతను నిర్ణయిస్తారు.

భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో

క్యూ1 విక్రయాల్లో 75% వాటా వీటిదే..

మళ్లీ చైనా కంపెనీలదే హవా



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం నిఘా కొనసాగుతున్నప్పటికీ దేశీయ స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో చైనా బ్రాండ్ల హవా మళ్లీ పెరుగుతోంది. 2020 నాటి గరిష్ఠ స్థాయి నుంచి క్రమంగా తగ్గుతూ వచ్చిన చైనా కంపెనీల మొబైళ్ల అమ్మకాలు ఈ ఏడాది జనవరి-మార్చి త్రైమాసికంలో మళ్లీ పెరిగాయి. 2020లో మార్చితో ముగిసిన మొదటి త్రైమాసికం (క్యూ1)లో నమోదైన స్మార్ట్‌ఫోన్ సేల్స్‌లో షామీ, వివో, ఒప్పో, రియల్‌మీ, ట్రాన్షన్‌తోపాటు గతంలో చైనా కంపెనీ కొనుగోలు చేసిన మోటోరోలా బ్రాండ్ల మొత్తం వాటా 77 శాతంగా ఉండగా.. 2023 క్యూ3 (జూలై-సెప్టెంబరు) నాటికి 61 శాతానికి తగ్గింది. కానీ, ఈ ఏడాది క్యూ1లో మళ్లీ 75 శాతానికి పెరిగిందని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ తాజా నివేదిక వెల్లడించింది.

విక్రయాల విలువపరంగా తగ్గుముఖం..

స్మార్ట్‌ఫోన్ల విక్రయాల సంఖ్య పరంగా చైనా కంపెనీలదే మెజారిటీ వాటా అయినప్పటికీ, విక్రయాల విలువపరంగా వీటి వాటా మరింత తగ్గింది. 2020 క్యూ1లో నమోదైన ఫోన్ల విక్రయాల విలువలో చైనా బ్రాండ్ల వాటా 70 శాతంగా ఉండగా.. 2023 క్యూ1 నాటికి 50 శాతానికి తగ్గింది. 2024 క్యూ1లో 48 శాతానికి జారుకుంది. దేశీయ మార్కెట్లోనూ ప్రీమియమైజేషన్ (యాపిల్ ఐఫోన్, సామ్‌సంగ్ వంటి ఖరీదైన ఫోన్లకు గిరాకీ పెరుగుతుండటం) ట్రెండ్ ఊపందుకోవడం ఇందుకు కారణం.

క్యూ1 విక్రయాల్లో 5జీ ఫోన్లదే 70% వాటా

ఈ ఏడాది క్యూ1లో దేశీయ మార్కెట్లోకి సరఫరా అయిన మోడళ్లలో 5జీ ఫోన్ల వాటా ఆల్‌టైం రికార్డు స్థాయి 71 శాతానికి పెరిగిందని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ వెల్లడించింది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఈ-కామర్స్ సైట్లు భారీ డిస్కౌంట్లతో ఆకర్షిస్తున్నప్పటికీ, మొత్తం సరఫరాలో ఆఫ్‌లైన్ మార్కెట్ వాటానే 64 శాతమని పేర్కొంది. అంతేకాదు, ఈ జనవరి-మార్చి కాలానికి స్మార్ట్‌ఫోన్ల విక్రయాల్లో 19.20 శాతం మార్కెట్ వాటాతో చైనా బ్రాండ్ వివో అగ్రస్థానానికి చేరుకుంది. మరో చైనా బ్రాండ్ షామీ 18.80 శాతం మార్కెట్ వాటాతో రెండో స్థానంలో నిలవగా.. గత ఏడాది క్యూ1లో 20 శాతానికి పైగా మార్కెట్ షేర్‌తో టాప్ ప్లేస్‌లో ఉన్న దక్షిణ కొరియా కంపెనీ సామ్‌సంగ్.. ఈ క్యూ1లో 17.50 శాతం వాటాతో మూడో స్థానానికి పరిమితమైందని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ తెలిపింది.



బిజినెస్

గ్రామ స్థాయికి బీమా సేవల విస్తరణ

చర్యలకు శ్రీకారం చుట్టిన ఐఆర్‌డీఏఐ

న్యూఢిల్లీ: గ్రామీణ స్థాయికి జీవిత, ఆరోగ్య, థర్డ్ పార్టీ మోటార్ బీమా సేవలను విస్తరింపజేసేందుకు భారత బీమా నియంత్రణ, అభివృద్ధి మండలి (ఐఆర్‌డీఏఐ) చర్యలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా దేశంలో ఎంపిక చేసిన కొన్ని గ్రామ పంచాయితీలకు బీమా సేవలను విస్తరించాలని జీవిత, సాధారణ బీమా సంస్థలను ఐఆర్‌డీఏఐ ఆదేశించింది. పంచాయతీ రాజ్ శాఖతో సంప్రదించిన అనంతరం నియంత్రణ మండలి జారీ చేసిన మాస్టర్ సర్క్యులర్ ప్రకారం.. ప్రతి జీవిత లేదా సాధారణ బీమా సంస్థ మార్కెట్ వాటా లేదా ఇతర ప్రమాణాల ప్రకారంగా కనీసం ఎన్ని గ్రామాలకు తన సేవలను విస్తరించాల్సి ఉంటుందనే అంశాన్ని లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్, జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్‌లు నిర్ణయించనున్నాయి. ఆ తర్వాత నిర్దేశిత సంఖ్య మేరకు ఏయే రాష్ట్రాల్లోని గ్రామాల్లో తన సేవలను విస్తరించాలనుకునే అంశాన్ని మాత్రం బీమా సంస్థకే వదిలేయనున్నాయి.

అమలు తీరు ఇలా..

ఎంపిక చేసుకున్న గ్రామ పంచాయతీలో ఎంత మంది వ్యక్తులు/జీవులు/వాహనాలకు బీమా కవరేజీ కల్పించామనే విషయాన్ని రికార్డు చేసి, సమాచారాన్ని పంచుకునేందుకు ప్రతి జీవిత, సాధారణ బీమా సంస్థ ప్రత్యేక యంత్రాగాన్ని ఏర్పాటు చేసుకోనుంది. గ్రామంలోని అందరు వ్యక్తులు, అన్ని వాహనాలకు బీమా కవరేజీ కల్పించే లక్ష్యంతో సదరు బీమా సంస్థ యంత్రాంగం ఆ గ్రామ సర్పంచ్ లేదా గ్రామ సచివాలయంతో కలిసి పనిచేయాల్సి ఉంటుందని బీమా నియంత్రణ మండలి పేర్కొంది. కొత్త నిబంధనలు ఈ ఆర్థిక సంవత్సరం నుంచే వర్తించనున్నాయి. 2047 నాటికి దేశ ప్రజలందరినీ బీమా సేవల పరిధిలోకి తీసుకురావాలని ఐఆర్‌డీఏఐ లక్ష్యంగా పెట్టుకుంది.

రిలయన్స్ క్యాపిటల్ టేకోవర్‌కు హిందూజాకు ఐఆర్‌డీఏఐ ఆమోదం

అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ క్యాపిటల్‌ను టేకోవర్ చేసేందుకు హిందూజా గ్రూప్ కంపెనీ ఇండస్‌ఇండ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ లిమిటెడ్ (ఐఐహెచ్‌ఎల్)కు ఐఆర్‌డీఏఐ షరతులతో కూడిన అనుమతి మంజూరు చేసింది. దివాలా పరిష్కార ప్రక్రియలో భాగంగా రిలయన్స్ క్యాపిటల్‌ను రూ.9,650 కోట్లకు ఐఐహెచ్‌ఎల్ దక్కించుకుంది. అయితే, ఐఆర్‌డీఏఐ అనుమతితో రిలయన్స్ క్యాపిటల్‌కు చెందిన బీమా వ్యాపార అనుబంధ సంస్థలైన రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్, రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆస్తులను తమ గ్రూప్‌లోకి బదిలీ చేసుకునేందుకు ఐఐహెచ్‌ఎల్‌కు మార్గం సుగమమైంది.


ఒమెగా హాస్పిటల్ రూ.600 కోట్ల సమీకరణ!

ప్రైవేట్ ఈక్విటీ సంస్థలకు వాటా విక్రయించే యోచన

హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఒమెగా హాస్పిటల్స్ రూ.600 కోట్లు సమీకరించేందుకు సన్నాహాలు చేస్తోంది. అంకాలజీలో కీలక సేవలందిస్తున్న ఈ హాస్పిటల్ తన ఈక్విటీలో 10-15 శాతం వాటాను విక్రయించటం ద్వారా ఈ మొత్తాలను సమీకరించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రైవేట్ ఈక్విటీ సంస్థ మోర్గాన్ స్టాన్లీ ప్రైవేట్ ఈక్విటీ.. ఒమెగా హాస్పిటల్‌లో ఈ వాటాను తీసుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు సమాచారం. హాస్పిటల్ కార్యకలాపాల విస్తరణకు అవసరమైన నిధులను ఈ వాటా విక్రయించటం ద్వారా సమీకరించాలని ఒమెగా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. 2010లో అంకాలజిస్ట్ డాక్టర్ మోహన వంశీ.. ఒమెగా హాస్పిటల్‌ను ప్రారంభించారు. హైదరాబాద్ సహా మరికొన్ని నగరాల్లో ఇప్పటికే హాస్పిటల్స్‌ను నిర్వహిస్తున్న ఒమెగా.. రానున్న రోజుల్లో తన కార్యకలాపాలను మరింతగా విస్తరించాలని భావిస్తోంది.

గత కొన్ని సంవత్సరాలుగా హాస్పిటల్ రంగంలో ప్రైవేట్ ఈక్విటీ సంస్థలు పెట్టుబడులు పెట్టడంతో పాటు కొన్ని బడా హాస్పిటల్స్ కూడా పెద్ద ఎత్తున హాస్పిటల్స్‌ను కొనుగోలు చేస్తూ వస్తున్నాయి. కొవిడ్ అనంతరం ప్రైవేట్ హెల్త్‌కేర్ రంగానికి అనూహ్యంగా డిమాండ్ పెరిగిపోవటంతో పాటు ఆదాయాలు గణనీయంగా వృద్ధి చెందటమే ఇందుకు కారణంగా ఉంది.

ఫార్చ్యూన్ 40 అండర్ 40 లిస్ట్‌లో అపోలో హాస్పిటల్స్ డైరెక్టర్ హర్షద్ రెడ్డి



న్యూఢిల్లీ: భారత పారిశ్రామిక రంగంలోని వర్ధమాన నాయకులకు (40 ఏళ్ల లోపు వారు) సంబంధించి ఫార్చ్యూన్ ఇండియా మేగజైన్ ఈ ఏడాదికి గాను '40 అండర్ 40' పేరుతో ఓ జాబితాను విడుదల చేసింది. తెలుగు రాష్ట్రాల నుంచి అపోలో హాస్పిటల్స్ డైరెక్టర్ హర్షద్ రెడ్డికి ఈ జాబితాలో చోటు దక్కింది. భారత కుబేరుడు ముకేశ్ అంబానీ కుమారుడు ఆకాశ్ అంబానీ (రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ చైర్మన్), కుమార్తె ఇషా అంబానీ (రిలయన్స్ రిటైల్ డైరెక్టర్)తోపాటు అల్లుడు ఆనంద్ పిరామల్ (పిరామల్ గ్రూప్ ఈడీ)కు కూడా ఈ లిస్ట్‌లో స్థానం లభించింది. అంతేకాదు, గౌతమ్ అదానీ కుమారుడు, అదానీ పోర్ట్స్ ఎండీ కరణ్ అదానీ, కుమార మంగళం బిర్లా కూతురు, స్వతంత్ర మైక్రోఫైనాన్స్ చైర్మన్ అనన్య బిర్లా సైతం జాబితాలో ఉన్నారు.

యూనియన్ బ్యాంక్ లాభం రూ.3,328 కోట్లు

క్యూ4లో 18 శాతం వృద్ధి

ఒక్కో షేరుకు 36 శాతం డివిడెండ్ సిఫారసు



యూబీఐ ఎండీ, సీఈఓ మణిమేఖలై

ముంబై: ప్రభుత్వ రంగంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ).. గడిచిన ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన చివరి త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలను ప్రకటించింది. మొండి బకాయిలకు కేటాయింపులు గణనీయంగా తగ్గటంతో జనవరి-మార్చి త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన బ్యాంక్ నికర లాభం 18.38 శాతం వృద్ధితో రూ.3,328 కోట్లుగా నమోదైంది. కాగా స్టాండ్‌ఎలోన్ ప్రాతిపదికన నికర లాభం రూ.2,782 కోట్ల నుంచి రూ.3,311 కోట్లకు పెరిగింది. మరోవైపు మార్చితో ముగిసిన 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను బ్యాంక్ కన్సాలిడేటెడ్ నికర లాభం రూ.8,512 కోట్ల నుంచి రూ.13,797 కోట్లకు పెరిగింది. సమీక్షా త్రైమాసికంలో నికర వడ్డీ ఆదాయం 14.38 శాతం వృద్ధి చెంది రూ.9,437 కోట్లుగా నమోదైంది. రైటాఫ్ చేసిన కొన్ని పద్దుల నుంచి రికవరీలు నిలిచిపోవటంతో వడ్డీయేతర ఆదాయం 10 శాతం క్షీణించి రూ.4,707 కోట్లకు చేరుకుందని బ్యాంక్ తెలిపింది.


ఈ ఏడాది రుణ వృద్ధి రేటు 11-13 శాతం

కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో 11-13 శాతం రుణ వృద్ధి రేటును సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు యూబీఐ ఎండీ, సీఈఓ ఏ మణిమేఖలై తెలిపారు. మరోవైపు డిపాజిట్లలో కూడా 9-11 శాతం వృద్ధిని నమోదు చేయాలని చూస్తున్నట్లు పేర్కొన్నారు. 2023-24లో రికవరీలు రూ.18,000 కోట్లుగా ఉండగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.16,000 కోట్ల రికవరీలను చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. గడచిన ఆర్థిక సంవత్సరంలో మొండి పద్దులు రూ.2,687 కోట్ల నుంచి రూ.3,202 కోట్లకు పెరిగినప్పటికీ.. కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవటంతో స్థూల మొండి బకాయిలు (ఎన్‌పీఏ) 7.53 శాతం నుంచి 4.76 శాతానికి తగ్గాయని వివరించారు. మరోవైపు 2024-25లో స్థూల ఎన్‌పీఏలను 4 శాతం దిగువకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రాజెక్ట్ ఫైనాన్స్‌కు సంబంధించి ఆర్‌బీఐ ఇటీవల తీసుకువచ్చిన ప్రతిపాదనలు బ్యాంక్ పనితీరుపై పెద్దగా ప్రభావం చూపించవని ఆమె తెలిపారు. కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 250-300 శాఖలను ఏర్పాటు చేయాలని చూస్తున్నట్లు మణిమేఖలై తెలిపారు. ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉండటంతో మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి గాను రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతి షేరుకు రూ.3.60 (36 శాతం) డివిడెండ్‌ను బ్యాంక్ డైరెక్టర్ల బోర్డు సిఫారసు చేసింది.

సీసీఎల్ ప్రొడక్ట్స్ ఆదాయం రూ.409 కోట్లు

హైదరాబాద్: సీసీఎల్ ప్రొడక్ట్స్.. గడచిన ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన చివరి త్రైమాసికానికి గాను స్టాండ్‌ఎలోన్ ప్రాతిపదికన రూ.409.10 కోట్ల ఆదాయంపై రూ.20.07 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం (2022-23) ఇదే త్రైమాసికంలో ఆదాయం రూ.332.41 కోట్లుగా ఉండగా లాభం రూ.50.30 కోట్లుగా ఉంది. సమీక్షా కాలంలో మొత్తం వ్యయాలు గణనీయంగా పెరగటంతో లాభం తగ్గింది. కాగా మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం ఆదాయం రూ.1,396.71 కోట్ల నుంచి రూ.1,461.76 కోట్లకు పెరిగినా లాభం మాత్రం రూ.175.36 కోట్ల నుంచి రూ.95.30 కోట్లకు తగ్గింది.

కాగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.2 ముఖ విలువ కలిగిన ప్రతి షేరుకు రూ.2 తుది డివిడెండ్‌ను బ్యాంక్ డైరెక్టర్ల బోర్డు సిఫారసు చేసింది. గతంలో ప్రకటించిన రూ.2.50 మధ్యంతర డివిడెండ్‌ను కలుపుకుంటే మొత్తం ఆర్థిక సంవత్సరానికి రూ.4.50 డివిడెండ్‌ను కంపెనీ ప్రకటించినట్టయింది.



బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	73,360 ▲	67,250 ▲	90,500 ▲
ముంబై	73,008 ▲	66,875 ▲	84,215 ▲


ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



12వ తేదీ

హైదరాబాద్	530	విజయవాడ	540
వరంగల్	532	గోదావరి	540
చిత్తూరు	608	విశాఖపట్నం	550
		డజను గుడ్లు రూ.72	

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	140	గోదావరి	150
వరంగల్	140	విజయవాడ	150
కరీంనగర్	140	గుంటూరు	150
మహబూబ్‌నగర్	140	ఒంగోలు	150
కర్నూలు	140	చిత్తూరు	150
విశాఖపట్నం	142		



www.andhrajyothy.com
విజయవాడ సిటీ
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI



ఆదివారం | 12-5-2024
Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

మేలుకో ఆంధ్రుడా!



తెలంగాణలో ఈ ఎన్నికలు రాజకీయ పార్టీలకు కీలకం కాగా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పరిస్థితి వేరు. శాసనసభకు కూడా ఎన్నికలు జరుగుతున్నందున ఈ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించబోతున్నాయి. తమ పిల్లలకు మంచి భవిష్యత్తు కావాలో, తాత్కాలిక తాయిలాలతో సంతృప్తిపడిపోవడమో అన్నది తేల్చుకోవాల్సిన బాధ్యత ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ పౌరులపై ఉంది.

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే రాజధాని నిర్మాణం ఆగిపోతుంది, పోలవరం ప్రాజెక్టు మూలనపడుతుంది, అభివృద్ధి అడుగంటిపోతుంది, అరాచకం ప్రబలుతుంది అని 2019 ఎన్నికల సందర్భంగా బాధ్యతగల మీడియాగా మేం చెప్పాం. ఇప్పుడు అదే జరిగింది.

సీఎంగా ఎవరున్నా తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నిస్తారు. అభివృద్ధి-సంక్షేమం మధ్య సమతుల్యం ఉండేలా చూసుకుంటారు. బటన్ నొక్కితే చాలు అన్నట్టుగా జగన్ పాలన సాగింది. ఉపాధి కల్పించడం అంటే, పెట్టుబడులను తెచ్చి పరిశ్రమలు నెలకొల్పడం కాదని జగన్ రెడ్డి ఈ మధ్య ఓ జాతీయ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. ఒక పెద్ద పరిశ్రమ వస్తే ఎంత మందికి ఉపాధి లభిస్తుంది? అని ఆయన ఎదురు ప్రశ్న వేశారు.

ప్రతి ఇంటికీ మేలు జరిగిందని జగన్ చెప్పుకొంటున్నది నిజమైతే ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు వలసలు ఎందుకు పెరిగాయి? సోమవారం పోలింగ్ జరగనున్నందున హైదరాబాద్‌లో ఇళ్లల్లో పనిచేసి కడుపు నింపుకొంటున్న లక్షల మంది స్వగ్రామాలకు తరలివెళ్లడాన్ని చూస్తున్నాం. రాష్ట్ర సంపద పెంచే ఆలోచన చేయని వ్యక్తి గొప్ప ముఖ్యమంత్రి ఎలా అవుతారు?

మన పిల్లలు ఉద్యోగాల కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాలకు వెళ్లాల్సిన ఖర్మ ఏమిటి? అని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ప్రశ్నించుకోవాలి. అభివృద్ధి చెందిన ప్రాంతానికే జనం వలస వెళతారు. అమెరికాకు మనవాళ్లు ఎందుకు వెళుతున్నారు? మాంసం, కూరగాయల కొట్లు పెట్టుకోవడానికి కాదు గదా?

దేశంలో ఎక్కడా లేని విధంగా దిక్కుమాలిన మద్యాన్ని విక్రయిస్తూ ప్రజల ప్రాణాలు తీస్తున్న ప్రభుత్వం మళ్లీ రావాలా? మద్యంపై వచ్చే ఆదాయాన్నీ, ప్రభుత్వ ఆస్తులనూ కుదవపెట్టి అప్పులు చేసిన జగన్ ప్రభుత్వానికి మళ్లీ అవకాశం ఇస్తే జరిగేదేమిటో ప్రజలకు తెలియదా?

తనకూ, షర్మిలకూ ప్రాణహాని ఉందని, షర్మిలనూ, తననూ నరికి చంపించే ఆలోచనను జగన్ భార్య భారతీరెడ్డి చేయవచ్చునని సునీత ఆరోపించారు. తనను నరికి చంపవచ్చునన్న ప్రమాదాన్ని ఊహించి ముందుగానే తన పిల్లలకు వీలునామా రాసిచ్చి మరీ కడపలో షర్మిల తరఫున ప్రచారానికి వచ్చానని కూడా సునీత చెబుతున్నారు.

ఈ ఎన్నికలు ప్రజల తలరాతను మార్చబోతున్నందున ప్రజలు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకొని ఓటు వేయాలి. కులమతాలకు అతీతంగా రాష్ట్రం హితవు కోరే వారు సంఘటితం కావాలి. తెలంగాణలో అహంకారంతో వ్యవహరించిన కేసీఆర్‌ను అక్కడి ప్రజలు ఇంటికి పంపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆ మాత్రం విజ్ఞత ఉండదా? పతనం అంచున ఉన్న రాష్ట్రాన్ని నిలబెట్టుకోవడమా? లేదా? అన్నది ప్రజల చేతుల్లోనే ఉంది.

కొత్త పలుకు ఆర్కే విశ్లేషణ 4లో



చిత్తూరు సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

మీ భూమి.. మీ హక్కు!

ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో యజమానులకు ఉరితాడే: చంద్రబాబు
ఒరిజినల్ డాక్యుమెంట్లు జగన్ వద్దే.. మనకేమో జిరాక్స్ ప్రతులిస్తారట
భూమి అమ్ముకోవాలంటే ఆయన అనుమతి కావాలి 11
పాస్‌పుస్తకాల మీద తన బొమ్మా?.. ప్రజలు తన బానిసలని అనుకుంటున్నారా?
నేను రాగానే టైటిలింగ్ యాక్టు రద్దు.. రైతుల ఫొటోలతో కొత్త పాస్‌పుస్తకాలు
సీమకు ఎవరు మంచి చేశారో చర్చకు సిద్ధమా?.. ఇది సంక్షేమానికి, సంక్షోభానికి యుద్ధం
టీడీపీది ఉద్యోగాలు కల్పించే పాలన.. వైసీపీది గంజాయి, డ్రగ్స్ పాలన

నడిపించే నేత కావాలా.. నరరూప రాక్షసుడు కావాలా.. ప్రజలే తేల్చుకోవాలి: బాబు

వైసీపీకి ఓటేయొద్దు

వేస్తే మళ్లీ గూండా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నట్టే
జగన్ దేశం దాటాలంటే కోర్టు అనుమతి కావాలి.. అలాంటి వ్యక్తి ముఖ్యమంత్రా!
నా నేల రౌడీల చేతుల్లోకి వెళ్లడం ఇష్టం లేదు
మార్పు కోసం కూటమికి ఓటడుగుతున్నా
జనసేనాని పవన్ కల్యాణ్ 11



కాకినాడ సభలో అభిమానులు బహూకరించిన కత్తి, వేంకటేశ్వరుని ప్రతిమతో పవన్



కడప సభలో రాహుల్ గాంధీ, షర్మిల అభివాదం

సీబీఐ చార్జిషీటులో వైఎస్‌ను
చేర్చింది మేం కాదు!

ఆయన పాదయాత్రే నా జోడో యాత్రకు స్ఫూర్తి
నా తండ్రితో వైఎస్ బంధం రాజకీయం కాదు
వారు అన్నదమ్ముల్లా కలిసి ఉండేవారు 14
బీజేపీ సిద్ధాంతానికి రాజశేఖర్‌రెడ్డి వ్యతిరేకం
జగన్ మాత్రం ఒక్క మాటా అనడం లేదు
ఎందుకంటే ఆయనపై అవినీతి కేసులున్నాయి
షర్మిల నా చెల్లి.. గెలిపిస్తామని మాటివ్వండి
కడప ప్రజలకు రాహుల్‌గాంధీ అభ్యర్థన

జగన్ ఊసరవెల్లి

ఏది పడితే అది మాట్లాడుతున్నాడు: షర్మిల



14

షర్మిలను ఆశీర్వదించండి

ఎంపీగా గెలిపించండి.. కడప ప్రజలకు విజయలక్ష్మి వీడియో సందేశం



11

జగన్ మళ్లీ గెలవరు!

ఆయన్ను ఎప్పుడూ మిత్రుడిగా భావించలేదు
ఏనాడూ మేం కలిసి పోటీ చేయలేదు
ఏపీలో ఎన్డీయేదే ప్రభుత్వం: ప్రధాని
మా ర్యాలీలు, రోడ్‌షోలకు అపూర్వ స్పందన



ప్రచారం ముగియడంతో బెజవాడలో మైకులను తొలగిస్తున్న దృశ్యం

మైకులు బంద్.. ప్రలోభాలు స్టార్ట్

ముగిసిన ప్రచారం.. మొదలైన డబ్బుల పందేరం

నియోజకవర్గాల వారీగా ఓటుకు రేటు
కోస్తా, సీమల్లో సగటున ఓటుకు 2 వేలు
పలుచోట్ల మూడు నుంచి ఐదు వేలు
ఉత్తరాంధ్రలో 500 నుంచి వెయ్యి 14
నియోజకవర్గంలో 1.7 లక్షల ఓట్లకు నగదు
ఓటర్ల పంపిణీకే తొమ్మిది వేల కోట్లు
మొత్తంగా ఎన్నికల ఖర్చు 12 వేల కోట్లపైనే
తూర్పుగోదావరిలో రూ.7 కోట్లు సీజ్

రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రంతో ముగిసింది. ఆ వెంటనే ప్రలోభాల పర్వానికి తెరలేచింది. ఎలక్షన్ కాక పెరిగిపోవడంతో అంతే స్థాయిలో నోట్ల 'కట్టలు' కూడా తెగుతున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో నగదు పంపిణీ విపరీతంగా పెరిగింది. రాజధాని ప్రభావం ఉండే నియోజకవర్గాల్లో ఓటుకు రూ.4 వేలు ఇస్తున్నారు. ప్రకాశం జిల్లాలో అధికార పార్టీకి చెందిన ఓ అభ్యర్థి ఏకంగా రూ.8 వేల చొప్పున కొందరికి పంపిణీ చేయడం తీవ్ర కలకలం రేపింది. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి అందులో నాలుగో వంతు మాత్రమే ఇవ్వగలుగుతున్నారు. కుప్పంలో చంద్రబాబు, మంగళగిరిలో లోకేశ్‌లపై గురి పెట్టిన అధికార పార్టీ... ఆ రెండు నియోజకవర్గాల్లో ఓటుకు రూ.5 వేలు దాకా పంపిణీ చేసినట్టు సమాచారం.

ప్రచారం ముగియడంతో అమలులోకి సెక్షన్ 144

సెగ్మెంట్లకు సంబంధం లేని బయటివారు వెళ్లిపోవాలి: మీనా
రేపటి పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి
34 వేల కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్
100 కంపెనీల అదనపు కేంద్ర బలగాలతో భద్రత 2

భూమి కోసం.. భుక్తి కోసం.. విముక్తి కోసం

ఓటుకు పోటెత్తండి

'ఒక్క చాన్స్'తో దాడులు, దౌర్జన్యాలు, విధ్వంసాలు
ప్రజల ఆస్తుల పరాధీనానికి ఏకంగా చట్టాలు
నోరెత్తితే లోపలేసేలా చీకటి జీవోలు
పాలనలో పారదర్శకతకు పూర్తిగా సమాధి
అరాచకాన్ని అంతం చేసేందుకు ఓటే ఆయుధం

కీలక నియోజకవర్గాల్లో ఎవరి పరిస్థితి ఎలా ఉంది?
గెలుపు బాట పట్టేదెవరు?
ఊగిసలాటలో టెన్షన్ పడుతున్నదెవరు?

సమగ్ర కథనాలు నేటి 'జన కేతనం'లో.. 12 13





సోమవారం పోలింగ్ నేపథ్యంలో భారీ సంఖ్యలో రాష్ట్రవాసులు హైదరాబాద్ నుంచి సొంత ఊర్లకు వస్తున్నారు. వందలాది వాహనాలు ఏపీవైపునకు క్యూ కట్టడంతో శనివారం పంతంగి టోల్‌గేటు వద్ద ఇలా ట్రాఫిక్ జాం అయ్యింది.

అన్ని దారులూ ఏపీ వైపే!

ఓటు దారిలో బస్సులు, రైళ్లు, విమానాలు కిటకిట
ఆంధ్రాకు పోటెత్తుతున్న ఎన్ఆర్ఐలు, వలస కూలీలు
హైదరాబాద్ - విజయవాడ హైవేపై కార్ల ప్రవాహం
తెలంగాణ బస్సుల క్లియరెన్స్ కోసం 2
బెజవాడ సీపీకి ఫోన్ చేసిన అక్కడి అధికారులు
గరికపాడు చెక్ పోస్టు వద్ద ప్రత్యేక లైన్‌కు విజ్ఞప్తి
చిల్లకల్లు, కీసర టోల్‌గేట్ల దగ్గర ప్రత్యేక లైన్‌లు

'ల్యాండ్ టైటిలింగ్'పై అచ్చోసిన అబద్ధాలు

చట్టం అమల్లోనే లేదంటూ రోత పత్రిక రాతలు
ప్రభుత్వం ప్రకటన మాత్రమే ఇచ్చిందని వివరణ
అమలుకు నోటిఫికేషన్ ఇవ్వలేదని సమర్థింపులు
జీవో 512, 630ల గురించి మరిచారా సీఎం గారూ?
చట్టం అమలుకు ల్యాండ్ అథారిటీ ఏర్పాటు చేయలేదా?
24 రాష్ట్రాల్లో చట్టం అమల్లో ఉందని సజ్జల బొంకులు
బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనూ అంటూ కవరింగ్‌కు పాట్లు



(అమరావతి-ఆంధ్రజ్యోతి)

ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై ప్రజల్లో వ్యతిరేకత వెల్లువెత్తుతుండటంతో అది ఎన్నికల్లో తీవ్రనష్టం చేస్తుందనే ఆందోళన అధికార పార్టీని వెంటాడుతోంది. చట్టం రైతు వ్యతిరేకి అని ముద్రపడటంతో ఆత్మరక్షణలో పడిన జగన్ సర్కారుకు వెన్నుదన్నుగా రంగంలోకి దిగిన జగన్ రోత పత్రిక అచ్చోసిన అబద్ధాలను ప్రచారం చేస్తోంది. ఒకవైపు ఆ చట్టం మంచిదని చెబుతూనే.. ఇంకా అది అమల్లోకె

మిగతా 9వ పేజీలో...

'బటన్'పై జగన్ వింత బాణి

పథకాల నిధులు ఎన్నికల తర్వాత ఇచ్చినా ఫర్వాలేదట!
60 నెలలు పాలించకుండా 3 నెలల ముందే నొక్కేశారు
ఢిల్లీ సాయంతో తనపై బాబు కుట్ర చేస్తున్నారని విసుర్లు
పవన్ నలుగురు భార్యలను మార్చారంటూ అవాకులు
చివరి రోజు పేట, కైకలూరు, పిఠాపురంలో సభలు 14

కేంద్రంలో 'ఇండియా' సర్కార్

ఆప్ భాగస్వామిగా ఉంటుంది.. బీజేపీకి 220-230 సీట్లు మాత్రమే

» నియంతలను తరిమికొట్టిన

చరిత్ర భారత్‌ది: కేజ్రీవాల్

న్యూఢిల్లీ, మే 11 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలో వచ్చేది ఇండియా కూటమి ప్రభుత్వమేనని, దాంట్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) భాగస్వామిగా ఉంటుందని ఆ పార్టీ అధినేత, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ చెప్పారు. సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన నేపథ్యంలో జైలు నుంచి శుక్రవారం విడుదలైన కేజ్రీవాల్ శనివారం ఆప్ ప్రధాన కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆప్ కార్యకర్తలు, నేతలు భారీ ఎత్తున తరలి వచ్చిన ఈ సమావేశం బహిరంగ సభను తలపించింది. కేజ్రీవాల్ మాట్లాడుతూ.. 'జైలు నుంచి బయటకొచ్చిన తర్వాత ఈ 20 గంటల్లో అనేక మంది ఎన్నికల విశ్లేషకులతో మాట్లాడాను. బీజేపీ కేంద్రంలో అధికారం కోల్పోనుందని స్పష్టమైంది. జూన్ 4న కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోవటం లేదు. నా అంచనా ప్రకారం బీజేపీకి 220-230 సీట్లకు మించవు. ఇండియా కూటమి అధికారాన్ని చేపడుతుంది. ప్రభుత్వంలో ఆప్ భాగస్వామిగా ఉంటుంది. ఢిల్లీకి పూర్తిస్థాయి రాష్ట్ర హోదాను ఇస్తాం. ప్రజల మనిషి ఢిల్లీ గవర్నర్‌గా ఉంటారు' అని కేజ్రీవాల్ ధీమా వ్యక్తం చేశారు. దేశంలో నియంతృత్వాన్ని నెలకొల్పే ప్రమాదకరమైన ఆలోచనలతో మోదీ ఉన్నారని.. 'వన్ నేషన్ వన్ లీడర్' (ఒకే దేశం ఒకే నాయకుడు) దాంట్లో భాగమని ఆరోపించారు. రష్యాలో పుతిన్‌లాగా.. భారతదేశంలో తాను తప్ప మరొక నాయకుడు ఉండకూడదనేది


మీడియాతో భేటీ తర్వాత కేజ్రీవాల్ రోడ్ షో

మోదీ ఆలోచన అని విమర్శించారు. 4 వేల ఏళ్ల చరిత్ర ఉన్న మన దేశం.. నియంతలను ఎన్నడూ సహించలేదని, వారి నియంతృత్వాన్ని ప్రజలు కూకటివేళ్లతో సహా పెకిలించి వేశారని.. ఈసారి కూడా అదే జరగనుందని తెలిపారు. ఓవైపు ప్రతిపక్ష నేతలను జైలుకు పంపటం, మరోవైపు బీజేపీ నేతలందరినీ రాజకీయంగా అంతం చేయటం ద్వారా రెండు విధాలుగా నియంతృత్వం వైపు అడుగులు వేయాలని మోదీ భావిస్తున్నారని కేజ్రీవాల్ చెప్పారు. మోదీ మళ్లీ గెలిస్తే ప్రతిపక్ష నేతలందరినీ జైలుకు పంపుతారన్నారు. మోదీ హయాంలో బీజేపీ అగ్రనేతలు అద్వానీ, మురళీ మనోహర్ జోషి, శివరాజ్‌సింగ్ చౌహాన్, వసుంధర రాజే, మనోహర్‌లాల్ ఖట్టర్, రమణ్ సింగ్‌లను రాజకీయంగా అణచివేశారని, ఆయన మళ్లీ గెలిస్తే.. యూపీ సీఎం యోగిని రెండు నెలల్లో సీఎం పదవి నుంచి దించుతారన్నారు.

ఆప్ అంతం కోసం మోదీ కుట్ర

ఢిల్లీలో ఆప్ వరుసగా ఘన ఘనవిజయాలు సాధిస్తుండటంతో వచ్చే 20 ఏళ్ల వరకు ఆప్‌ను ఓడించలేమని బీజేపీకి అర్థమై, దొడ్డిదారిన పార్టీని నాశనం చేయటానికి కుట్ర పన్నిందని కేజ్రీవాల్ తెలిపారు. దీంట్లో భాగంగానే తనతో పాటు ఆప్ అగ్రనేతలు మరో ముగ్గురిని అరెస్టు చేసి జైలుకు పంపిందని, ఇలా జరిగి ఉంటే వేరే ఏ పార్టీ అయినా విచ్ఛిన్నమైపోయేదని, కానీ, ఆప్ ఒక ఆలోచనధార కాబట్టి.. ఈ దాడిని ఎదుర్కొని నిలిచిందన్నారు. తనను జైలుకు పంపితే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తాడని, అప్పుడు ఆప్ ప్రభుత్వం పడిపోతుందని బీజేపీ భావించిందన్నారు. ఈ కుట్రను గుర్తించే తాను రాజీనామా చేయలేదన్నారు.

బీజేపీ ప్రధాని అభ్యర్థి ఎవరు?

బీజేపీ ప్రధాని అభ్యర్థి ఎవరని కేజ్రీవాల్ ప్రశ్నించారు. 75 ఏళ్లు నిండినవారు రాజకీయాల నుంచి వైదొలగాలని మోదీ బీజేపీలో నిబంధన పెట్టారని, అద్వానీ, జోషిలకు ఈ విధంగానే రిటైర్మెంట్ ఇచ్చారని గుర్తు చేశారు. 'వచ్చే ఏడాది సెప్టెంబరులో మోదీ 75వ ఏట అడుగుపెడతారు. మరి బీజేపీ ప్రధాని అభ్యర్థి ఎవరు? అమిత్‌షాను ప్రధానిగా చేయటానికి మోదీ ఈ ఎన్నికల్లో ప్రచారం చేస్తున్నారా" అని ప్రశ్నించారు.

కాంగ్రెస్‌కు 50 సీట్లు కూడా రావు

» ఒడిసా ప్రచార సభల్లో ప్రధాని మోదీ



భువనేశ్వర్, మే 11: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కనీసం 50 సీట్లు కూడా రావని, ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా దక్కదని ప్రధాని మోదీ అన్నారు. ఈసారి ఎన్డీఏ అన్ని రికార్డులను బద్దలుకొట్టి 400 సీట్లకు పైగా గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఒడిసాలోని పలు లోక్‌సభ నియోజకవర్గాల్లో ప్రచార సభల్లో మాట్లాడారు. 'యువరాజు' 2014 నుంచి ఒకే స్క్రిప్ట్ చదువుతున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని పరోక్షంగా విమర్శించారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తుందన్న రాహుల్ విమర్శలు ఆయన కపటత్వానికి నిదర్శనమని మోదీ మండిపడ్డారు. ఇప్పుడు రాజ్యాంగాన్ని నెత్తి మీద పెట్టుకుని డ్యాన్స్ చేస్తున్న 'యువరాజు'.. నాడు మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ పత్రాలను చింపివేసి రాజ్యాంగాన్ని అవమానించారని 2013 నాటి ఘటనను గుర్తు చేశారు. పాకిస్థాన్ దగ్గరా అణుబాంబు ఉందని, ఆ దేశాన్ని గౌరవించి చర్చలు ప్రారంభించాలన్న కాంగ్రెస్ నేత మణిశంకర్ వ్యాఖ్యలపై మోదీ స్పందించారు. ఆ అణుబాంబులను ఎలా ఉంచాలో తెలియని స్థితిలో పాకిస్థాన్ ఉందని, వాటిని అమ్మేయాలని చూస్తోందన్నారు. కానీ వాటి నాణ్యత గురించి తెలిసి ఎవరూ కొనడం లేదని వ్యాఖ్యానించారు. 26 ఏళ్ల క్రితం ఇదే రోజు కేంద్రంలో వాజ్‌పేయి నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం పోఖ్రాన్ అణు పరీక్ష నిర్వహించి, భారత్ సత్తాను ప్రపంచానికి చాటిచెప్పిందన్నారు. ఒడిసాలోని బీజేడీ ప్రభుత్వంపైనా మోదీ విమర్శలు సంధించారు. భువనేశ్వర్‌లో జూన్ 10న బీజేపీ ముఖ్యమంత్రి ప్రమాణం స్వీకారం చేస్తారన్నారు.

అన్ని దారులూ ఏపీ వైపే!!

» ఓటుదారిలో బస్సులు, రైళ్లు, విమానాలు కిటకిట

» ఆంధ్రాకు పోటెత్తుతున్న ఎన్‌ఆర్‌ఐలు, వలస కూలీలు

విజయవాడ, మే 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఎన్నికలు కాక పుట్టిస్తున్నాయి. సోమవారం జరిగే ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏపీలో ఓటు హక్కుకలిగిన ప్రతి ఒక్కరూ కదలి వస్తున్నారు. బస్సులు.. రైళ్లు.. విమానాలు.. కార్లు.. అన్నీ కిటకిటలాడిపోతున్నాయి. దూరప్రాంతాలైన హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నుంచి ఐటీ ఉద్యోగులు, ఇతర ఉద్యోగులు మొదలు సామాన్యుల వరకు విజయవాడకు పోటెత్తుతున్నారు. మరోవైపు రైళ్లు కిటకిటలాడిపోతున్నాయి. ఇంకోవైపు విమానాల్లో ప్రవాసుల రాకతో హడావిడి నెలకొంది. హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై బస్సులు, కార్లు పోటెత్తాయి. ఏపీకి చెందిన 231 షెడ్యూల్ బస్సులు కిటకిటలాడుతున్నాయి. గరికపాడు చెక్‌పోస్టు దగ్గర బస్సులు, వాహనాల తనిఖీ కారణంగా ట్రాఫిక్ సమస్యలు ఏర్పడటంతో టీఎస్‌ఆర్‌టీసీ ఎండీ సజ్జనార్.. విజయవాడ సీపీ రామకృష్ణకు ఫోన్ చేశారు. గరికపాడు చెక్‌పోస్టు దగ్గర టీఎస్‌ఆర్‌టీసీ బస్సులు ఏపీలోకి ప్రవేశించటానికి వీలుగా ప్రత్యేక లైన్‌ను ఏర్పాటుచేయాలని కోరారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టవచ్చని సూచించారు. వెంటనే సీపీ కూడా స్పందించి గరికపాడు చెక్‌పోస్టుతో పాటు, చిల్లకల్లు, కీసర టోల్‌గేట్ల దగ్గర హైదరాబాద్ నుంచి వచ్చే బస్సుల కోసం ప్రత్యేక లైన్ కేటాయించారు. మరోవైపు ఆర్టీసీ బస్సులతో



పాటుగా అద్దె కార్లు, సొంత కార్లలో... జాతీయ రహదారిపై ఇసుక వేస్తే రాలనంతగా విజయవాడకు వస్తున్నారు. ఎన్నికల ముందు ఇంత భారీ సంఖ్యలో కార్లు రావటంతో బోర్డర్ చెక్ పోస్టులలో ఉన్న సీఆర్‌పీఎఫ్ బలగాలు కూడా ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. కీసర టోల్‌గేట్ దగ్గర జాతీయ రహదారిపై వస్తున్న వాహనాల శ్రేణి యుద్ధానికి వస్తున్నట్టుగా ఉంది. ప్రధానంగా హైదరాబాద్ నుంచి వస్తున్న ప్రయాణికులు పీఎన్‌బీఎస్‌లో ప్లాట్‌ఫామ్‌ల దగ్గర వేచిచూసే పరిస్థితి ఏర్పడింది. దీంతో ఆర్టీసీ అధికారులు ప్రయాణికులు అప్పటికప్పుడు ప్రత్యేక బస్సులు నడిపారు. హైదరాబాద్ - విజయవాడ, సికింద్రాబాద్-విజయవాడ, బెంగళూరు-విజయవాడ, చెన్నై-విజయవాడ మధ్యన రైళ్లన్నీ కిక్కిరిసి నడుస్తున్నాయి.

ఓటేయడానికి 2,800 కి.మీ. దూరం నుంచి వచ్చాం

» షార్జా నుంచి తరలివచ్చిన ఎన్‌ఆర్‌ఐలు

విజయవాడ/ గన్నవరం, మే 11 (ఆంధ్రజ్యోతి): "ఏపీ తలరాతను మార్చే ఓటుహక్కును వినియోగించుకోడం కోసం 2,800కి.మీ. దూరం నుంచి వచ్చాం. మరి రాష్ట్రంలోనే ఉండే మీరు పోలింగ్ కేంద్రాలకు కదలకపోతే ఎలా?" అంటూ రాష్ట్ర ప్రజలను ప్రవాసులు అప్రమత్తం చేశారు. ఈసారి తమ ఓటు అత్యవసరం అని భావించి దూరం, వ్యయం చూడకుండా వచ్చామన్నారు. "అందరం ఓటేసి ఏపీ తలరాత మార్చుదాం... ఆంధ్రులంటే అభివృద్ధి కాముకులనే మంచిపేరును నిలబెడదాం" అని విజ్ఞప్తి చేశారు. శనివారం షార్జా నుంచి విజయవాడ విమానాశ్రయానికి పెద్ద సంఖ్యలో ఎన్‌ఆర్‌ఐలు వచ్చారు. దుబాయ్, షార్జా, అబుదాబిలో పలు వ్యాపారాలు నిర్వహిస్తున్న పారిశ్రామికవేత్తలు, డాక్టర్లు, ఇంజనీర్లు, ఉద్యోగులు షార్జా-విజయవాడ ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో ఉదయం 8.30 గంటలకు ఇక్కడకు చేరుకున్నారు. ఎన్నో పనులు, సమావేశాలు, ఉద్యోగాలకు సెలవులు పెట్టి మరీ ఓటు హక్కు వినియోగించుకోవటానికి వచ్చారు. మహిళలు కూడా గణనీయంగా వచ్చారు. మేజర్ సర్జరీలు చేయించుకుని ఇటీవలే కుట్లు తీయించుకున్న వారు కూడా ఆరోగ్యం సహకరించకున్నా ఓటుకు విలువ ఇచ్చి వచ్చారు. దుబాయ్‌లో కార్మికులుగా ఉపాధి పొందటానికి వెళ్లినవారు సైతం తరలివచ్చారు. ఏపీని అభివృద్ధి పథంలో చూడాలన్న కాంక్షతో ఓటు వేయటానికి వచ్చామంటూ భావోద్వేగానికి గురయ్యారు. విమానాశ్రయంలో దిగిన వారిని 'ఆంధ్రజ్యోతి' పలకరించింది. 'అభివృద్ధిలో వెనుకబడిన ఏపీని చూస్తే బాధేస్తోంది. అందరం కలిసి రాష్ట్ర తలరాతను మార్చే సమయం ఇప్పుడు వచ్చింది. జన్మభూమిపై అభిమానంతో, బాధ్యతతో ఓటేయటానికి వచ్చాం' అని ముక్తకంఠంతో స్పష్టం చేశారు.

పవన్ గెలవాలి

» రామ్‌చరణ్, సురేఖ, అల్లు అరవింద్ ఆకాంక్ష

పిఠాపురం, మే 11: పవన్ కల్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో విజయం సాధించాలని సినీనటుడు, రామ్‌చరణ్, ఆయన తల్లి సురేఖ, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఆకాంక్షించారు. శనివారం కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని పవన్ కల్యాణ్ నివాసానికి వారంతా విచ్చేశారు. బాబాయ్‌తో రామ్‌చరణ్ భేటీ అయ్యారు. ఇద్దరూ బయటకు వచ్చి భారీగా తరలివచ్చిన అభిమానులు, జనసైనికులకు అభివాదం చేశారు. అనంతరం పవన్‌తో రామ్‌చరణ్, సురేఖ, అరవింద్ సమావేశమయ్యారు. పవన్ విజయం సాధించాలని ఆకాంక్షించారు. పవన్‌కు సురేఖ ఆశీస్సులు అందించారు. అంతకు ముందు పిఠాపురం పట్టణంలోని పాదగయ క్షేత్రాన్ని రామ్‌చరణ్, సురేఖ, అల్లు అరవింద్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. రామ్‌చరణ్‌ను చూసేందుకు భారీగా అభిమానులు, జనసైనికులు, ప్రజలు తరలిరావడంతో ఆలయ పరిసరాలు జనసంద్రంగా మారాయి.


పిఠాపురంలో రామ్‌చరణ్ ర్యాలీ.. పోటెత్తిన అభిమానులు

ఓటు కోసం పోటెత్తుతున్న జనం

» అదనపు బస్సులు వేయండి.. ఆర్టీసీ ఎండీకి చంద్రబాబు లేఖ

అమరావతి(ఆంధ్రజ్యోతి), విజయవాడ, మే 11: తెలంగాణలో ఉన్న ఏపీ ప్రజలు ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు సొంత ప్రాంతాలకు వచ్చేందుకు అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు ఆర్టీసీని కోరారు. ఈ మేరకు శనివారం ఆర్టీసీ ఎండీకి ఆయన లేఖ రాశారు. 'ఇప్పటికే హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని ఇతర ప్రాంతాల నుంచి ఏపీలో ఓటు వేసేందుకు ప్రయాణమయ్యారు. అవసరమైనన్ని బస్సులు అందుబాటులో లేక బస్టాండ్లలో నిరీక్షిస్తున్నారు. ఈ నాలుగు రోజులు అదనపు బస్సులు ఏర్పాటు చేసి, ప్రయాణాలకు ఇబ్బంది లేకుండా చూడాలి. ప్రజా రవాణా సౌకర్యం అందుబాటులో ఉండటం వల్ల ఓటింగ్ శాతం పెరుగుతుంది' అని చంద్రబాబు పేర్కొన్నారు.

స్పందించిన ద్వారకా తిరుమలరావు

చంద్రబాబు లేఖపై ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు సానుకూలంగా స్పందించారు. ఓటర్ల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు శనివారమే ప్రకటించారు. 'ఈ నెల 8 నుంచి 12 వరకు హైదరాబాద్ నుంచి ప్రతి రోజూ 339 బస్సులు నడుపుతున్నాం. వీటికి అదనంగా ఆదివారం మరో 302 సర్వీసులు, సోమవారం మరో 206 ప్రత్యేక బస్సులు నడుపుతాం. బెంగుళూరు నుంచి రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకూ ప్రత్యేక బస్సులు నడుపుతాం. ఇందుకు అదనపు చార్జీలు ఏపీ వసూలు చేయడం లేద'ని ఎండీ తెలిపారు.


కర్లపాలెం పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న దళిత సంఘాలు, టీడీపీ శ్రేణులు

నిన్ను చంపితే అడిగే దిక్కెవర్రా!

దళితుడిపై కోన వెంకట్ దౌర్జన్యం

» టీడీపీలో చేరాడని పోలీసుల సమక్షంలోనే దాడి

» బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి బంధువే వెంకట్

బాపట్ల, మే 11 (ఆంధ్రజ్యోతి): ఐదేళ్లపాటు దళితులపై దమనకాండ చేసిన వైసీపీ ఎన్నికల వేళ కూడా వారిపై దాడులు ఆపడం లేదు. బాపట్ల నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి బంధువు, సినీ రచయిత, నిర్మాత కోన వెంకట్ పోలీసుల సమక్షంలోనే దళితుడిపై దాడికి తెగబడిన ఘటన బాపట్ల జిల్లా కర్లపాలెం పోలీస్‌స్టేషన్‌లో శనివారం సాయంత్రం జరిగింది. కర్లపాలెం మండలం గణపవరం వాసి, దళిత నేత కత్తి రాజేశ్వరరావు (రాజేశ్) శనివారం ఉదయం వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. దీంతో కోన వెంకట్ ఆదేశాలతో ఇంట్లో నిద్రిస్తున్న రాజేశ్‌ను పోలీసులు కర్లపాలెం పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. వెంకట్ అక్కడకు చేరుకుని పోలీసుల సమక్షంలోనే రాజేశ్‌పై చేయిచేసుకున్నారు. కులం పేరుతో దూషిస్తూ.. నిన్ను చంపితే అడిగే దిక్కెవరురా అంటూ దుర్భాషలాడారు. పోలీసులు కూడా దాడి చేశారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కోన వెంకట్ రఘుపతి గెలుపు కోసం కొన్నిరోజులుగా బాపట్లలోనే మకాం వేశారు. కర్లపాలెం మండలం బాధ్యతలు చూస్తున్నారు. పది రోజుల క్రితం మండల పరిధిలో జరిగిన సమావేశంలో ఓ బీసీ సామాజిక వర్గాన్ని కించపరిచేలా ఆయన చేసిన వ్యాఖ్యలపై వైసీపీ శ్రేణులే ఆగ్రహం వ్యక్తం చేశాయి. తాజాగా దళితుడిపై దౌర్జన్యం. కాగా, రాజేశ్‌ను పోలీసులు అక్రమంగా నిర్బంధించారనే సమాచారంతో బాపట్ల నియోజకవర్గ కూటమి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ, బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధనరెడ్డి ఇతర నేతలు కర్లపాలెం పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. ఇదే సమయంలో టీడీపీ శ్రేణులూ, బాధితుడి బంధువులూ భారీగా చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. టీడీపీలోకి చేరాననే అక్కసుతో తనపై కోన వెంకట్ పోలీస్ స్టేషన్‌లోనే దాడి చేశారని, ఆయనకు ఎస్ఐ జనార్దన్ సహకరించారని రాజేశ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కులం పేరుతో దూషించడంతో పాటు దుర్భాషలాడారని వివరించారు. కోన వెంకట్, కాగిత మోజేష్, మార్పు బెనర్జీ, మార్పు రత్నం, నక్కా సంతోశ్‌తోపాటు కర్లపాలెం ఎస్ఐ జనార్దన్‌పై కేసు నమోదు చేసినట్టు ఎస్పీ కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.


కత్తి రాజేశ్వరరావు

నేడు, రేపు వర్షాలు

అమరావతి, మే 11(ఆంధ్రజ్యోతి):రాష్ట్రవ్యాప్తంగా ఆది, సోమవారాల్లో వర్షాలు పడతాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఆదివారం శ్రీకాకుళం నుంచి ఉమ్మడి కృష్ణాజిల్లా వరకు అక్కడక్కడా పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీవర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు పడతాయని తెలిపింది. సోమవారం ఏలూరు నుంచి తిరుపతి వరకు మోస్తరు వర్షాలు, శ్రీకాకుళం నుంచి పశ్చిమగోదావరి వరకు తేలికపాటి వర్షాలు పడతాయని పేర్కొంది. కాగా, శనివారం ఏలేశ్వరంలో 28.2, పుత్తూరులో 27.2, కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో 14 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

రేపే పోలింగ్

34 వేల కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్

» సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి నిఘా

» దాడులకు పాల్పడితే అణిచేస్తాం

» ఈ విషయంలో ఈసీ సీరియస్

» సరిహద్దులు తెరిచే ఉంటాయి

» ఓటున్న వారు స్వేచ్ఛగా రావొచ్చు

» 83% పోలింగ్ లక్ష్యంగా చైతన్యం

» సీఈవో ముఖేశ్‌కుమార్ మీనా

అమరావతి, మే 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సార్వత్రిక(పార్లమెంటు, అసెంబ్లీ) ఎన్నికల పోలింగ్ సోమవారం జరగనుంది. నాలుగో దశలో నిర్వహిస్తున్న ఈ పోలింగ్‌కు కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. రాష్ట్రంలో 25 పార్లమెంటు, 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల్లో 4 కోట్ల 14 లక్షల మందికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ఏర్పాట్లు చేసినట్టు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి(సీఈవో) ముఖేశ్ కుమార్ మీనా వెల్లడించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అన్ని అసెంబ్లీ సహా పార్లమెంటు స్థానాల్లో పోలింగ్ ప్రక్రియ సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభం అవుతుందని తెలిపారు. 169 స్థానాల్లో సాయంత్రం 6 గంటల వరకు, అరకు, పాడేరు, రంపచోడవరం నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటల వరకు, పాలకొండ, కురుపాం, సాలూరు నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని వివరించారు. 34,651 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ చేయనున్నట్టు తెలిపారు. పోలింగ్ కేంద్రం మొత్తం కనిపించేలా కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. 12,438 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించినట్టు తెలిపారు. 14 నియోజకవర్గాల్లో 100% వెబ్‌కాస్టింగ్ నిర్వహించనున్నట్లు మీనా వివరించారు. అనంతపురం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌క్యాస్టింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలింగ్ ఏజెంట్‌గా ఉండే వ్యక్తి అదే పోలింగ్ స్టేషన్, లేదా నియోజకవర్గం ఓటరు అయినా అయి ఉండాలని పేర్కొన్నారు. ఇద్దరు రిలీఫ్ ఏజెంట్లను నియమించుకోవచ్చని, అయితే కేంద్రం లోపల ఒక సమయంలో ఒక ఏజెంట్ మాత్రమే ఉండాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద రెండంచెల భద్రతా వ్యవస్థ, సీసీటీవీ కవరేజీ ఉంటుందని తెలిపారు.

మీనా ఏమన్నారంటే..

- పొరుగు రాష్ట్రాల్లోని వారు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు. ఎస్‌హెచ్‌జీ సభ్యులకు నిధులు, బహుమతులు, ఆహారం ఉచితంగా పంపిణీ చేయకూడదు.
- కమ్యూనిటీ హాళ్ల వినియోగం, కూపన్లు, కార్డుల పంపిణీ, కమ్యూనిటీ కిచెన్ వంటివి దుర్వినియోగం కాకుండా చర్యలు.
- ఆదివారం సాయంత్రమే పోలింగ్ సిబ్బంది ఎన్నికల సామగ్రితో కేటాయించిన ప్రాంతాలకు వెళ్తారు. సోమవారం ఉదయం పోలింగ్ సమయానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహిస్తారు. పోలింగ్ కేంద్రంలోకి పీవో తప్ప ఎవరూ సెల్‌ఫోన్ తీసుకెళ్లకూడదు.
- నియోజకవర్గంలో స్థానికుడైన వ్యక్తి.. పోటీలో ఉన్న అభ్యర్థి నుంచి అనుమతి తీసుకుంటే ఏజెంట్‌గా అవకాశం ఇస్తారు. ఆర్వోకి ఇవ్వడం, పోలీస్ ఎంక్వైరీలు ఏమీ ఉండవు.
- అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికీ వ్యక్తిగతంగా ఒక వాహనం, వారి ఎన్నికల ఏజెంట్ కోసం మరో వాహనానికి అనుమతి ఉంటుంది. పార్లమెంటు స్థానంలో పోటీ చేసే అభ్యర్థికి వ్యక్తిగతంగా ఒక వాహనం, ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో తన ఎన్నికల ఏజెంట్ కోసం మరొక వాహనానికీ అనుమతి ఉంటుంది. అభ్యర్థి వాహనాన్ని మరెవరూ వినియోగించకూడదు.
- పోలింగ్ బూత్‌కు 100 మీటర్ల పరిధిలో ప్రచారానికి సంబంధించిన పోస్టర్లు, బ్యానర్లతో ప్రచారం నిర్వహించకూడదు. రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఎలాంటి చిహ్నాలు లేకుండా స్లిప్పులు పంచుకోవచ్చు. పోలింగ్ రోజు రాజకీయ పార్టీలు ఓటర్లను బూత్‌కు తీసుకురాకూడదు.
- మంత్రులు, ప్రజాప్రతినిధులు ఎవరూ గన్‌మెన్‌లతో పోలింగ్ కేంద్రాల్లోకి రాకూడదు.
- పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత కోసం 58,948 మంది సివిల్ పోలీసులు, 2,038 మంది ఏపీఎస్పీ బలగాలు, 26,550 మంది(295 కంపెనీల) పారామిలిటరీ బలగాలను వినియోగిస్తున్నారు. గతంలో కన్నా 100 కంపెనీల బలగాలు అధికం. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద సీఆర్‌పీఎఫ్ భద్రత.

మొత్తం పోలింగ్ కేంద్రాలు	:	46,389
వెబ్‌క్యాస్టింగ్ చేసేవి	:	34,651(74%)
బరిలో ఉన్న అభ్యర్థులు		
25 పార్లమెంటు స్థానాలకు	:	454
175 అసెంబ్లీ స్థానాలకు	:	2,387
ఓటర్లు		
మొత్తం	:	4,14,18,870
పురుషులు	:	2,03,39,851
మహిళలు	:	2,10,58,615
థర్డ్ జెండర్లు	:	3,421
సిబ్బంది		
పోలింగ్ కేంద్రాల్లో	:	3,30,000
పోలీసులు	:	1,06,145
సెక్టార్ అధికారులు	:	10,000
మైక్రో అబ్జర్వర్లు	:	18,961
బీఎల్‌వోలు	:	46,165

- ఎక్కడ ఎలాంటి హింసాత్మక ఘటన జరిగినా కఠినంగా వ్యవహరిస్తారు. ఈ విషయంలో ఎన్నికల సంఘం హామీ ఇస్తోంది.
- పోలింగ్ రోజు ఎక్కడా రాష్ట్ర సరిహద్దులను మూసివేయడం లేదు. ఏపీలో ఓటున్న వారు స్వేచ్ఛగా వచ్చి ఓటు వినియోగించుకోవచ్చు.
- పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగులు, వృద్ధులకు ప్రత్యేక క్యూలైన్ల ఏర్పాటు. ఈసారి రాష్ట్రంలో 10 లక్షల మంది కొత్త ఓటర్లు తమ హక్కును వినియోగించుకోనున్నారు.
- ప్రైవేటు విద్యా సంస్థలకు పోలింగ్ రోజు, మరుసటి రోజు కూడా సెలవు ప్రకటించాలని సూచన.
- పోలింగ్ కోసం 1.60 లక్షల ఈవీఎంల వినియోగం. సాంకేతిక సమస్యలు తలెత్తితే 15-20 నిమిషాల్లోపే మరమ్మతుకు, రిప్లేస్‌మెంట్‌కు చర్యలు.
- 2019 ఎన్నికల్లో 79.84 శాతం మేర పోలింగ్ నమోదు కాగా, ఈసారి 82-83 శాతం మేర పోలింగ్ నమోదయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.

ప్రచారానికి తెర

మూగబోయిన మైకులు

అమలులోకి సెక్షన్ 144

అమరావతి, మే 11(ఆంధ్రజ్యోతి): ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మార్చి 16వ తేదీన ప్రారంభమై సుమారు 55 రోజుల పాటు సాగిన సుదీర్ఘ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. కూటమి పార్టీల అధినేతలు, అధికార పార్టీ నాయకులు చేసిన విస్తృత ప్రచారం శనివారం సాయంత్రం 6 గంటలకు నిలిచిపోయింది. ఎన్నికల నిబంధనల మేరకు అన్ని పార్టీలూ తమ తమ ప్రచారానికి స్వస్తి పలికాయి. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం నుంచి రాష్ట్రంలో సైలెన్స్ పిరియడ్ అమల్లోకి వచ్చిందని ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్‌కుమార్ మీనా తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ముగియడానికి 48 గంటల ముందు దీనిని అమలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. పోల్ ముగింపు సమయం ఆధారంగా 48 గంటల 'డ్రై డే' ఉంటుందని తెలిపారు. పోల్ ముగిసే 48 గంటల ముందు లౌడ్ స్పీకర్లను అనుమతించబోమని చెప్పారు. అదేవిధంగా స్థానికులు కాని రాజకీయ నేతలు, ఆ నియోజకవర్గంలో ఓటు లేనివారు.. నియోజకవర్గాల నుంచి వెళ్లిపోవాలని సూచించారు. రాజకీయ పార్టీల రాష్ట్ర ఇన్‌చార్జిగా ఉన్న ఆఫీస్ బేరర్లు, రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో మాత్రమే ఉండాలని, దాన్ని దాటి బయటకు రాకూడదని చెప్పారు. రేడియో, టీవీ, సోషల్ మీడియా ద్వారా కూడా ప్రచారం ముగిసిందన్నారు. ప్రింట్ మీడియా ద్వారా ఆదివారం, సోమవారం ప్రకటనలు ఇచ్చుకోవచ్చని తెలిపారు. ఒపీనియన్, ఎగ్జిట్ పోల్స్‌పై జూన్ 1 వరకు నిషేధం ఉందన్నారు. ఎగ్జిట్ పోల్స్ చేసుకోవచ్చుగానీ ఫలితాలు వెల్లడించకూడదని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 269 కోట్ల విలువైన నగదు, లిక్కరు, డ్రగ్స్, మెటల్స్ ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నట్టు మీనా వివరించారు. ఇదిలావుంటే, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల విధుల్లో ఉన్న 4,44,218 మంది, అత్యవసర సర్వీసుల్లో ఉన్న 27,100 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నట్టు తెలిపారు. పోలింగ్ ప్రక్రియలో పాల్గొనే సిబ్బందికి 14వ తేదీ కూడా ఆన్ డ్యూటీ(ఓడీ)గా పరిగణిస్తూ సర్టిఫికెట్ ఇవ్వనున్నట్టు మీనా పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో అలసత్వం వహించిన 127 మంది ఉద్యోగులను సస్పెండ్ చేసినట్టు తెలిపారు.


తూర్పుగోదావరి జిల్లా రంగంపేటలో జనంతో మాట్లాడుతున్న రిటైర్డ్ ఐఏఎస్ కె.స్కందన్

ఓటర్లలో కనిపిస్తున్న కసి!

» ఈసారి పోలింగ్ శాతం పెరిగే చాన్స్

» తూర్పుగోదావరి జిల్లాలో సీఎఫ్‌డీ ప్రతినిధి కె.స్కందన్ పర్యటన

రాజమహేంద్రవరం, మే 11(ఆంధ్రజ్యోతి): ఓటర్లు కసిగా ఉన్నారని, అందరూ పోలింగ్ తేదీ కోసం ఎదురు చూస్తున్నారని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ(సీఎఫ్‌డీ) సంస్థ ప్రతినిధి,రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కె.స్కందన్ తెలిపారు. అందువల్ల ఈ సారి పోలింగ్ శాతం పెరుగుతుందన్నారు. ఆయన శనివారం ఎలక్షన్ వాచ్ పేరిట తూర్పుగోదావరి జిల్లాలో పర్యటించారు. సీనియర్ జర్నలిస్ట్ పెద్దాడ నవీన్‌తో కలిసి రాజమహేంద్రవరం సిటీ, రూరల్, రాజానగరం, అనపర్తి నియోజకవర్గాల్లోని పలు గ్రామాల ప్రజలతో మమేకమయ్యారు. ఎక్కడ జనం కనిపించినా కారుదిగి వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల పరిస్థితిపై ఆరా తీశారు. ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నామని, 13వ తేదీ కోసం ఎదురు చూస్తున్నామని అందరూ చెప్పడంతో వారందరినీ అభినందించారు. డబ్బు ప్రభావం గురించి ప్రశ్నించగా.. 'అభ్యర్థులెవరూ సొంతడబ్బులివ్వరు.. ప్రజల సొమ్మే కదా! ఎవరు ఇచ్చినా తీసుకుంటాం. కానీ, మేం నిర్ణయించుకున్నవారికే ఓటు వేస్తాం. అది డబ్బుతో మారదు' అని అందరూ చెప్పడంతో స్కందన్ ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ ప్రాంతంలో పోలింగ్ సమయంలో గొడవలు ఉంటాయా అని ఆయన ప్రశ్నించగా చిన్నచిన్న ఘర్షణలు సహజమని..గతంలో అందరూ హుందాగానే వ్యవహరించామని తెలిపారు.

లోకం తీరు



www.andhrajyothy.com


ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru











జగన్ పాలనలో సంక్షోభంలో ముస్లింల సంక్షేమం

» మైనార్టీలకు చెందాల్సిన రూ.6 వేల కోట్లు మళ్లింపు

» చంద్రబాబుతోనే మైనార్టీల సంక్షేమం సాధ్యం: షేక్ రఫీ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న షేక్ రఫీ

మంగళగిరి సిటీ, మే 11: జగన్ పాలనలో ముస్లిం మైనార్టీల సంక్షేమం సంక్షోభంలో పడిందని ఏపీ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ రఫీ ఆరోపించారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత ఐదేళ్లలో ముస్లిం మైనార్టీలకు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. ముస్లింలకు ఒక్క పథకం ద్వారా కూడా లబ్ధి చేకూరలేదని, వారిని అన్ని రకాలుగా మోసం చేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. బీజేపీతో కలిసి వెళ్లడాన్ని ప్రశ్నిస్తున్న జగన్ రెడ్డి ఐదేళ్లలో ముస్లింలకు ఏం మేలు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని స్పష్టంచేశారు. ముస్లింలకు రిజర్వేషన్ ఇవ్వాలని తొలిసారిగా ప్రతిపాదించిన వ్యక్తి చంద్రబాబేనని చెప్పారు. రంజాన్ తోఫా, ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనం, మసీదుల మరమ్మతులకు నిధులు, పెళ్లికానుక, విదేశీ విద్య, షాదీఖానాల నిర్మాణం, కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ, కడపలో హజ్‌హౌస్ నిర్మాణం వంటి ఎన్నో కార్యక్రమాల ద్వారా వారికి లబ్ధి చేకూరిందన్నారు. సీఏఏ బిల్లుకు వైసీపీ పార్లమెంటులో మద్దతు తెలపడమే కాకుండా రాష్ట్రంలో నోటిఫికేషన్ సైతం ఇచ్చిందన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం ఖర్చు చేయాల్సిన సుమారు రూ.6 వేల కోట్ల నిధులను జగన్ ప్రభుత్వం దారిమళ్లించిందని రఫీ ఆరోపించారు. జగన్ ఏలుబడిలో కర్నూలులో అబ్దుల్ సలామ్ కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకున్నారని, వైసీపీ నేతల వేధింపులతో మిస్బా ఆత్మహత్య చేసుకుందని, దాచేపల్లిలో ముస్లిం యువకుడు అలీషా మద్యం అమ్ముతున్నాడని నింద మోపి దారుణంగా కొట్టి చంపారని ఆవేదన వ్యక్తంచేశారు. కడపలో అక్బర్ బాషాకు చెందిన భూమిని కబ్జా చేయడంతో ఆత్మహత్యకు యత్నించాడని, పుంగనూరులో 12 మంది ముస్లిం యువకులపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారని, మసీదును కబ్జా చేస్తున్నారని పోరాడినందుకు నరసరావుపేటలో ఇబ్రహీంను నరికి చంపారని తెలిపారు. జగన్ రెడ్డి కనుసన్నల్లోనే ఈ దాడులన్నీ జరుగుతున్నాయని ఆరోపించారు.

ఎన్డీయే కూటమికి బీసీ సంఘం మద్దతు

విశాఖపట్నం(మహారాణిపేట), మే 11: ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎన్డీయే కూటమికి మద్దతు ప్రకటించారు. శనివారం విశాఖపట్నం టీడీపీ కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు మాట్లాడుతూ.. ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. ప్రతి నియోజకవర్గంలో కూటమి (తెలుగుదేశం, జనసేన, బీజేపీ) అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో బీసీ పథకాలు, సబ్‌ప్లాన్ నిధులు, ఆదరణ పథకం, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లపై కూటమి నేతలతో సంప్రతింపులు జరిపామన్నారు. ఈ సందర్భంగా బీసీల సమస్యలు, ఇతర అంశాలపై చర్చించారు.

శ్రీవారి సేవలో జస్టిస్ రవీంద్రబాబు



తిరుమల ఆలయం ముందు జస్టిస్ రవీంద్రబాబు

తిరుమల, మే 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవీంద్రబాబు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో శ్రీవారిని దర్శించుకున్న ఆయన్ను రంగనాయక మండపంలో వేద పండితులు ఆశీర్వదించగా అధికారులు లడ్డూ ప్రసాదాలు అందజేశారు.

మల్లన్న సన్నిధిలో జస్టిస్ మల్లికార్జునరావు



ఆలయ ప్రాంగణంలో జస్టిస్ టి.మల్లికార్జునరావు, అధికారులు

శ్రీశైలం, మే 11: శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను శనివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి జస్టిస్ టి.మల్లికార్జునరావు దంపతులు దర్శించుకున్నారు. స్వామి, అమ్మవార్ల దర్శనార్థం ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న జస్టిస్ టి.మల్లికార్జునరావు దంపతులకు ఆలయ కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు, అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి వారిని దర్శించుకుని అభిషేకం పూజలు నిర్వహించుకుని భ్రమరాంబికాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో జస్టిస్ టి.మల్లికార్జునరావు దంపతులను వేదపండితులు వేదాశీర్వచనం పలికి తీర్థప్రసాదాలను అందజేశారు.

రాష్ట్ర అభివృద్ధిపై విద్యార్థులు దృష్టి సారించాలి

» రాష్ట్ర జ్యుడీషియల్ ప్రివ్యూ కమిటీ చైర్మన్ జస్టిస్ బి.శివశంకరరావు



జస్టిస్ శివశంకరరావును సత్కరిస్తున్న సారథివర్మ తదితరులు

తాడేపల్లి, మే 11: రాష్ట్రాభివృద్ధిపై విద్యార్థులు దృష్టి సారించాలని రాష్ట్ర జ్యుడీషియల్ ప్రివ్యూ కమిటీ చైర్మన్ జస్టిస్ బి.శివశంకరరావు సూచించారు. శనివారం గుంటూరు జిల్లా వడ్డేశ్వరం కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో జరిగిన డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్ కెఎల్‌యూ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ సక్సెస్ మీట్‌లో జస్టిస్ శివశంకరరావు మాట్లాడుతూ అత్యధిక ప్యాకేజీతో కూడిన ఉన్నత ఉద్యోగావకాశాలు మన రాష్ట్రంలోనే లభిస్తాయని తెలిపారు. తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టేలా విద్యార్థులు ప్లేస్‌మెంట్స్ సాధించడంతోపాటు రాష్ట్రాభివృద్ధి గురించి కూడా ఆలోచించాలని కోరారు. సాంకేతిక విద్యా విధానంలో సృజనాత్మకత, పరిశోధనా సరళి అవసరమని, నాణ్యమైన విద్యా విధానం విద్యార్థులకు అందుబాటులో ఉండడం సంతోషకరమన్నారు. వీసీ డాక్టర్ సారథివర్మ మాట్లాడుతూ 2024 ప్లేస్‌మెంట్స్ డ్రైవ్‌లో భాగంగా కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో డిగ్రీ, పీజీ కోర్సులు, పూర్తి చేసిన విద్యార్థులు జాతీయస్థాయిలో 4 వేలు, అంతర్జాతీయ స్థాయిలో 26 మంది, అంతర్జాతీయ స్థాయిలో ఇంటర్న్‌షిప్‌లు 29 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారన్నారు. ప్రపంచవ్యాప్తంగా 400 పైగా ప్రముఖ కంపెనీల భాగస్వామ్యంతో డిగ్రీ, పీజీ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు నమోదైన అత్యధిక వార్షిక జీతం 33.15 లక్షలని వివరించారు.

ఉద్యోగులకు మరోసారి పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం ఇవ్వాలి

» ఈసీకి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల ఐక్యవేదిక విజ్ఞప్తి

అమరావతి, మే 11 (ఆంధ్రజ్యోతి): పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో ఇబ్బందులు ఎదుర్కొన్న ఉద్యోగులకు మరోసారి అవకాశం ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని ఏపీ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల ఐక్యవేదిక కోరింది. ఈ మేరకు ఐక్యవేదిక చైర్మన్ కేఆర్ సూర్యనారాయణ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 12, 13వ తేదీల్లో ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునేలా తగు చర్యలు తీసుకోవాలని ఈసీని కోరారు. చైతన్యవంతమైన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఇంటిటితో విశ్రమించకుండా తమ బంధుమిత్రులందరూ 13వ తేదీన ఓటు వేసేలా బాధ్యత తీసుకోవాలన్నారు.

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

■ ఆర్కే RK



కొత్తపలుకు

మేలుకో ఆంధ్రుడా!

హమ్మయ్య! ఎన్నికల ప్రచారం ముగిసింది. తెలుగునాట అధికార, ప్రతిపక్ష నాయకులు, జాతీయ స్థాయి నాయకులు కూడా అర్ధసత్యాలు, అసత్యాలతో ప్రజలను ఊదరగొట్టారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం ఈ ఎన్నికల్లో విశేషం. గత ఎన్నికల్లో తెలంగాణలో అనూహ్యంగా నాలుగు సీట్లు గెలుచుకున్న బీజేపీ ఇప్పుడు మెజారిటీ స్థానాలు కైవశం చేసుకోవడానికి ఉవ్విళ్లూరుతుండగా.. అధికార కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం నిలుపుకొనే ప్రయత్నం చేస్తోంది. ఐదు నెలల క్రితం అధికారం కోల్పోయిన కేసీఆర్ ఒకటి రెండు స్థానాలైనా గెలుచుకొని పార్టీని కాపాడుకొనే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో నాయకులు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకున్నారు. లోక్‌సభ ఎన్నికలు తెలంగాణ భవిష్యత్ రాజకీయ ముఖచిత్రంపై ప్రభావం చూపనున్నందున మూడు ప్రధాన పార్టీలకూ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. సోమవారం జరగనున్న పోలింగ్‌లో తెలంగాణ ప్రజలు ఎవరిని ఆదరించబోతున్నారో, ఎవరిని తిరస్కరించబోతున్నారో తీర్పు

> జగన్ పాలనలో అభివృద్ధి కుంటుపడి రాష్ట్రం అప్పులపాలవడానికి అమలులో ఉన్న పథకాలు కారణం కాదా? అయినా ఎన్డీయే కూటమికి నేతృత్వం వహిస్తున్న చంద్రబాబు ఇంతకంటే ఎక్కువే ఇస్తానని చెప్పుకోవాల్సి వచ్చింది. బటన్ నొక్కితే చాలు అన్నట్టుగా జగన్ పాలన సాగింది. ఈ క్రమంలో మౌలిక సదుపాయాలు కుంటుపడ్డాయి. రహదారుల పరిస్థితి దారుణంగా మారింది. యువతకు ఉపాధి మృగ్యమైంది. ఉపాధి అవకాశాలు కల్పించడం అంటే, పెట్టుబడులను ఆకర్షించి పరిశ్రమలు నెలకొల్పడం కాదని జగన్‌రెడ్డి ఈ మధ్య ఒక జాతీయ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. ఒక పెద్ద పరిశ్రమ వస్తే ఎంత మందికి ఉపాధి లభిస్తుంది? అని ఆయన ఎదురు ప్రశ్న వేశారు. చిరు వ్యాపారాలను, అంటే చేపల కొట్లు, కూరగాయల షాపులు, మంగలి షాపుల వంటి వాటిని ప్రోత్సహిస్తే ఎక్కువ మందికి ఉపాధి లభిస్తుందని ఆయన నిర్వచించారు. ఈ ధోరణి జగన్మోహన్ రెడ్డి మనోవికారాలకు నిదర్శనం కాదా?

ఇవ్వనున్నారు. శాసనసభ ఎన్నికల్లో ఓడిపోయి ఐదు నెలలైనా వాస్తవంలోకి రాకుండా తెలంగాణను పాలించే సమర్థత తనకు మాత్రమే ఉందన్న భ్రమల్లో ఉన్న కేసీఆర్ బహిరంగ సభల్లో కూడా అదే విధంగా మాట్లాడారు. కేవలం ఐదు నెలల వ్యవధిలో తెలంగాణ రాష్ట్రం సర్వనాశనం అయిందని ప్రచారం చేయడం ఆయన అతి విశ్వాసానికి నిదర్శనం. ఇటీవల ఆయన చేస్తున్న వ్యాఖ్యలను బట్టి కేసీఆర్‌లో అహంభావం తొలగిపోలేదని అనిపిస్తోంది. తెలంగాణలో ఈ ఎన్నికలు రాజకీయ పార్టీలకు కీలకం కాగా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పరిస్థితి వేరు. అక్కడ శాసనసభకు కూడా ఎన్నికలు జరుగుతున్నందున ఈ ఎన్నికలు ఆ రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించబోతున్నాయి. తమ పిల్లలకు మంచి భవిష్యత్తు కావాలో, తాత్కాలిక తాయిలాలతో సంతృప్తిపడిపోవడమో అన్నది తేల్చుకోవాల్సిన బాధ్యత ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ పౌరులపై ఉంది. ఐదేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో చంద్రబాబు ఓడిపోయి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చారు. అప్పటి నుంచి రాష్ట్ర రాజకీయాలకు నిర్వచనం మారిపోయింది. రాజ్యం వీర భోజ్యం అన్నట్టుగా జగన్ పాలన సాగింది. రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే కాదు- ప్రభుత్వ చర్యలను తప్పుబట్టిన వారు కూడా వేధింపులకు, నిర్బంధాలకు గురయ్యారు. కనీవినీ ఎరుగని స్థాయిలో పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేశారు. ప్రజలు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వెల్లడించలేని భయానక వాతావరణాన్ని కల్పించారు. పగ, ప్రతీకారాలతో సాగిన జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనతో ఉక్కిరిబిక్కిరైన ప్రధాన ప్రతిపక్షాలు తెలుగుదేశం, జనసేన ఒక్కటయ్యాయి. చివరకు భారతీయ జనతా పార్టీ కూడా ఈ రెండు పార్టీలతో జట్టు కట్టింది. గతంలో ఎన్నడూ లేని విధంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమను కూడా వేధించడం ద్వారా టాప్ హీరోలను సైతం తన వద్దకు రప్పించుకొని తన అహాన్ని జగన్ సంతృప్తిపరచుకున్నారు. తనకు నచ్చని హీరోల సినిమాలు విడుదలైనప్పుడు థియేటర్లపై రెవెన్యూ అధికారులతో దాడులు చేయించారు. ఈ క్రమంలో జనసేనాని, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ప్రధాన బాధితుడిగా మిగిలారు. మెగాస్టార్‌గా, చిత్రపరిశ్రమలో అందరివాడుగా పిలవబడుతున్న చిరంజీవి స్వయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసి చేతులు జోడించి మరీ చిత్ర పరిశ్రమను ఆదుకోవలసిందిగా అర్థించాల్సిన పరిస్థితి కల్పించారు. తెలుగు చిత్రపరిశ్రమలో సూపర్ స్టార్లుగా వెలుగొందుతున్న ప్రభాస్, మహేశ్, ఉద్దండ దర్శకుడు రాజమౌళి వంటి వారు తమ కార్లను గేటు బయటే నిలిపి కాలి నడకన తాడేపల్లి ప్యాలెస్‌లోకి చేరుకోవాల్సిన పరిస్థితిని చూశాం. నాటి అవమాన భారం నుంచి చిత్ర ప్రముఖులు ఇంకా కోలుకోలేదు. జగన్మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్ సంగతి దేవుడెరుగు, తన సినీ కెరీర్ కూడా మసకబారుతుందన్న అభద్రతకు పవన్ కల్యాణ్ గురయ్యారు. దీంతో ఆవేశపరుడైన పవన్ కల్యాణ్ సీట్ల సర్దుబాటు సందర్భంగా పరిణతి ప్రదర్శించి ఒక అడుగు వెనక్కు తగ్గారు. గత ఎన్నికల సందర్భంగా చంద్రబాబు కాంగ్రెస్ పార్టీతో జట్టు కట్టడమే కాకుండా తనను వ్యక్తిగతంగా దూషించడంతో కినుక వహించి ఉన్న ప్రధాని మోదీ చివరికి ఒక మెట్టు దిగి తెలుగుదేశం పార్టీతో పొత్తుకు అంగీకరించారు. దీంతో రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ఎన్నికల బరిలోకి దిగింది. నరేంద్ర మోదీ, చంద్రబాబు మళ్లీ చేతులు కలపాల్సిన పరిస్థితి వచ్చిందంటే అందుకు జగన్మోహన్ రెడ్డి మాత్రమే ప్రధాన కారణం. బలాబలాలతో నిమిత్తం లేకుండా బీజేపీ అడిగిన సీట్లు ఇచ్చి పొత్తు కుదుర్చుకోవడానికి చంద్రబాబు ముందుకు రావడానికి కూడా జగనే కారణం. చంద్రబాబుపై అనేక కేసులు పెట్టిన జగన్ ప్రభుత్వం చివరకు స్కిల్ కేసు పేరిట 52 రోజుల పాటు జైల్లో నిర్బంధించింది. ఈ ఘటనతో తెలుగుదేశం, జనసేన మైత్రీ బంధం పటిష్ఠమైంది. ప్రభుత్వ బాధితులైన చంద్రబాబు, పవన్ కల్యాణ్ శషభిషలు లేకుండా చేతులు కలిపారు. జైలు నుంచి విడుదలైన చంద్రబాబు, ఈ ఎన్నికల్లో జగన్‌రెడ్డిని ఓడించకపోతే తన రాజకీయ జీవితం ఫెయిల్యూర్‌గా ముగుస్తుందని గుర్తించి మానసికంగా రాజీపడి భారతీయ జనతా పార్టీతో కూడా జతకట్టారు. దీంతో రాష్ట్రంలో ప్రధాన పోరు ఎన్డీయే కూటమికీ, వైసీపీకి మధ్య కేంద్రీకృతమైంది. ప్రజలు కూడా జగన్ అనుకూల, వ్యతిరేక వర్గాలుగా చీలిపోయారు. ఫలితంగా ఎన్నికల మేనిఫెస్టోలు అప్రధానమయ్యాయి. జగన్‌ను ఇంటికి పంపాలనుకొనేవారు మిగతా విషయాలు పట్టించుకోకుండా కూటమి వైపు మొహరించగా, జగన్ మళ్లీ రావాలనుకొనేవారు ప్రభుత్వ పనితీరు, అభివృద్ధితో పనిలేకుండా ఆయనకు మద్దతుగా నిలబడ్డారు. ఐదేళ్ల జగన్ పాలనలో మరో కీలక పరిణామం కూడా చోటుచేసుకుంది. 2019 ఎన్నికల వరకు జగన్‌కు అండగా ఉంటూ ఆయన కోసం పాదయాత్ర చేయడమే కాకుండా ఎన్నికల ప్రచారం నిర్వహించిన చెల్లెలు షర్మిల.. జగన్ కుటుంబానికి దూరమయ్యారు. వైఎస్ రాజశేఖర రెడ్డి కుటుంబం రెండుగా చీలిపోయింది. వైసీపీ గౌరవ అధ్యక్షురాలి పదవి నుంచి తల్లి విజయమ్మను తప్పించిన జగన్‌రెడ్డి ఆమెకు పార్టీతో సంబంధం లేకుండా చేశారు. ఇద్దరు బిడ్డలూ చెరోదారి అయిన నేపథ్యంలో ఎటూ చెప్పలేక ఆమె అమెరికాకు వెళ్లిపోయారు. కాకపోతే ఎన్నికల ప్రచారం చివరి రోజున ఓ వీడియో సందేశం విడుదల చేశారు. కడప బరిలో అవినాశ్‌రెడ్డిపై పోటీ పడుతున్న షర్మిలకు మద్దతు ప్రకటించి, జగన్ అన్యాయం వైపు నిలిచారని ఆమె చెప్పకనే చెప్పారు. గత ఎన్నికలకు ముందు దారుణ హత్యకు గురైన వివేకానంద రెడ్డి కుమార్తె డాక్టర్ సునీత కూడా నిందితులకు జగన్ రక్షణ కల్పిస్తున్నారని మండిపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బాధ్యతలు చేపట్టి కడప ఎంపీ స్థానానికి పోటీ చేస్తున్న షర్మిలకు మద్దతుగా సునీత నిలిచారు. ఏ ఎన్నికల్లో అయినా పోటీలో ఉన్న తండ్రి లేదా భర్త, లేదా సోదరుల తరఫున కుటుంబంలోని మహిళలు ప్రచారం చేయడం సహజం. ఇప్పుడు ఏపీలో జరుగుతున్న ఎన్నికల్లో మాత్రం జగన్మోహన్ రెడ్డి రక్తం పంచుకుపుట్టిన షర్మిలతో పాటు సునీత కూడా అన్నను ఓడించాలని ప్రజలకు పిలుపివ్వడం ఈ ఎన్నికల ప్రత్యేకత. నేరస్థులు, హంతకులకు ఓటు వేయవద్దని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ పరిస్థితి తలెత్తుతుందని ఐదేళ్ల క్రితం ఎవరూ ఊహించి ఉండరు. బంధుప్రీతి ఆరోపణలు రాకూడదనే షర్మిలను పదవులకు దూరంగా ఉంచానని జగన్ చెప్పడాన్ని షర్మిల తీవ్రంగా తప్పుబట్టారు. పదవుల్లో, పనుల్లో కావాలని తాను అడిగినట్టుగా జగన్ రెడ్డి బైబిల్ మీద ప్రమాణం చేసి చెప్పగలరా? అని షర్మిల సవాల్ చేశారు. ఈ సందర్భంగా ఆమె కంటతడి పెట్టారు. మరోవైపు డాక్టర్ సునీత ఇంకో అడుగు ముందుకేసి తనకూ, షర్మిలకూ ప్రాణహాని ఉందని, షర్మిలనూ, తననూ నరికి చంపించే ఆలోచనను జగన్ భార్య భారతీరెడ్డి చేయవచ్చునని ఆరోపించారు. తనను నరికి చంపవచ్చునన్న ప్రమాదాన్ని ఊహించి ముందుగానే తన పిల్లలకు వీలునామా రాసిచ్చి మరీ కడపలో షర్మిల తరఫున ప్రచారానికి వచ్చానని కూడా సునీత చెబుతున్నారు. న్యాయం కోసం రోడ్డెక్కిన ఇద్దరు ఆడపడుచులపై జగన్ అండ్ కో యథాప్రకారం దాడిని ముమ్మరం చేశారు. భారతీరెడ్డి ప్రధాన విలన్‌గా ఈ ఇద్దరు ఆడపడుచులూ బహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నారు. రాజశేఖర రెడ్డి కుటుంబం ఇలా బజారున పడటం విషాదం. కడప నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అవినాశ్ రెడ్డి కోసం జగన్మోహన్ రెడ్డి తన సొంత చెల్లెలు షర్మిలను కూడా దూరం చేసుకోవడం ఆశ్చర్యం కలిగించక మానదు. ఒక ముఖ్యమంత్రిగా న్యాయం వైపు నిలబడాల్సిన జగన్మోహన్ రెడ్డి మాత్రం వివేకా కేసులో నిందితుల తరఫున నిలబడుతున్నారు. వివేకా హత్య జరిగినప్పుడు చంద్రబాబును నిందించిన జగన్మోహన్ రెడ్డి.. ఇప్పుడు ఆ ఊసు ఎత్తకపోగా ఆస్తుల కోసం వివేకాను సొంత అల్లుడే చంపించాడని తన మనుషులతో చెప్పిస్తున్నారు. ఈ మార్పును ప్రజలు కూడా గుర్తించారు.

> ఏ ఎన్నికల్లో అయినా పోటీలో ఉన్న తండ్రి లేదా భర్త, లేదా సోదరుల తరఫున కుటుంబంలోని మహిళలు ప్రచారం చేయడం సహజం. ఇప్పుడు ఏపీలో జరుగుతున్న ఎన్నికల్లో మాత్రం జగన్మోహన్ రెడ్డి రక్తం పంచుకుపుట్టిన షర్మిలతో పాటు సునీత కూడా అన్నను ఓడించాలని ప్రజలకు పిలుపివ్వడం ఈ ఎన్నికల ప్రత్యేకత.



హవ్వ.. పరిశ్రమలు ఎందుకంట!

ఆడపడుచుల రోదనలను పక్కనపెడితే జగన్ ఐదేళ్ల పాలనలోని మంచి చెడులను పరిశీలిద్దాం. ముఖ్యమంత్రిగా ఎవరున్నా తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నిస్తారు. అభివృద్ధి-సంక్షేమం మధ్య సమతుల్యం ఉండేలా చూసుకుంటారు. నవరత్నాలు పేరిట ప్రజలకు డబ్బు పంచడమే ముఖ్యమంత్రి చేయాల్సిన గొప్ప పని అని జగన్ భావించారు. అందుకే ప్రతి కుటుంబానికి డబ్బు పంచిన తనకే మళ్లీ అధికారం అప్పగించాలని ఆయన కోరుతున్నారు. తనకు ఓటు వేయకపోతే అమలులో ఉన్న పథకాలను ఎత్తేస్తారని ఆయన ప్రచారం చేస్తున్నారు. నిజానికి సంక్షేమ పథకాలను అవి ఎవరు ప్రవేశపెట్టినా వాటిని ఎత్తేయడం ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాల వల్ల కాదు. అమలులోకి వచ్చిన పథకాలను తమ హక్కుగా ప్రజలు భావిస్తారు. వైఎస్ రాజశేఖర రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జనాభాను మించి అన్నట్టుగా తెల్ల రేషన్ కార్డులను మంజూరు చేశారు. ఆ తర్వాత రాష్ట్రం విడిపోయింది. తెలంగాణలో వైసీపీ కూడా లేదు. అయినా తొమ్మిదిన్నరేళ్లు తెలంగాణను పాలించిన కేసీఆర్ గానీ, ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి గానీ బోగస్ కార్డుల ఏరివేత ఆలోచన కూడా చేయలేకపోయారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇదే పరిస్థితి. కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కిలో బియ్యం ధరను రెండు రూపాయల నుంచి రూపాయికి తగ్గించారు. ఈ ధరలో కూడా మార్పు చేయడానికి ఎవరూ ఇష్టపడలేదు. ఒకప్పటి సంక్షేమం వేరు, ఇప్పటి సంక్షేమం వేరు. అధికారంలోకి రావాలనుకొనేవారు చేతికి ఎముక లేదన్నట్టుగా వరాలు ప్రకటిస్తున్నారు. ఫలితంగా అన్ని రాజకీయ పార్టీలూ పులి మీద స్వారీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. జగన్ పాలనలో అభివృద్ధి కుంటుపడి రాష్ట్రం అప్పుల పాలవడానికి అమలులో ఉన్న పథకాలు కారణం కాదా? అయినా ఎన్డీయే కూటమికి నేతృత్వం వహిస్తున్న చంద్రబాబు ఇంతకంటే ఎక్కువే ఇస్తానని చెప్పుకోవాల్సి వచ్చింది. బటన్ నొక్కితే చాలు అన్నట్టుగా జగన్ పాలన సాగింది. ఈ క్రమంలో మౌలిక సదుపాయాలు కుంటుపడ్డాయి. రహదారుల పరిస్థితి దారుణంగా మారింది. యువతకు ఉపాధి మృగ్యమైంది. ఉపాధి అవకాశాలు కల్పించడం అంటే, పెట్టుబడులను ఆకర్షించి పరిశ్రమలు నెలకొల్పడం కాదని జగన్‌రెడ్డి ఈ మధ్య ఒక జాతీయ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. ఒక పెద్ద పరిశ్రమ వస్తే ఎంత మందికి ఉపాధి లభిస్తుంది? అని ఆయన ఎదురు ప్రశ్న వేశారు. చిరు వ్యాపారాలను, అంటే చేపల కొట్లు, కూరగాయల షాపులు, మంగలి షాపుల వంటి వాటిని ప్రోత్సహిస్తే ఎక్కువ మందికి ఉపాధి లభిస్తుందని ఆయన నిర్వచించారు. ఈ ధోరణి జగన్మోహన్ రెడ్డి మనోవికారాలకు నిదర్శనం కాదా? హైదరాబాద్‌లో బీహెచ్ఈఎల్‌ను ఏర్పాటు చేసిన తర్వాత అనేక అనుబంధ యూనిట్లు ఏర్పాటై పఠాన్‌చెరువు అనే ప్రాంతం ఎంతలా అభివృద్ధి చెందిందో చూశాం. ఈసీఐఎల్ ఏర్పాటు వల్ల అదే పేరుతో మరో ప్రాంతం అభివృద్ధి చెందింది. జిరాక్స్ సెంటర్లు, మాంసం కొట్లు ఏర్పాటు చేసినంత మాత్రాన పట్టణాలు, నగరాలు విస్తరించకుండా వ్యాపారం ఎలా జరుగుతుంది? సాఫ్ట్‌వేర్ పరిశ్రమ అభివృద్ధి చెందడం వల్లే కదా హైదరాబాద్‌కు లక్షల మంది యువత తరలివచ్చారు. ఆ కారణంగానే జగన్ చెబుతున్న చిరు వ్యాపారులకు కూడా గిరాకీ ఉంటోంది. ఈ చిన్న లాజిక్ కూడా మిస్ అవుతున్న జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ఏమిటో? అన్న ఆందోళన కలగకమానదు.

> జగన్ ప్రభుత్వంలో అన్ని ప్రభుత్వ శాఖలు కుప్పకూలిపోయాయి. న్యాయ పాలన చేయాలన్న స్పృహను అన్ని స్థాయిల్లో మరచిపోయారు. పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అన్ని విలువలనూ వదిలేశారు. ప్రజలు, రాష్ట్రం ఏమైపోయినా ఫర్వాలేదు, నేను బాగుంటే చాలు అనుకుంటున్నారు. ఈ బాపతుగాళ్లు ఎవరూ పదవీ విరమణ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఉండరు. అందరూ హైదరాబాద్ వచ్చి వాలిపోతారు. అక్కడ ఉండబోయేది ఏ ఆదరణా లేని, ఎక్కడకూ వెళ్లలేని నిస్సహాయులు మాత్రమే. మన పిల్లలు ఉద్యోగాల కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాలకు వెళ్లాల్సిన ఖర్మ ఏమిటి? అని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ప్రశ్నించుకోవాలి. అభివృద్ధి చెందిన ప్రాంతానికే జనం వలస వెళతారు. అమెరికాకు మన వాళ్లు ఎందుకు వెళుతున్నారు? మాంసం కొట్లు, కూరగాయల కొట్లు పెట్టుకోవడానికి కాదు గదా? మెరుగైన జీవితం కోసం వెళతాం. పొరుగు రాష్ట్రాల నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వలసలు ఉంటున్నాయా? ఎందుకు లేవు? అంటే ఇక్కడ ఏమీ లేదు! తిన్నామా.. పడుకున్నామా.. తెల్లారిందా? అని మాత్రమే ఆలోచించే సమాజం ఉన్న చోట అభివృద్ధి జరగదని ప్రజలు గ్రహించాలి.

మళ్లీ వస్తే.. ఇక అంతే!

ప్రతి ఇంటికీ మేలు జరిగిందని జగన్ చెప్పుకొంటున్నది నిజమైతే ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు వలసలు ఎందుకు పెరిగాయి? సోమవారం పోలింగ్ జరగనున్నందున హైదరాబాద్‌లో ఇళ్లల్లో పనిచేసి కడుపు నింపుకొంటున్న లక్షల మంది స్వగ్రామాలకు తరలివెళ్లడాన్ని చూస్తున్నాం. వలంటీర్ వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం వల్ల దాని ఏర్పాటు లక్ష్యం కూడా దెబ్బతింది. రాష్ట్ర సంపద పెంచే ఆలోచన చేయని వ్యక్తి గొప్ప ముఖ్యమంత్రి ఎలా అవుతారు? చిరుద్యోగులు, చిరు వ్యాపారులు మాత్రమే ఉండాలనుకొనే జగన్ పాలనలో ఆర్థికాభివృద్ధి ఆశించడం అత్యాశే అవుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు కూడా ఉండాలనుకోవడం పెత్తందారుల పోకడ అని ప్రచారం చేయడం దుర్మార్గం. తెలుగు భాష చనిపోతే తెలుగుజాతి ఎక్కడుంటుంది? అప్పుడు మనల్ని ఏమని పిలుచుకుంటాం? పది కోట్ల మందికి పైగా జనాభా మాట్లాడే తెలుగు భాషకు ఈ దుస్థితి కల్పిస్తున్న జగన్మోహన్ రెడ్డి మాతృభాషకు ద్రోహం చేస్తున్నవారే అవుతారు. ధర్మో రక్షతి రక్షితః అని అంటాం. అలాగే వ్యవస్థలను మనం కాపాడుకుంటే అవి మనల్ని కాపాడతాయి. జగన్ ప్రభుత్వంలో అన్ని ప్రభుత్వ శాఖలు కుప్పకూలిపోయాయి. న్యాయ పాలన చేయాలన్న స్పృహను అన్ని స్థాయిల్లో మరచిపోయారు. పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అన్ని విలువలనూ వదిలేశారు. ప్రజలు, రాష్ట్రం ఏమైపోయినా ఫర్వాలేదు, నేను బాగుంటే చాలు అనుకుంటున్నారు. ఈ బాపతుగాళ్లు ఎవరూ పదవీ విరమణ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఉండరు. అందరూ హైదరాబాద్ వచ్చి వాలిపోతారు. అక్కడ ఉండబోయేది ఏ ఆదరణా లేని, ఎక్కడకూ వెళ్లలేని నిస్సహాయులు మాత్రమే. మన పిల్లలు ఉద్యోగాల కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాలకు వెళ్లాల్సిన ఖర్మ ఏమిటి? అని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ప్రశ్నించుకోవాలి. అభివృద్ధి చెందిన ప్రాంతానికే జనం వలస వెళతారు. అమెరికాకు మన వాళ్లు ఎందుకు వెళుతున్నారు? మాంసం కొట్లు, కూరగాయల కొట్లు పెట్టుకోవడానికి కాదు గదా? మెరుగైన జీవితం కోసం వెళతాం. పొరుగు రాష్ట్రాల నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వలసలు ఉంటున్నాయా? ఎందుకు లేవు? అంటే ఇక్కడ ఏమీ లేదు! తిన్నామా.. పడుకున్నామా.. తెల్లారిందా? అని మాత్రమే ఆలోచించే సమాజం ఉన్న చోట అభివృద్ధి జరగదని ప్రజలు గ్రహించాలి. రాష్ట్రం విడిపోయి పదేళ్లవుతోంది. ఇప్పటికీ రాజధాని అంటే ఇదీ అని చెప్పుకోలేని దుస్థితి కల్పించిన జగన్‌ను నెత్తిన పెట్టుకోవాలా? లేదా? అన్నది ఆంధ్రులు ఆలోచించుకోవాలి. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే రాజధాని నిర్మాణం ఆగిపోతుంది, పోలవరం ప్రాజెక్టు మూలనపడుతుంది, అభివృద్ధి

> నరేంద్ర మోదీ, చంద్రబాబు మళ్లీ చేతులు కలపాల్సిన పరిస్థితి వచ్చిందంటే అందుకు జగన్మోహన్ రెడ్డి మాత్రమే ప్రధాన కారణం. బలాబలాలతో నిమిత్తం లేకుండా బీజేపీ అడిగిన సీట్లు ఇచ్చి పొత్తు కుదుర్చుకోవడానికి చంద్రబాబు ముందుకు రావడానికి కూడా జగనే కారణం. చంద్రబాబుపై అనేక కేసులు పెట్టిన జగన్ ప్రభుత్వం చివరకు స్కిల్ కేసు పేరిట 52 రోజుల పాటు జైల్లో నిర్బంధించింది. ఈ ఘటనతో తెలుగుదేశం, జనసేన మైత్రీ బంధం పటిష్ఠమైంది. ప్రభుత్వ బాధితులైన చంద్రబాబు, పవన్ కల్యాణ్ శషభిషలు లేకుండా చేతులు కలిపారు. జైలు నుంచి విడుదలైన చంద్రబాబు, ఈ ఎన్నికల్లో జగన్‌రెడ్డిని ఓడించకపోతే తన రాజకీయ జీవితం ఫెయిల్యూర్‌గా ముగుస్తుందని గుర్తించి మానసికంగా రాజీపడి భారతీయ జనతా పార్టీతో కూడా జతకట్టారు. దీంతో రాష్ట్రంలో ప్రధాన పోరు ఎన్డీయే కూటమికీ, వైసీపీకి మధ్య కేంద్రీకృతమైంది. ప్రజలు కూడా జగన్ అనుకూల, వ్యతిరేక వర్గాలుగా చీలిపోయారు.

అడుగంటిపోతుంది, అరాచకం ప్రబలుతుంది అని 2019 ఎన్నికల సందర్భంగా బాధ్యతగల మీడియాగా మేం చెప్పాం. ఇప్పుడు అదే జరిగింది. సంక్షేమం పేరిట జనానికి ముష్టి వేస్తూ సహజ వనరులను చెరపట్టి అపర కుబేరులుగా అధికారంలో ఉన్న వారు అవతరిస్తున్నారని ప్రజలు గుర్తించాలి. మాది ఫలానా రాష్ట్రం, మా రాజధాని ఫలానా అని గర్వంగా చెప్పే విధంగా జగన్ ఏదైనా అభివృద్ధి చేశారా? అంటే సున్నా అని చెప్పాలి. దేశంలో ఎక్కడా లేని విధంగా దిక్కుమాలిన మద్యాన్ని విక్రయిస్తూ ప్రజల ప్రాణాలు తీస్తున్న ప్రభుత్వం మళ్లీ రావాలా? మద్యంపై వచ్చే ఆదాయాన్నీ, ప్రభుత్వ ఆస్తులనూ కుదవపెట్టి అప్పులు చేసిన జగన్ ప్రభుత్వానికి మళ్లీ అవకాశం ఇస్తే జరిగేదేమిటో ప్రజలకు తెలియదా? అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్టుగా అభివృద్ధికి అవసరమైన అన్ని వనరులూ, అవకాశాలూ ఉన్నప్పటికీ పొరుగు రాష్ట్రాల ముందు తల దించుకోవాల్సిన పరిస్థితి కల్పించిన జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి సిద్ధం కావాలా? వద్దా? అని ప్రజలు ఆలోచించుకోవాలి. ఈ ఎన్నికలు ప్రజల తలరాతను మార్చబోతున్నందున ప్రజలు ఒకటికి రెండు సార్లు ఆలోచించుకొని ఓటు వేయాలి. కులమతాలకు అతీతంగా రాష్ట్రం హితవు కోరే వారు సంఘటితం కావాలి. తెలంగాణలో అహంకారంతో వ్యవహరించిన కేసీఆర్‌ను అక్కడి ప్రజలు ఇంటికి పంపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆ మాత్రం విజ్ఞత ఉండదా? పతనం అంచున ఉన్న రాష్ట్రాన్ని నిలబెట్టుకోవడమా? లేదా? అన్నది ప్రజల చేతుల్లోనే ఉంది. చూద్దాం.. సోమవారంనాడు ప్రజలు ఎలా స్పందిస్తారో!

పలుకు సంస్కారం

పొలాల్ని పోగొట్టుకున్న భూమి భాష
భూముల్ని పోగొట్టుకున్న సేద్యకారుల భాష
నెలవులను పోగొట్టుకున్న నిర్వాసితుల భాష
ఉపాధి లేక వాలిపోతున్న ఖాళీ చేతుల భాష
వలసలతో ఖాళీ అవుతున్న గ్రామాల భాష
ఆకలితో మాడిపోతున్న లక్షల నాగళ్ళ భాష
మూతపడ్డ కుటీర శ్రమాలయాల దుఃఖభాష
తెరుచుకున్న పానశాలల్లో కూలిన కాపురాల భాష
మాదక వాణిజ్యకాండలో మత్తిల్లిన పిల్లల భాష
మీకు అక్కర లేదు

బ్యాలెట్ కోసం మీకు అక్కరైన భాష వేరు,
అధికారార్జనే దాని ఏకైక వ్యాకరణ సూత్రం

మీ భాష నిండా
అసత్య ఘీంకారాలు అహంకార హుంకారాలు
అభూత కల్పనలూ అల్లిక కథలూ మాయల ప్రాసలూ
నిందాపూర్తి దండకాలూ స్వోత్కర్షల వమనాలూ
బూతు ప్రేలాపనలూ బట్టలిడిచిన బరిబాత సవాళ్లు
కల్పితావేశాల వ్యంగ్యేంద్రజాల వాచక ప్రదర్శనలు

మీ భాషకు తేటగాలులు మకిలబారుతున్నాయి
సంస్కార పుష్పాలు వడలి తెగి రాలిపోతున్నాయి
మర్యాద గృహాలు నిరసన గడియలేసుకుంటున్నాయి
పూర్వ మహనీయులు వీధి విగ్రహాల్లో ఖిన్నులవుతున్నారు

భాష మీ సొంత ఆస్తి కాదు, జాతి ఉమ్మడి ఆస్తి
బతుక్కి లాగానే భాషనూ కాపాడుకుంటుంది ప్రజ!
బహుళ జనులు శ్రోతల పాత్ర నుంచి జరిగి ఎగిసి
వేదిక లెక్కి తమ బతుకు కలల భాషే, కడగండ్ల భాషే
పనిముట్ల భాషే అసలైన సజీవ భాష అని ప్రకటిస్తారు

మీ భాషను ఓడించి సజీవ భాష వర్ధిల్లుతుంది

– దర్భశయనం శ్రీనివాసాచార్య

వాతావరణం ఎట్లా ఉన్నదంటే, పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేట్టు. దేవుణ్ణి తలచుకుంటే కూడా బూతుగా ధ్వనించేట్టు. ఏం మాట్లాడినా మరుక్షణం దాన్ని అపచారంగా, అత్యాచారంగా మార్చి ప్రతిధ్వనింపజేయగల యంత్రాంగాలు మోహరించి ఉన్నాయి. కాసేపు స్థిమితపడి, ఆలోచించి, మంచిచెడ్డలు వివేచించే సహనం ఎవరికీ లేదు. సగం అర్థంతోనో, అపార్థంలోనో ఆవేశపడిపోవాలి. ఆవలిపక్షం మీద విరుచుకుపడాలి.

అంకెలమధ్య అసలు వాస్తవం చూడాలి!

ప్రధానమంత్రి కార్యాలయానికి ఆర్థిక వ్యవహారాలలో సహకరించే సలహామండలి (ఇఎసిపిఎం) ఈ మధ్య ఒక మధ్యంతర అవగాహన పత్రాన్ని విడుదల చేసింది. దాని ప్రకారం భారతదేశంలో 1950 నుంచి 2015 మధ్యకాలంలో హిందువుల జనాభా 7.82 శాతం తగ్గింది. ముస్లిముల జనాభా 43.15 శాతం పెరిగింది. ఇంకేముంది? మతవిభజన ఆధారంగా వేడెక్కి ఉన్న రాజకీయ వాతావరణానికి ఎండుగడ్డే దొరికినట్టయింది. లెక్కలకు తప్పుడు వ్యాఖ్యానం ఇవ్వాలనే తాపత్రయంలో, ఆ పత్రం మైనారిటీ మతస్థుల జనాభా పెరుగుదలను ఒక సానుకూల అంశంగా చెప్పిందనే వాస్తవాన్ని మరుగుపరిచారు. గణాంకాలను ఎట్లా అర్థం చేసుకోవాలి, జనాభా పెరుగుదల ధోరణులను చూసే పద్ధతేమిటి వంటి లోతైన అంశాలు ఎవరికీ అక్కరలేదు. ఒకటి తగ్గింది. ఒకటి పెరిగింది. అంతే. ఆ పత్రం రాసిన నిపుణుల బృందం కూడా ఆ పెరుగుదల ధోరణులను అనుకూల ధోరణులుగా చెప్పినా సరే. రాజకీయంగా పనికివచ్చే కోణాన్నే ప్రదర్శిస్తాం, టీవీ చర్చల్లో దాన్నే టముకు వేస్తాం.

ఈ గణాంకాల చర్చలోకి వెళ్లే ముందు, ఎవరికైనా రావలసిన ప్రశ్న, ఈ మధ్యంతరపత్రం ఈ సమయంలో ఎందుకు బయటకు వచ్చింది? ముస్లిములు ఎక్కువమంది పిల్లలను కంటారని, వారికి వనరుల మీద మొదటి హక్కు ఉండాలని కొందరు వాదిస్తున్నారని సాక్షాత్తూ ప్రధానమంత్రే మాట్లాడిన నేపథ్యంలో, ఈ ఆవేశకావేశాలకు ఆజ్యం పోయాలనే ఉద్దేశ్యంతో ఈ పత్రాన్ని ఇప్పుడు ఎవరైనా రంగం మీదకు తెచ్చారా? రాజకీయ సంవాదాల్లో ఆపద్ధర్మంగా ఈ పత్రాలూ నివేదికలూ ఎందుకు ప్రత్యక్షమవుతాయి? ఆలోచనలు సారిస్తే, మూలకారణాలు అర్థం కాకుండా పోవు.

అధికసంతానం వెనుకబాటుతనానికి ఒక సంకేతం. సంతానం దైవదత్తమన్న నమ్మకం అన్ని సామాజిక వర్గాలలోనూ ఉంటుంది. సాక్షత్తూ మన ప్రధాని నరేంద్రమోదీ, ఆరుగురు సంతానంలో ఒకరు. అధికసంతానం కలిగిన నాయకులుగా ఎన్టీయార్, లాలూ ప్రసాద్ యాదవ్ పేర్లు అందరికీ తెలిసినవే. విద్యాసంస్కారాలు,

> ఈ మధ్యంతరపత్రం ఈ సమయంలో ఎందుకు బయటకు వచ్చింది? ముస్లిములు ఎక్కువమంది పిల్లలను కంటారని, వారికి వనరుల మీద మొదటి హక్కు ఉండాలని కొందరు వాదిస్తున్నారని సాక్షాత్తూ ప్రధానమంత్రే మాట్లాడిన నేపథ్యంలో, ఈ ఆవేశకావేశాలకు ఆజ్యం పోయాలనే ఉద్దేశ్యంతో ఈ పత్రాన్ని ఇప్పుడు ఎవరైనా రంగం మీదకు తెచ్చారా? రాజకీయ సంవాదాల్లో ఆపద్ధర్మంగా ఈ పత్రాలూ నివేదికలూ ఎందుకు ప్రత్యక్షమవుతాయి?



ఆదాయాలు పెరిగే కొద్దీ, కుటుంబ నియంత్రణకు ఆమోదం పెరుగుతూ వచ్చింది. ముస్లిమ్ మత వర్గంలో కూడా, మతపరమైన కారణాలతో కుటుంబ నియంత్రణను వ్యతిరేకించే ధోరణి, ఆ వర్గంలోని విద్యాసంస్కారాల వ్యాప్తికి తగినట్టుగా తగ్గుతూ వస్తోంది. ఇప్పటికీ హిందువులతో సహా, అన్ని మతవర్గాలలో అవిద్య, దారిద్ర్యం ఆవరించిన శ్రేణులలో అధికసంతానం కనిపిస్తుంది.

ఒకస్థితిని పేర్కొన్న మాత్రం చేత దానిని అర్థం చేసుకోలేం. ఎటు నుంచి ఎటు పోతున్న గతిలో ఆ స్థితి ఉన్నది అని తెలియాలి. ముస్లిముల జనాభా 43 శాతం పెరిగింది, అన్నంత మాత్రాన, దశాబ్ది పెరుగుదల రేటు, దాని వృద్ధి పతనాలు అర్థం కావు. 1951–1961 మధ్య కాలంలో, హిందువుల జనాభా 20.7 శాతం పెరిగితే, ముస్లిములది 32.7 శాతం పెరిగింది. 1961–71 మధ్య పదేళ్లలో హిందువులు 23.7 శాతం, ముస్లిములు 30.7 శాతం పెరిగారు. 1991–2001 పదేళ్లలో హిందువులు 19.9 శాతం, ముస్లిములు 29.4 పెరిగారు. 2001–11 మధ్య కాలంలో హిందువులు 16.7 శాతం, ముస్లిములు 24.7 శాతం పెరిగారు. ముస్లిముల జనాభా పెరుగుదల రేటు 1990 దశకం నుంచి క్రమంగా తగ్గుతూ వస్తోంది. అంటే ధోరణి తరుగుదల దిశగా ఉన్నదన్న మాట. ప్రస్తుతానికి ఇంకా, అది హిందువుల పెరుగుదల కంటె అధికంగా ఉండవచ్చు. కానీ, అతి త్వరలోనే రెండు జనాభావర్గాల మధ్య పెరుగుదల రేటులో వ్యత్యాసం తరిగిపోతుంది. 2021 జనాభా లెక్కల సేకరణ జరగలేదు కానీ, జరిగి ఉంటే దాని ఫలితాలలో ఇదే ధోరణిని, మరింత తరుగుదలను చూసేవాళ్లము.

ఈ సందర్భంలో ఒక ప్రశ్న వేసుకోవాలి. జనాభా పెరుగుదల రేటును మతాల వారీగా మాత్రమే ఎందుకు చూడాలి? హిందువులలోని అన్ని కులాలలో జనాభా పెరుగుదల రేటు సమానంగా ఉందా? జనాభా పెరుగుదల రేటు ఎక్కువగా ఉన్న కులాలను తక్కినవారు దోషులుగా చూడాలి. విద్యాసంస్కారాలకు, ఆర్థిక స్థితిగతులకు సంతానానికి సంబంధం ఉంది కాబట్టి, సహజంగానే అగ్రకులాలలో జనాభా పెరుగుదల రేటు తగ్గిపోతూ వస్తుంది. అణగారిన కులాలలో ఇంకా అధికసంతానం కొనసాగుతూ ఉంటుంది. బిహార్‌లో 2023లో నిర్వహించిన కులగణనలో షెడ్యూల్డు కులాల వారీ జనాభా 2011 జనాభా లెక్కల నాటి 16 శాతం నుంచి 19.5 శాతానికి పెరిగింది. అదే ముస్లిముల జనాభా 2011 నాటి 16.9 శాతం నుంచి 17.7 శాతానికి మాత్రమే పెరిగింది. అంటే బిహార్‌లో ముస్లిముల జనాభా పెరుగుదల రేటు కంటె షెడ్యూల్డు కులాల వారి జనాభా పెరుగుదల రేటు ఎక్కువ. కులగణన దేశవ్యాప్తంగా జరిగితే, జనాభా పెరుగుదలలోని అనేక విశేషాలు తెలుస్తాయి.

మధ్యంతర ఆర్థికపత్రంలోని అంకెలు చూసి హడావుడి చేసిన నాయకులు, మీడియా ముఖ్యమైన మరికొన్ని వివరాలను చూడనే లేదు, చూసినా విస్మరించారు. మెజారిటీ మతస్థుల జనాభా పెరుగుదల రేటు తగ్గిపోవడం ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్న ధోరణి అట. అది ప్రశంసనీయమైన పరిణామం అట. మైనారిటీల జనాభా తరిగిపోవడాన్ని ప్రతికూల అంశంగా పరిగణించిన ఆ పత్రం, దక్షిణాసియాలోని బంగ్లాదేశ్, పాకిస్థాన్, శ్రీలంక, భూటాన్, అఫ్ఘానిస్తాన్ దేశాల ధోరణిని తప్పుపట్టింది. ఆ దేశాల్లో మెజారిటీ జనాభా పెరుగుదల రేటు ఎక్కువుంది. మన పొరుగుదేశాల్లో ఒక మాల్దీవుల్లో మాత్రమే మెజారిటీ జనాభా తగ్గింది. చుట్టుపక్కల దేశాల్లో మైనారిటీలకు ప్రతికూల వాతావరణం ఉండడం వల్లనే, వారు భారత్‌ను ఆశ్రయిస్తున్నారని ఆ పత్రం చెప్పింది. భారతదేశంలో సర్వమతస్థులకు, ముఖ్యంగా మైనారిటీలకు అనుకూల వాతావరణం ఉన్నదని ఆ పత్రం భావం. ఆ వాస్తవాన్ని ఎన్నికల సందర్భంగా మైనారిటీలపై ప్రతికూలంగా ఎక్కుపెట్టడం విచారకరం. ప్రధానమంత్రి కార్యాలయానికి చెందిన గణాంకపత్రానికి సాక్షాత్తూ ప్రధాని ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీనుంచి, అనుకూల మీడియానుంచి తప్పుడు వ్యాఖ్యానాలు వస్తున్నాయంటే, ఇక వాస్తవాలను గుర్తించడం ఎంత కష్టం?

■ కె. భారత్ బాబు



పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో



రైల్వేస్టేషన్‌లో..



గన్నవరం విమానాశ్రయంలో

కిటకిట..!

ఓట్ల పండక్కి వచ్చేవారు, వెళ్లేవారితో విజయవాడ నగరం శనివారం కిటకిటలాడింది. ఓవైపు పండిట్ నెహ్రూ బస్టాండ్ రద్దీగా కనిపించగా, మరోవైపు విజయవాడ రైల్వేస్టేషన్ బిజబిజీగా మారింది. ఇక ఎల్లలు దాటి ఎన్నికలకు వచ్చిన వారితో గన్నవరం విమానాశ్రయం కళకళలాడింది. హైదరాబాద్ నుంచి సొంత వాహనాల్లో వచ్చేవారితో టోల్ ప్లాజాల వద్ద వాహనాలు క్యూ కట్టాయి.



ఓట్ల పండుగ

రేపే పోలింగ్.. అన్ని ఏర్పాట్లు పూర్తి



ఇందిరాగాంధీ స్టేడియంలో ఏర్పాట్లు

- జిల్లావ్యాప్తంగా పోలింగ్ సిబ్బందికి విధుల కేటాయింపు
- నేడు ఈవీఎంల అందజేతకు అన్ని ఏర్పాట్లు
- రేపు ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్
- 7 గంటల నుంచి పోలింగ్ ప్రక్రియ ప్రారంభం
- మొబైల్ ఫోన్లకు అనుమతి నో
- అన్ని కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

అర్బన్‌లో 80, గ్రామాల్లో 90 శాతం పోలింగ్ లక్ష్యం

జిల్లా ఎన్నికల అధికారి ఢిల్లీరావు వెల్లడి

ప్రచారం ముగిసింది. సమరానికి సర్వం సన్నద్ధమైంది. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గ పోలింగ్ కేంద్రాల్లోని ఎన్నికల అధికారులు, సిబ్బందికి ఆదివారం ఈవీఎంలను అందజేయనున్నారు. ఇందుకోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఎక్కడికక్కడ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సోమవారం నాటి పోలింగ్‌కు ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందురోజే తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందుకోసం భారీగా పోలింగ్, పోలీస్ సిబ్బందిని రంగంలోకి దింపడంతో ఎక్కడచూసినా ఓట్ల పండుగ కనిపిస్తుంది.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : ఎన్నికలకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. జిల్లావ్యాప్తంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఆదివారం పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది ఈ సెంటర్లకు చేరతారు. ఆర్వోల పర్యవేక్షణలో ఈవీఎం యూనిట్లను, వీవీ ప్యాట్లను, ఇతర ఎలక్షన్ స్టేషనరీ తీసుకుంటారు. మధ్యాహ్న భోజనం అనంతరం ఎస్కార్ట్ మధ్య సిబ్బందిని ఆర్టీసీ బస్సుల్లో ఆయా పోలింగ్ స్టేషన్లకు తరలిస్తారు. పోలింగ్ సిబ్బందికి రాత్రి బస, భోజనాలు ఆ పోలింగ్ కేంద్రంలోనే ఉంటాయి. జిల్లావ్యాప్తంగా 720 పోలింగ్ కేంద్రాల్లో 1,874 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. 13,901 మంది పోలింగ్ సిబ్బందికి డ్యూటీలు కేటాయించారు. ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఇప్పటికే ర్యాండమైజేషన్ విధానంలో ఈవీఎంలను కేటాయించారు. ఆదివారం వీటిని తెరుస్తారు. విజయవాడ పార్లమెంట్ పరిధిలో మొత్తంగా 2,147 బ్యాలెట్ యూనిట్లు (బీయూ), 2,147 కంట్రోల్ యూనిట్లు (సీయూ) 2,324 వీవీ ప్యాట్లను అందించనున్నారు.

అంతా సిద్ధం : కలెక్టర్ ఢిల్లీరావు

ఎన్నికలకు సర్వంసిద్ధం చేశామని జిల్లా ఎన్నికల అధికారి ఢిల్లీరావు తెలిపారు. సోమవారం ఉదయం 5.30 గంటలకు మాక్‌పోలింగ్ ప్రారంభమవుతుందని, 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని వివరించారు. నగరంలోని డీపీఆర్వో కార్యాలయం మీడియా సెంటర్‌లో శనివారం ఆయన మాట్లాడారు. 13వేల పైగా సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉంటారన్నారు. వారిని తరలించడానికి 459 వాహనాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి వాహనానికి జీపీఎస్‌ను అనుసంధానం చేశామన్నారు. జిల్లాను 176 సెక్టార్లు, 186 రూట్లుగా విభజించామని వివరించారు. పోలింగ్ సిబ్బంది, అధికారులు ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. విజయవాడ లోక్‌సభ నియోజకవర్గంలో 17 మంది, విజయవాడ సెంట్రల్ అసెంబ్లీకి 20 మంది పోటీలో ఉండటంతో రెండు బ్యాలెట్ యూనిట్లను ఉపయోగిస్తున్నామని తెలిపారు.

17.04 లక్షల మంది ఓటర్లు

జిల్లాలో మొత్తం 17లక్షల4వేల మంది ఓటర్లు ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారి ఢిల్లీరావు చెప్పారు. ఇందులో 16లక్షల86వేల ఓటర్లకు ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ (వీఐఎస్)లు పంపిణీ చేశామన్నారు. వివిధ కారణాల వల్ల వీఐఎస్ పంపిణీ జరగని ఓటర్ల కోసం ఏఎస్‌డీ (అబ్సెంట్, షిఫ్టెడ్, ఎక్స్‌పైర్డ్, డూప్లికేట్) జాబితాలను పోలింగ్ కేంద్రాలవారీగా రూపొందించామని తెలిపారు. జిల్లాలో రీపోలింగ్‌కు అవకాశం లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు. 65-70 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌క్యాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో 100 శాతం వెబ్‌క్యాస్టింగ్ ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సీఏపీఎఫ్ ఇతర వీడియోగ్రఫీ ఉంటుందన్నారు. ఈవీఎంల్లో ఎలాంటి సాంకేతిక సమస్యలు వచ్చినా వెంటనే సరిచేయడానికి బెల్ కంపెనీకి చెందిన ముగ్గురు ఇంజనీర్లను ప్రతి నియోజకవర్గంలో అందుబాటులో ఉంచుతున్నామన్నారు. విజయవాడ తూర్పు, సెంట్రల్, పశ్చిమ, మైలవరం నియోజకవర్గాల ఈవీఎంలను భద్రపరచడానికి నోవా, నిమ్రా కళాశాలల్లో 27 స్ట్రాంగ్‌రూమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. అర్బన్‌లో 78-80, గ్రామీణ ప్రాంతాల్లో 88-90 శాతం ఓటింగే లక్ష్యంగా స్వీప్ కార్యక్రమాలను నిర్వహించామన్నారు.

ప్రచారానికి తెర.. ప్రలోభాల ఎర..

జిల్లాలో వైసీపీ నగదు, మద్యం పంపిణీ

- ఒక్కో ఓటు రూ.2 వేల నుంచి రూ.5 వేలకు..
- ఇప్పటికే భారీగా ఖర్చుచేసిన వైసీపీ అభ్యర్థులు
- అసెంబ్లీ అభ్యర్థి రూ.30 కోట్లు, ఎంపీ అభ్యర్థి రూ.60 కోట్ల ఖర్చు

(విజయవాడ, ఆంధ్రజ్యోతి) : ప్రచార పర్వం ముగిసింది. ఇక ప్రలోభాలపర్వం మొదలైంది. ఈ విషయంలో వైసీపీ నేతలు ముందంజలో ఉన్నారు. ఇప్పటికే తొలి విడత నగదు పంపిణీని పూర్తి చేసిన వైసీపీ నాయకులు మలి విడత శనివారం సాయంత్రం నుంచే మొదలుపెట్టారు. నిఘా అధికారులను తప్పుదోవ పట్టించేందుకు ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులపై వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారు. మైలవరం టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వసంత కృష్ణప్రసాద్‌ను లక్ష్యంగా చేసుకుని ఆయన సన్నిహితుల ఇళ్లలో డబ్బు ఉందంటూ ప్రచారం చేస్తున్నారు. రెండు జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల వైసీపీ నాయకులు ఇదే రకమైన ఎత్తుగడలను అనుసరిస్తున్నారు. ప్రత్యర్థులపై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయడం, సందట్లో సడేమియాలా ఈ హడావిడిలో వారే డబ్బు పంచేయడం చేస్తున్నారు. నగదు, మద్యం పంపిణీ విచ్చలవిడిగా జరుగుతోంది. వైసీపీ అభ్యర్థుల ఒక్కొక్కరి ఖర్చు రూ.30 కోట్లు దాటినట్టు సమాచారం. పార్లమెంట్ అభ్యర్థులైతే అంతకు రెట్టింపు ఖర్చు చేశారంటున్నారు.

- మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని ఓ అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న వైసీపీ అభ్యర్థి ప్రచారానికి రోజుకు రూ.25 లక్షలు ఖర్చు చేశారు. కేటరింగ్ కాంట్రాక్టరుకే ఆయన రోజుకు రూ.50 వేల వరకు చెల్లించారు. ఆయన ప్రచారానికి వెళ్లిన సమయంలో హారతులు పట్టేందుకు మహిళలకు ఒక్కొక్కరికీ రూ.20 వేలు ఇచ్చినట్లు సమాచారం.
- గుడివాడ నియోజకవర్గంలో శుక్రవారం సాయంత్రం నుంచే వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున ఓటర్లకు నగదు పంపిణీ మొదలుపెట్టారు. ఒక్కో ఓటుకు రూ.5 వేల వరకు ఇస్తున్నట్లు సమాచారం.
- మైలవరం నియోజకవర్గంలో శుక్రవారం సాయంత్రం నుంచి నగదు, మద్యం పంపిణీ ఊపందుకుంది. జగ్గయ్యపేట, నందిగామల్లోనూ మద్య ప్రవాహం ఎక్కువగా ఉంది.
- విజయవాడ తూర్పు, సెంట్రల్ నియోజకవర్గాల్లో అభ్యర్థులు భారీ ఎత్తున నగదు పంపిణీ చేస్తున్నారు. తూర్పులో ఓటుకు రూ.2 వేల వరకు ఇస్తుండగా, సెంట్రల్‌లో అదే స్థాయిలో పంపిణీ చేస్తున్నారు. సెంట్రల్‌లో కుక్కర్లు, హాట్‌బాక్సుల కూపన్లు అదనం.
- విజయవాడ తూర్పులోని కృష్ణలంక ఎం హోటల్ వద్ద వైసీపీ నాయకులు శుక్రవారం పట్టపగలే డబ్బు పంపిణీకి తెరతీశారు. ఓటరు స్లిప్పులు ఇచ్చే సాకుతో ఓటుకు రూ.2 వేల చొప్పున పంపిణీ చేశారు.
- పెనమలూరు నియోజకవర్గంలో శుక్రవారం ఉదయం ఓటరు స్లిప్పులు ఇచ్చే సాకుతో ఇంటింటికీ వెళ్లిన వైసీపీ నేతలు స్లిప్పులతో పాటు ఓటుకు రూ.2 వేల చొప్పున లెక్కగట్టి ముట్టజెప్పారు.



సెంట్రల్ సీపీఎం అభ్యర్థి ప్రచార వాహనానికి మైకుల తొలగింపు

మరో డ్రామా

ఇంకోసారి దుట్టాను కలిసిన వల్లభనేని వంశీ

- ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ఆసుపత్రికి..
- రోగులను పరీక్షిస్తున్న సమయంలో వంశీ రాక
- అయిష్టంగా ఆహ్వానించిన డాక్టర్ దుట్టా రామచంద్రరావు
- వంశీతో చేయి కలిపేందుకు విముఖత

బలవంతంగా లాక్కుని కరచాలనం చేసిన వంశీ



వంశీతో అయిష్టంగా చేతులు కలుపుతున్న దుట్టా రామచంద్రరావు

(విజయవాడ-ఆంధ్రజ్యోతి) : కనుచూపు మేరలో ఓటమి కనిపిస్తుంటే గెలుపు కోసం ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్నీ చేస్తున్నారు గన్నవరం వైసీపీ అభ్యర్థి వల్లభనేని వంశీ. కాపు సామాజికవర్గంలో పట్టున్న వైసీపీ నేత డాక్టర్ దుట్టా రామచంద్రరావును ప్రసన్నం చేసుకునేందుకు చివరి నిమిషం వరకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అందులో భాగంగా శనివారం హనుమాన్ జంక్షన్‌లోని దుట్టా ఆసుపత్రికి వెళ్లారు. ఆ సమయంలో దుట్టా ఓపీలో రోగులను పరీక్షిస్తున్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా తన అల్లుడు శివభరత్‌రెడ్డితో కలిసి వచ్చిన వంశీని చూసి షాకైన దుట్టా అయిష్టంగానే ఆహ్వానించారు. తనకు మద్దతు ఇవ్వాలని కోరిన వంశీకి దుట్టా నుంచి ఎలాంటి హామీ లభించలేదు. వెనుదిరిగే సమయంలో దుట్టాతో కరచాలనం చేసేందుకు ప్రయత్నించగా, విముఖత చూపారు. దీంతో వంశీ బలవంతంగా దుట్టా చేయిని తీసుకుని కరచాలనం చేసి వెనుదిరిగారు.

సఫలమా..? విఫలమా..?

గన్నవరం నియోజకవర్గంలో డాక్టర్ దుట్టా రామచంద్రరావుకు మంచి పేరుంది. కాపు సామాజికవర్గంలో పట్టు ఉంది. దివంగత నేత వైఎస్సార్‌కు సన్నిహితుడు. దుట్టా.. తొలుత కాంగ్రెస్‌లో, ఆ తర్వాత వైసీపీలో కొనసాగుతున్నారు. 2014లో వంశీ టీడీపీ అభ్యర్థిగా, దుట్టా వైసీపీ అభ్యర్థిగా పోటీపడ్డారు. ఆ సమయంలో దుట్టా రామచంద్రరావును వంశీ నానా దుర్భాషలాడారు. అప్పటి నుంచి ఇద్దరి నడుమ పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. ఆ తర్వాత వంశీ టీడీపీ నుంచి వైసీపీలోకి వచ్చారు. అప్పటి నుంచి దుట్టా వైసీపీలో సైలెంట్‌గా ఉండిపోయారు. 2021లో స్థానిక సంస్థల ఎన్నికల్లో దుట్టా కుమార్తె సీతారామలక్ష్మి ఉంగుటూరు నుంచి జెడ్పీటీసీగా ఎన్నికై జెడ్పీ చైర్మన్ రేసులో నిలిచారు. అయితే, వంశీ కారణంగా ఆమెకు ఆ పదవి దక్కకుండాపోయింది. ఇన్ని పరిణామాల తర్వాత వంశీ మళ్లీ దుట్టా కుటుంబ ఆశీస్సుల కోసం పాకులాడటం గమనార్హం. అయితే, వంశీతో చేతులు కలిపేందుకు దుట్టా ససేమిరా.. అంటున్నారు. దీంతో వంశీ తెలివిగా ఆయన కుమార్తె, అల్లుడిని తనవైపు తిప్పుకొని వారితో కలిసి ప్రచారం చేస్తున్నారు. ఆఖరి ప్రయత్నంగా శనివారం దుట్టాను కలిసేందుకు వంశీ వెళ్లారు. కానీ, వంశీ ప్రయత్నాలు ఫలించినట్లు కనిపించలేదు. వంశీకి తన తండ్రి మద్దతు తెలిపారని దుట్టా కుమార్తె సీతారామలక్ష్మితో ప్రకటన చేయించారు. కొద్దిసేపటికే దుట్టా రామచంద్రరావు అన్న కుమారుడు దుట్టా శివనారాయణ మరో ప్రకటన చేస్తూ వంశీ డ్రామాలు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు.

వంశీ డ్రామాలను నమ్మొద్దు : దుట్టా శివనారాయణ

'ఎన్నికల్లో గెలుపు కోసం వల్లభనేని వంశీ కొత్త డ్రామాలకు తెరతీశారు. కాపు సోదరులెవరూ వంశీ డ్రామాలను విశ్వసించొద్దు. డాక్టర్ దుట్టా రామచంద్రరావు రోగులను చూస్తున్న సమయంలో వంశీ ముందస్తు సమాచారం లేకుండా వచ్చారు. గతంలో పలుమార్లు దుర్భాషలాడి, వ్యక్తిగతంగా రాజకీయంగా ఎన్నో అవమానాలకు గురిచేసిన వంశీ ఇప్పుడు గెలుపు కోసం కొత్త నాటకానికి తెరలేపారు. మద్దతు తెలపమని వంశీ కోరినప్పటికీ రామచంద్రరావు ఒప్పుకోలేదు. వంశీని ఎన్నికల్లో ఘోరంగా ఓడించడమే లక్ష్యంగా కాపు సోదరులు, దుట్టా అభిమానులు పనిచేయాలని కోరుతున్నా.' అని దుట్టా రామచంద్రరావు కుటుంబ సభ్యుడు దుట్టా శివనారాయణ అన్నారు.

ఎన్టీఆర్ జిల్లాలో ఎన్నికలకు సర్వం సన్నద్ధం



- 8వేల మందితో బందోబస్తు..180 క్రిటికల్ పోలింగ్ బూత్‌లు
- గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక ఫోకస్
- కర్ణాటక, తమిళనాడు నుంచి బలగాల రాక
- సిబ్బందికి సహాయకులుగా మాజీ సైనికులు
- 115 ప్రాంతాల్లో ప్రత్యేకంగా సీసీ కెమెరాల ఏర్పాటు
- 'ఆంధ్రజ్యోతి'తో సీపీ రామకృష్ణ

(ఆంధ్రజ్యోతి - విజయవాడ)

ఎన్టీఆర్ జిల్లాలో పోలింగ్‌కు పోలీసు యంత్రాంగం సర్వ సన్నద్ధం చేసుకుంది. ఎక్కడెక్కడ ఎంతెంత బందోబస్తును ఉపయోగించాలో లెక్కలు తేల్చింది. జిల్లాలో గ్రామీణ ప్రాంతాలు, పోరు ఉత్కంఠంగా ఉన్న ప్రదేశాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. గడచిన ఎన్నికల వరకు సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించిన ఎన్నికల కమిషన్ ఈసారి వాటిని తొలగించింది. ఆ స్థానంలో క్రిటికల్, నార్మల్ అనే కేటగిరీలను తీసుకొచ్చింది. జిల్లాలో సోమవారం జరిగే పోలింగ్‌కు చేసిన బందోబస్తు ఏర్పాట్లను పోలీసు కమిషనర్ పీహెచ్‌డీ రామకృష్ణ 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.

పోలింగ్ బందోబస్తుకు ఎంతమందిని ఉపయోగిస్తున్నారు?

జవాబు: జిల్లాలో ఎన్నికల విధులకు మొత్తం 8వేల మందిని బందోబస్తుకు ఉపయోగిస్తున్నాం. వారిలో 5వేల మంది సివిల్ పోలీసులు ఉంటారు. ఏపీఎస్పీకి చెందిన పది బెటాలియన్లు బందోబస్తు విధుల్లో ఉంటాయి. ఇది కాకుండా కర్ణాటక, తమిళనాడు నుంచి పోలీసులను రప్పించాం. కర్ణాటక హోంగార్డు (కేహెచ్‌జీ) 334 మంది వచ్చారు. తమిళనాడు నుంచి హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు 166 మంది వచ్చారు. 13 కంపెనీలకు చెందిన పారామిలటరీ బలగాలు వచ్చాయి. ఒక్కో కంపెనీలో 108 మంది సిబ్బంది ఉంటారు. సీఆర్పీఎఫ్, సీఐఎస్ఎఫ్, నాగాలాండ్ స్పెషల్ పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం. జిల్లా మొత్తం 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. అన్ని మద్యపాన దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు మూసివేయాలి.

జిల్లాలో ఉన్న క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు ఎన్ని?

జవాబు: కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనల ప్రకారం క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను గుర్తించాం. ఇదివరకు సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక అని పోలింగ్ కేంద్రాలను గుర్తించేవాళ్లం. ఈసారి ఈసీ వాటిని తొలగించింది. క్రిటికల్ (క్లిష్టతరం), నార్మల్(సాధారణం) విభాగాలుగా పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని ఆదేశాలిచ్చింది. 180 క్రిటికల్ పోలింగ్‌స్టేషన్లను జిల్లాలో గుర్తించాం.

గొడవల నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికలు ఉన్నాయా?

జవాబు: సాధారణ బందోబస్తుతోపాటు ఎక్కడైనా గొడవలు, వివాదాలు జరిగితే తక్షణమే స్పందించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేశాం. మొత్తం 55 స్టాటిస్టికల్ సర్వైలెన్స్ ఫోర్స్‌లను నియమించాం. ఇవి కాకుండా అన్ని నియోజకవర్గాల్లో ప్రత్యేకంగా స్ట్రైకింగ్ ఫోర్సులను ఏర్పాటు చేశాం. ఎక్కడైనా గొడవలు జరిగితే సమాచారం అందిన వెంటనే ఐదు నిమిషాల్లో ఈ బలగాలు అక్కడికి చేరుకుంటాయి. ఇవి కాకుండా అన్ని నియోజకవర్గాల్లో 400 స్ట్రైకింగ్ ఫోర్స్‌లను ఏర్పాటు చేస్తున్నాం.

మాజీ సైనికులను విధులకు ఉపయోగించే అవకాశముందా?

జవాబు: పోలీసులు, పారామిలటరీ బలగాలతోపాటు మాజీ సైనికులు, రిటైర్డ్ పోలీసులు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ వలంటీర్లను ఉపయోగిస్తున్నాం. మాజీ సైనికులను ఆయా పోలీసు స్టేషన్ల అధికారులు నియమించుకుంటారు. మాజీ సైనికులు 300 మంది, ఎన్‌సీసీ క్యాడెట్లు 200 మంది, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు 1300 మంది, మాజీ సైనికులు 100 మంది ఎన్నికల విధుల్లో ఉంటారు. వాళ్లంతా పోలింగ్ సిబ్బందికి సహాయకులుగా ఉంటారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపు ఎవరూ నిలబడకుండా విధులు నిర్వర్తిస్తారు.

క్రిటికల్ ప్రదేశాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారా?

జవాబు: కొన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఉంటుంది. క్లిష్టతర పరిస్థితులు ఉంటాయని భావించిన చోట్ల సూక్ష్మ పరిశీలకులు ఉంటారు. ఇవి కాకుండా పోలీసు శాఖ ప్రత్యేకంగా 115 ప్రదేశాల్లో 404 పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసింది. వీటితోపాటు చెక్‌పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పోలీసు కమిషనర్ కార్యాలయం, కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేశాం.

ఇప్పటి వరకు ఎంతమంది రౌడీషీటర్లను బైండోవర్ చేశారు?

జవాబు: ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినప్పటి నుంచి జిల్లాలో 4,400 మంది రౌడీషీటర్లను బైండోవర్ చేశాం. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై ఇప్పటి వరకు 95 కేసులు నమోదు చేశాం. వాళ్లందరినీ అరెస్టు చేశాం. జిల్లాలో లైసెన్స్ కలిగిన 445 తుపాకులను స్వాధీనం చేసుకున్నాం. బ్యాంకుల్లో సెక్యూరిటీ గార్డుల వద్ద తుపాకులను మాత్రం డిపాజిట్ చేయించలేదు.

అభ్యర్థులు, ఓటర్లకు మీరు ఇచ్చే సూచన?

జవాబు: మన ప్రజాస్వామ్యంలో ఓటు చాలా ప్రధానమైనది. అది ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. ప్రజలు చాలా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. అభ్యర్థులు పోలీసులకు సహకరించాలి. ఎక్కడైనా పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి గొడవలు సృష్టించినా కఠిన చర్యలు తీసుకుంటాం. ఈ విషయంలో ఉపేక్షించే ప్రసక్తి లేదు.



ఓటేసేందుకు సొంతూళ్లకు తరలివెళుతున్న వారితో కిటకిటలాడుతున్న విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్

ఓటేసేందుకు తరలివస్తున్నారు!

- శనివారం రాత్రికి విజయవాడకు వచ్చిన 30 వేల కార్లు
- హైదరాబాద్ నుంచి లక్షన్నర మంది రాక
- బస్సులు కిటకిట.. హైవేలపై కార్లు బారులు
- రైళ్లు కిటకిట.. ప్రత్యేక రైళ్లు, అదనపు బోగీలు వేసిన రైల్వే
- విమానాలు కిటకిట.. భారీగా తరలివచ్చిన ప్రవాసులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): ఓట్ల యుద్ధానికి సంసిద్ధం అన్నట్టుగా హైదరాబాద్ నుంచి భారీ సంఖ్యలో ఉమ్మడి కృష్ణాజిల్లాకు చెందిన ఓటర్లు తరలివస్తు న్నారు. శనివారం రాత్రికి 8గంటలకు హైదరాబాద్ నుంచి 30 వేల కార్లు వచ్చిన ట్టుగా టోల్ వర్గాలు గణాంకాలను వెలువరించాయి. హైదరాబాద్ నుంచి కార్లతో అరవై ఐదో నెంబర్ జాతీయ రహదారి(ఎన్‌హెచ్-65) కిటకిటలాడిపోయింది. కిలో మీటర్ల కొద్దీ కార్లు బారులు తీరాయి. ఆర్టీసీ బస్సులు కిటకిటలాడిపోయాయి. హైదరాబాద్ నుంచి తెలంగాణా ఆర్టీసీ బస్సులు కూడా పెద్ద సంఖ్యలో వచ్చాయి. ఆర్టీసీ బస్సులు, కార్లతో జాతీయ రహదారి కిక్కిరిసిపోయింది. హైదరాబాద్ నుంచి విజయవాడ తరలి వస్తున్న ప్రయాణికులు అమలాపురం, రాజమండ్రి, కాకినాడ ప్రాంతాలకు వెళ్లటానికి వీలుగా ఆర్టీసీ అధికారులు 50 బస్సులను నడిపారు. హైదరాబాద్-విజయవాడ, సికింద్రాబాద్-విజయవాడ, బెంగళూరు- విజయవాడ, చెన్నై- విజయవాడల మధ్య రైళ్లు కిక్కిరిసి ప్రయాణించాయి. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా సికింద్రాబాద్-విజయవాడ మధ్య రైల్వే అధికారులు రెండు ప్రత్యేక రైళ్లను ఆది వారం నడపనున్నట్టు ప్రకటించారు. మచిలీపట్నం - బీదర్, విశాఖపట్నం- సికింద్రాబాద్‌ల మధ్య నడిచే రైళ్లలో అదనపు బోగీలను వేయనున్నట్టు రైల్వే అధి కారులు ప్రకటించారు. షార్జా నుంచి శనివారం ఉదయం 8.30 గంటలకు 100 మంది ప్రవాసీయులు విమా నంలో తరలివచ్చారు. అమెరికా, కెనడా, యూరప్, ఆస్ట్రేలియా నుంచి పెద్ద సంఖ్యలో హైదరాబాద్, ఢిల్లీ విమానాశ్రయాలకు వచ్చారు. వీరంతా విజయవాడకు దేశీయ విమానాల ద్వారా చేరుకున్నారు. శనివారం ఎయిర్ పోర్టులో విపరీతమైన రద్దీ నెలకొంది.



పశ్చిమ నియోజకవర్గంలో రోడ్ షో చేస్తున్న కేశినేని చిన్ని, సుజనాచౌదరి, షా నవాజ్ హుస్సేన్, వంగవీటి రాధాకృష్ణ



సెంట్రల్ నియోజకవర్గంలో రోడ్ షో చేస్తున్న కేశినేని చిన్ని, బొండా ఉమా మహేశ్వరరావు తదితరులు

జగన్‌పై ఓటుతో తిరుగుబాటుకు

జనం సిద్ధం

- ఎన్నికల ప్రచారంలో కూటమి విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని చిన్ని

వన్‌టౌన్, మే 11: ఓటుతో జగన్‌పై తిరుగుబాటుకు జనం సిద్ధంగా ఉన్నారని టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. ఎన్నికల ప్రచారం ముగింపు రోజైన శనివారం భవానీపురంలో కూటమి పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి సుజనా చౌదరి, కేంద్ర మాజీ మంత్రి షా నవాజ్ హుస్సేన్, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ, టీడీపీ నేతలు బుద్దావెంకన్న, నాగుల్‌మీరాతో కలిసి ఆయన ప్రచారం చేశారు. భవానీపురం, ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్డు, నియోజకవర్గ పరిధిలో భారీ ర్యాలీ చేశారు. ఈనెల 13న రాష్ట్రవ్యాప్తంగా కూటమికి ఓటేసి ప్రజలు ఆశీర్వదించబోతున్నారని చిన్ని అన్నారు. మంచి చేస్తే ఓటు వేయాలని జగన్ అంటున్నారని, ఐదేళ్ల వైసీపీ పాలనంతా అవినీతిమయమని, మంచికి చోటే లేదని, దీంతో ప్రజలు ఓటుతో తిరుగుబాటు చేయబోతున్నారని ఆయన పేర్కొన్నారు. చైతన్యరథంపైన ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. సుజనాచౌదరి, కేశినేని చిన్ని, నాయకులను గజమాలతో బుద్దా వెంకన్న, నాగుల్‌మీరా సత్కరించారు. ఇంద్రకీలాద్రిని అయోధ్య తరహాలో ఆధ్యాత్మిక క్షేత్రంగా మార్పు చేస్తానని సుజనా చౌదరి హామీ ఇచ్చారు. ముస్లింలకు హజ్ హౌస్ నిర్మాణం, ఎస్సీ, ఎస్టీలకు చర్చిల నిర్మాణం, కొండ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తానని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. ఎంఎస్ బేగ్, సోలంకి రాజు, అడ్డూరి శ్రీరామ్, బాడిత శంకర్, లింగం శివప్రసాద్, బేసి కంఠేశ్వరరావు, పైలా సోమినాయుడు పాల్గొన్నారు.

ధర్మానికి, అధర్మానికి మధ్య ఎన్నికలు: కేశినేని చిన్ని

- జగన్ గులకరాయి డ్రామా అట్టర్‌ఫ్లాప్: బొండా ఉమా

పాయకాపురం/అజిత్‌సింగ్‌నగర్: ఈ ఎన్నికలు వైసీపీకి, ఎన్డీయే కూటమికి మధ్య కాదు. ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్నాయని టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని) విమర్శించారు. కూటమి సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావుతో కలిసి సెంట్రల్ నియోజకవర్గంలోని కండ్రిక కాలనీ, పైపులరోడ్డు, డాబాకొట్లు ప్రాంతాల్లో ఆయన రోడ్‌షో నిర్వహించారు. సైకిల్ గుర్తుపై ఓట్లేసి ఎమెల్యేగా బొండా ఉమా, ఎంపీగా తనను గెలిపించాలని ఆయన కోరారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో అంతా విధ్వంసమే జరిగిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఎంత అవసరమో ప్రజలకు వివరించారు. విజయవాడ పార్లమెంట్ పరిధిలో సామాన్యుల జీవన ప్రమాణాలు పెంపొందించడానికి ప్రాధాన్యం ఇస్తానని చిన్ని హామీ ఇచ్చారు. జగన్, వెలంపల్లి ఆడిన గులకరాయి డ్రామా అట్టర్ ఫ్లాప్ అయిందని బొండా ఉమా విమర్శించారు. అమాయకుల్ని ఇరికించి బలి చేయాలనుకున్నారని, కానీ నిజం గెలిచి వాళ్లు తీసుకున్న గోతిలో వాళ్లే పడ్డారని అన్నారు. ఈ ఎన్నికల్లోనూ వైసీపీ అట్టర్‌ఫ్లాప్ కానుందని జగన్‌ను ఇంటికి పంపించడానికి ప్రజలు ఫిక్స్ అయిపోయారని అన్నారు. గొట్టుముక్కల రఘురామరాజు, ఘంటా కృష్ణమోహన్, పరుచూరి ప్రసాద్, దాసరి కనకారావు, పిరియా సోమేశ్వరరావు బొండా ఉమా కుమారులు బొండా సిద్ధార్థ, రవితేజ తదితరులు పాల్గొన్నారు.



జనసేన, ఐటీ ఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న వసంత కృష్ణప్రసాద్

రాష్ట్రానికి, ఐటీ పరిశ్రమకు
చంద్రబాబు ఎంతో అవసరం

ఇబ్రహీంపట్నం, మే 11: ఇప్పుడున్న పరిస్థితుల్లో రాష్ట్రానికి, ఐటీ పరిశ్రమ అభివృద్ధికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఎంతో అవసరమని టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి మైలవరం అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్ స్పష్టం చేశారు. కొండపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ అక్కల రామ్మోహన్‌రావు (గాంధీ) ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, ఐటీ ఉద్యోగులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడారు. కూటమి ఏర్పాటులో పవన్ కల్యాణ్ ముందుచూపు అందరికీ ఆదర్శమన్నారు. ఐటీ పరిశ్రమలను చంద్రబాబు రాష్ట్రానికి రప్పించగలరన్నారు. నిరుద్యోగులకు ఇక్కడే ఉద్యోగ అవకాశాలు ఉంటాయని ఆయన భరోసా ఇచ్చారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టగల సత్తా చంద్రబాబుకు మాత్రమే ఉందన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ సారథ్యంలో చంద్రబాబును మరోసారి ముఖ్యమంత్రిని చేద్దామని సైకిల్ గుర్తుకు ఓట్లు వేయించాలని వసంత కోరారు.

జగన్‌కూ హిట్లర్‌కు పట్టిన గతే



మాట్లాడుతున్న దేవినేని ఉమా

నందిగామ: హిట్లర్‌కు పట్టిన గతే ముఖ్యమంత్రి జగన్‌కూ పట్టబోతుందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. చరిత్రలో జగన్ వంటి హీనమైన ముఖ్య మంత్రి మరొకరు లేరన్నారు. ఒక్క అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ తన పాలనతో ప్రజలను ఇక్కట్లకు గురి చేశాడన్నారు. ల్యాండ్, శాండ్, వైన్ల దోపిడీతో కోట్లు కొల్లగొట్టారన్నారు. ప్రజా రాజధాని అమరావతిని నిర్వీర్యం చేశాడన్నారు. బాబాయి కేసులో సొంత చెల్లి షర్మిల, సునీత వేస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఉమా డిమాండ్ చేశారు. టీడీపీ హయాంలో నిర్మాణం తుది దశకు చేరిన ఎత్తిపోతల పథకాల ను జగన్ పూర్తి చేయకుండా శిథిలావస్థకు చేర్చాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. 41 వందల కోట్లతో చింతలపూడి పథకాన్ని చాలా వరకు పూర్తి చేశామని మిగిలినది పూర్తి చేయకపోవడం వల్ల నందిగామ, మైలవరం, తిరువూరు, దెందులూరు, గోపాలపురం సహా ఏడు నియోజకవర్గాలకు సాగునీరు అందించలేక పోతున్నారని అన్నారు. చంద్ర బాబు ముందుచూపుతో ఈ పథకాల నిర్మాణానికి ముందుకు వచ్చార న్నారు. వైసీపీ పాలనలో ఒక్క సాగునీటి ప్రాజెక్టునైనా పూర్తి చేయలేద న్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే పోలవరం పూర్తవుతుం దన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి కూటమిని గెలిపించాలని ఉమా కోరారు. రాష్ట్ర భవిష్యత్ బాగుండాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడమే మార్గమన్నారు.

ఎన్టీఆర్ జిల్లాలో..
28 మోడల్ పోలింగ్ కేంద్రాలు

- ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రతి నియోజకవర్గంలో హరిత, యువ, పింక్, విభిన్న ప్రతిభావంతుల పోలింగ్ కేంద్రాలు

కృష్ణలంక, మే 11: ఓటర్లకు సౌకర్యవంతంగా, ఆహ్లాదకరంగా ఉండేలా 28 మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఎన్టీఆర్ జిల్లా ఎన్నికల యంత్రాంగం శ్రీకారం చుట్టింది. ఈనెల 13వ తేదీన ఓటు హక్కును వినియోగించుకొనేందుకు పోలింగ్ కేంద్రాల వైపు అడుగులు వేసేలా, పోలింగ్ శాతాన్ని పెంచేందుకు చేపట్టిన వినూత్న కార్యక్రమాల్లో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ఒక హరిత, యువ, పింక్, విభిన్న ప్రతిభావంతుల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ ఢిల్లీరావు ఇంతకు ముందు చెప్పినట్టుగానే ఈ ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్కో హరిత పోలింగ్ కేంద్రం సేవలందిస్తుంది. ఒక్కో నియోజకవర్గంలో ఒక్కో యువ, పింక్, విభిన్న ప్రతిభా వంతుల ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రశాంత వాతావ రణంలో స్వేచ్ఛాయుతంగా ఎన్నికల నిర్వహణతో పాటు ఓటింగ్ శాతాన్ని పెంచేం దుకు అన్ని వర్గాలను ఉత్తేజితులను చేస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. మిగిలిన పోలింగ్ స్టేషన్లతో పోల్చితే ఈ పోలింగ్ కేంద్రాలు వివిధ రకాల సౌకర్యాలతో ప్రత్యేకతను చాటనున్నాయి.



పింక్ పోలింగ్ కేంద్రాల ప్రత్యేకత

సమాజంలో తమకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న మహిళలకు గౌరవం కల్పిస్తూ స్త్రీ శక్తిని చాటిచెబుతూ మహిళలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా వారిని జాగృతం చేసేందుకు ప్రత్యేకంగా పింక్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో అధికారులు, సిబ్బంది అందరూ మహిళలే ఉంటారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో కనీసం ముందుభాగంలో పింక్ కలర్‌తో పెయింటింగ్ చేస్తారు. మహిళా స్వీప్ కార్యక్రమాల పోస్టర్లు ఉంటాయి. స్త్రీ శక్తిని చాటిచెప్పే నినాదాలను ప్రదర్శిస్తారు. క్రెచ్‌తో సహా నిరీక్షణ గది ఉంటుంది. మహిళా మరుగుదొడ్లు అందుబాటులో ఉంటాయి. ఓటు వేసి తిరిగి వెళ్తున్నప్పుడు మహిళలందరికీ రెడ్ రోజ్ అందిస్తారు.

పింక్ పోలింగ్ కేంద్రాలివే..

- తిరువూరు నియోజకవర్గంలో పీఎస్‌నెం.45, జడ్పీహెచ్ఎస్, గంపలగూడెం
- విజయవాడ పశ్చిమలో పీఎస్‌నెం.114, టాన్నర్ మెమోరియల్ హైస్కూల్, చిట్టినగర్
- విజయవాడ సెంట్రల్‌లో పీఎస్ నెం.183, ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ గవర్నమెంట్ కళాశాల
- విజయవాడ తూర్పులో పీఎస్ నెం.56, ఆంధ్రా లయోలా కళాశాల
- మైలవరంలో పీఎస్ నెం.266, గ్రామ సచివాలయం-1(పంచాయతీ కార్యాలయం), గొల్లపూడి
- నందిగామలో పీఎస్ నెం.87, జెడ్‌పీహెచ్ఎస్, నందిగామ
- జగ్గయ్యపేటలో పీఎస్ నెం.53, ఎంపీపీ స్కూల్, దుర్గాపురం, జగ్గయ్యపేట

విభిన్న ప్రతిభావంతుల కోసం..

విభిన్న ప్రతిభావంతుల పోలింగ్ కేంద్రాల్లో అధికారులు సిబ్బంది అంతా విభిన్న ప్రతిభావంతులే ఉంటారు. తామెవరికీ తీసిపోమని చాటిచెప్పేందుకు, విభిన్న ప్రతిభావంతులందరూ ఓటు హక్కును వినియోగించుకొనేలా వారిలో స్ఫూర్తిని నింపే లక్ష్యంతో ఈ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. చక్రాల కుర్చీలు, ర్యాంప్, వలంటీర్లు వంటి సౌకర్యాలు ఈ కేంద్రాల్లో ఉంటాయి. ఈ కేంద్రాల్లోను చల్లని తాగునీరు, మరుగుదొడ్లు వంటి వసతులు కల్పిస్తారు.

విభిన్న ప్రతిభావంతుల పోలింగ్ కేంద్రాలివే..

- తిరువూరులో పీఎస్ నెం.89, జడ్పీహెచ్ఎస్ (బాలికలు), తిరువూరు
- విజయవాడ పశ్చిమలో పీఎస్ నెం.37, హజరత్ సయ్యద్ గాలిబ్ షాహెద్ దర్గా మేనేజింగ్ కమిటీ షెడ్, భవానీపురం
- విజయవాడ సెంట్రల్‌లో పీఎస్ నెం. 258, నిర్మలా హైస్కూల్, పటమట
- విజయవాడ తూర్పులో పీఎస్ నెం.258, నిర్మలా హైస్కూల్, పటమట
- మైలవరంలో పీఎస్‌నెం.114, ఎంపీపీ స్కూల్, వెంకటాపురం, జి.కొండూరు
- నందిగామ నియోజకవర్గంలో పీఎస్ నెం.74, జెడ్‌పీహెచ్ఎస్, ఐతవరం, నందిగామ రూరల్
- జగ్గయ్యపేటలో పీఎస్ నెం.32, ఎంపీఏపీ సెంటర్ స్కూల్, ముక్త్యాల రోడ్, జగ్గయ్యపేట

యువ ఓటర్లు ఎక్కువగా ఉన్నచోట..

యువ ఓటర్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేకంగా యువ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. ఈ కేంద్రాల్లో ప్రిసైడింగ్ ఆఫీసర్(పీవో), సహాయ ప్రిసైడింగ్ ఆఫీసర్ (ఏపీఓ)లతో పాటు ఇతర పోలింగ్ సిబ్బంది అందరూ యువతీయువకులే ఉంటారు. యువ ఓటర్లను, తొలిసారిగా ఓటు హక్కు పొందిన వారిని జాగృతం చేసి, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకొనేలా చేయడం ఈ యువ పోలింగ్ కేంద్రాల లక్ష్యం. ఈ కేంద్రాల్లోను చల్లని తాగునీరు, మరుగుదొడ్లు ఉంటాయి.

యువ పోలింగ్ కేంద్రాలివే..

- తిరువూరునియోజకవర్గంలో పీఎస్ నెం.212, జడ్పీహెచ్ఎస్ స్కూల్, ఎ.కొండూరు
- విజయవాడ పశ్చిమలో పీఎస్ నెం.80, గవర్నమెంట్ జూనియర్ కళాశాల (ఉర్దూ), విద్యాధరపురం
- విజయవాడ సెంట్రల్‌లో పీఎస్ నెం.38, ఆంధ్రప్రభ కల్యాణ మండపం
- తూర్పులో పీఎస్ నెం.148, ఏపీఎస్ఆర్ఎంసీహెచ్ స్కూల్, కృష్ణలంక
- మైలవరంలో పీఎస్ నెం.203, ఎంపీపీ స్కూల్, జూపూడి, ఇబ్రహీంపట్నం
- నందిగామలో పీఎస్ నెం.190, జడ్పీహెచ్ఎస్, కంచికచర్ల
- జగ్గయ్యపేటలో పీఎస్ నెం.142, ఎంపీ ఎలిమెంటరీ స్కూల్, వత్సవాయి

పచ్చదనం, పూలమొక్కలతో ఆహ్లాదకర ప్రాంగణంలో..

హరిత పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం నాణ్యమైన మౌలిక వసతులు ఉంటాయి. టీవీతో పాటు వార్తాపత్రికలు, మేగజైన్లు, కూలర్లు, వైఫై సౌకర్యాలతో నిరీక్షణ గదులుంటాయి. పచ్చదనంతో, పూలమొక్కలతో ఆహ్లాదకర ప్రాంగణంలో మట్టి కుండల్లో చల్లటి తాగునీరు, తాటి లేదా కొబ్బరి ఆకుల చలువ పందిళ్లు ఉంటాయి. ఓటరు అవగాహన స్వీప్ పోస్టర్లు, అందంగా తీర్చిదిద్దిన ప్రాంగణంలో ఓటేసి తిరిగివెళ్తున్నప్పుడు ప్రతి ఒక్కరికీ చల్లని మజ్జిగ, ఒక మొక్కను బహూకరించేలా ఆలోచన చేశారు. సులువుగా ఓటేసేందుకు వీలుగా సూచిక బోర్డులు ఉంటాయి.

హరిత పోలింగ్ కేంద్రాలివే..

- తిరువూరు నియోజకవర్గంలో పీఎస్ నెం.185, జడ్పీహెచ్ఎస్, విసన్నపేట
- విజయవాడ పశ్చిమలో పీఎస్ నెం.149, పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ
- సెంట్రల్‌లో పీఎస్ నెం.155, రైల్వే ఫంక్షన్‌హాల్, గోపాలరావురోడ్డు, సూర్యారావుపేట
- తూర్పులో పీఎస్‌నెం.142, మాంటిస్సోరి మహిళా డిగ్రీ కళాశాల, పున్నమ్మతోట
- మైలవరంలో పీఎస్ నెం.178, ఎంపీపీ స్కూల్, దాసులపాలెం
- నందిగామలో పీఎస్‌నెం.162, ఎంపీపీ స్కూల్, జగన్నాథపురం
- జగ్గయ్యపేటలో పీఎస్ నెం.59, ఆర్‌సీఎం యూపీ స్కూల్ బిల్డింగ్, జగ్గయ్యపేట

బంగారం కోసమే
చంపేశారు

- అద్దెకున్న వాళ్లే హంతకులు
- మిట్టగూడెంలో మహిళ హత్యకేసును ఛేదించిన జగ్గయ్యపేట పోలీసులు

జగ్గయ్యపేట, మే 11: పట్టణంలోని మిట్టగూడెంలో రెండు రోజుల క్రితం హత్యకు గురైన కస్తూరి(52) హత్య కేసులో నిందితులను జగ్గయ్యపేట పోలీసులు గుర్తించారు. ఇంట్లో అద్దెకున్న వాళ్లే ఆమెను బంగారం కోసం అన్యాయంగా చంపేశారని, ఇరుగుపొరుగుతో సఖ్యతతో ఉంటూ తలలో నాలుకలా ఉండే ఆమెను కర్కశంగా తాము అద్దెకుండే గదిలో హత్య చేసి, యజమాని ఇంట్లో పడేసి ఏమీ తెలియని వారిలా వెళ్లిపోయారని తేల్చారు. పోలీసులు తెలిపిన, సేకరించిన సమాచారం ప్రకారం.. మిట్టగూడెం బండ్ల బజార్‌కు చెందిన గుగ్గిళ్ల లక్ష్మణ(24) ప్రైవేట్ ఫ్యాక్టరీలో పనికి వెళుతుంటాడు. ఆర్నెల్ల క్రితం ఇల్లు కట్టుకుంటూ తల్లితో కలిసి కస్తూరి ఇంట్లో అద్దెకు దిగాడు. ఇంటి నిర్మాణం పూర్తయి గృహప్రవేశం చేశాక ఆ గదిని తన స్నేహితుడైన తాపీ మేస్త్రీ కాటా దుర్గారావు(45)కు అద్దెకు ఇప్పించాడు. దుర్గారావు అంతకు ముందు పట్టణంలోని శాంతినగర్ పుట్టబజార్‌లో అద్దెకు ఉండేవాడు. భార్య, పిల్లలను వదిలేసి ఒంటరిగా కస్తూరి ఇంట్లో ఉంటున్నాడు. దుర్గారావు అప్పుడప్పుడూ తన గదికి అపరిచిత మహిళలను తీసుకుని వస్తుండటంతో కస్తూరి గట్టిగా అభ్యంతరం చెప్పేది. దాంతో ఆమెపై దుర్గారావు గుర్రుగా ఉన్నాడు. సరిగా పనులకు వెళ్లక పోవడంతో లక్ష్మణకు అప్పులయ్యాయి. వీరిద్దరి దృష్టి కస్తూరి మెడలో ఉన్న బంగారంపై పడింది. గురువారం సాయంత్రం అదును చూసి వారిద్దరూ ఆమెను తమ గదిలోకి తీసుకెళ్లి మారణాయుధాలతో తీవ్రంగా కొట్టారు. కస్తూరి ఇంటి వెనుక భాగంలో ఖాళీ స్థలంలో వారు అద్దెకుంటున్న గది ఉండడంతో బయటకు శబ్దాలు రాలేదు. మారణాయుధాలతో కొట్టి చంపేశాక, కస్తూరి శవాన్ని ఆమె ఇంట్లోనే పెట్టేసి వెనుకనుంచి వెళ్లిపోయారు. రాత్రి 9 గంటల సమయంలో భర్త తన పని ముగించుకుని వచ్చాక చూస్తే కస్తూరి మృతి చెంది ఉంది. తలపై, కణితిపై దెబ్బలు ఉండటంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నందిగామ ఏసీపీ డాక్టర్ రవికిరణ్, సీఐ జానకీరాంలు దుర్గారావు ఉండే గది తాళాలు తీయించాక గది అంతా రక్తపు మడుగుగా ఉండటంతో దర్యాప్తు చేపట్టారు. నిందితులుగా లక్ష్మణ, దుర్గారావును నిర్ధారించి అరెస్టు చేసినట్టు సీఐ తెలిపారు. లక్ష్మణపై చైన్ స్నాచింగ్ అభియోగాలు ఉన్నాయి.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో
ఇద్దరి మృతి, మరొకరికి గాయాలు

జగ్గయ్యపేట రూరల్, మే 11: మండలంలో శనివారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. మరొకరికి గాయాలయ్యాయి. గండ్రాయి వద్ద బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొన్న ఘటనలో బాలుడు మృతి చెందగా మరో యువకుడికి గాయాలయ్యాయి. జగ్గయ్యపేటకు చెందిన ఉప్పు ప్రసన్నకుమార్ (17), బాషా(18) వల్లభి నుంచి బైక్‌పై జగ్గయ్యపేట వస్తుండగా అది అదుపు తప్పి చెట్టును ఢీకొంది. దీంతో ప్రసన్న అక్కడికక్కడే మృతిచెందాడు. బాషాకు గాయాల య్యాయి. అతనిని విజయవాడ ఆస్పత్రికి తరలించారు. మరో ఘటనలో జాతీయ రహదారిపై గౌరవరం వద్ద కారు అదుపు తప్పి చెట్టును ఢీకొన్న ఘటనలో హైదరాబాద్‌కు చెందిన రెడ్డి సాయిప్రసాద్(65) అక్కడికక్కడే మృతిచెందాడు. కుమారుడు, సమీప బంధువులతో కలిసి ఏలూరు నుంచి వెళ్తుండగా ఘటన జరిగింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చిల్లకల్లు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	155, 164, 175
చికెన్ విత్ స్కిన్	300
చికెన్ స్కిన్‌లెస్	310

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 5.40

సిద్ధార్థ ఫార్మశీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



మొగల్రాజపురం, మే 11: కేవీఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మశీ కళాశాలలో శనివారం ప్రాంగణ ఎంపికలు జరిగాయి. ప్రముఖ ఫార్మా కంపెనీ దివీస్ ల్యాబొరేటరీస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎంపికలో వివిధ కళాశాలల నుంచి రెండు వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థుల వివరాలు త్వరలో తెలియపరుస్తామని దివీస్ కంపెనీ అధికారి తెలిపారని కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ సీహెచ్. నాగభూషణం తెలియజేశారు.

మళ్లీ జగన్‌కు ఓటేసి మోసపోవద్దు

● టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎంఎస్ బేగ్



నిరసన వ్యక్తం చేస్తున్న ఎంఎస్ బేగ్

విద్యాధరపురం, మే 11: గత ఐదేళ్ల పాలనలో జగన్మోహనరెడ్డి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని మళ్లీ అతనికి ఓటు వేసి మోసపోవద్దని టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎంఎస్ బేగ్ అన్నారు. భవానీపురం బీజేపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల ఆస్తులను కొల్లగొట్టాలన్న దురుద్దేశ్యంతో ల్యాండ్ టైటిలింగ్ పేరుతో నల్లచట్టాన్ని తీసుకురావడాన్ని నిరసించారు. ఇటువంటి కుట్రలన్ని ఛేదించాలంటే మళ్లీ చంద్రబాబునాయుడు సీఎంగా రావాలని ఆయన ఆకాంక్షించారు. సుజనా చౌదరి, కేశినేని శివనాథ్‌లను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. మాజీ కార్పొరేటర్ సుకాశి సరిత మహిళలను మోసం చేసిన జగన్‌ను ఇంటికి పంపించాలన్నారు. అనంతరం టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలని నిరసన వ్యక్తం చేశారు.

సుజనా చౌదరితోనే పశ్చిమ అభివృద్ధి

పశ్చిమ నియోజకవర్గం సుజనా చౌదరి నాయకత్వంలోనే అభివృద్ధి జరుగుతుందని శ్రీకాకుళం సిట్టింగ్ ఎంపీ రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ పశ్చిమ ప్రజలు సుజనా చౌదరికి ఓటు వేయాలని కోరారు.

సుజనా చౌదరిని భారీ మెజారిటీతో గెలిపిస్తాం

రెల్లి హక్కుల సంఘం జిల్లా కన్వీనర్ యర్రంశెట్టి

సుజనా చౌదరిని పశ్చిమ ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపిస్తామని రెల్లి హక్కుల సంఘం జిల్లా కన్వీనర్ యర్రంశెట్టి ప్రసాద్ అన్నారు. బీజేపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన ఎస్సీ, తన ఎస్టీ, తన బీసీ, తన మైనార్టీ అన్న జగన్ అధికారంలోకి వచ్చాక ఆ వర్గాలకు చెందిన 27 పథకాలను రద్దు చేశారన్నారు. ప్రజల్లో జగన్‌పై నమ్మకం పోయిందని కూటమి విజయం సాధించడం ఖాయమని తెలిపారు.

ప్రజల రక్తం పీల్చిన జగన్‌ను చిత్తుగా ఓడిద్దాం

మల్లెల లక్ష్మీనారాయణ

ప్రజలను అన్ని విధాలుగా వంచించి జలగల్లా రక్తాన్ని పీల్చిన జగన్‌ను చిత్తుగా ఓడించాలని రాష్ట్ర వీరవసంత దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మల్లెల లక్ష్మీనారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాప్రయోజనాలను సమర్థించగల నాయకుడు చంద్రబాబునాయుడని ఈ ఎన్నికల్లో గెలిపించాలన్నారు. సుజనా చౌదరిని పశ్చిమలో గెలిపించాలన్నారు. జగన్ సీఎం కావడం కోసం తాను అరగుండు, అరమీసంతో రాష్ట్రమంతా తిరిగిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే సీఎం అయినాక జగన్ ఒక్కసారి కూడా తనకు మాట్లాడే అవకాశమివ్వలేదని చెప్పారు. పశ్చిమలో సుజనా చౌదరికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, గెలుపు ఎప్పుడో ఖాయమైందని స్పష్టం చేశారు. సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ నూర్‌అహ్మద్, మహిళా కార్యదర్శి బేబీ సరోజిని, నాయకులు లింగమూర్తి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును సీఎం చేయడానికి చూస్తున్నారు

● బొండా ఉమా



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బొండా ఉమా

సత్యనారాయణపురం, మే 11 : ఐదేళ్ల రాక్షస పాలనతో విసిగిపోయిన ప్రజలు విజన్ ఉన్న నేత నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేయడానికి ఎదురుచూస్తున్నారని టీడీపీ సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో బొండా ఉమా, కేశినేని చిన్నితో కలసి శనివారం రోడ్ షో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సత్యనారాయణపురం పరిధిలోని శివాజీకేఫ్ సెంటర్, బీఆర్‌టీఎస్ రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా బొండా ఉమా, కేశినేని చిన్నిలు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

పాయకాపురం, మే 11: పాయకాపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కార్యనిర్వాహక ఇంజనీర్ బీవీ సుధాకర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్లకు, ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతుల కారణంగా శాంతినగర్, ప్రశాంతినగర్, పాత పాయకాపురం, నూజివీడు ప్రధాన రహదారి, రాధానగర్, బర్మాకాలనీ, విశాలాంధ్రకాలనీ, డాక్టర్స్ కాలనీ పరిసర ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రజాదరణతో ఘన విజయం సాధిస్తా

గద్దె రామ్మోహన్ ● ఆనవాయితీ ప్రకారం 4వ డివిజన్‌లో ముగిసిన ప్రచారం



4వ డివిజన్‌లో గద్దె రామ్మోహన్‌కు దిష్టి తీస్తున్న మహిళలు

భారతీనగర్, మే 11: జగన్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఎన్నికల ప్రచారంలో ఏ ఇంటికి వెళ్ళినా అపూర్వ స్వాగతం లభించిందని సోమవారం జరిగే ఎన్నికల్లో ప్రజాదరణతో తూర్పు నియోజకవర్గంలో ఘన విజయం సాధించబోతున్నానని జనసేన, బీజేపీ బలపరిచిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామ్మోహన్ అన్నారు. తూర్పు నియోజకవర్గం 4వ డివిజన్‌లో శ్రీనివాసనగర్, బ్యాంక్ కాలనీలో గద్దె రామ్మోహన్ శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆనవాయితీ ప్రకారం ఎన్నికల ప్రచారాన్ని కాలనీకి చెందిన వడ్లమూడి గోపాల కృష్ణ ఇంటి వద్ద ముగించారు. వచ్చే ఎన్నికల్లో తూర్పు ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా కేశినేని శివనాథ్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఆయన మాట్లాడుతూ ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు మాత్రం కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో జగన్నాటకానికి తెరపడిందని దానికి సోమవారం జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ప్రజలు నొక్కే బటన్ రుజువు చేస్తుందన్నారు. ఎన్నికల ప్రచారంలో తనకు తోడుగా నిలిచిన టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులకు గద్దె రామ్మోహన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, గొల్లపూడి నాగేశ్వరరావు, సలిమిశెట్టి రాజామణి, యలమంచిలి రాజేంద్రప్రసాద్, వడ్లమూడి గోపాలకృష్ణ, రామ్మోహన్, సుధీర్, కొల్లి రవీంద్ర, చలసాని రోజా, వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

మొగల్రాజపురం: అభివృద్ధి సంక్షేమం సమాన స్థాయిలో చేయగల సత్తా సమర్థత పాలనానుభవం ఉన్న చంద్రబాబుకే సాధ్యమని జనసేన, బీజేపీ బలపరచిన తూర్పు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గద్దె రామ్మోహన్ అన్నారు. 7వ డివిజన్‌లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 13వ తేదీన జరిగే పోలింగ్‌లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనకు, ఎంపీగా పోటీ చేస్తున్న కేశినేని చిన్నికి సైకిల్ గుర్తు మీద ఓటేసి గెలిపించాలని విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్‌కల్యాణ్, టీడీపీ అధినేత చంద్రబాబు ఉమ్మడిగా విడుదల చేసిన మేనిఫెస్టోలో అభివృద్ధితో పాటు సంక్షేమం కూడా ఉందని చెప్పారు. టీడీపీ ప్రచారం జరుగుతుండగా అదే మార్గంలో వచ్చిన కాంగ్రెస్ ప్రచార వాహనాల మీద ఉన్న నాయకులు గద్దెతో కరచాలం చేశారు. బీజేపీ నాయకుడు పోతంశెట్టి నాగేశ్వరరావు,డివిజన్ అధ్యక్షుడు సతీష్‌చంద్ర, సొంగా సంజయ్ వర్మ, దోమకొండ అశోక్, జ్యోతి, దయాల శిరీషా గాంధీ, పెనుగొండ శ్రీనివాస్, రేపాకుల సాయి శ్రీనివాస్, శివ, శివలక్ష్మి, కర్రి రాజేష్ పాల్గొన్నారు.

మోతెక్కి... మూగబోయిన ప్రచారం

● ఓటుకు నోటు కోసం కోలాహలంగా వీధులు



నాలుగు స్తంభాల సెంటర్ వద్ద గుమిగూడిన ప్రజలు

భవానీపురం, మే 11 : సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు రాజకీయపక్షాల ప్రచారం గడువు శనివారం సాయంత్రం 6 గంటలకు ముగియడంతో 30 రోజులుగా మోతెక్కిన ప్రచారం ఒక్కసారిగా మూగబోయింది. చివరి రోజు టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కేశినేని శివనాథ్(చిన్ని), యలమంచిలి సుజనా చౌదరిలు రోడ్‌షోతో ఓటర్లు విశేషంగా అలరించారు. భారీ జనసందోహంతో కుమ్మరిపాలెం నుంచి నాలుగు స్తంభాలు, చెరువు సెంటర్, సితార సెంటర్లలో కోలాహలంగా రోడ్ షో సాగింది. సాయంత్రం 6 గంటల నుంచి ఓటర్లకు డబ్బులు పంచుతారని ప్రచారం సాగడంతో కుమ్మరిపాలెం, నాలుగుస్తంభాల సెంటర్, ఎరుకుల బజార్, గుప్తా సెంటర్లలో రోడ్లపైకి ఓటర్లు వచ్చి రాజకీయ పక్షాల అనుచరుల కోసం తిరుగుతూ కనిపించారు. ఓటర్ల స్లిప్పులు, ఆధార్‌కార్డుల జిరాక్సుల కోసం జిరాక్సు సెంటర్లకు పరుగులు తీశారు. దీంతో ఈ కేంద్రాలు కూడా రద్దీగా మారాయి. కూలీ పనులకు వెళ్లే వారు సైతం పనులు ఎగ్గొట్టి నోటుకు ఓటు కోసం ఎదురు చూపులు చూశారు.



అజిత్‌సింగ్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న నేతలు

కూటమితోనే రజకుల అభివృద్ధి

అజిత్‌సింగ్‌నగర్, మే 11 : రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని రజక చైతన్య సేవా సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బదిరి సింహాచలం కోరారు. టీడీపీ నేత బొండా శ్రీనివాసరావుతో కలసి రజక చైతన్య సేవా సంఘం సభ్యులు శనివారం అజిత్‌సింగ్‌నగర్ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే రజకుల అభివృద్ధి అని పేర్కొన్నారు. నేతలు దడిగ సుబ్రహ్మణ్యం, రాము, మురళి, శివశంకర్, నాగరాజు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ముసుగులో ముస్లిం సంఘాలు

వన్‌టౌన్, మే 11: వైసీపీ ముసుగులో ముస్లిం సంఘాలు ఉన్నాయని పశ్చిమ నుంచి పోటీ చేస్తున్న ఎంసీపీఐ(యు) అభ్యర్థి ఎస్‌కే ఖాదర్ బాషా అన్నారు. 50, 53 నుంచి 56 డివిజన్లలో శనివారం ఆయన పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసీపీ భజనపరులైన కొందరు ముస్లింలు, గెలిచే పార్టీ వైసీపీయేనని, ఓడిపోయే పార్టీలకు ఓటు వేయవద్దని ఫత్వా జారీ చేశారన్నారు. అంటే వాళ్ల దృష్టిలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఓడిపోతారనా అని ప్రశ్నించారు. దీనిని బట్టి వాళ్లు ఎంతకి దిగజారారో అర్థమవుతుందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో మైనార్టీలపై జరిగిన దాడులను నిరసిస్తూ పోరాటాలు చేసిన విషయం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. వైసీపీ ముసుగులో ఉన్న ముస్లింల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పలువురు ఎంసీపీఐ (యు) నాయకులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం లో ఎంసీపీఐ (యు) అభ్యర్థి ఎస్‌కే ఖాదర్ బాషా



సుజనా చౌదరి, శివనాథ్‌ల ర్యాలీకి

తరలిన నేతలు, కార్యకర్తలు

విద్యాధరపురం, మే 11: పశ్చిమలో శనివారం జరిగిన బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి, పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)ల ప్రచార ర్యాలీకి 40వ డివిజన్ నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. డివిజన్ టీడీపీ అధ్యక్షుడు పొనుగుపాటి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కూటమి బలపరచిన అభ్యర్థులు విజయాన్ని కాంక్షిస్తూ నినాదాలు చేశారు. భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు సూచించారు.

ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలు సిద్ధం

● 44వ డివిజన్‌లో ఒకే స్కూల్లో ఆరు కేంద్రాలు



లేబర్ కాలనీలో సిద్ధమైన పోలింగ్ కేంద్రం

భవానీపురం, మే 11 : ఎన్నికల ప్రచారం పూర్తి కావడంతో పోలింగ్ ఏర్పాట్లలో అధికారులు పూర్తిస్థాయిలో నిమగ్నం అయ్యారు. ఈ నెల 13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనున్న విషయం తెల్సిందే. భవానీపురంలోని గట్టు వెనుక ఎనిమిది డివిజన్లు ఉండగా 44వ డివిజన్‌లోని లేబర్ కాలనీలోని ఉప్పలపాటి రామచంద్రరాజు వీఎంసీ హైస్కూల్‌లో అత్యధికంగా ఆరు పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. విశాలమైన స్కూల్ గ్రౌండ్స్ ఉండటంతో దాదాపుగా ఈ కేంద్రాల్లో మొత్తం 7వేలకు పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. శుక్రవారం రాత్రే విద్యుత్‌వైర్లు, లైటింగ్, సీసీ కెమెరాల ఏర్పాట్లు చేయగా, వృద్ధులు, వికలాంగులు ర్యాంపుల సహాయంతో పోలింగ్ కేంద్రానికి చేరుకునేలా ఏర్పాట్లు చేశారు.

జగన్ అరాచక పాలనలో బీసీలు బలి

● టీడీపీ కృష్ణాజిల్లా గౌడ సాధికార సమితి కన్వీనర్ శౌంఠి శివరామ్‌ప్రసాద్‌గౌడ్

విద్యాధరపురం, మే 11: సైకో జగన్‌రెడ్డి నుంచి రాష్ట్రానికి విముక్తినిద్దామని టీడీపీ కృష్ణాజిల్లా గౌడ సాధికారిత కమిటీ కన్వీనర్ శౌంఠి శివరామ్‌ప్రసాద్‌గౌడ్ అన్నారు. శనివారం ఆటోనగర్‌లోని టీడీపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో జగన్‌రెడ్డి చేతుల్లో బీసీలు బలయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తే హత్యలు, దాడులు చేస్తూ భయపెట్టి రాజ్యమేలాడన్నారు. జగన్‌రెడ్డి అరాచక పాలనలో బీసీలే ఎక్కువమంది బాధితులన్నారు. ఈ ఐదేళ్లలో సైకో జగన్‌పై పోరాటం చేస్తూ టీడీపీ ప్రజల పక్షాన నిలిచిందన్నారు. అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా ప్రజల నెత్తిన అప్పులకుప్ప పెట్టాడన్నారు. చంద్రబాబునాయుడు రాష్ట్రానికి కంపెనీలను తీసుకువస్తే జగన్‌రెడ్డి ధనదాహానికి అవి ఇతర రాష్ట్రాలకు వెళ్ళిపోయాయన్నారు. రాష్ట్రం డ్రగ్స్‌కు కేంద్రంగా మారిందన్నారు.

యువత డ్రగ్స్‌కు, గంజాయికి బానిసలుగా మారి పక్కదారి పట్టారన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా పాలించిన ఘనుడు జగన్‌రెడ్డి అని విమర్శించారు. ల్యాండ్ టైటిలింగ్ ముసుగులో ప్రజలపై కన్నేశాడని విమర్శించారు. సైకో జగన్ రెడ్డి కబంధ హస్తాల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే 13న జరగబోయే పోలింగ్‌లో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. పామర్తి కిషోర్‌బాబు, వీరంకి కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.



వసూల్ బ్రదర్స్!

- ఐదేళ్లలో దోపిడీపైనే శ్రద్ధ
- సెంటు పట్టాతో కోట్లు దోచేశారు
- మట్టి.. గ్రావెల్.. ఇసుక దేన్నీ వదల్లేదు
- మూడు రాజధానులకు మద్దతుగా పాదయాత్ర

అవినీతి, అరాచకం, అవకాశవాదాలతో నందిగామ చరిత్రలోనే అత్యంత దోపిడీదారులైన ప్రజాప్రతినిధులుగా మొండితోక సోదరులు ఘనతకెక్కారు. ఎంతోమంది నాయకులు నందిగామ నుంచి ఎమ్మెల్యేలయ్యారు. వసంత నాగేశ్వరరావు, ముక్కపాటి వెంకటేశ్వరరావు, దేవినేని రమణ మంత్రి పదవులు కూడా పొందారు. ఎంతో హుందాగా రాజకీయాలు చేశారు. కానీ ప్రస్తుత ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు ఆయన సోదరుడు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించారు. అడుగడుగునా అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారు. చిన్నచిన్న కాంట్రాక్టర్ల మొదలు జాతీయస్థాయి కాంట్రాక్టర్ల వరకూ కప్పం కడితేనే ఇక్కడ పనులు చేసేలా నియోజకవర్గాన్ని గుప్పిట పట్టారు. కోటి ఆశలతో సైనికుల్లా పనిచేసి పార్టీని గెలిపించిన నాయకులు కూడా స్థానిక సంస్థల పదవుల కోసం కప్పం కట్టాల్సి వచ్చింది. లక్షలకు లక్షలు చెల్లించినప్పటికీ పదవుల తప్ప అధికారాలు లేకుండా ఈ సోదరులే పెత్తనం చేస్తూ వచ్చారు.

-విజయవాడ - ఆంధ్రజ్యోతి

విచ్చలవిడిగా మట్టి, గ్రావెల్, ఇసుక దోపిడీ!

అధికారం చేపట్టిన మరుక్షణం నుంచే నియోజకవర్గంలోని భూగర్భ వనరులపై అన్నదమ్ములు దృష్టి సారించారు. పల్లగిరి, రాఘవాపురం కొండలను పిండి చేసి భారీ మట్టి, గ్రావెల్ దోపిడీకి పాల్పడ్డారు. దాదాపు వంద కోట్ల రూపాయల మట్టి దోపిడీ చేసినట్టు వారిపై ఆరోపణలు ఉన్నాయి. కొండలను సొంత ఆస్తులుగా భావించిన అన్నదమ్ములు రోడ్డు కాంట్రాక్టర్లతోపాటు సెంటు పట్టా భూముల్లో వేసిన రోడ్లకు సైతం ఇక్కడి గ్రావెల్‌నే తరలించారు. ఇష్టారాజ్యంగా సాగిస్తున్న దోపిడీపై మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పలు ఉద్యమాలు చేశారు. అర్ధరాత్రుల్లో సైతం పార్టీ కార్యకర్తలతో వెళ్లి పలుసార్లు తవ్వకాలను అడ్డుకున్నారు. అధికారులు అక్కడకు రాకపోవడంతో ఆగ్రహించిన ఆమె రాత్రంతా రాఘవాపురం గట్టుపై తవ్వకాలు జరుపుతున్న యంత్రాలకు అడ్డంగా పడుకొన్నారు. దీంతో విధిలేని స్థితిలో అక్కడకు చేరుకున్న పోలీస్, రెవెన్యూ, మైనింగ్ అధికారులు తూతూమంత్రంగా చర్యలు చేపట్టారు. ఒకటీ రెండు రోజులు బ్రేక్ ఇచ్చిన అక్రమార్కులు తిరిగి దోపిడీని కొనసాగించారు.

● అంతేలేని ఇసుక దోపిడీ

ఇసుక దోపిడీకి అంతే లేదు. కృష్ణా, మునేరు నదుల నుంచి మొండితోక సోదరుల ఆధ్వర్యంలో నిత్యం ఇసుక అక్రమ రవాణా జరుగుతూనే ఉంది. ఒకవైపు ప్రభుత్వం ఇసుకను ఒక గుత్తేదారుడికి అప్పగించింది. వారి నిఘా, పర్యవేక్షణ ఉన్నప్పటికీ వారిని లెక్క చేయకుండా మొండితోక సోదరులు ఇసుకను రాత్రివేళల్లో హైదరాబాద్ తరలిస్తూ కోట్లలో అర్జించారు.

● ఖాళీ భూములు కబ్జా

నందిగామ ప్రాంతంలో గతంలో లేని భూకబ్జాలకు మొండితోక సోదరులు తెర లేపారు. ప్రభుత్వ, దేవదాయ భూములపై కన్నేసిన సోదరులు, తమ అనుచరుల ద్వారా భూముల ఆక్రమణలకు దిగారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేసుకున్న ఎమ్మెల్యే సోదరులు వివాదాస్పద భూముల్లోకి అక్రమంగా ప్రవేశించి కబ్జాలకు పాల్పడ్డారు.

● సెంటు పట్టా వ్యాపారం

పేద ప్రజలకు అందించే సెంటు పట్టా భూముల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సోదరులు సొంత వ్యాపారంలా మార్చేశారు. ఊరికి దూరంగా సాగుకు కూడా పనికిరాని భూములను ముందుగానే తక్కువ ధరకు కొనుగోలు చేసి తర్వాత ఆ భూమిని భారీ లాభంతో ప్రభుత్వానికి ఇచ్చి రూ.కోట్లలో లాభాలు ఆర్జించారు. ఈ వ్యాపారానికి ఆయా గ్రామాల్లోని తమ పార్టీ నాయకులను మీడియేటర్లుగా పెట్టుకొని నిస్సిగ్గుగా వ్యాపారం చేశారు. నియోజకవర్గంలోని ఒకటీ రెండు గ్రామాల్లో మినహా ఎక్కడా నివాసయోగ్యమైన భూములను పంపిణీ చేయలేదు.

● స్థానిక పదవులకూ బేరం

పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పనిచేసిన నేతలకు మొండిచేయి చూపి సొమ్ములు ఇచ్చిన వారికి పదవులు ఇచ్చారు. ఒక్కొక్క ఎంపీపీ, జెడ్పీటీసీ పదవులను రూ.50 లక్షల నుంచి రూ.70 లక్షలకు అమ్ముకున్నారని సొంత పార్టీ వారే ఆరోపిస్తుంటారు. మండలాలు, గ్రామ పంచాయతీలకు సంబంధించిన పనులకు నిధుల కేటాయింపు విషయంలో కూడా వారిదే పెత్తనం. వారి అడుగులకు మడుగులొత్తకుండా ఇదేమిటి అని ప్రశ్నించిన వారిని మానసికంగా వేధింపులకు గురి చేశారు. కొందరు ప్రజాప్రతినిధులైతే తామెందుకు ఈ పదవుల్లోకి వచ్చామా అన్న ఆవేదన వ్యక్తం చేసిన ఘటనలు ఉన్నాయి.

● అధికారులూ కప్పం కట్టక తప్పలేదు

ప్రజలను పీడించే అధికారులపై చర్యలు చేపడుతూ మంచి పాలన అందించాల్సిన ప్రజాప్రతినిధులు దాన్ని గాలికి వదిలేసి అదే అధికారుల వద్ద నుంచి కప్పం వసూలు చేశారు. దీంతో అధికారులు తాము చేసే సాధారణ అవినీతిని మించి దోపిడీ చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేశారు. కీలకమైన శాఖలు ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్ అధికారుల నుంచి నెలవారీగా టార్గెట్లు పెట్టి, కప్పం వసూలు చేసుకున్నారు. బదిలీల విషయంలో స్థాయిని బట్టి లక్షల్లో వసూలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. నియోజకవర్గంలో సోదరలిద్దరూ వసూలు బ్రదర్స్‌గా పేరొందారు.

ప్రశ్నిస్తే దాడులే

మూడు రాజధానులకు అనుకూలంగా పాదయాత్ర చేపట్టిన ఎమ్మెల్యే జగన్మోహనరావు గ్రామాల్లోకి వచ్చిన సమయంలో పలువురు యువకులు ఈ అంశంపై నిలదీశారు. మా ఆకాంక్షలకు భిన్నంగా పాదయాత్ర చేయడం ఏవిటని ప్రశ్నించారు. సరైన సమాధానం చెప్పకుండా ప్రశ్నించిన వారిపై ఆయన అనుచరులు దాడిచేసి చితకబాదారు. ఇటీవల నందిగామలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యేను ఇద్దరు యువకులు ఇదే ప్రశ్న అడిగారు. దీనిపై ఆగ్రహించిన ఎమ్మెల్యే అనుచరులు ఆ యువకులపై విచక్షణారహితంగా దాడులు చేశారు. గడపగడపకు కార్యక్రమంలో స్థానిక సమస్యలపై నిలదీసిన కంచికచర్ల మండలం పరిటాలలో ముస్లింలపైనా ఇదే తరహాలో దౌర్జన్యానికి పాల్పడ్డారు.

ఏపీ తలరాతను మారుద్దాం

- ఆంధ్రులంటే అభివృద్ధి కాముకులని నిరూపిద్దాం
- షార్జా నుంచి విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరిన ఎన్ఆర్ఐల మనోగతం



విజయవాడ/గన్నవరం, మే 11 (ఆంధ్రజ్యోతి): 'అభివృద్ధిలో వెనుకబడిన ఆంధ్రప్రదేశ్‌ను చూస్తే బాధేస్తోంది. అందరం కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తలరాతను మార్చే సమయం ఇప్పుడు మనకు వచ్చింది. జన్మభూమిపై ఉన్న అభిమానంతో బాధ్యతతో ఓటు వేయటానికి వచ్చాం. వృత్తిపరంగా, వ్యాపారపరంగా ఎన్నో విలువైన కమిట్‌మెంట్స్ ఉన్నా కూడా ఓటు కోసం వాటిని త్యాగం చేశాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిని కామించి మేమంతా ఏపీలో ఓటు వేయటానికి వచ్చాం' అన్నది రాష్ట్రంలో అడుగుపెట్టిన ఎన్ఆర్ఐల అంతరంగం. శనివారం షార్జా నుంచి విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి పెద్ద సంఖ్యలో ఎన్ఆర్ఐలు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చారు. శనివారం ఉదయం 8.30 గంటలకు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో విజయవాడ విమానాశ్రయానికి వచ్చారు. గన్నవరంలోని విజయవాడ విమానాశ్రయానికి వచ్చిన వీరి అభిప్రాయాలు తెలుసుకుందాం.

● సామాజిక బాధ్యతతో ఓటు వేయటానికి వచ్చాం



మాది కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలోని ఘంటసాల గ్రామం. దుబాయ్‌లో వ్యాపారం చేస్తున్నాను. 2019 ఎన్నికల్లో కూడా ఓటు వేశాను. ఈసారి నా ఓటు వేయటం అన్నది చాలా అవసరంగా భావించి దుబాయ్ నుంచి వచ్చాను. సామాజిక బాధ్యతతో, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్న ఉద్దేశంతోనే ఓటు వేయటానికి వచ్చాను. నాతో పాటు షార్జా నుంచి వంద మందికిపైగా తమ ఓటు హక్కు వినియోగించుకోవటానికి వచ్చారు.

– వేమూరి రాజేష్, దుబాయ్ వ్యాపారవేత్త ఘంటసాల గ్రామం

● ప్రజలను చైతన్యం చేయటానికే వచ్చా



గత 20 సంవత్సరాలుగా నేనెప్పుడూ ఓటేయటానికి రాలేకపోయాను. ఈసారి ఎట్టి పరిస్థితుల్లో ఓటు వేయాలనుకున్నా. చరిత్రలో ఆంధ్రులంటే ఏది అనుకుంటారో దానిని నిజం చేయాలన్న ఉద్దేశంతోనే, ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరమైందనిపించి ఓటు వేయటానికి రావాలని అనుకున్నాను. రాష్ట్రం కోసం మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని, రాష్ట్రం పురోగతి చెందాలని ఆశిస్తూ ఓటు వేయటానికి వచ్చాను.

– సతీష్‌కుమార్ పునుకొల్లు, పెదపారుపూడి (ఎన్ఆర్ఐ)

● బాబు రాకపోతే రాష్ట్రానికి భవిష్యత్తు లేదు



దుబాయ్ వెళ్లి 14 ఏళ్లయింది. కిందటిసారి ఓటు వేయటానికి వచ్చాను. ఈసారి నేను ఓటు వేయాలని బలంగా భావించాను. రాష్ట్రం ఎలాంటి అభివృద్ధి లేకుండా ఉంది. మేము బయటి దేశాల్లో ఉన్నాం. ఎవరైనా ఆంధ్రా నుంచి వచ్చారనుకుంటే నవ్వుకునే పరిస్థితి ఉంది. ఈసారి చంద్రబాబు రాకపోతే ఆంధ్రప్రదేశ్‌కు అభివృద్ధి ఉండదన్న ఉద్దేశంతో ప్రత్యేకంగా ఓటు వేయటానికి ఫ్లైట్ టిక్కెట్ బుక్ చేసుకున్నాను.

– సురేష్, ఎన్ఆర్ఐ

● బాధ్యతతో ఓటు వేయటానికి వచ్చాను



గత 40 ఏళ్ళుగా నేను దుబాయ్‌లో ఉంటున్నాను. కిందటి ఎన్నికల్లో కూడా ఓటు వేశాను. బాధ్యతగల పౌరుడిగా ఓటు వేయటానికి నేను వస్తుంటాను. మేము ఎక్కడ నుంచో ఓటు వేయటానికి వస్తున్నాం. నాకు మేజర్ సర్జరీ జరిగింది. అయినా బాధ్యతతో నేను ఇక్కడికి ఓటు వేయటానికి వచ్చాను. ఏపీ ప్రజలు కూడా ఆ విజ్ఞతచూపుతారని ఆశిస్తున్నాను.

– గద్దె వెంకటేశ్వరరావు - ఎన్ఆర్ఐ

● మార్పు కోసం ఓటేయాలని వచ్చా



నేను 2018లో దుబాయ్ వెళ్లాను. అక్కడ హెల్పర్‌గా పనిచేస్తున్నాను. ఆర్థికంగా నాకు ఇబ్బంది అయినా 2019లో ఇక్కడికి వచ్చి ఓటు వేశాను. ఇప్పుడు కూడా మళ్లీ ఓటు వేయాలన్న ఉద్దేశంతో ఇక్కడికి వచ్చాను. విజయవాడ విమానాశ్రయం నుంచి ఆగిరిపల్లి వెళ్లాలంటే రోడ్లు అధ్వానంగా ఉండటం వల్ల రెండు గంటలు పడుతుంది. ఇలాంటివన్నీ మారాల్సిన అవసరం ఉంది. ఆ కారణంతోనే నేను ఇక్కడికి ఎంతో బాధ్యతతో ఓటు వేయటానికి వచ్చాను.

– అసన్ బాషా, దుబాయ్ కార్మికుడు

మేం పందేలకు రాం

- ఓటమి భయంతో వెనకడుగు వేస్తున్న వైసీపీ శ్రేణులు
- రూపాయికి రెండ్రూపాయలు కాసినా తిరస్కృతి
- గత ఎన్నికల్లో భారీగా పందేలు

కంచికచర్ల, మే 11 : నందిగామ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలం అనూహ్యంగా పుంజుకోవటంతో పూర్తిగా డీలా పడిపోయిన వైసీపీ నేతలు, కార్యకర్తలు పందేలకు వెనకడుగు వేస్తున్నారు. విజయావకాశాలు సన్నగిల్లటంతో గతంలో మాదిరిగా పందేలు కాసేందుకు వైసీపీ నేతలు, కార్యకర్తలు ముందుకు రావటం లేదు. రూపాయికి, రెండు రూపాయలన్నప్పటికీ నో అంటూ ముఖం చాటేస్తున్నారు. 2019 ఎన్నికల్లో నందిగామ నియోజకవర్గంలో జోరుగా పందేలు జరిగాయి. పలు గ్రామాల్లో టీడీపీ, వైసీపీ నాయకులు పోటాపోటీగా పందేలు కాశారు. కోట్లలో చేతులు మారాయి. టీడీపీ నాయకులు ఆర్థికంగా దెబ్బతిన్నారు. ఈ ఎన్నికల్లో దాదాపుగా ఏప్రిల్ నెలాఖరు వరకు పందేలు జరిగాయి. అభ్యర్థుల గెలుపు, మేజార్టీ, ప్రభుత్వం ఏర్పాటుపై అక్కడక్కడా పందేలు కాసుకున్నారు. అయితే ఈనెల ప్రారంభం నుంచి పందేలు కాసేందుకు వైసీపీ నేతలు ముందుకు రావటం లేదు. ఎక్కడికక్కడ కూటమి అభ్యర్థులు బాగా పుంజుకోవటంతో వైసీపీ ఓటమి ఖాయమని ఆ పార్టీ నేతలు పూర్తిగా డీలాపడిపోయారు. దీంతో రూపాయికి రెండు రూపాయలంటున్నప్పటికీ వైసీపీ నేతలు పందేలు కాసేందుకు వెనకడుగు వేస్తున్నారు.

ఓటమి భయంతో వైసీపీ ఫేక్ ప్రచారం!

- టీడీపీ నేతల వాయిస్ డీప్ మార్ఫింగ్‌తో ఆడియోలు, వీడియోలు

కంచికచర్ల, మే 11 : నందిగామ నియోజకవర్గంలో ప్రజాభిమానం కోల్పోతున్న వైసీపీ ఇక 24 గంటల్లో పోలింగ్ జరగనుండటంతో ఫేక్ ఆడియోలు, ఫేక్ వీడియోలతో సరికొత్త నాటకాలకు తెరలేపింది. ఒకవైపు ఓటర్లకు డబ్బులు పంచుతూనే మరోవైపు ఫేక్‌లతో గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది. ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మాజీ ఎంఎల్‌ఏ తంగిరాల సౌమ్య, వైసీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంఎల్‌ఏ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పోటీ చేస్తున్న సంగతి విదితమే. శుక్రవారం నందిగామలో కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ గ్రాండ్ సక్సెస్ అయింది. టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు భారీ ఎత్తున రెట్టింపు ఉత్సాహంతో పాల్గొన్నారు. శనివారం నిర్వహించాలనుకున్న ర్యాలీని వైసీపీ నేతలు అనూహ్యంగా రద్దు చేసుకున్నారు. ర్యాలీకి ముందుగా అనుమతి తీసుకున్నప్పటికీ కూటమి ర్యాలీతో సమానంగా విజయవంతం కాని పక్షంలో నష్టం జరిగేలా సంకేతాలు వెళతాయన్న ఉద్దేశంతో ర్యాలీని విరమించుకున్నారు.

● కొత్త నాటకానికి తెరదీసిన వైసీపీ

ఇక్కడ గెలవటం అసాధ్యమన్న అభిప్రాయానికి వచ్చిన వైసీపీ నాయకులు కొత్త నాటకాలు మొదలుపెట్టారు. ఇటీవల రాష్ట్రంలో ఎస్సీలను నారా భువనేశ్వరి బండబూతులు తిట్టినట్టుగా వైసీపీ సోషల్ మీడియా ఫేక్ ఆడియో సృష్టించినట్టుగా ఇక్కడి తెలుగుదేశం నేతల వాయిస్ డీప్ మార్ఫింగ్‌తో ఫేక్ ఆడియోలు, ఫేక్ వీడియోలు సృష్టించి సామాజిక మాధ్యమాల్లో పెడుతున్నారు. ఓటమి భయంతో వైసీపీ నేతలు నీచస్థాయికి దిగజారిపోయారంటూ తెలుగుదేశం నాయకులు విమర్శిస్తున్నారు. వైసీపీ నేతల నాటకాలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని, టీడీపీకి పట్టం కట్టేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారని అంటున్నారు.

- ఎమ్మెల్యే నాని విధ్వంసానికి చిరునామా గుడివాడ
- భూకబ్జాలు, లూటీలు, దాడులు
- టీడీపీ కార్యకర్తలు, సామాన్యులపై హింస
- అధికారులకు బెదిరింపుల బెడద
- తీర్పు ఇచ్చే సమయం ఆసన్నం
- ఓటుతోనే అరాచకానికి అంతం

ఐదేళ్లలో అంతులేని అక్రమాలు.. ఆపలేని దాడులు.. లెక్కలేనన్ని భూకబ్జాలు.. గుడివాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే నాని అనుచరులు, గడ్డం గ్యాంగ్ దారుణాలు అన్నీ ఇన్నీకావు. అధికారం చేతిలో ఉందనే అహంకారంతో.. ఏం చేసినా ఎదురులేదనే పొగరుతో ప్రతిపక్ష నేతలే లక్ష్యంగా బరితెగించి హింసకు పాల్పడిన ఘటనలు కోకొల్లలు. నోరెత్తితే దాడి.. ప్రశ్నిస్తే కేసు.. ఎమ్మెల్యే ఆదేశాలను శిరసావహిస్తూ పోలీసులు స్వామి భక్తిని చాటుకున్నారు. వైసీపీ కార్యకర్తల్లా పని చేశారు. వంద గొడ్లను తిన్న రాబందు కూడా ఒక్క గాలివానకు నేలకూలక తప్పదన్నట్లు ఇప్పుడు ప్రజలకు ఒక అవకాశం వచ్చింది. ఓటుతో బుద్ధిచెప్పే సమయం వచ్చింది. ఈ సందర్భంగా ఈ ఐదేళ్ల రాక్షసకాండను ఒక్కసారి మననం చేసుకుంటే మరికొన్ని గంటల్లో జరిగే పోలింగ్‌లో ప్రజల నుంచి సరైన తీర్పు వస్తుంది. - గుడివాడ



ఐదేళ్ల అరాచకం.. పాడాలి చరమగీతం!

అధికారులపై దాడులు

- ఎమ్మెల్యే కొడాలి నాని క్యాంపు కార్యాలయంలో అప్పటి తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావుపై వైసీపీ నాయకుడు దాడి చేశాడు. తన సమక్షంలోనే దాడి జరిగినా ఎమ్మెల్యే నాని కనీసం స్పందించలేదు.
- మట్టి అక్రమ తోలకాలను అడ్డుకున్నాడనే నెపంతో అప్పటి ఆర్ఐ అరవింద్‌పై వైసీపీ నాయకులు ఘంటా సురేష్, అతని సోదరుడు, అనుచరులు హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఆర్ఐపైనే తిరిగి కేసు నమోదు చేయడం విశేషం. తట్టివర్రులో వీఆర్‌వోపై దాడి చేసి గాయపరిచారు.
- అధికార పార్టీ నాయకుల మట్టి తోలకాలను అడ్డుకున్నారనే నెపంతో రెవెన్యూ ఉన్నతాధికారి ఇద్దరు వీఆర్‌వోలను రాత్రికిరాత్రి బదిలీ చేశారు.
- రాంగ్‌రూట్‌లో వస్తున్న నాని ముఖ్య అనుచరుడు కసుకుర్తి బాబ్జీ అలియాస్ గుడ్లవలేరు బాబ్జీ కారును ట్రాఫిక్ పోలీసు రామచంద్రరావు అడ్డుకున్నారు. కానిస్టేబుల్‌పై దాడి చేసి అతని సెల్‌ఫోన్‌ను తీసుకుని బాబ్జీ అక్కడి నుంచి బలవంతంగా వెళ్లిపోయాడు. పోలీసులు సైతం ఏమి చేయలేకపోయారు.

గడ్డం గ్యాంగ్ దాడులు ఎన్నో..



గడ్డం గ్యాంగ్‌తో ఎమ్మెల్యే కొడాలి నాని

- 2019 మే 24వ తేదీన ఎన్నికల కౌంటింగ్ రోజున బందరులోని కౌంటింగ్ సెంటర్ నుంచి తిరిగి వస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు కారుపై ఎమ్మెల్యే నాని వైసీపీ మూక దాడికి పాల్పడింది. డ్రైవరు సమయస్ఫూర్తిగా వ్యవహరించి ముందుకు పోవడంతో ప్రాణాపాయం తప్పింది.
- మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావుకు చెందిన వై హోటల్‌పై 15 మంది వైసీపీ మూకలు దాడి చేసి హోటల్ ఎలివేషన్, సీసీ కెమెరాలు, ఎల్‌సీడీ టీవీలను ధ్వంసం చేశారు. ఈ వ్యవహారంలో పోలీసులు ఎక్కడా కేసు నమోదు చేయలేదు.
- ఎమ్మెల్యే నాని ఆదేశాలతో గడ్డం గ్యాంగ్ మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టీడీపీ పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ సత్యసాయి ఇళ్లపై దాడి చేశారు. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గోవాడ శివ, టీడీపీ రాష్ట్ర నాయకుడు పట్టాభిపై గడ్డం గ్యాంగ్ దాడికి తెగబడింది.
- గత ఎన్నికల్లో టీడీపీకి మద్దతుగా నిలిచాడనే కక్షతో స్థానిక గుడ్‌మెన్‌పేటకు చెందిన దళిత యువకుడు ఐనంపూడి సురేష్‌ను గడ్డం గ్యాంగ్ బలవంతంగా నిర్బంధించి తీవ్రంగా హింసించి చితక్కొట్టింది.
- గుడివాడ మండలం మల్లాయిపాలేనికి చెందిన టీడీపీ కార్యకర్త మహ్మద్ హకీంపై అక్రమ కేసు బనాయించి 10 రోజులు జైలులో పెట్టి అనేక రకాలుగా ఇబ్బంది పెట్టారు. వలివర్తిపాడుకు చెందిన కార్యకర్త రజనీకాంత్, వెంకటేశ్వరరావులపై దాడి చేసి గాయపరిచారు. రజనీకాంత్ భార్య ఉద్యోగాన్ని సైతం తీసేయించారు.
- నందివాడ మండలం పుట్టగుంట వద్ద మందపాడుకు చెందిన వెంకట్‌పై గడ్డం గ్యాంగ్ హత్యాప్రయత్నం చేసింది. లారీ డ్రైవర్ అడ్డుపడటంతో వెంకట్ ప్రాణాలు నిలిచాయి.
- ఎమ్మెల్యే నాని ఆధ్వర్యంలో 2022 సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్యాసినో వ్యవహారంలో తెలుగుదేశం పార్టీ నియమించిన నిజనిర్ధారణ కమిటీపై ఏకంగా ఎమ్మెల్యే కొడాలి నాని ముఖ్య అనుచరులు దుక్కిపాటి శశిభూషణ్, గడ్డం గ్యాంగ్ లీడర్ మెరుగుమాల కాళీలు దాడి చేసి బొండా ఉమా కారును ధ్వంసం చేశారు. ఈ వ్యవహారంలో కూడా పోలీసులు కనీసం వైసీపీ నాయకులపై ఎటువంటి చర్యలూ చేపట్టలేదు.
- 2022 క్రిస్మస్ రోజున మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు హత్యకు వైసీపీ నాయకుడు మెరుగుమాల కాళీ తన అనుచరులతో యత్నించినా పోలీసులు చూస్తూ ఉండిపోయారు. ప్రైవేటు సంచులతో గడ్డం గ్యాంగ్ వీరంగం సృష్టించింది. అడ్డొచ్చిన పోలీసులపైనా, చిత్రీకరిస్తున్న పాత్రికేయులపైనా గడ్డం గ్యాంగ్ దాడికి తెగబడింది.

కబ్జాల పర్వం

- గుడివాడ మండలం వలివర్తిపాడులోని రీసర్వే నెం.180లోని చైతన్యనగర్ హౌసింగ్ సొసైటీలో మధ్యతరగతికి చెందిన 66 మందికిపైగా చెందిన ప్లాట్‌లను కబ్జా చేశారు. ఈ వ్యవహారంలో నాని ముఖ్య అనుచరుడిపై తాలుకా పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైనా దర్యాప్తు ముందుకు సాగలేదు. నేటికీ ఆక్రమణలో షెడ్‌ను ఏర్పాటు చేసుకుని, చుట్టూ గేట్లు పెట్టి కాపలా కాస్తున్నారు.
- పట్టణంలోని అక్షర పాఠశాల యాజమాన్యానికి చెందిన ఆస్తులను సెటిల్‌మెంట్ పేరుతో గడ్డం గ్యాంగ్ సొంతం చేసుకుంది.
- పట్టణం నడిబొడ్డులోని ఒక రైస్‌మిల్లును ఆక్రమించుకునేందుకు గడ్డం గ్యాంగ్ విశ్వప్రయత్నాలు చేసింది. నర్సరావుపేటకు చెందిన వైసీపీ నాయకుడి జోక్యంతో రైస్‌మిల్లు కబ్జాకు గురి కాకుండా కాపాడుకున్నారు.
- పట్టణంలోని దీపక్ లాడ్జి యజమానికి చెందిన 25 ఎకరాల పొలాలను ఆక్రమించుకునేందుకు ప్రయత్నించారు. రాష్ట్ర సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి జోక్యంతో స్థలం ఆక్రమణకు గురికాకుండా కాపాడుకున్నారు.
- నందివాడ మండలం వెన్ననపూడిలో 40 ఎకరాలను చెరువుగా మార్చి ఆక్రమించబోతే స్థానికుల నుంచి నిరసనలు వ్యక్తం కావడంతో వెనుదిరిగారు.

భారత ప్రభుత్వం

రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ

ప్రకటన: న్యూఢిల్లీ.08, మే, 2024

S.O.1953(E) - దిగువ షెడ్యూలులో తెలిపిన సంక్షిప్త వివరణగల భూమి ప్రజాహిత కార్యాలకు అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, శ్రీ సత్యసాయి జిల్లాలో కి.మీ. 32/000 నుండి కి.మీ.79/650 వరకు (పుట్టపర్తి నుండి కోడూరు సెక్షన్) జాతీయ రహదారి సంఖ్య342 నిర్మాణం (వెడల్పు చేయుట/నాలుగు వరుసలు వగైరా) నిర్వహణ, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ కొరకు కావాలసి ఉన్నదని భావించిన తర్వాత జాతీయ రహదార్లు చట్టం 1956 (48 ఆఫ్ 1956) (ఇకపై సదరు చట్టంగా పిలువబడుతుంది) యొక్క సెక్షన్ 3ఎ సబ్ సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ కేంద్రప్రభుత్వం సదరు పనికోసం సదరు భూమిని సేకరించాలని యోచిస్తున్నట్లు ప్రకటిస్తోంది.

సదరు భూమి విషయంలో ఆసక్తి గల ఏ వ్యక్తి అయినా అధికారిక రాజపత్రంలో ఈ ప్రకటన వెలువడిన తేది నుంచి ఇరువై ఒక్కరోజుల్లోగా సదరు చట్టంలోని సెక్షన్ 3C లో సబ్ సెక్షన్ (1) క్రింద సదరు పనికోసం సదరు భూమి వాడకానికి ఆక్షేపణలను లేవనేత్తవచ్చును.

అట్టి ప్రతి ఆక్షేపణను వ్రాత పూర్వకంగా సమర్థప్రాధికారికి అంటే సంయుక్త కలెక్టర్, శ్రీ సత్యసాయి జిల్లా, పుట్టపర్తి వారికి తెలియచేయాలి. దాని కారణాలు పేర్కొనాలి. స్వయంగా లేదా లీగలు ప్రాక్టీషనర్ ద్వారా విచారించబడే అవకాశం సమర్థప్రాధికారి ఆక్షేపణదారుకు ఇస్తారు. అట్టి తదుపరి విచారణ, ఏమైనా ఉంటే తర్వాత, సమర్థప్రాధికారి అవసరమని భావించిన విధంగా ఉత్తర్వు ద్వారా ఆక్షేపణలను అనుమతించవచ్చును లేదా అనుతించకపోవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 3C సబ్సెక్షన్ (2) కింద సమర్థప్రాధికారి చేసిన ఏ ఉత్తర్వు అయినా తుది ఉత్తర్వుగా ఉంటుంది. ఈ ప్రకటన కిందకు వచ్చే భూమి ప్లాన్లు, భూమి ఇతర వివరాలు లభిస్తాయి. వాటిని సమర్థ ప్రాధికారి కార్యాలయంలో అట్టి ఆసక్తి గల వ్యక్తులు తనిఖీచేసుకోవచ్చును..

షెడ్యూలు - 3A

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీ సత్యసాయి జిల్లాలో జాతీయ రహదారి సంఖ్య342 యొక్క కి.మీ. 32/000 నుండి కి.మీ.79/650 వరకు (పుట్టపర్తి నుండి కోడూరు సెక్షన్) (వెడల్పు చేయుట/నాలుగు వరుసలు వగైరా) నిర్వహణ, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ గల ప్రతిపాదితదారిలో కట్టడంతో లేదా కట్టడం లేకుండా ఉన్న భూమి యొక్క సంక్షిప్త వివరణ.

రాష్ట్రం: ఆంధ్రప్రదేశ్ జిల్లా: శ్రీ సత్యసాయి

క్రమ సంఖ్య	సర్వే / ప్లాట్ నెంబర్	భూమి రకం	భూమియొక్క స్వభావం	సేకరించేవిస్తీర్ణం (ఎకరాలు)	సేకరించేవిస్తీర్ణం (హెక్టార్లు)
1	2	3	4	5	6
తాలుకా:చిలమత్తూరు					
గ్రామం: కోడూరు					
1	407-1B	ప్రైవేటు	జి.డి.	0.0099999 (ఎకరాలు)	0.0040469
గ్రామం: శెట్టిపల్లి					
2	232	ప్రైవేటు	జి.డి.	0.4999994 (ఎకరాలు)	0.2023472
3	235	ప్రైవేటు	జి.డి.	0.1000001 (ఎకరాలు)	0.0404695
తాలుకా: గోరంట్ల					
గ్రామం: బుదిలి					
4	124-2	ప్రైవేటు	జి.డి.	0.6200011 (ఎకరాలు)	0.2509106
5	125-2	ప్రైవేటు	జి.డి.	0.5600003 (ఎకరాలు)	0.2266289
6	130-2	ప్రైవేటు	ఇనాం జి.డి.	0.36 (ఎకరాలు)	0.14569
7	131-2B	ప్రైవేటు	ఇనాం జి.డి.	0.4000005 (ఎకరాలు)	0.1618778
8	147-3B	ప్రైవేటు	ఇనాం జి.డి.	0.09 (ఎకరాలు)	0.0364225
9	154-2B	ప్రైవేటు	ఇనాం జి.డి.	0.0800001 (ఎకరాలు)	0.0323756
10	567	ప్రభుత్వం	పోరంబోకు	0.250001(ఎకరాలు)	0.1011736
11	568-1	ప్రభుత్వం	పోరంబోకు	0.3199994(ఎకరాలు)	0.1295022
12	571-1	ప్రభుత్వం	పోరంబోకు	0.54(ఎకరాలు)	0.218535
13	572-1	ప్రభుత్వం	పోరంబోకు	0.2799989(ఎకరాలు)	0.1133144
14	573-1	ప్రభుత్వం	పోరంబోకు	0.07 (ఎకరాలు)	0.0283286
15	575-1A	ప్రైవేటు	ఇనాం జి.డి.	0.0400001 (ఎకరాలు)	0.0161878
16	577-1B	ప్రైవేటు	జి.డి.	0.02 (ఎకరాలు)	0.0080939
17	581-1A	ప్రైవేటు	జి.డి.	0.2099999 (ఎకరాలు)	0.0849858
18	581-2A	ప్రైవేటు	జి.డి.	0.09 (ఎకరాలు)	0.0364225
19	690-2A	ప్రైవేటు	ఇనాం జి.డి.	0.1199999 (ఎకరాలు)	0.0485633
20	690-3A	ప్రైవేటు	జి.డి.	0.2099999 (ఎకరాలు)	0.0849858
21	691-1	ప్రభుత్వం	పోరంబోకు	0.0099999 (ఎకరాలు)	0.0040469
22	694-1A	ప్రైవేటు	ఇనాం జి.డి.	0.2099999 (ఎకరాలు)	0.0849858
23	694-2A	ప్రైవేటు	ఇనాం జి.డి.	0.1199999 (ఎకరాలు)	0.0485633
24	695-1A	ప్రైవేటు	జి.డి.	0.07 (ఎకరాలు)	0.0283286
25	695-4A	ప్రైవేటు	ఇనాం జి.డి.	0.02(ఎకరాలు)	0.0080939
26	704-1A	ప్రైవేటు	జి.డి.	0.1399999 (ఎకరాలు)	0.0566572
27	704-6A	ప్రైవేటు	జి.డి.	0.1000001 (ఎకరాలు)	0.0404695
28	705-1A	ప్రైవేటు	జి.డి.	0.0800001 (ఎకరాలు)	0.0323756
29	709-1A	ప్రైవేటు	జి.డి.	0.16 (ఎకరాలు)	0.0647511
30	710-1B	ప్రైవేటు	జి.డి.	0.1500001 (ఎకరాలు)	0.0607042
31	720-2	ప్రభుత్వం	జి.డి.	0.4599989 (ఎకరాలు)	0.1861594
32	750-2B	ప్రైవేటు	జి.డి.	0.6599992 (ఎకరాలు)	0.2670983
33	750-3B	ప్రైవేటు	జి.డి.	0.2 (ఎకరాలు)	0.0809389
34	753-2B	ప్రైవేటు	జి.డి.	0.7700007 (ఎకరాలు)	0.3116147
35	755-2	ప్రైవేటు	జి.డి.	0.6300012 (ఎకరాలు)	0.2549575
36	761-2A	ప్రైవేటు	జి.డి.	0.09 (ఎకరాలు)	0.0364225
37	762	ప్రభుత్వం	పోరంబోకు	1.169999 (ఎకరాలు)	0.4734825
38	770-1A	ప్రైవేటు	తడి	0.3900004 (ఎకరాలు)	0.1578308
39	770-2A	ప్రైవేటు	తడి	0.1300001 (ఎకరాలు)	0.0526103
40	771	ప్రభుత్వం	పోరంబోకు	0.3199994 (ఎకరాలు)	0.1295022
41	772-4B	ప్రైవేటు	తడి	0.1700001 (ఎకరాలు)	0.0687981
42	772-5B	ప్రైవేటు	తడి	0.2600011 (ఎకరాలు)	0.1052206
43	772-6	ప్రైవేటు	తడి	0.289999 (ఎకరాలు)	0.1173614
44	775-6B	ప్రైవేటు	తడి	0.07 (ఎకరాలు)	0.0283286
45	775-9	ప్రభుత్వం	తడి	0.02 (ఎకరాలు)	0.0080939
46	776-1	ప్రభుత్వం	పోరంబోకు	0.7600005 (ఎకరాలు)	0.3075678
గ్రామం: గోరంట్ల					
47	16-1B	ప్రైవేటు	జి.డి.	0.049994 (ఎకరాలు)	0.1639013
48	18-4A	ప్రైవేటు	జి.డి.	0.1300001 (ఎకరాలు)	0.0526103
49	20	ప్రైవేటు	జి.డి.	0.0400001 (ఎకరాలు)	0.0161878
50	24	ప్రైవేటు	జి.డి.	0.0400001 (ఎకరాలు)	0.0161878
51	31	ప్రభుత్వం	పోరంబోకు	0.2 (ఎకరాలు)	0.0809389
52	36	ప్రభుత్వం	పోరంబోకు	0.1000001 (ఎకరాలు)	0.0404695
53	58	ప్రైవేటు	జి.డి.	0.9400005 (ఎకరాలు)	0.3804128
గ్రామం: మల్లపల్లె					
54	333-2	ప్రభుత్వం	పోరంబోకు	0.02 (ఎకరాలు)	0.0080939
55	334-3A	ప్రైవేటు	జి.డి.	0.322001 (ఎకరాలు)	0.1303116
56	335-6	ప్రైవేటు	జి.డి.	0.145 (ఎకరాలు)	0.0586807
గ్రామం: మందలపల్లె					
57	173-2	ప్రైవేటు	జి.డి.	0.1000001 (ఎకరాలు)	0.0404695
58	174-3	ప్రైవేటు	జి.డి.	0.2 (ఎకరాలు)	0.0809389
59	177-2B	ప్రైవేటు	జి.డి.	0.2 (ఎకరాలు)	0.0809389
60	177-3	ప్రైవేటు(అసైన్డ్)	జి.డి.	0.250001 (ఎకరాలు)	0.1011736
61	178	ప్రభుత్వం	పోరంబోకు	0.8000011 (ఎకరాలు)	0.3237556
62	181	ప్రభుత్వం	పోరంబోకు	0.9500007 (ఎకరాలు)	0.3844597
63	188-3	ప్రైవేటు	జి.డి.	0.07 (ఎకరాలు)	0.0283286
64	191-2B2	ప్రైవేటు(అసైన్డ్)	జి.డి.	0.1900001 (ఎకరాలు)	0.076892
65	192-3B	ప్రైవేటు(అసైన్డ్)	జి.డి.	0.16 (ఎకరాలు)	0.0647511
66	231-2	ప్రైవేటు(ఇనాం)	జి.డి.	0.1300001 (ఎకరాలు)	0.0526103
67	232-10B	ప్రైవేటు	జి.డి.	0.0400001 (ఎకరాలు)	0.0161878
68	232-11B	ప్రైవేటు	జి.డి.	0.0400001 (ఎకరాలు)	0.0161878
69	233-2B	ప్రైవేటు	జి.డి.	0.0099999 (ఎకరాలు)	0.0040469
70	234-7A2	ప్రైవేటు	జి.డి.	0.0299999 (ఎకరాలు)	0.0121408
71	263-1C2	ప్రైవేటు	జి.డి.	0.1399999 (ఎకరాలు)	0.0566572
72	263-1G2	ప్రైవేటు	జి.డి.	0.07 (ఎకరాలు)	0.0283286
73	263-1H	ప్రైవేటు	జి.డి.	0.0400001 (ఎకరాలు)	0.0161878
74	272-2B2	ప్రైవేటు	జి.డి.	0.2400001 (ఎకరాలు)	0.0971267
75	272-4B2	ప్రైవేటు	జి.డి.	0.09 (ఎకరాలు)	0.0364225
76	272-4C2	ప్రైవేటు	జి.డి.	0.0600001 (ఎకరాలు)	0.0242817
77	273	ప్రైవేటు	జి.డి.	0.8499993 (ఎకరాలు)	0.3439903
78	281-2B	ప్రైవేటు	జి.డి.	1.05 (ఎకరాలు)	0.4249292
79	299	ప్రభుత్వం	పోరంబోకు	0.4500012 (ఎకరాలు)	0.1821125
80	30	ప్రభుత్వం	జి.డి.	0.4500012 (ఎకరాలు)	0.1821125
81	300	ప్రభుత్వం	పోరంబోకు	0.6200011 (ఎకరాలు)	0.2509106
82	300	ప్రభుత్వం	పోరంబోకు	0.0400001 (ఎకరాలు)	0.0161878
83	301-2	ప్రైవేటు	జి.డి.	1.1 (ఎకరాలు)	0.4451639
84	303-2	ప్రైవేటు	జి.డి.	0.5900007 (ఎకరాలు)	0.2387697
85	304-2	ప్రైవేటు	జి.డి.	0.2299999 (ఎకరాలు)	0.0930797
86	309-2	ప్రైవేటు	జి.డి.	1.05 (ఎకరాలు)	0.4249292
87	330-3B	ప్రైవేటు	జి.డి.	0.649999 (ఎకరాలు)	0.263051
88	332-2	ప్రైవేటు	జి.డి.	1.350001 (ఎకరాలు)	0.5463375
89	333	ప్రభుత్వం	పోరంబోకు	0.0400001 (ఎకరాలు)	0.0161878
90	334	ప్రభుత్వం	పోరంబోకు	0.0400001 (ఎకరాలు)	0.0161878
91	360-10	ప్రైవేటు(అసైన్డ్)	జి.డి.	0.1700001 (ఎకరాలు)	0.0687981
92	360-9	ప్రైవేటు(అసైన్డ్)	జి.డి.	0.0099999 (ఎకరాలు)	0.0040469
93	364-11	ప్రైవేటు(అసైన్డ్)	జి.డి.	0.1000001 (ఎకరాలు)	0.0404695
94	364-12	ప్రైవేటు(అసైన్డ్)	జి.డి.	0.1500001 (ఎకరాలు)	0.0607042
95	365	ప్రభుత్వం	పోరంబోకు	0.1900001 (ఎకరాలు)	0.076892
96	365	ప్రభుత్వం	పోరంబోకు	0.16(ఎకరాలు)	0.0647511
97	366-1	ప్రైవేటు(అసైన్డ్)	జి.డి.	0.1900001 (ఎకరాలు)	0.076892
98	366-2	ప్రైవేటు(అసైన్డ్)	జి.డి.	0.1300001 (ఎకరాలు)	0.0526103
99	566-1	ప్రైవేటు(అసైన్డ్)	జి.డి.	0.09 (ఎకరాలు)	0.0364225
100	617-2A	ప్రైవేటు	జి.డి.	0.0400001 (ఎకరాలు)	0.0161878
101	623-1	ప్రైవేటు	జి.డి.	0.0649999 (ఎకరాలు)	0.263051
102	623-3B	ప్రైవేటు	జి.డి.	0.4000005 (ఎకరాలు)	0.1618778
గ్రామం: జౌకులేదుదిన్నె					
103	30	ప్రభుత్వం	జి.డి.	0.4500012 (ఎకరాలు)	0.1821125
తాలుకా:పుట్టపర్తి					
గ్రామం: పుట్టపర్తి					
104	136-1	ప్రభుత్వం	పోరంబోకు	0.6599992 (ఎకరాలు)	0.2670983
105	151	ప్రైవేటు	తడి	0.5900007 (ఎకరాలు)	0.2387697
106	152-1A	ప్రైవేటు	జి.డి.	0.2400001 (ఎకరాలు)	0.0971267
107	152-3	ప్రభుత్వం	పోరంబోకు	0.0600001 (ఎకరాలు)	0.0242817
108	157	ప్రైవేటు	తడి	0.3700001 (ఎకరాలు)	0.1497369
109	158-3B	ప్రైవేటు	జి.డి.	0.2 (ఎకరాలు)	0.0809389
110	161	ప్రైవేటు	జి.డి.	0.1000001 (ఎకరాలు)	0.0404695
111	162-2	ప్రభుత్వం	పోరంబోకు లోకల్ ఫండ్ రోడ్	0.1000001 (ఎకరాలు)	0.0404695
112	163-4B	ప్రైవేటు	జి.డి.	0.3700001 (ఎకరాలు)	0.1497369
113	163-5	ప్రైవేటు	జి.డి.	0.7400003 (ఎకరాలు)	0.2994739
114	164-2	ప్రైవేటు	జి.డి.	0.1000001 (ఎకరాలు)	0.0404695
115	205-1B	ప్రైవేటు	జి.డి.	0.5099996 (ఎకరాలు)	0.2063942
116	205-2	ప్రైవేటు	జి.డి.	0.0400001 (ఎకరాలు)	0.0161878
117	27	ప్రైవేటు	జి.డి.	0.1973 (ఎకరాలు)	0.0798462
118	41	ప్రైవేటు	జి.డి.	0.1000001(ఎకరాలు)	0.0404695
119	42	ప్రైవేటు	తడి	0.1000001 (ఎకరాలు)	0.0404695
120	55-2	ప్రైవేటు	జి.డి.	0.11 (ఎకరాలు)	0.0445164
121	56-2	ప్రైవేటు	జి.డి.	0.289999 (ఎకరాలు)	0.1173614
122	58	ప్రభుత్వం	జి.డి.	1.500001 (ఎకరాలు)	0.6070417
123	59-3A2	ప్రైవేటు	జి.డి.	0.289999 (ఎకరాలు)	0.1173614
124	59-3B2	ప్రైవేటు	జి.డి.	0.2400001 (ఎకరాలు)	0.0971267
125	644	ప్రైవేటు	జి.డి.	1.05 ఎకరాలు)	0.4249292
126	645	ప్రైవేటు	జి.డి.	0.1000001 (ఎకరాలు)	0.0404695
127	645-5	ప్రైవేటు	జి.డి. అసైన్డ్	0.3099993 (ఎకరాలు)	0.1254553
128	646	ప్రభుత్వం	యూఏడబ్ల్యు	0.8599994 (ఎకరాలు)	0.3480372
129	647	ప్రభుత్వం	యూఏడబ్ల్యు	4.045002 (ఎకరాలు)	1.636989
130	680-1	ప్రైవేటు	జి.డి.(అసైన్డ్)	0.2600011 (ఎకరాలు)	0.1052206
131	680-2	ప్రభుత్వం	అన్అస్సెస్డ్ వేస్ట్	0.2 (ఎకరాలు)	0.0809389
132	680-3	ప్రైవేటు	జి.డి.(అసైన్డ్)	0.2 (ఎకరాలు)	0.0809389
133	680-4	ప్రభుత్వం	అన్అస్సెస్డ్ వేస్ట్ గుట్ట	0.4100007 (ఎకరాలు)	0.1659247
134	680-5	ప్రైవేటు	జి.డి.	0.829999 (ఎకరాలు)	0.3358964
135	680-7	ప్రభుత్వం	పోరంబోకు	0.5700004 (ఎకరాలు)	0.2306758
136	680-8	ప్రైవేటు	జి.డి.(అసైన్డ్)	0.4200008 (ఎకరాలు)	0.1699717
137	7-1	ప్రైవేటు	జి.డి.(అసైన్డ్)	3.859999 (ఎకరాలు)	1.562121
138	809-1	ప్రభుత్వం	అన్అస్సెస్డ్ వేస్ట్	0.18 (ఎకరాలు)	0.072845
139	824	ప్రభుత్వం	యూఏడబ్ల్యు	3.289 (ఎకరాలు)	1.33104
140	824-2	ప్రైవేటు	అసైన్డ్ డి పట్టా	3.909987 (ఎకరాలు)	1.582355
గ్రామం: కప్పలబండ					
141	218	ప్రైవేటు	జి.డి.	0.2 (ఎకరాలు)	0.0809389
142	219	ప్రైవేటు	జి.డి.	1.414 (ఎకరాలు)	0.572238
143	260-2	ప్రైవేటు	జి.డి.	4.000005 (ఎకరాలు)	1.618778
144	282	ప్రైవేటు	జి.డి.	1.000001 (ఎకరాలు)	0.4046945
గ్రామం: జగరాజుపల్లె					
145	159-5	ప్రైవేటు	జి.డి.	0.1000001 (ఎకరాలు)	0.0404695
గ్రామం: పెడబల్లె					
146	128	ప్రైవేటు	జి.డి.	0.9 (ఎకరాలు)	0.364225
147	128-9	ప్రైవేటు	జి.డి.	0.3199994 (ఎకరాలు)	0.1295022
148	134-2	ప్రైవేటు	జి.డి.	0.01300001 (ఎకరాలు)	0.0526103
149	141	ప్రైవేటు	జి.డి.	0.5199997 (ఎకరాలు)	0.2104411
150	143	ప్రభుత్వం	జి.పి.	0.0499999 (ఎకరాలు)	0.0202347
151	144-1A	ప్రైవేటు	జి.డి.	0.4200008 (ఎకరాలు)	0.1699717
152	147-2	ప్రభుత్వం	జి.పి.	0.0499999 (ఎకరాలు)	0.0202347
153	148	ప్రైవేటు	జి.డి.	0.2999992 (ఎకరాలు)	0.1214083
154	156	ప్రైవేటు	జి.డి.	0.6000008 (ఎకరాలు)	0.2428167
155	159-2	ప్రైవేటు	జి.డి.	0.4000005 (ఎకరాలు)	0.1618778
156	170	ప్రభుత్వం	జి.పి.	1.889999 (ఎకరాలు)	0.17648725
157	171-2	ప్రైవేటు	జి.డి.	0.4799992 (ఎకరాలు)	0.1942533
158	174	ప్రైవేటు	జి.డి.	0.6000008 (ఎకరాలు)	0.2428167
159	190-2	ప్రైవేటు	జి.డి.	0.18 (ఎకరాలు)	0.072845
160	191-2	ప్రభుత్వం	పోరంబోకు	0.1399999 (ఎకరాలు)	0.0566572
161	196	ప్రైవేటు	జి.డి.	0.2999992 (ఎకరాలు)	0.1214083
162	202	ప్రభుత్వం	పోరంబోకు	0.2 (ఎకరాలు)	0.0809389
163	203	ప్రైవేటు	జి.డి.	0.2999992 (ఎకరాలు)	0.1214083
164	204	ప్రైవేటు	జి.డి.	0.0990001 (ఎకరాలు)	0.0400648
165	205	ప్రైవేటు	జి.డి.	0.5589995 (ఎకరాలు)	0.2262242
166	210-2	ప్రైవేటు	జి.డి.	0.289999 (ఎకరాలు)	0.1173614
167	212	ప్రైవేటు	జి.డి.	0.2 (ఎకరాలు)	0.0809389
168	213	ప్రైవేటు	జి.డి.	0.250001 (ఎకరాలు)	0.1011736
169	213-2	ప్రైవేటు	జి.డి.	0.0400001 (ఎకరాలు)	0.0161878
170	214	ప్రైవేటు	జి.డి.	0.250001 (ఎకరాలు)	0.1011736
171	216-2A	ప్రైవేటు	జి.డి.	0.0499999 (ఎకరాలు)	0.0202347
172	216-2B	ప్రైవేటు	జి.డి.	0.250001 (ఎకరాలు)	0.1011736
173	216-3	ప్రైవేటు	జి.డి.	0.1199999 (ఎకరాలు)	0.0485633
174	242	ప్రభుత్వం	జి.పి.	0.4999994 (ఎకరాలు)	0.2023472
175	243-1	ప్రైవేటు	జి.డి.	0.469999 (ఎకరాలు)	0.1902064
176	244-3	ప్రైవేటు	జి.డి.	0.2 (ఎకరాలు)	0.0809389
177	244-4	ప్రైవేటు	జి.డి.	0.2099999 (ఎకరాలు)	0.0849858
178	245	ప్రభుత్వం	జి.పి.	1.1 (ఎకరాలు)	0.4451639
179	616-2B	ప్రైవేటు	జి.డి.	0.02 (ఎకరాలు)	0.0080939
180	633-15	ప్రైవేటు	జి.డి.	0.09 (ఎకరాలు)	0.0364225
181	654	ప్రైవేటు	జి.డి.	0.033 (ఎకరాలు)	0.0133549
182	670-10	ప్రైవేటు	జి.డి.	0.3800003 (ఎకరాలు)	0.1537839
183	670-8	ప్రైవేటు	జి.డి.	0.2999992 (ఎకరాలు)	0.1214083
184	670-9	ప్రైవేటు	జి.డి.	0.1399999 (ఎకరాలు)	0.0566572
185	681-9	ప్రైవేటు	జి.డి.	0.1500001 (ఎకరాలు)	0.0607042
186	699	ప్రైవేటు	జి.డి.	0.3199994 (ఎకరాలు)	0.1295022
187	700	ప్రైవేటు	జి.డి.	1.63 (ఎకరాలు)	0.659652
188	701-12	ప్రైవేటు	జి.డి.	0.02 (ఎకరాలు)	0.0080939
189	762	ప్రైవేటు	జి.డి.	2 (ఎకరాలు)	0.8093889
190	928-4	ప్రైవేటు	జి.డి.	0.11 (ఎకరాలు)	0.0445164
గ్రామం: ఎనుములపల్లి					
191	278	ప్రైవేటు	తడి	0.1000001 (ఎకరాలు)	0.0404695
192	291	ప్రభుత్వం	పోరంబోకు కాలువ	0.3289988 (ఎకరాలు)	0.1331445
193	292	ప్రైవేటు	జి.డి.	0.1000001 (ఎకరాలు)	0.0404695
194	296-1A	ప్రైవేటు	తడి	0.0499999 (ఎకరాలు)	0.0202347
195	343	ప్రైవేటు	జి.డి.	0.164 (ఎకరాలు)	0.0663699
196	344	ప్రైవేటు	తడి	0.3947002(ఎకరాలు)	0.1597329
197	344-3	ప్రభుత్వం (చిత్రావతి నది)	పోరంబోకు	0.2999992 (ఎకరాలు)	0.1214083
198	431	ప్రైవేటు	జి.డి.	0.8550006 (ఎకరాలు)	0.3460138
199	434	ప్రైవేటు	జి.డి.	0.8720011(ఎకరాలు)	0.3528936
200	438	ప్రైవేటు	జి.డి.	0.2299999 (ఎకరాలు)	0.0930797
201	443	ప్రైవేటు	జి.డి.	1.052001 (ఎకరాలు)	0.4257386
202	450	ప్రైవేటు	జి.డి.	1.973 (ఎకరాలు)	0.7984622
203	489	ప్రైవేటు	జి.డి.	2.072 (ఎకరాలు)	0.8385269
204	490	ప్రైవేటు	జి.డి.	0.921001 (ఎకరాలు)	0.3727236
గ్రామం:బ్రాహ్మణపల్లి					
205	177	ప్రైవేటు	జి.డి	0.2420001 (ఎకరాలు)	0.0979361
206	85-10H1	ప్రైవేటు	జి.డి.	0.289999 (ఎకరాలు)	0.1173614
207	85-10I2	ప్రైవేటు	జి.డి.	1.45 (ఎకరాలు)	0.586807
208	85-11A2	ప్రైవేటు	జి.డి.	0.3900004 (ఎకరాలు)	0.1578308
209	85-11B2	ప్రైవేటు	జి.డి.	1.180001 (ఎకరాలు)	0.4775395
210	94	ప్రైవేటు	జి.డి.	3.618013 (ఎకరాలు)	1.464185
211	95	ప్రైవేటు	జి.డి. ఇనాం జి.డి	1.316 (ఎకరాలు)	0.5325779
212	96	ప్రైవేటు	జి.డి.	0.2660007 (ఎకరాలు)	0.1076487
గ్రామం: బీడుపల్లి					
213	235	ప్రైవేటు	జి.డి	0.1300001 (ఎకరాలు)	00526103
214	238	ప్రైవేటు	జి.డి.	1.320001 (ఎకరాలు)	0.5341967
215	259-1B	ప్రైవేటు	తడి	0.0400001 (ఎకరాలు)	0.0161878
216	260	ప్రైవేటు	ఇనాం జి.డి.	0.3299996 (ఎకరాలు)	0.1335492
217	55	ప్రైవేటు	జి.డి.	0.18 (ఎకరాలు)	0.072845
218	56	ప్రభుత్వం	పోరంబోకు	0.16 (ఎకరాలు)	0.0647511
219	57	ప్రైవేటు	జి.డి.	0.1500001 (ఎకరాలు)	0.0607042
220	57-2G2	ప్రైవేటు	జి.డి.	0.02 (ఎకరాలు)	0.0080939
221	57-2H2	ప్రైవేటు	జి.డి.	0.0299999 (ఎకరాలు)	0.0121408
222	57-2I	ప్రైవేటు	తడి	0.02 (ఎకరాలు)	0.0080939
223	93-2	ప్రైవేటు	తడి	0.0299999 (ఎకరాలు)	0.0121408
224	95-1A	ప్రైవేటు	తడి	0.09 (ఎకరాలు)	0.0364225
తాలుకా:బుక్కపట్నం					
గ్రామం: బుక్కపట్నం.					
225	1595	ప్రైవేటు	జి.డి	0.6999997 (ఎకరాలు)	0.2832861
226	1611	ప్రైవేటు	జి.డి.	0.3800003 (ఎకరాలు)	0.1537839
227	1614	ప్రైవేటు	జి.డి	0.02 (ఎకరాలు)	0.0080939
228	1720	ప్రభుత్వం	పోరంబోకు	0.1300001 (ఎకరాలు)	0.0526103
229	1735	ప్రైవేటు	జి.డి.	0.1700001 (ఎకరాలు)	0.687981
230	1736	ప్రైవేటు	జి.డి.	0.1500001 (ఎకరాలు)	0.0607042
				Total	41.9275606

[ఫైల్ నెం.RO/VJA/Annual Plan 2020-21/Pt-2/3A]

అభయ్ జైన్, డిప్యూటీ సెక్రటరీ

'ల్యాండ్ టైటిలింగ్'పై అచ్చోసిన అబద్ధాలు!

(మొదటి పేజీ తరువాయి)

రాలేదని, రైతులు భయపడొద్దంటూ భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తోంది. ఈ చట్టం ప్రమాదకరం కాదని చెప్పడానికి అడ్డమైన అసత్యాలను ప్రచారంలోకి తీసుకొచ్చింది. చట్టం అమలుకు ఇంకా నోటిఫికేషన్ ఇవ్వలేదని, అది ఇవ్వకుండా ఏ చట్టం అమలుకాదని, కోర్టులకు వెళ్లవచ్చంటూ పక్కా అబద్ధాలతో పెద్ద వార్తనే అచ్చేసింది. ఇక ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అయితే వర్తమాన అంశాలపై ఏమాత్రం స్పృహ లేకుండా మాట్లాడారు. టైటిలింగ్ చట్టం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమల్లో ఉందని, దేశంలో 24 రాష్ట్రాలు ఈ చట్టాన్ని అమలు చేస్తున్నాయని సెలవిచ్చారు.

చట్టం అమల్లో లేదా?

'టైటిలింగ్ చట్టాన్ని ఇంకా అమలు చేయడం లేదు. అమల్లోకి తెస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటనే ఇచ్చింది. అమలుకు నోటిఫికేషన్ ఇవ్వలేదు' అని సీఎం రోత పత్రికలో అచ్చేశారు. ఇది పచ్చిఅబద్ధం. నిజానికి ల్యాండ్ టైటిలింగ్ చట్టం అమల్లోకి వచ్చింది. ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం జీవో 512. ఈ చట్టం 2023 అక్టోబరు 31 నుంచే అమల్లోకి వచ్చినట్లుగా సర్కారు గతేడాది నవంబరు 1న జీవో 512ను విడుదల చేసింది. తర్వాత ఆ జీవోనే గజిట్ నోటిఫికేషన్‌లో పొందుపరిచారు. ఈ జీవోను ప్రభుత్వం రహస్యంగా ఉంచింది. కానీ, ఈ జీవో కాపీని 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తీసుకొచ్చింది. ఆ తర్వాతే టైటిలింగ్ చట్టం అమలులో వెనక్కు తగ్గాలని, చట్టాన్ని ఉపసంహరించుకోవాలంటూ రైతు, ప్రజాసంఘాలు ఆందోళనలను ఉధృతం చేశాయి. అదే సమయంలో న్యాయవాద సంఘాలు కూడా ఉద్యమించాయి. ఈ జీవో గురించి సీఎం జగన్‌కు తెలియదా? ఆయనకు తెలియకుండానే ప్రభుత్వం జీవో ఇచ్చిందని, రెవెన్యూ శాఖ గజిట్ నోటిఫికేషన్ ద్వారా ప్రకటించిందని అనుకోవాలా? చాన్సే లేదు. ఒకవేళ ఈ చట్టం అమల్లో లేదని నమ్మాలంటే, జీవో 512ని సర్కారు ఉపసంహరించుకోవాల్సి ఉంది. కానీ ఇప్పటికీ ఆ పనిచేయలేదు. అలాంటి ఉత్తర్వు ఇచ్చి ఉంటే ప్రభుత్వం ఈపాటికి ఎప్పుడో బయటపెట్టేది.

జీవో 630ని మర్చిపోయారా?

టైటిలింగ్ చట్టం అమలులో కీలకమైన రాష్ట్రస్థాయి ల్యాండ్ అథారిటీని ఏర్పాటు చేస్తూ జగన్ సర్కారు గత డిసెంబరు 29న జీవో 630 జారీ చేసింది. భూ పరిపాలనా ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) ఛైర్‌పర్సన్‌గా, సర్వే కమిషనర్ ల్యాండ్ అథారిటీ కమిషనర్‌గా, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ ఐజీ, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల కమిషనర్లు సభ్యులుగా ఉంటారని ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. ఈ జీవో గురించి కూడా జగన్ మర్చిపోయారా? చట్టం అమల్లోకి రాకుండానే ల్యాండ్ అథారిటీని ఏర్పాటు చేశారా? నిజానికి ఆ తర్వాత జిల్లాల వారీగా ల్యాండ్ టైటిలింగ్ రిజిస్ట్రేషన్, ల్యాండ్ టైటిలింగ్ అప్పిలేట్ అధికారుల నియామకానికి కసరత్తు చేశారు. ఎవరెవరిని, ఏ పోస్టులో కూర్చోబెట్టాలో లెక్కలు వేశారు. అయితే, హైకోర్టులో కేసు రావడంతో సర్కారు తోక ముడిచింది. వాస్తవాలు ఇలా ఉంటే, చట్టమే అమల్లోకి రాలేదని చెప్పడం నయవంచన కాక మరేమిటి?

కోర్టులకూ వెళ్లొచ్చట...!

టైటిలింగ్ చట్టం ద్వారా రైతులకు ఇబ్బందులొస్తే కోర్టులకు వెళ్లవచ్చని సీఎం రోతపత్రిక చెబుతోంది. ఇది కూడా పచ్చి అబద్ధమే. ఈ చట్టం ద్వారా భూ వివాదాలు వస్తే ల్యాండ్ టైటిల్ అప్పిలేట్ అధికారి ముందు మాత్రమే పరిష్కరించుకోవాలని, సివిల్ కోర్టులకు వెళ్లడానికి వీల్లేదని చట్టంలోనే పొందుపరిచారు. అక్కడా న్యాయం దొరక్కపోతే ల్యాండ్ అథారిటీకి, అంతిమంగా హైకోర్టుకే వెళ్లాలి. కానీ సివిల్ కోర్టులకు వెళ్లడానికి వీల్లేదని క్లాజ్ 38 చెబుతోంది. కానీ జగన్, ఆయన రోతపత్రిక మాత్రం కోర్టులకు వెళ్లవచ్చంటూ అబద్ధాలు వల్లేవేస్తున్నారు. రెండు ఎకరాల కమతం ఉన్న పేద రైతు తన భూమి వివాదం పరిష్కారం కోసం హైకోర్టు దాకా వెళ్లి పోరాటం చేయగలరా? ఇది అయ్యే పనేనా? తన మండలం, లేదా డివిజన్ కేంద్రంలో ఉండే సివిల్ కోర్టుకు వెళ్లకుండా చట్టబద్ధమైన నిషేధం తీసుకొచ్చి, కోర్టులకు వెళ్లవచ్చంటూ అబద్ధాలు చెప్పడం వారికే చెల్లింది. భూముల సర్వే పూర్తయ్యాకే టైటిలింగ్ చట్టం అమలు చేస్తామని, నోటిఫికేషన్ ఇచ్చేదాన్ని చేపడతామని సీఎం జగన్ చెబుతున్నారు. అసలు చట్టమే లేనప్పుడు ఏ పేరుతో ఏడాదిన్నరగా జగనన్న భూ హక్కు పేరిట రైతులకు శాశ్వత పట్టాలు ఇస్తున్నారు? పైగా ఆర్వోఆర్ చట్టం అమల్లో ఉండగా, దానికి విరుద్ధంగా పాస్ పుస్తకాలు ఇవ్వడం కూడా తప్పే కదా?

సజ్జల అబద్ధాల ప్రచారం

జగన్ సర్కారు ఘనకార్యాల గురించి అవాస్తవాలు ప్రచారం చేయడంలో సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆరితేరిపోయారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం గురించి కూడా నిస్సిగ్గుగా అబద్ధాలు చెబుతున్నారు. నిద్రమత్తులో మాట్లాడారో.. లేకపోతే తానేం మాట్లాడినా జనం నమ్ముతారన్న భ్రమల్లో ఉన్నారో కానీ.. ఏమాత్రం పొంతన లేకుండా అబద్ధాలను వల్లెవేశారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం 24 రాష్ట్రాల్లో అమల్లో ఉందని, బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా అమలు చేస్తున్నాయని, నీతి అయోగ్ చెప్పాకే చట్టం చేశామని నిపుణులు, మేధావులు, చివరకు అధికారులు కూడా ముక్కున వేలేసుకొనేలా నోటికొచ్చినట్లు చెప్పారు. వాస్తవం ఏమిటంటే.. దేశంలోనే టైటిలింగ్ చట్టం అమల్లోకి తీసుకొచ్చిన ఏకైక రాష్ట్రం ఏపీ మాత్రమే. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా ఈ చట్టాన్ని అమలు చేయడం లేదు. మహారాష్ట్ర, గుజరాత్ ముసాయిదా చట్టాలు తెచ్చినా అందులోని చిక్కులకు భయపడి విరమించుకున్నాయి. నీతి అయోగ్ చెబితేనే చట్టం తెచ్చామని సజ్జల పదేపదే చెబుతున్నారు. అయితే ఏపీ సర్కారు 2019 జూలైలోనే టైటిలింగ్ బిల్లును అసెంబ్లీలో ఆమోదించింది. నీతి అయోగ్ మాత్రం 2019 డిసెంబరులో దీనిపై సిఫారసు చేసింది. కళ్లముందే అన్ని వాస్తవాలు కనిపిస్తున్నా, తము చెప్పే అబద్ధాలనే జనం నమ్ముతారని సజ్జల నమ్మకం కాబోలు!

హీరో అల్లు అర్జున్‌పై కేసు నమోదు

నంద్యాల ఎమ్మెల్యే రవిపై కూడా..

అనుమతి లేకుండా జనసమీకరణ



శిల్పారవితో ప్రజలకు అల్లు అర్జున్ అభివాదం

నంద్యాల, మే 11(ఆంధ్రజ్యోతి): సినీ హీరో అల్లు అర్జున్, నంద్యాల ఎమ్మెల్యే, వైసీపీ అభ్యర్థి శిల్పా రవి చంద్రకిశోర్‌రెడ్డిపై నంద్యాల రెండో పట్టణ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. అల్లు అర్జున్ శనివారం నంద్యాల ఎమ్మెల్యే రవి ఇంటికి వచ్చారు. సెలబ్రిటీలను తమ ప్రాంతాలకు ఆహ్వానించి జన సమీకరణ చేయాల్సి వస్తే సదరు పార్టీ అభ్యర్థులు ఎన్నికల అధికారుల నుంచి కచ్చితంగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే శిల్పా రవి ఇలాంటి అనుమతులు ఏమీ తీసుకోకుండా, అల్లు అర్జున్‌ను నంద్యాలకు ఆహ్వానించారు. ఈ సమయంలో అల్లు అర్జున్‌ను చూసేందుకు భారీ సంఖ్యలో వైసీపీ మద్దతుదారులు, అభిమానులు ఎగబడ్డారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకున్న ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి బాధ్యులపై కేసు నమోదు చేయాలంటూ నంద్యాల రెండో పట్టణ పోలీసులను ఆదేశించారు. జేసీ ఆదేశాల మేరకు హీరో అల్లు అర్జున్, ఎమ్మెల్యే శిల్పా రవి పైన కేసు నమోదు చేశారు.



అజయ్ ఘోష్.. ఈ పేరు వినగానే ఏ బెంగాలీ నటుడో అనిపిస్తుంది. కానీ ఆయన పక్కా లోకల్. అచ్చంగా తెలుగోడు. ఆయన తండ్రి కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అజయ్ ఘోష్‌కు అనుచరుడు. అందుకే కొడుక్కి ఆ పేరు పెట్టుకున్నారు. 'ప్రస్థానం' చిత్రంతో దాదాపు పదిహేనేళ్ల క్రితం సినీ రంగంలో నడక ప్రారంభించి, ప్రస్తుతం పరిశ్రమలో పరుగులు పెడుతున్న అజయ్ ఘోష్ 'నవ్య'కు ఇచ్చిన ఇంటర్వ్యూ.

వద్దన్నా ఆ వేషం వేయించారు

కంగ్రాట్స్.. మీరు కూడా హీరోల లిస్టులో చేరారుగా

హీరో అనే పెద్ద పదాలు వద్దు సామీ! 'మ్యూజిక్ షాప్ మూర్తి'లో నాది ప్రధాన పాత్ర.. అంతే. కరోనాకు ముందు పాలడుగు శివ అనే దర్శకుడు నా దగ్గరకు వచ్చి, ఈ కథ చెప్పాడు అప్పటికి 'పుష్ప కూడా రాలేదు. చిన్న చిన్న వేషాలతో నెట్టుకొస్తున్నా. అందుకే ఆలోచించుకోమని చెప్పా. సరేనని వెళ్లిపోయి, మళ్లీ రెండేళ్ల తర్వాత ఒక రోజు పొద్దున్నే వేటపాలెంలో మా ఇంటికి వచ్చి "మీరు చేస్తానంటే కథను డెవలప్ చేసుకుంటా" అన్నాడు. మరోసారి కథ చెప్పించుకుని విన్నా. "రాజేంద్రప్రసాద్, నరేశ్ లాంటి పెద్ద ఆర్టిస్టులు ఉన్నారు కదా! నా దగ్గరకే ఎందుకు వచ్చావు?" అని అడిగా. "ఈ తరహా పాత్రలు వాళ్లు చాలా చేసేశారు. మీరు చేస్తే వెరైటీ అవుతుంది" అని నన్ను కన్విన్స్ చేశాడు. అతని తపన చూసి 'సరే' అన్నా. 'మ్యూజిక్ షాప్ మూర్తి' పాత్ర నాకు కూడా బాగా కనెక్ట్ అయింది. మూర్తికి ఇంటా, బయట అన్నీ ప్రతికూల పరిస్థితులే. అయినా అనుకున్నది అతను ఎలా సాధించాడన్నదే కథ.

సుకుమార్ డ్యాన్స్ చేశారు...

తమిళంలో నేను 'మూక్కుత్తి అమ్మన్' అనే చిత్రంలో నటించాను. తెలుగులో అది 'అమ్మోరు తల్లి' పేరుతో విడుదల అయింది. అందులో నయనతార, నేను పాల్గొన్న సాంగ్ బాగా హిట్ అయింది. 'పుష్ప' షూటింగ్‌లో ఒకసారి రెండు వందల మంది యూనిట్ సభ్యుల ముందు డాన్సు చేస్తూ "ఆ పాటకు నువ్వు ఇలాగే డ్యాన్స్ చేశావు కదూ" అన్నారు సుకుమార్. నన్ను ఎంతో ఎంకరేజ్ చేశారాయన. నా కోసం నెల రోజుల పాటు షూటింగ్ కూడా ఆయన వాయిదా వేయడానికి కూడా సిద్ధమయ్యారని తెలిసి కళ్లు చెమర్చాయి.

వేషాల కోసం అలుపెరుగని పోరాటం చేసి, ఈ స్థాయికి చేరుకున్నారు. వెనక్కి తిరిగి చూసుకుంటే ఏమనిపిస్తోంది?

నాకు మొదటి నుంచీ నటన అంటే పిచ్చి. సినిమాల్లో నటించాలనీ, సత్యనారాయణ, నాగభూషణం, కోట శ్రీనివాసరావు లాగా విలన్ పాత్రలు పోషించాలనీ కలలు కనేవాణ్ణి. కానీ పరిశ్రమలో ఎవరితోనూ పరిచయాలు లేవు. అయినా ఏదో ఆశ, నమ్మకం. వేషాల కోసం తిరగని చోటు లేదు. సినిమాల్లో ఛాన్సు దొరకక్క యూసఫ్‌గూడ అడ్డాలో నిల్చొని, కూలి పనులకు వెళ్లిన రోజులు కూడా ఉన్నాయి. అవి కూడా దొరకని రోజున మా ఊరికి వెళ్లి, ఆశ చంపుకోలేక మళ్లీ ఇక్కడికి వచ్చేవాణ్ణి. ఇదంతా చూసి ఓ రోజు మా ఆవిడ ఒక మాట అంది. 'సినిమాల్లో అవకాశాల కోసం వెళ్లిన వాడివి అక్కడే ఉండి కొంత కాలం ప్రయత్నం చెయ్యి. మళ్లీ మళ్లీ ఇలా తిరిగి వస్తుంటే ఇక్కడి వాళ్లకి సమాధానం చెప్పడం కష్టమవుతోంది. పిల్లల విషయం నేను చూసుకుంటాను. నువ్వు వెళ్లు" అని ధైర్యం చెప్పింది. తను కూడా పొలంలో కూలి పనులకు వెళ్లి పిల్లల్ని చూసేది. ఆ రోజుల్లో మా ఊరి నుంచి హైదరాబాద్ రావాలంటే టికెట్ ఖరీదు 105 రూపాయలు. అవి కూడా నా దగ్గర లేకపోవడంతో మా ఆవిడ అప్పు చేసి ఇస్తే ట్రైన్ ఎక్కా. సికింద్రాబాద్‌లో రైలు దిగిన తర్వాత... చేతిలో డబ్బు లేకపోవడంతో అక్కడి నుంచి యూసఫ్‌గూడ వరకూ నడుచుకుంటూ వచ్చిన రోజుల్ని మరిచిపోలేను.

నిరుపేద కుటుంబం కదా. రెండు జతల బట్టలే ఉండేవి. కొనుక్కుందామంటే డబ్బు ఉండేది కాదు. నా పరిస్థితి చూసి నా స్నేహితులు జాలిపడి... వాళ్ల అన్నయ్యలు వాడిన బట్టల్ని నాకు తెచ్చి ఇచ్చేవారు. కొంచెం లూజుగా ఉన్నా మొహమాటపడకుండా అవే వేసుకునేవాణ్ణి. ఇప్పటికీ ఇలాగే ఉండడం ఇష్టమయ్యా. లుంగీ, ఖద్దరు షర్ట్, పైన టవల్... ఇదే నాకు కంఫర్ట్.



ప్రారంభంలో అవమానాలు ఎదుర్కొన్నారా?

కామాక్షి మూవీస్ సంస్థలో చెంచురెడ్డి అని ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ ఉండేవాడు. ఆయన్ని ఓసారి కలవమని మిత్రుడు చెబితే యూసఫ్‌గూడ నుంచి భారతీయ విద్యాభవన్ స్కూల్ దగ్గర ఉన్న వాళ్ల ఆఫీసుకు నడుచుకుంటూ వెళ్లా. అప్పట్లో నా అవతారం వేరేగా ఉండేది. లూజు ప్యాంటు, బట్టతల, రబ్బరు చెప్పులు. చెంచురెడ్డిని కలవగానే ఆయన ఏ చిరాకులో ఉన్నాడో ఏమో... "ఆయన చెప్పగానే నీకు వేషం ఇచ్చేస్తారా? అద్దంలో నీ ముఖం చూసుకున్నావా? నాగార్జునగారికి ఖాళీ లేదంట. పోనీ నువ్వు చేస్తావా హీరోగా..." అని వేళాకోళంగా మాట్లాడాడు. 'ఏవిటిలా మాట్లాడుతున్నాడు?' అని అప్పుడు బాధ కలిగినా... నాలాంటి వాళ్లు రోజూ చాలా మంది వస్తుంటారు కనుక అతనికున్న టెన్షన్‌లో అలా అని ఉంటాడని సరిపెట్టుకున్నా. ఇలా అవమానాలు సహిస్తూ, వేషాల కోసం తిరిగి తిరిగి విసుగు పుట్టేది. ఆ రోజుల్లో యాపిల్ పండు కొనుక్కొని తినాలనే కోరిక చాలా బలంగా ఉండేది. మనసు చంపుకోలేక ఓ రోజు యూసఫ్‌గూడ చెక్‌పోస్ట్‌లో ఉన్న షాప్‌లో యాపిల్ రేటు ఎంతో అడిగా. 30 రూపాయలో, 40 రూపాయలో చెప్పాడు. 'అంత డబ్బు ఉంటే నాకు రెండు రోజులు గడుస్తాయి కదా' అనుకొని... "తక్కువకి రాదా?" అని అడిగాను. 'నీది కొనే మొహమేనా' అన్నట్లు నా వంక చూసి "ఛలో... ఛలో" అన్నాడు షాపతను. ఇప్పుడు ఇంత సంపాదిస్తున్నా... డబ్బు విలువ నాకు తెలుసు. అందుకే ఖర్చు పెట్టడానికి వెనకా ముందు ఆలోచిస్తుంటా. నాది చాదస్తం అనుకోవచ్చు. అనుకున్నా నేనేమీ ఫీల్ అవను.

రంగస్థలం' తర్వాత ఏర్పడిన నమ్మకం 'పుష్ప'తో బలపడింది. 'హమ్మయ్య నాకు పని దొరుకుతోంది' అనుకుంటూ ఉన్నాను. ఆ ధైర్యంతోనే మా ఊళ్లో ఇల్లు కట్టుకున్నా. నాకు ఇద్దరు పిల్లలు. పెద్దవాడు చంద్రశేఖర్ ఆజాద్‌కు పెళ్లయింది. ఉద్యోగం చేస్తున్నాడు. చిన్నవాడు భగత్‌సింగ్ వ్యాపారం ప్రారంభించే ఆలోచనలో ఉన్నాడు. వాడికి కూడా పెళ్లి చేస్తే నా బాధ్యత తీరినట్లే.

'జ్యోతిలక్ష్మి' తర్వాత కూడా మీకు అవకాశాలు పెద్దగా రాలేదు కదా...

అదో విచిత్రం సామీ. మీకు చెప్పాలి. షూటింగ్ పూర్తయిన తర్వాత ఓ రోజు పూరి జగన్నాథ్ ఫోన్ చేసి "ఇప్పుడే ఎయిర్‌పోర్టులో నాగబాబు కలిశారు. "చాలా బాగుంది రా. మంచి నటుణ్ణి తీసుకొచ్చావు" అని నీకు కాంప్లిమెంట్ ఇచ్చాడు అజయ్" అని చెప్పగానే పొంగిపోయా. ఆ సినిమా రిలీజ్ అయ్యాక బాగా చేశావని అందరూ పొగుడుతూ ఉంటే.. 'హమ్మయ్య కష్టాలు గట్టెక్కాయి' అనుకున్నా. అయితే ఒక్క కొత్త వేషం కూడా రాలేదు. ఏడాది గడిచిపోయింది. కష్టాలు మళ్లీ మొదలయ్యాయి. అద్దె కట్టడం కూడా కష్టమవుతుండడంతో మళ్లీ పూరి జగన్నాథ్ దగ్గరకు వెళ్లి నా కష్టాలు చెప్పుకొన్నా. "దిగులు పడకు. నీకు మంచి రోజులు వస్తాయి. నీ గురించి పాత్రలు రాసుకొనే రోజులు వస్తాయి. కొంచెం ఓపిక పట్టు" అని ధైర్యం చెప్పారు. దేవుడి దయ వల్ల ఆయన మాటలు నిజమయ్యాయి. తమిళంలో 'విశారణై' చిత్రంలో నటించే అవకాశం వచ్చింది. ఆ సినిమా చూసి నాకు 'రంగస్థలం'లో అవకాశం ఇచ్చారు సుకుమార్. ఇక 'పుష్ప' చిత్రం నన్నెక్కడికో తీసుకెళ్లింది. మీకో గమ్మత్తు విషయం చెప్పనా.. 'పుష్ప' సినిమాలో నటించడానికి నేను మొదట ఒప్పుకోలేదు. "నేను చేయను మొర్రో" అంటున్నా వినకుండా కన్విన్స్ చేసి ఆ వేషం చేయించారు.

హిందీలో యశ్‌రాజ్ ఫిల్మ్స్ వాళ్లు ఓ సినిమాకు అడిగారు. భాష మీద పట్టు ఉంటే చేయగలం కానీ హిందీ బొత్తిగా రాదు. అందుకే ఏదో చెప్పి తప్పించుకున్నా. ఇప్పుడు సన్నీ డియోల్‌తో మలినేని గోపీచంద్ తీస్తున్న చిత్రంలో విలన్‌గా చేయడానికి ఓకే చెప్పా.

ఎందుకు చేయనన్నారు?

ఆ సమయంలో కరోనాతో బాధ పడుతున్నా. ఇంట్లోనే ఉంటున్నా. అడుగు తీసి అడుగు వేయడమే కష్టమైన పరిస్థితి. 'ఇక నా పని అయిపోయింది. చచ్చిపోవడం ఖాయం' అనుకున్నా. ఆ సమయంలోనే 'పుష్ప' సినిమా కోసం ఫోన్ చేశారు. "నాకు సినిమాలూ వద్దు. ఏమీ వద్దు. ఇలా బతకనివ్వండి చాలు" అని చెప్పేశాను. చాలా సార్లు ఫోన్లు చేసినా అదే మాట చెప్పేవాణ్ణి. చివరికి ఒక రోజు సుకుమార్ ఫోన్ చేసి అరగంట సేపు నాతో మాట్లాడారు. సుకుమార్‌గారు ఒకటే అన్నారు.. "అజయ్ నువ్వు ఈ సినిమాలో నటించవద్దు. కానీ ఎంతకాలం అక్కడ ఒంటరిగా ఉంటావు. ఒకసారి మనుషుల్లోకి రా. మేమందరం ఇక్కడ పని చేస్తున్నాం. మాతో పాటే నువ్వూ" అని ఆయన చెప్పగానే "వస్తున్నాను సార్" అనేశా. మారేడుమిల్లి అడవుల్లో షూటింగ్. నా కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు నిర్మాతలు.

• వినాయకరావు



అలనాటి కథ

ఆయనంటే నిజాంకు ఎంతో గౌరవం

స్వాతంత్ర్యోద్యమంలో చురుగ్గా పాల్గొని ప్రజా సేవలో నిమగ్నమైన అనేకమంది సమర్థులు నిజాం ప్రభుత్వంలో ఉన్నత స్థానాలు పొందారు. అలాంటివారిలో నవాబ్ చహతారి ఒకరు. నిజాం ప్రభుత్వంలో ప్రధానిగా పని చేసి, రజాకార్ ఉద్యమ సమయంలో తన పదవికి రాజీనామా చేసిన నవాబ్ చహతారి గురించి అతి తక్కువ మందికి తెలుసు. మహారాజా కిషన్‌ప్రసాద్ తర్వాత హైదరాబాద్ ప్రధానిగా పదవి చేపట్టిన చహతారితో నాకు వ్యక్తిగత పరిచయం కూడా ఉంది.



డిసెంబర్ 1944... చలికాలం. ఒకప్పుడు హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో అన్నీ పొలాలే ఉండేవి. దీనివల్ల చలి కూడా ఎక్కువగా ఉండేది. తేదీ గుర్తు లేదు కానీ ఒక రోజు మా నాన్న రాజా ధన్‌రాజ్‌గిర్ నన్ను పిలిచి... "మనకు కొత్త ప్రధానమంత్రి వచ్చారు. ఆయన గౌరవార్థం మనం పార్టీ ఇస్తున్నాం. నువ్వు వారికి ఆతిథ్యం ఇవ్వాలి" అని చెప్పారు. ఆ మర్నాడు ప్యాలెస్ అంతా పండుగ వాతావరణం నెలకొంది. ప్యాలెస్ అంతా దీపాలతో అలంకరించారు. సాయంత్రం అతిథులు అందరూ రావటం మొదలుపెట్టారు. ప్యాలెస్ పోర్టికోలో ఒక పెద్ద కారు వచ్చి ఆగింది. నాన, నేను, తమ్ముళ్లు కలిసి నవాబ్ సాబ్‌కు స్వాగతం చెప్పటానికి పోర్టికోలోకి వెళ్లాం. నాన్న నవాబ్ సాబ్‌కు షేక్‌హ్యాండ్ ఇచ్చి... "వెల్‌కం టూ హైదరాబాద్" అని స్వాగతించారు. నవాబ్ సాబ్ ఒక తెల్లటి షెర్వానీ వేసుకున్నారు. వాటికి డైమండ్ బటన్స్ మెరుస్తూ కనిపించాయి. ఆ తర్వాత నాన్న, నవాబ్‌సాబ్ అతిథులందరూ వేచి చూస్తున్న డిన్నర్ టేబుల్ దగ్గరకు వెళ్లిపోయారు. తమ్ముళ్లిద్దరూ నన్ను వదిలేసి ఆడుకోవటానికి పారిపోయారు. నేను, మా గవర్నెస్ మాత్రం గేటు దగ్గరే ఉండిపోయాం. ఈ లోపు నాన్న నా కోసం కబురు పంపారు. ఆ సమయంలో నేను చిన్నపిల్లనే అయినా... ఏవైనా పార్టీలు అయినప్పుడు చీర కట్టేవారు. నాకు ఆ చీర ఊడిపోతుందనే భయం ఉండేది. దాంతో నా దృష్టంతా చీర మీదే ఉండేది. అటు ఇటూ కదలాలంటే చాలా కష్టపడాల్సి వచ్చింది. నెమ్మదిగా నడుచుకుంటూ నాన్న దగ్గరకి వెళ్లా. నాన్న నన్ను నవాబ్ సాబ్‌కు పరిచయం చేశారు. నేను ఆయనకు ఆదాబ్ చేసి, ఆశీర్వాదం తీసుకున్నా. ఆ తర్వాత ఏం చేయాలో అర్థం కాలేదు. దూరంగా ఒక కుర్చీ లాక్కొని కూర్చున్నా. మా అమ్మ కోసం వెతికా. ఆ రోజుల్లో పార్టీలు అయితే మహిళలు పై అంతస్తులో వేరుగా కూర్చుని, కింద ఉన్న మగవాళ్లను చూస్తూ ఉండేవారు. అమ్మ పై అంతస్తులో కూర్చుని మిగిలిన అతిథులతో మాట్లాడుతోంది. నాకు ఏం చేయాలో తెలియక అక్కడే కూర్చుండిపోయా. కాసేపటి తర్వాత ప్రముఖ గాయని కేసరిబాయ్ ఖేడ్కర్ కచేరీ కోసం అందరూ మ్యూజిక్ రూమ్ వైపు వెళ్లారు. ఆ రోజుల్లో కేసరీబాయ్‌కు దేశ వ్యాప్తంగా మంచి పేరు ఉండేది. ఆమె చాలాసార్లు జ్ఞాన్‌బాగ్ ప్యాలెస్‌కు వచ్చి నెల రోజుల వరకూ ఉండేవారు. ఆమె గానాన్ని వినటానికి అనేకమంది అతిథులు వస్తూ ఉండేవారు. నవాబ్ సాబ్‌కు సంబంధించి ఇది నా తొలి జ్ఞాపకం.

నా చిన్నప్పుడు రాజ కుటుంబాలలోని మహిళలు పరదా పద్ధతిని పాటించేవారు. సాధారణంగా రాజ కుటుంబాలకు చెందిన మహిళలు బయటకు వెళ్లాల్సి వస్తే నల్ల అద్దాలు ఉన్న కార్లనే వాడేవారు. ఎప్పుడైనా మేము బొంబాయికి వెళ్తే... అక్కడ రైల్వే స్టేషన్‌లో మా కోసం ఒక పెద్ద గొడుగు పట్టుకొని ఒక మహిళ ఉండేది. ఆ గొడుగును అడ్డం పెట్టి మమ్మల్ని కార్ల దాకా తీసుకువెళ్లేవారు.

ఆ తర్వాత కాలంలో కూడా నేను చాలాసార్లు నవాబ్ సాబ్‌ను కలిశాను. ఆయన ఇతరులు చెప్పే విషయాన్ని చాలా జాగ్రత్తగా వినేవారు. ఆ తర్వాత సమాధానం కూడా చాలా సూటిగా ఉండేది. బహుశా ఈ గుణాలవల్లే ఆయన జాతీయోద్యమంలో ఒక ముఖ్య పాత్ర



పోషించగలిగారేమో. అవిభాజ్య భారత దేశంలోని యునైటెడ్ ప్రావెన్స్‌లో ఆయన మంత్రిగా పని చేశారు. 1930లో లండన్‌లో జరిగిన తొలి రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ముస్లిం డెలిగేషన్‌లో నవాబ్ సాబ్ కూడా సభ్యుడు. ఆయనకు గాంధీజీతో చాలా సన్నిహిత సంబంధాలు ఉండేవి. జిన్నా సిద్ధాంతాలతో ఆయన విభేదించేవారు. కానీ, ఆయనకు ఉన్న విషయ పరిజ్ఞానాన్ని నిజాం చాలా మెచ్చుకొనేవారు. ప్రస్తుతం ఖైరతాబాద్‌లో ఉన్న ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ భవనానికి పునాది వేసింది నవాబ్ సాబే. 1947 జూలైలో హైదరాబాద్‌కు స్వతంత్ర ప్రతిపత్తి ఇవ్వాలని అప్పటి గవర్నర్ జనరల్ లార్డ్ మౌంట్ బాటెన్‌ను కోరటానికి నవాబ్ సాబ్‌ను, తన రాజ్యాంగ సలహాదారు వాల్టర్ మానక్టన్‌ను ఢిల్లీ పంపాలనుకున్నారు. అయితే ఈలోపే రజాకార్ల దాడులు ప్రారంభమయ్యాయి. దీంతో నవాబ్ సాబ్ తన పదవికి రాజీనామా చేశారు. అయితే దీన్ని నిజాం అంగీకరించలేదు. నవాబ్ సాబ్ పట్ల నిజాంకు ఉన్న గౌరవాన్ని ఈ సంఘటన తెలియజేస్తుంది.

• రాజకుమారి ఇందిరాదేవి ధన్‌రాజ్‌గిర్

నవ్య | చిత్రజ్యోతి

ఇది మురుగడి మాయ

చిత్తూరు జిల్లా కుప్పంలో 1989లో జరిగిన సంఘటనల ఆధారంగా రూపుదిద్దుకుంటున్న చిత్రం 'హరోంహర'. ఇందులో హీరోగా నటిస్తున్న సుధీర్‌బాబు పుట్టిన రోజు సందర్భంగా 'మురుగడి మాయ' పాటను విడుదల చేశారు. ప్రపంచంలో జరిగే ప్రతి చర్యకు కారణమైన మురుగన్ శక్తిని నిర్వచిస్తూ సాగే ఈ పాటను కుప్పం యాసలో భరద్వాజ పాత్రుడు రాశారు. చైతన్ భరద్వాజ్ స్వరపరిచారు. సుధీర్‌బాబు, సునీల్ స్నేహాన్ని వివరించే పాట ఇదని దర్శకుడు జ్ఞానసాగర్ ద్వారక చెప్పారు. మాళవిక శర్మ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రాన్ని సుమంత్ జి. నాయుడు నిర్మిస్తున్నారు.



స్టాండింగ్ ఒవేషన్ దక్కుతోంది



మోహన్ భగత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కల్యాణ్, రవీంద్ర విజయ్ నటించిన చిత్రం 'ఆరంభం'. అజయ్ నాగ్ వి దర్శకత్వం వహించగా అభిషేక్ వీటీ నిర్మించారు. ఈ ఎమోషనల్ థ్రిల్లర్ ఇటీవలే విడుదలై హిట్ టాక్‌తో దూసుకుపోతోంది. ఈ సందర్భంగా చిత్రబృందం శనివారం సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత అభిషేక్ వీటీ మాట్లాడుతూ "సినిమా చూసిన వారందరిని నుంచి మంచి ఫీడ్‌బ్యాక్ రావడం సంతోషంగా ఉంది" అని అన్నారు. దర్శకుడు అజయ్ వి నాగ్ మాట్లాడుతూ "ఈ సినిమా క్లైమాక్స్‌కు పలు థియేటర్లలో స్టాండింగ్ ఒవేషన్ దక్కుతోంది. ఇంతలా ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు" తెలిపారు. హీరో మోహన్ భగత్ మాట్లాడుతూ "ఈ సినిమాకు ప్రతీ షోకు ఆదరణ పెరుగుతోంది" అని అన్నారు.

పోలీస్ ఆఫీసర్ కథ



గ్లామర్ కథానాయిక పాయల్ రాజ్‌పుత్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా తొలిసారిగా నటిస్తున్న చిత్రం 'రక్షణ'. క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని ప్రణదీప్ ఠాకూర్ దర్శకుడు. 'ఇప్పటివరకూ పాయల్ పోషించిన పాత్రలకు భిన్నంగా ఉండే సినిమా ఇది. ఒక పోలీస్ ఆఫీసర్ జీవితంలో జరిగిన సంఘటన స్ఫూర్తితో రాసిన కథతో చిత్రం రూపుదిద్దుకుంది. సీట్ ఎడ్జ్ క్రైమ్ థ్రిల్లర్ ఇది. త్వరలోనే విడుదల చేస్తాం' అని ఆయన చెప్పారు. రోషన్, మానస్, రాజీవ్ కనకాల, వినోద్ బాల, శివన్నారాయణ తదితరులు నటించిన ఈ చిత్రానికి ప్రణదీప్ ఠాకూర్ నిర్మాత.




నవ్విస్తూనే భయపెట్టే ఓ మంచి ఘోస్ట్

హారర్, కామెడీ జానర్‌లో తెరకెక్కుతోన్న చిత్రం 'ఓ మంచి ఘోస్ట్'. శంకర్ మార్తాండ దర్శకత్వం వహిస్తున్నారు. వెన్నెల కిశోర్, నందిత శ్వేతా, షకలక శంకర్, నవమి గాయక్, నవీన్ నేని, రజత్ రాఘవ్, రఘుబాబు నటిస్తున్నారు. డాక్టర్ అబినికా ఇనాబతుని నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ మూవీ టీజర్‌ను రిలీజ్ చేశారు. ఇందులోని సన్నివేశాలను చూస్తుంటే థియేటర్‌లో ప్రేక్షకులను నవ్విస్తూనే భయపెట్టేలా ఉంది. ఈ చిత్రానికి ఎడిటర్: ఎం.ఆర్.వర్మ, సినిమాటోగ్రాఫర్: ఐ ఆండ్రూ, సంగీతం: అనూప్ రూబెన్స్

సత్యభామ సాహసం

కాజల్ అగర్వాల్ కీలక పాత్ర పోషిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ 'సత్యభామ'. నవీన్‌చంద్ర మరో ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. నేరస్తులను పట్టుకోవడంలో పోలీస్ ఆఫీసర్‌గా కాజల్ చేసే సాహసాల్ని 'వెతుకు వెతుకు' అనే పాటలో చూపిస్తున్నారు. ఈ పాటను ఈ నెల 15న విడుదల చేయనున్నారు. సుమన్ చిక్కాల దర్శకత్వంలో బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. 'మేజర్' చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకుడు. త్వరలో సినిమాను విడుదల చేస్తామని ఆయన చెప్పారు,





అన్నా చెల్లెలి అనుబంధంతో...

రామ్ మిట్టకంటి, పవిత్ర, కస్వి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'చిట్టి పొట్టి'. భాస్కర్‌యాదవ్ దాసరి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతోంది. ఇటీవలే ఈ సినిమా ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు చిత్ర బృందం. "అన్నా చెల్లెలి అనుబంధంతో నడిచే ఈ సినిమాలో అన్ని రకాల ఫ్యామిలీ ఎమోషన్స్ ఉంటాయి. ఒక ఆడపిల్లకి పుట్టింటిపై ఉన్న మమకారాన్ని తెలిపేలా సినిమా ఉంటుంది" అని నిర్మాత భాస్కర్‌యాదవ్ దాసరి తెలిపారు. ఈ చిత్రానికి ఎడిటర్: బాలకృష్ణ బోయ, కెమెరామెన్: మల్హర్భట్ జోషి, సంగీతం: శ్రీ వెంకట్.

మళ్లీ వస్తున్న అపరిచితుడు

తెలుగు సినీ ప్రేక్షకులను మరోమారు అలరించడానికి చియాన్ విక్రమ్ 'అపరిచితుడు' వస్తున్నాడు. దేశం గర్వించదగిన దర్శకులలో ఒకరైన ఎస్.శంకర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం రీరిలీజ్‌కు సిద్ధమైంది. ఇందులో విక్రమ్ మూడు వైవిధ్యభరిత పాత్రలు పోషించి అప్పట్లో ప్రేక్షకుల ప్రశంసలు పొందారు. ప్రపంచ వ్యాప్తంగా భారీ వసూళ్లు సాధించి, బ్లాక్ బస్టర్ హిట్ అయింది. ఫ్రెంచ్ భాషలోకి అనువాదం చేసిన తొలి భారతీయ చిత్రంగా చరిత్రలో నిలిచిన 'అపరిచితుడు' చిత్రాన్ని, 700కు పైగా థియేటర్లలో విడుదల చేయనున్నారు.





తిరుపతి రోడ్‌షోలో నారా లోకేశ్, నాగబాబుతో జేపీ నడ్డా

వైసీపీ పాలన అవినీతిమయం

» బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా ఆరోపణ

తిరుపతి(ఆంధ్రజ్యోతి)/ఆదోని, మే 11: వైసీపీ ప్రభుత్వం పూర్తిస్థాయి అవినీతిలో కూరుకుపోయిందని, ఇక్కడ శాండ్, ల్యాండ్, లిక్కర్ మాఫియాలే రాజ్యమేలుతున్నాయని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా విమర్శించారు. శనివారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబుతో కలసి తిరుపతిలో భారీ రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా నడ్డా మాట్లాడుతూ ప్రజల ఉత్సాహం చూస్తుంటే ఎన్డీఏ కూటమి విజయం తథ్యమనిపిస్తోందని చెప్పారు. ప్రధాని మోదీ తిరుపతిని ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతారని హామీ ఇచ్చారు. అంతకుముందు తిరుమల శ్రీవారిని నడ్డా దర్శించుకున్నారు. కాగా, కర్నూలు జిల్లా ఆదోనిలో ఎన్నికల ప్రచారం సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో నడ్డా మాట్లాడారు. భారత దేశాన్ని ప్రధాని మోదీ అభివృద్ధి చేస్తుంటే, ల్యాండ్, శాండ్, లిక్కర్ మాఫియాతో సీఎం జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో గ్యాస్ ధరలు తగ్గిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఓటు అనే వజ్రాయుధంతో జగన్‌కు ప్రజలు గుణపాఠం చెప్పాలని.. అప్పుడే ఏపీకి న్యాయం జరుగుతుందని నడ్డా పేర్కొన్నారు.

కూటమికే ప్రజల మద్దతు: నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ, మే 11(ఆంధ్రజ్యోతి): ఏపీలో కూటమికే ప్రజల మద్దతు ఉందని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. శనివారం ఏపీ భవన్ దగ్గర ఆమె మాట్లాడుతూ... 'ఏపీలో కూటమికే అనుకూల వాతావరణం ఉంది. నేను ప్రత్యక్షంగా ప్రచారం చేసినప్పుడు గమనించా. తెలంగాణలో కూడా బీజేపీకి ప్రజల ఆదరణ దక్కుతుందని ఆశిస్తున్నా. రెండు తెలుగు రాష్ట్రాలలో బీజేపీకి ఎక్కువగా ఎంపీ సీట్లు వస్తాయి' అని సీతారామన్ పేర్కొన్నారు.

జగన్ తల్లీ వైసీపీ ఓటమినే కోరుతున్నారు: ఆనం



ఆత్మకూరు, మే 11: 'సీఎం జగన్ తల్లి వైఎస్ విజయలక్ష్మి పరోక్షంగా వైసీపీ పరాజయాన్ని కోరుకుంటున్నారు. రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం' అని నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. 'జగన్ తల్లి విజయలక్ష్మి పరోక్షంగా వైసీపీ పరాజయాన్ని కోరుకుంటోంది. అందుకు కడప జిల్లా ప్రజలకు ఆమె పంపిన వాట్సాప్ సందేశమే ప్రత్యక్ష నిదర్శనం. సీఎం జగన్, నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి ఇద్దరూ ఆర్థిక నేరగాళ్లు. వారికి ఓటేసి మోసపోవద్దు. విజయసాయిది నేర చరిత్ర కలిగిన కుటుంబం. ఆయన, ఆయన తండ్రి సుందరరామిరెడ్డి ఏ-2 ముద్దాయిలు. హత్యా నేరాలు, దొంగతనం కింద కేసులు, వితంతు మహిళల ఆస్తులను ఆక్రమించడానికి ప్రయత్నించడమే కాకుండా, ఆఖరికి చింతచెట్లను పంచుకోవడంలో దారుణాలకు పాల్పడ్డారు. రైతుల ధాన్యపురాశులను కూడా ఎత్తుకెళ్లిన నేర చరిత్ర విజయసాయి కుటుంబానిది. అలాంటి వ్యక్తిని ఓడించి జగన్‌కు గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది. నాపైన, వీపీఆర్‌పైన ఎలాంటి కేసులూ లేవు' అని అన్నారు.

చంద్రబాబు లౌకికవాది: ఎంఏ షరీఫ్

అమరావతి, మే 11(ఆంధ్రజ్యోతి): 'లౌకికవాది చంద్రబాబు మత సామరస్యాన్ని కాపాడతారు. రాష్ట్రంలో ముస్లిం, మైనార్టీలకు అండగా ఉంటారు' అని టీడీపీ నేతలు పునరుద్ఘాటించారు. ముస్లింలకు 4శాతం రిజర్వేషన్‌కు కట్టుబడి ఉన్నామని చంద్రబాబు స్పష్టంగా చెప్పారని గుర్తుచేశారు. జాతీయ స్థాయి ముస్లిం మత పెద్దలు చంద్రబాబును బలపర్చి, కూటమికి మద్దతు తెలిపారని వెల్లడించారు. శనివారం టీడీపీ జాతీయ కార్యాలయంలో ఎమ్మెల్సీలు పర్చూరి అశోక్‌బాబు, పంచుమర్తి అనురాధతో కలసి శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ మీడియాతో మాట్లాడారు. 'ఓటమి భయంతో తప్పుడు ప్రచారం చేస్తున్న వైసీపీ.. ముస్లిం 4% రిజర్వేషన్‌ను రద్దు చేస్తారంటూ అసత్యప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు, అచ్చెన్నాయుడు పేరుమీద ఫేక్ లెటర్స్ సృష్టించి, సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. ముస్లింల రిజర్వేషన్ రద్దు చేస్తారని పురందేశ్వరి ఎప్పుడూ అనలేదు. చంద్రబాబు వైసీపీ పాలనలో మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ముస్లింలకు చేసిన సాయం శూన్యం' అని అన్నారు.

ముస్లిం సంఘాల మద్దతుతో టీడీపీకి ఊరట

అమరావతి, మే 11(ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు పలు ముస్లిం సంఘాలు మద్దతు ప్రకటించడంతో టీడీపీకి ఊరట లభించింది. గత ఎన్నికల సమయంలో వైసీపీకి మద్దతిచ్చిన కొన్ని జాతీయస్థాయి ముస్లిం సంఘాలు ఈసారి టీడీపీకి బహిరంగ మద్దతు ప్రకటించడం విశేషం. జాతీయస్థాయి, ప్రాంతీయ స్థాయి కలిపి మొత్తం 17 సంఘాలు తమకు మద్దతు ప్రకటించినట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఉత్తరప్రదేశ్‌లో ప్రధాన కార్యాలయం ఉన్న ముస్లిం మత పెద్దల జాతీయ స్థాయి సంస్థ తన్జీమ్ ఎ ముఫ్తియాన్ ప్రధాన నిర్వాహకులు నేరుగా హైదరాబాద్ వచ్చి చంద్రబాబును కలిసి తమ మద్దతు ప్రకటించారు. దేశంలోని ప్రముఖ ముస్లిం సంస్థల్లో ఒకటైన జమాతుల్ ఉలేమా ఎ హింద్ జాతీయ అధ్యక్షుడు కూడా ఈ ఎన్నికల్లో టీడీపీకి మద్దతివ్వాలని కోరుతూ బహిరంగ ప్రకటన చేశారు. సౌత్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు 2014 ఎన్నికల్లో టీడీపీకి మద్దతు తెలిపింది. ఈసారి కూడా ఆ సంస్థ తమ మద్దతు టీడీపీకే ఇస్తున్నట్లు పేర్కొంది. విశాఖలో ఈ నెల 10న వందల సంఖ్యలో రాష్ట్ర స్థాయి ముస్లిం మతపెద్దల సమావేశం జరిగింది. ఇందులో అఖిల భారత ఉలేమా కౌన్సిల్ జాతీయ అధ్యక్షుడు ముఫ్తీ మహ్మద్ ఫారుఖ్ ఖాసిమి పాల్గొని టీడీపీకి మద్దతు ప్రకటించారు. గతంలో వైసీపీకి మద్దతు ప్రకటించి పెద్దతప్పు చేశామని, దాన్ని దిద్దుకోవడానికి ఈసారి చంద్రబాబుకు ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు. అఖిల భారత ఇమామ్ సంస్థ జాతీయ అధ్యక్షుడు ఖారి నవీద్ కమాల్ ఖాదిరి టీడీపీకి మద్దతు ప్రకటించినవారిలో ఉన్నారు. టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్న నమ్మకం ఈ సంస్థల్లో వ్యక్తమైందని టీడీపీ వర్గాలు పేర్కొంటున్నాయి.


జగన్ మళ్లీ గెలవరు!

» ఆయన్ను ఎప్పుడూ మా మిత్రుడిగా భావించలేదు
» ఏనాడూ మేం కలిసి పోటీచేయలేదు
» కొన్ని అంశాలపై పార్లమెంటులో మాకు వైసీపీ ఎంపీల మద్దతు: మోదీ

న్యూఢిల్లీ, మే 11: సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఎప్పుడూ మిత్రపక్షంగా తాను పరిగణించలేదని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. ఆయన మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని ఓ వార్తాచానల్‌కు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అయితే కొన్ని అంశాలపై పార్లమెంటులో వైసీపీ ఎంపీలు మద్దతిచ్చిన మాట నిజమన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ కలిసి పోటీచేస్తున్నాయని.. జనసేన కూడా తమతో ఉందని తెలిపారు. మా ర్యాలీలు, రోడ్‌షోలకు వచ్చిన జనస్పందన చూశాక.. ఎన్డీయే ఆంధ్రలో మెజారిటీ లోక్‌సభ సీట్లు గెలుచుకోవడమే కాదు.. రాష్ట్రంలో తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని నమ్మకంగా చెప్పగలను' అని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని చెప్పారు. ప్రస్తుత జగన్ సర్కారు తిరిగి ఎన్నికవుతుందని తాను అనుకోవడం లేదన్నారు. 'గతంలో జరిగిన ఎన్నికల్లో మేం ప్రత్యర్థులుగా పోరాడాం. ఎప్పుడూ మిత్రులుగా కలిసి పోటీచేయలేదు. రాజకీయ యవనికపై చెరోవైపు ఉన్నాం. నేను రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నారు. ఎవరు అధికారంలో ఉన్నారన్న విషయంతో సంబంధం లేకుండా అన్ని రాష్ట్రాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత నాది. ఇతర రాష్ట్రాల మాదిరిగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికీ నేను కట్టుబడి ఉన్నాను. అది నా రాజ్యాంగ కర్తవ్యం' అని వెల్లడించారు. భావసారూప్య ప్రాంతీయ పార్టీలతో కలిసి సాగాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. తాము ప్రాంతీయ పార్టీల ఆకాంక్షలను గౌరవించి నెరవేర్చాల్సి ఉందన్నారు.

తెలంగాణలోనూ క్లీన్ స్వీప్

ఆంధ్రలోనే గాక తెలంగాణలోనూ బీజేపీకి సానుకూల పరిస్థితి ఉందని.. ఆ రాష్ట్రంలోనూ ఈ సారి క్లీన్‌స్వీప్ చేస్తామని ప్రధాని అన్నారు.



మీ భూమి.. మీ హక్కు!

ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో యజమానులకు ఉరితాడే: చంద్రబాబు

నంద్యాల/చిత్తూరు, మే 11 (ఆంధ్రజ్యోతి): 'సీఎం జగన్ మీ భూమి మీకు ఇచ్చానంటున్నాడు. అలాగైతే మీ పాసు బుక్కుల మీద తన ఫొటో ఎందుకు వేయించుకున్నట్లు? ప్రజలంతా ఒకటి గుర్తు పెట్టుకోవాలి. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తీసుకొచ్చాక మీ భూమి మీది కాదంటాడు. ఈ యాక్టుతో భూ యజమానులందరికీ ఉరే' అని టీడీపీ అధినేత చంద్రబాబు హెచ్చరించారు. ఈ ఎన్నికలు సంక్షేమానికి, సంక్షోభానికి నడుమ యుద్ధమన్నారు. టీడీపీది ఉద్యోగాలు కల్పించే పాలన అయితే.. వైసీపీది గంజాయి, డ్రగ్స్ పాలన అని.. జగన్ విధ్వంస పాలనకు చరమ గీతం పాడి.. అభివృద్ధి పాలన కోసం టీడీపీకి ఓటేయాలని పిలుపిచ్చారు. ప్రజాగళం యాత్రతో రాష్ట్రమంతటా బహిరంగ సభల్లో పాల్గొన్న ఆయన.. శనివారం చిత్తూరు సభలో తన ఎన్నికల ప్రచారాన్ని ముగించారు. అంతకుముందు నంద్యాలలో జరిగిన భారీ బహిరంగ సభలోనూ ప్రసంగించారు. భూ హక్కు చట్టంతో మన భూములకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు జగన్ తన దగ్గర పెట్టుకుని.. మనకు జెరాక్స్ ప్రతులిస్తారని.. అవి చూపితే బ్యాంకులో డబ్బులివ్వరని.. చెల్లుబాటు కావని చంద్రబాబు అన్నారు. మన భూ రికార్డులన్నీ అమెరికాలో పెడతారని.. అమ్మాలంటే సైకో పర్మిషన్ కావాలన్నారు. ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్‌దే పూర్తి నిర్ణయాధికారమని చెప్పారు. 'ప్రజల భూములు ప్రజలకే దక్కాలి. అది వారి హక్కు. పాస్‌పుస్తకాల మీద రాజముద్ర ఉండాల్సిన చోట.. జగన్ తన బొమ్మ ఎందుకు వేయించుకుంటున్నారు? ప్రజలు తన బానిసలని అనుకుంటున్నారా? మళ్లీ ఆయనకు ఓటేస్తే మీ భూమి మీది కాదు. జగన్ మీ మెడకు ఉరి వేశాడు. మీరు ఫ్యానుకు ఉరి వేయండి. వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించండి. ప్రజల ఆస్తులకే టెండరు పెట్టాలని చూస్తున్న సైకో గూబ గుయ్‌మనేలా ఓటువేయండి.. జగన్‌ను భూ స్థాపితం చేయండి' అని పిలుపిచ్చారు. తాను అధికారంలోకి వచ్చాక జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తూ రెండో సంతకం చేస్తానని.. జగన్ ఫొటో ఉన్న పాసు పుస్తకాలను కూడా రద్దు చేసి ప్రభుత్వ రాజముద్ర ఉన్న కొత్త పుస్తకాలు ఇస్తానని పునరుద్ఘాటించారు. నడిపించే నాయకుడు కావాలో, నరరూప రాక్షసుడు కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. ఇంకా ఏమన్నారంటే..

సామాన్యుల పరిస్థితేంటా?

సరిగ్గా ఏడు నెలల క్రితం నంద్యాలలో సభలో పాల్గొని విశ్రాంతి తీసుకుంటున్న నన్ను అర్ధరాత్రి పోలీసులు దొంగ కేసులుపెట్టి అరెస్టు చేసి తీసుకెళ్లారు. 14 ఏళ్లు సీఎంగా, 15 ఏళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్న తననే జగన్ అక్రమంగా అరెస్టు చేస్తే.. ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. ఈ రెండు రోజులూ ఆగితే సైకో పాలన అంతమవుతుంది. పోలింగ్ రోజున ఎండకు భయపడొద్దు. ఉదయం 6 గంటలకే నిద్ర లేచి 7 గంటలకే పోలింగ్ కేంద్రానికి వెళ్లిపోండి. ఈ ప్రభుత్వానికి కట్టడం తెలియదు.. జగన్ వచ్చిన తర్వాత ప్రజావేదిక కూల్చడంతో మొదలైన సైకో చేష్టలు ఐదేళ్ల పాటు కొనసాగాయి. అమరరాజాను వేధించి పక్క రాష్ట్రానికి వెళ్లగొట్టారు. నేను అనుకుంటే భారతీ సిమెంట్స్‌ను వెళ్లగొట్టలేనా? అమరావతి ఒక్కటే రాజధాని. దానిని అభివృద్ధి చేస్తాం. పోలవరం పూర్తిచేస్తాం. దొంగలను పట్టుకుని అవినీతిపరులను శిక్షిస్తాం. మనం వచ్చామంటే పరిశ్రమలు అవే వస్తాయి.

చెల్లెలు అడుగుతున్నా చెప్పరేం?

చిన్నాన్న వివేకానందరెడ్డిని చంపిందెవరో చెప్పాలని సొంత చెల్లెలు అడుగుతున్నా జగన్ చెప్పడం లేదు. కనీసం ప్రజలకైనా జవాబు చెబుతారా? ప్రజలకుకావలసింది సంక్షేమం. అది టీడీపీ తీసుకొస్తుంది. ప్రజల కోసం ఉమ్మడిగా మేనిఫెస్టో తెచ్చాం. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక తర్వాత సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచి అందరికీ పంచుతా. నేనొస్తే సంక్షేమ పథకాలు రద్దవుతాయని ప్రచారం చేస్తున్నారు. జగన్ కంటే రెండింతల సంక్షేమ పథకాలు తెచ్చే బాధ్యత నాది.



ముస్లిం మైనార్టీ ప్రతినిధులతో కలిసి ప్రార్థన చేస్తున్న చంద్రబాబు

నేనూ సీమ బిడ్డనే..

కృష్ణా జలాలు రాయలసీమకు రావాలని తెలుగు గంగ, ఎస్ఆర్‌బీసీ, హంద్రీనీవా, గాలేరు నగరి వంటి ప్రాజెక్టులను తీసుకొచ్చిన వ్యక్తి ఎన్టీఆర్. నేను వచ్చాక వీటి కోసం రూ.65 వేల కోట్లు ఖర్చు చేశాను. నేను కూడా రాయలసీమ బిడ్డనే. సీమకు ఎవరు మంచి చేశారో.. ఎవరు చెడు చేశారో చర్చించడానికి సిద్ధమా. జగన్ రాయలసీమలో బలిజలకు, కమ్మలకు పోటీ చేసే అవకాశం ఇవ్వలేదు. రాజంపేట, తిరుపతి అసెంబ్లీ స్థానాల్లో కూటమి తరపున బలిజలకు అవకాశమిచ్చాం. వైసీపీ వాళ్లు కమ్మ వారికి ఇవ్వకున్నా నేను రెడ్లకు ఇచ్చాను. ఎవరు ప్రభుత్వాన్ని వేలెత్తి చూపించినా దాడులు చేశారు. పోలీసులు అర్ధరాత్రిళ్లు గోడలు దూకి అరెస్టులు చేసేవారు. ఇప్పుడు రాష్ట్రం తిరగబడింది. 40 ఏళ్లలో ఎప్పుడూచూడని గాలి కూటమి వైపు వీస్తోంది.

హైకోర్టుకు వెళ్లమన్నారు..

భూ హక్కు చట్టం వల్ల ఇబ్బందుల పాలైన బాలహాజీ అనే ఓ లాయర్‌తో చంద్రబాబు నంద్యాల సభలో మాట్లాడించారు. తనకు ఆళ్లగడ్డ మండలం నల్లగట్లలో 63 సెంట్ల భూమి ఉందని, అయితే భూ హక్కు చట్టం వచ్చాక ఆ భూమి తన పేరిట లేకుండా పోయిందని బాలహాజీ తెలిపారు. 'ఈ విషయమై స్థానిక తహసీల్దారుకు వివరిస్తే ఉన్నతాధికారులను కలవాలన్నారు. ఆర్డీవో, డీఆర్వో, జాయింట్ కలెక్టర్, కలెక్టర్‌ను కలిసి నా బాధ చెప్పుకొంటే.. 2023 నవంబరు నాటికే ఈ చట్టం వచ్చేసిందన్నారు. దీనిపై హైకోర్టుకు వెళ్లాలని సూచించారు. నాలాంటి లాయర్‌కే ఇలాంటి పరిస్థితి ఏర్పడితే, ఇక సామాన్యుల సంగతి ఏమిటి' అని ఆవేదన వ్యక్తం చేశారు.

అరాచక శక్తులపై ఓటుతో వేటు వేయండి

» కూటమిని గెలిపించండి
» రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు బహిరంగ లేఖ

అమరావతి, మే 11(ఆంధ్రజ్యోతి): 'ఓటుతో అరాచక శక్తులపై వేటు వేయండి. రాష్ట్ర అభివృద్ధికి మా వద్ద స్పష్టమైన ప్రణాళిక ఉంది. కూటమి అభ్యర్థులను గెలిపించండి' అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం ఆయన రాష్ట్ర ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. 'రాష్ట్రాభివృద్ధికి, భవిష్యత్తు తరాల అభ్యున్నతికి అత్యంత కీలకమైనవి ఈ ఎన్నికలు. మీ ఉజ్వల భవిష్యత్తును, మీ సంక్షేమాన్ని ఆకాంక్షించే శ్రేయోభిలాషిగా ఈ బహిరంగ లేఖ రాస్తున్నాను. ఒకవైపు విభజన కష్టాలు, మరోవైపు ఆర్థిక లోటుతో 2014లో తెలుగుదేశం ప్రభుత్వం ప్రయాణం మొదలు పెట్టింది. సుపరిపాలనతో అనతికాలంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించాం. ప్రజా రాజధాని అమరావతి, పోలవరం పనులను శరవేగంతో చేపట్టాం. ప్రతి వర్గానికి ప్రయోజనం కల్పించేలా 100కు పైగా సంక్షేమ పథకాలు అమలు చేశాం. 2019లో తిరిగి తెలుగుదేశం అధికారంలోకి వచ్చి ఉంటే అభివృద్ధిలో దేశంలోనే మొదటి స్థానంలో ఉండేవాళ్లం. అలాంటి కీలక సమయంలో మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేసి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. అధికారం చేపట్టిన తొలి గంట నుంచే విధ్వంసం, నిరంకుశ పాలనకు తెరలేపారు. మీ జీవితాలను మార్చడానికి మీరు ఇచ్చిన అధికారాన్ని తన దోపిడీకి సాధనంగా మార్చుకున్నారు. నేడు వైసీపీ భస్మాసురుల నుంచి రాష్ట్రాన్ని రక్షించుకోవాలి. అందుకు మనకు వచ్చిన అవకాశమే మే 13న జరుగుతున్న ఎన్నికలు. రాష్ట్రాన్ని కాటువేసిన వైసీపీ ప్రభుత్వంపై ప్రతి ఒక్కరు ఓటుతో వేటు వేయాలి. మే 13న మీరు వేసే ఓటు కబ్జాలకు, బాదుడుకు, అరాచకాలకు ముగింపు పలకాలి. సంక్షేమం, అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ అనే ఎజెండాతో మీ ముందుకు వచ్చిన కూటమిని ఆశీర్వదించమని కోరుతున్నా. వచ్చే ఐదేళ్లు రాష్ట్రం కోసం ఏం చేయాలి? రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే విషయంలో కూటమి వద్ద స్పష్టమైన ప్రణాళిక ఉంది. విజన్ ఉంది. టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి అభ్యర్థులను నిండు మనసుతో ఓటేసి గెలిపించండి" అని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

టీడీపీ అధికార ప్రతినిధిగా గురవారెడ్డి

టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా రెడ్డివారి గురవారెడ్డి(శ్రీకాళహస్తి)ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు శనివారం నియమించారు. కాగా పీ గన్నవరం నియోజకవర్గానికి నామన రాంబాబు కన్వీనర్‌గా ఏడుగురితో పార్టీ సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు.

వైసీపీకి ఓటేయొద్దు

» వేస్తే మళ్లీ గూండా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నట్టే
» కాకినాడ సభలో జనసేనాని పవన్ కల్యాణ్

కాకినాడ, మే 11 (ఆంధ్రజ్యోతి): ఈ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి ఓటెయ్యొద్దని జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. జగన్ పార్టీకి ఓటేస్తే రాష్ట్రంలో మళ్లీ చేజేతులా గూండా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నట్టేనని హెచ్చరించారు. దేశం దాటి వెళ్లాలంటే న్యాయస్థానం అనుమతి కోరే వ్యక్తి మనకు ముఖ్యమంత్రా..? అని ప్రశ్నించారు. ప్రజల పాసు పుస్తకాలు, భూముల సర్వే రాళ్లపై.. 33 కేసులున్న వ్యక్తి ఫొటో ఎందుకని మండిపడ్డారు. అలాంటి వ్యక్తి గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాడంటే ఆ తప్పు ఎవరిదని ప్రశ్నించారు. వైసీపీ గూండా ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆఖరి రోజైన శనివారం పవన్ కల్యాణ్ కాకినాడ సభలో ప్రసంగించారు. అంతకుముందు ఉదయం పిఠాపురం నియోజకవర్గంలో రోడ్‌షో నిర్వహించారు. సినీనటుడు రామ్‌చరణ్‌తో కలిసి ప్రజలకు అభివాదం తెలిపారు. కాకినాడ బహిరంగ సభలో పవన్ ఇంకా ఏమన్నారంటే..

రౌడీల చేతుల్లోకి వెళ్లనివ్వను..

సోమవారం జరిగే ఎన్నికలు ఎంతో ముఖ్యమైనవి. రాష్ట్ర ప్రజల భవిష్యత్తును మలుపుతిప్పేవి. అందుకే ప్రతిఒక్కరూ ఆలోచించి ఓటేయాలి. లేకపోతే భవిష్యత్తు దెబ్బతింటుంది. నేను ప్రజల కోసం ఆలోచించే వ్యక్తిని. మొన్న ఎన్నికల్లో ఓడినా నిలబడి ఉన్నానంటే దానికి కారణం.. నా నేల రౌడీల చేతుల్లోకి వెళ్లడం నాకిష్టం లేకపోవడమే. రాజకీయ నేరస్తులు కూర్చేబెట్టి మనకు సలహాలు చెప్పేవారయ్యారు. దేశం విడిచి వెళ్లాలంటే న్యాయస్థానానికి వెళ్లి అనుమతి తీసుకోవాల్సిన వ్యక్తి మనకు ముఖ్యమంత్రా..? 33 కేసులున్న వ్యక్తి ఫొటో ప్రజల పాసు పుస్తకాలు, సర్వేరాళ్లపై ఉండాలా..? భూహక్కు చట్టంతో సీఎం జగన్ రాష్ట్ర ప్రజల ఆస్తులను లాగేసుకోవాలనుకుంటున్నారు. అది అమలైతే అందరి ఆస్తులూ గాల్లో దీపాల్లా మారుతాయి. అందుకే వైసీపీకి ఓటెయ్యొద్దు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోకపోతే మళ్లీ జగన్ వస్తారు. అందుకే అందరూ బలంగా నిలబడి వైసీపీని మట్టిలో కలపాలి. ప్రతి ఒక్కరు తమ కోపాన్ని ఓటు రూపంలో చూపాలి.

ఇంకెంతకాలం భయపడి పారిపోతాం..

ఈ ఎన్నికల్లో బాగా ఆలోచించి ఓటేయండి. ఐదేళ్ల జగన్ పాలన చూడండి. నిరంతరం జనంలో ఉండి పోరాడుతున్న నన్ను చూడండి. నాకు ఓటు వేయకపోయినా.. అధికారం లేకపోయినా నేనేం చచ్చిపోను. కానీ జనం బాధలు నన్ను రోడ్డుపైకి తీసుకొచ్చి ప్రజల ముందు నిలబెట్టాయి. మీరు వేసే ఓటు మీ భవిష్యత్తు కోసం. నేనేమీ గూండాలకు భయపడే వ్యక్తిని కాదు. అలాంటి వాడినే అయితే పార్టీ పెట్టే వాడినే కాదు. 2009లో అప్పటి సీఎం వైఎస్ బెదిరించినా భయపడలేదు. నా శ్వాస ఉన్నంతవరకు జనసేన నుంచి రెండు తెలుగు రాష్ట్రాల కోసం నిలబడతా. గత ఎన్నికలప్పుడు జగన్ అధికారంలోకి వస్తే ఎంత ప్రమాదమో అందరికీ చెప్పాను. ఎవరూ వినలేదు. సమాజం భయం గుప్పిట్లో ఇరుక్కుపోయింది. అందుకే భయం వదలండి. జగన్‌ను చూసి ఇంకెంతకాలం భయపడి పారిపోతాం. ధైర్యంగా ఎదుర్కోవాలి. ఈసారి ఓటుతో కూటమిని గెలిపించాలి.

అన్నింటా పాదముద్రే..

కాకినాడ సిటీ వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి అవినీతి భయంకరంగా ఉంది. గూండాగిరీతో అందరినీ బెదిరిస్తున్నాడు. పేకాట, గంజాయి మాఫియా నడిపిస్తున్నాడు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మట్టి, గ్రావెల్, సహజ వనరులపై ప్రతి దానిపైనా అతడి అవినీతి పాదముద్ర ఉంది. అడ్డగోలుగా సంపాదించాడు. ఇలాంటి రౌడీ ఎమ్మెల్యేకు భయపడాలా. నాకున్న బలానికి ద్వారంపూడిని నేలపై కూర్చోబెట్టి మోకాళ్లపై నడిపించగలను. కూటమి రాగానే కాకినాడలో శాంతిభద్రతలను మెరుగుపరుస్తాం. వేషాలేసే గూండాలను కిందపెట్టి నడిపిస్తా. మక్కెలు విరగ్గొడతా. మీ ప్రాణాలకు నా ప్రాణాలు అడ్డువేస్తా.



కాకినాడలో వారాహి విజయయాత్రకు హాజరైన జనం



పిఠాపురంలో రోడ్ షోలో పవన్‌పై భవంతులపై నుంచి పూల వర్షం కురిపిస్తున్న స్థానిక ప్రజలు

అవిశ్రాంత ప్రచార పథికుడు

» ప్రజల్లోనే బాబు... ప్రజలతోనే చంద్రబాబు
» ఎన్నికల ప్రచారంలో రికార్డు స్థాయి పర్యటనలు
» గతం కంటే ఎక్కువగా సభలు, రోడ్ షోలు, సమావేశాలు
» రోజుకు 3 నుంచి ఐదు సభల్లో పాల్గొన్న చంద్రబాబు

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

రాష్ట్రంలో ఇతర రాజకీయ పార్టీలకు భిన్నంగా చంద్రబాబు ప్రచారం సాగింది. ఒక్క ప్రజాగళం పేరుతోనే 90 నియోజకవర్గాల్లో చంద్రబాబు సభలు, రోడ్‌షోలు నిర్వహించారు. కొవిడ్ సమయంలో తప్ప ఐదేళ్లూ ప్రజల్లోనే చంద్రబాబు గడిపారు. ప్రజా సమస్యలపై పోరాటంలో ప్రతి ప్రాంతంలో పెద్ద ఎత్తున పర్యటనలు చేశారు. ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై అలుపెరగని పోరాటం నిర్వహించారు. పన్నులు, విద్యుత్ చార్జీల పెంపు, ధరల మంటపై రెండేళ్ల క్రితం... 2022లో 'బాదుడే బాదుడు' పేరుతో 19 నియోజకవర్గాల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. తరువాత 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' పేరుతో 2023లో రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత పర్యటనలు నిర్వహించారు. 29 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రజా చైతన్యయాత్ర చేపట్టారు. జగన్ చేసిన సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై 2023, ఆగస్టులో కర్నూలు నుంచి పాతపట్నం వరకు 13 జిల్లాల్లో, ఏకధాటిగా 10 రోజులపాటు పర్యటించి ప్రభుత్వాన్ని నిలదీశారు. అనంతరం చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి వైసీపీ ప్రభుత్వం... 2023 సెప్టెంబరు 9న ఆయనను అరెస్టు చేసింది. 53 రోజులు జైలులో పెట్టింది. బెయిల్‌పై విడుదల అయిన చంద్రబాబు మళ్లీ రోడ్డెక్కారు. మునుపటి కంటే చంద్రబాబు స్ట్రాంగ్‌గా ప్రభుత్వంపై దాడి చేశారు. 2024 జనవరి 5 నుంచి 'రా కదలిరా' పేరుతో 25 పార్లమెంటు నియోజకవర్గాల్లో చంద్రబాబు భారీ సభలు నిర్వహించారు. ఎన్నికల సమయంలో మార్చి 27 నుంచి ప్రజాగళం పేరుతో విస్తృత పర్యటనలు చేపట్టారు. తుఫాన్ల సమయంలో క్షేత్రస్థాయికి వెళ్లి రైతులు, బాధిత ప్రజలను పరామర్శించారు. అకాల వర్షాల సమయంలో గోదావరి జిల్లాల్లో నాలుగు రోజుల పాటు బస చేసి మరీ ధాన్యం కొనుగోళ్ల కోసం పోరాటం చేశారు. రేపటితో ముగియనున్న ఎన్నికల ప్రచారం. ఎన్నికల ప్రచారం ముగిసే సభలు కలిపి 4 నెలల్లో 114 నియోజకవర్గాల్లో చంద్రబాబు పర్యటనలు పూర్తవుతాయి. చంద్రబాబు చంద్రయాన్ ముందు ప్రత్యర్థి పార్టీల ప్రచారం కొట్టుకుపోయింది.



శ్రీవారి ధ్వజ స్తంభానికి మొక్కుతున్న బాబు

శ్రీవారిని దర్శించుకున్న చంద్రబాబు

తిరుమల, అమరావతి, మే 11(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు శనివారం రాత్రి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. చిత్తూరులో ఎన్నికల ప్రచారాన్ని ముగించుకుని రాత్రి 7.40గంటలకు తిరుమల చేరుకున్న చంద్రబాబు సంప్రదాయ వస్త్ర, తిలకధారణతో వైకుంఠం కాంప్లెక్స్ క్యూలైన్ ద్వారా ఆలయంలోకి వెళ్లారు. మహాద్వారం నుంచి ఆలయంలోకి వెళ్లి ధ్వజస్తంభాన్ని తాకుతూ గర్భాలయంలోకి వెళ్లి మూలమూర్తిని దర్శించుకున్నారు. హుండీలో కానుకలు సమర్పించారు. కాగా, ప్రధాని మోదీ 14న వారాణసీలో నామినేషన్ వేయనున్నారు. బీజేపీ జాతీయ నాయకత్వం ఆహ్వానం మేరకు వారాణసికి చంద్రబాబు వెళ్తున్నారని టీడీపీ వర్గాలు తెలిపాయి. అక్కడే ఎన్డీయే కూటమి సమావేశం జరగనున్నది. దీనికి కూడా చంద్రబాబు హాజరుకానున్నారు.

ఆంధ్రజ్యోతి
ఆదివారం ◇ 12-5-2024

జన కేతనం

ప్రజా అజెండా





కౌంట్ డౌన్ 1 రోజులు

ఇంకొక్క రోజు! ఒకే ఒక్క రోజు!

ఐదేళ్ల జగన్ పాలనపై తీర్పు చెప్పే రోజు రానే వచ్చింది. సోమవారమే పోలింగ్! ఓటు అనే బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించేందుకు సిద్ధం కండి! మీ కోసం, మీ పిల్లల భవిష్యత్తు కోసం, రాష్ట్రం బాగు కోసం ఓటేయండి! ప్రభుత్వ భూములను తాకట్టుపెట్టి, ప్రజల ఆస్తులను చెరబట్టే పాలనకు తెరదించాలన్నా... ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వక, ప్రైవేటు ఉద్యోగాలు లేక, ఉపాధి కోసం 'వలస జీవులు'గా మారే దుర్గతి పోవాలన్నా.. నల్ల చట్టాలతో నోళ్లు మూయించి, నోరు తెరిస్తే దాడులు చేసే దౌర్జన్యాల పాలనను సాగనంపేందుకు ఓటేయాలి! సోమవారం ఓటుకు పోటెత్తాలి! అరాచక పాలనపై వేటేయాలి.



భూమి కోసం.. భుక్తి కోసం.. విముక్తి కోసం

ఓటుకు పోటెత్తండి

'ఒక్క చాన్స్'తో దాడులు, దౌర్జన్యాలు, విధ్వంసాలు

- ప్రజల ఆస్తుల పరాధీనానికి ఏకంగా చట్టాలు
- నోరెత్తితే లోపలేసేలా చీకటి జీవోలు
- పాలనలో పారదర్శకతకు పూర్తిగా సమాధి
- ప్రభుత్వ ఉద్యోగాల్లేవు.. ప్రైవేటు కంపెనీలు రావు
- ఉపాధి అవకాశాలపై జగన్ గొడ్డలి వేటు
- అరాచకాన్ని అంతం చేసేందుకు ఓటే ఆయుధం



పాలన కాదు... పగ!

'పాలించేందుకు కాదు... పగ సాధించేందుకే అధికారం' అనే సూత్రాన్నే అనుసరించారు. 'స్టేట్ టెర్రరిజం' అమలు చేశారు. డీజీపీ ఆఫీసుకు కూతవేటు దూరంలో ఉన్న టీడీపీ ప్రధాన కార్యాలయంపై వైసీపీ మూకలు దాడి చేసి విధ్వంసం సృష్టించినా దిక్కులేదు. పుంగనూరులో పెద్దిరెడ్డి అనుచరుల అరాచకాలు అడ్డే లేకుండా సాగుతున్నాయి. పవన్‌కల్యాణ్ సభకు స్థలమిచ్చారని ఇప్పటంలో ఇళ్లను కూల్చివేశారు. టెక్కలిలో జనసేన కార్యాలయాలపై దాడులు చేశారు. ఆకలితో అలమటించే నిరుపేదల కడుపునింపే అన్న క్యాంటీన్లపై కన్నెర్ర చేశారు. చెత్త పన్ను చెల్లించకుంటే వేధింపులకు గురిచేశారు. కేవలం చంద్రబాబుపై కక్షతో 'ప్రజా వేదిక'ను కూల్చివేశారు. అచ్చెన్నాయుడు ఇంటిపై దాడిచేసిన దువ్వాడ శ్రీనివాస్‌కు ఎమ్మెల్సీ పదవి, చంద్రబాబు ఇంటిపై దాడికి వెళ్లిన జోగి రమేశ్‌కు మంత్రి పదవీ ఇచ్చి 'గౌరవించారు.'

భూమి కోసం..

- జగన్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రమంతటా ప్రజల ఆస్తులకు భద్రతలేకుండా పోయింది. దౌర్జన్యాలు పెరిగిపోయాయి. కన్ను పడితే కబ్జా చేయడమే!
- ప్రభుత్వ ఆస్తులు, భూములనూ తాకట్టు పెట్టి అప్పులు తెచ్చిన ఏకైక నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి. చేసిన అప్పులు కట్టలేక ఆయా ప్రభుత్వ ఆస్తులను బ్యాంకులే స్వాధీనం చేసుకుని, వేలం వేసే దుస్థితి ఏర్పడినా ఆశ్చర్యపోనక్కర్లేదు.
- ప్రజల వ్యక్తిగత సమాచారానికి భద్రత లేకుండా చేశారు. ప్రజల భూములపై కన్నేశారు. ముందుగా భూములను వివాదాల్లోకి నెట్టడం, ఒరిజినల్ పత్రాలు ఇవ్వకపోవడం, ప్రజల ఆస్తుల వివరాలు, వేలిముద్రలు ప్రైవేటు కంపెనీకి మళ్లించడం వంటివి ప్రజలను తీవ్ర అభద్రతా భావంలోకి నెట్టేశాయి.
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరు చెబితేనే రైతులు వణికిపోయే పరిస్థితి నెలకొంది. 'మా భూములు మాకు కాకుండా పోతాయేమో' అనే ఆందోళన ఏర్పడింది. అప్పుల కోసం ప్రజల ఆస్తులూ తాకట్టు పెడతారేమో అనే అనుమానాలు తలెత్తుతున్నాయి.


భుక్తి కోసం..

- ఆదాయం పెంచలేదు. సంపద సృష్టించలేదు. తన అస్తవ్యస్త నిర్ణయాలతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చెడగొట్టారు. ఈ ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారు. దీని నుంచి బయటపడి... రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు ఓటేయండి.
- నిర్మాణ కూలీలకు పనుల్లేవు. నిపుణులకు ఉద్యోగాలు లేవు. వలస కూలీలు ఇతర రాష్ట్రాలకు పోవాల్సిందే! ఉద్యోగాలను చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లో వెతుక్కోవాల్సిందే. ఇక రాష్ట్రంలో యువతకు దిక్కేది?
- వలంటీర్లు, సచివాలయ ఉద్యోగాలు తప్ప జగన్ సర్కారు ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగాలు దాదాపుగా సున్నా. మెగా కాదు కదా, అసలు డీఎస్సీయే లేదు. జాబ్ క్యాలెండర్ ఊసేలేదు. సర్కారు మారితేగానీ కొలువులు వచ్చే పరిస్థితి కనిపించడంలేదు.
- ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు లేవు. రిటైరైన ఉద్యోగులు 15వ తేదీ వచ్చేదాకా పెన్షన్ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. రివర్స్ పీఆర్సీతో మోసం.. సీపీఎస్ రద్దంటూ గద్దెనెక్కి మోసం!
- రాజధాని లేకుండా చేసి, రాష్ట్ర ప్రజల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసిన పాలన! అమరావతి పూర్తయితే లక్షల మందికి ఉపాధి, ఉద్యోగాలు లభించేవి. ఆ పునర్వైభవం సాధించేందుకు ఓటేయాలి.
- పల్లెల ప్రగతికి, పల్లె జనం భుక్తికి ఉపయోగపడే రూ.12 వేల కోట్ల స్థానిక సంస్థల నిధులను అడ్డగోలుగా మళ్లించిన తీరును ఎండగట్టేందుకు ఓటేయాలి.
- ప్రభుత్వ విధానాలతో విసిగి రూ.10 వేల కోట్ల విలువైన 16 కియా అనుబంధ పరిశ్రమలు, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన అమర్ రాజా కంపెనీ విస్తరణ ప్లాంట్లు పొరుగు రాష్ట్రాలకు తరలివెళ్లాయి. జగన్ పాలనకు జడిసి పారిపోయిన కంపెనీలు ఎన్నెన్నో! ఇలా యువతకు ఉపాధి దూరం చేసిన ఉన్మాదాన్ని ఓడించాలి.

విముక్తి కోసం..

- ప్రశ్నిస్తే కేసులు.. సామాన్యులు, ప్రతిపక్షాలు, వ్యవస్థలపై దాడులు! బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మహిళలు, మైనార్టీలపై దౌర్జన్యాలు! ఈ దాష్టీకాల నుంచి విముక్తి కోసం ఓటేయండి.
- కూల్చివేతలు, ప్రతీకార చర్యలు, అక్రమ అరెస్టులు, కబ్జాలు, దోపిడీ, బలవంతపు వసూళ్లు, కమీషన్లు! రాష్ట్ర చరిత్రలోనే కనీవినీ ఎరుగని విధ్వంసం నుంచి విముక్తికి ఓటేయాలి.
- పాలనలో పారదర్శకతకు పాతరేశారు. తాను తీసుకునే నిర్ణయాలు ప్రజలకు తెలియకుండా జీవోల వెబ్‌సైట్‌ను ఎత్తేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఆగస్టు 15వ తేదీనే రాష్ట్రంలో జీవోఐఆర్ సైట్‌ను మూసేశారు. పాలనలో ఈ ఇష్టారాజ్యం నుంచి, గోప్యత నుంచి విముక్తి కోసం ఓటేయాలి.
- ఎస్సీ, ఎస్టీల్లో ఎవరికీ స్వయంఉపాధి ఉండకూడదని ఆ కార్పొరేషన్లకు రూపాయి కూడా ఇవ్వలేదు. ఎన్నో పోరాటాల తర్వాత వచ్చిన సబ్‌ప్లాన్‌ను నిర్వీర్యం చేశారు. ఈ నియంతృత్వ పోకడల నుంచి విముక్తి కావాలి.
- రాయలసీమలో, పల్నాడులో తాగునీటి సమస్యలు వచ్చాయంటే జగన్ వల్లే. అన్నమయ్య ప్రాజెక్టును ధ్వంసం చేశారు. పులిచింతల గేటు కూడా సరిచేయలేని అసమర్థత. ఇక.. పోలవరం కట్టేంత చిత్రం ఎక్కడిది? ఈ అసమర్థ పాలన నుంచి విముక్తి కోసం ఓటేయాలి.
- అడ్డగోలుగా సెస్సులు, ఆస్తిపన్ను, పెట్రో బాదుడు, కరెంటు బిల్లులు.. మొత్తంగా బాదుడే బాదుడు నుంచి విముక్తి కావాలి.
- ప్రాణాలు తీస్తున్న గోతుల రహదారుల నుంచి విముక్తి కోసం ఓటేయాలి.
- కల్తీ మద్యంతో ప్రజల రక్తాన్ని పీల్చేస్తున్న ఈ ప్రభుత్వం నుంచి విముక్తి కావాలి.
- గవర్నర్ పేరు మీదనే నిబంధనలకు వ్యతిరేకంగా అప్పులు చేసే అడ్డగోలుతనం నుంచి విముక్తి కావాలి.
- శాసనమండలిలో అధికార పార్టీ సభ్యులే చైర్మన్‌పై దాడికి పాల్పడే దౌర్జన్యాలను దండించాలి.
- జీవో నంబర్ 1 తీసుకొచ్చి బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించకుండా 'బ్రిటీష్ రాజ్' తరహాలో విధించిన నిర్బంధాన్ని ఛేదించాలి.
- జీవో నంబర్ 2430 తీసుకొచ్చి పత్రికా స్వేచ్ఛకు వేసిన సంకెళ్లను బద్దలు కొట్టేందుకు ఓటేయాలి. విలేకరులపై జరిగే దాడులకు అడ్డుకట్ట వేసేందుకు ఓటు వేయాలి.
- ప్రభుత్వ కార్యాలయాలకూ పార్టీ రంగులు వేసి వేల కోట్లు తగలబెట్టిన అడ్డగోలు ప్రభుత్వం నుంచి విముక్తికి ఓటేయాలి.
- ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగినందుకు ఉద్యోగులు, ఉపాధ్యాయులను వేధించారు. జీతాల పెంపు హామీని నిలబెట్టుకోవాలని కోరిన అంగన్‌వాడీ వర్కర్లపై ఎస్మా ప్రయోగించారు. ఈ నియంత తరహా పాలన నుంచి విముక్తి పొందాలి.

నాయకుడి లక్షణాలు ఇవేనా?



- జగన్మోహన్ రెడ్డి బాబాయ్ వివేకానంద రెడ్డిపై సొంత ఇంట్లో గొడ్డలిపోటును గుండెపోటుగా ప్రచారం చేశారు. 'నారాసుర రక్త చరిత్ర' అంటూ జగన్ రోత పత్రికలో రాయించారు.
- కోడికత్తి దాడిపై రచ్చ చేశారు. అది చంద్రబాబు చేయించారని గత ఎన్నికల ముందు జగన్ అబద్ధాలు చెప్పారు. తిరుమల ఆలయానికి చెందిన పింక్ డైమండ్ చంద్రబాబు ఇంట్లో ఉందని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంపీ విజయసాయిరెడ్డి సహా వైసీపీ నేతలు ఊరూవాడా అసత్యాలు ప్రచారం చేశారు. అసలు తిరుమలలో పింక్ డైమండ్ అనేదే లేదు.
- టీడీపీ హయాంలో 37 మంది సీఐలకు డీఎస్పీలుగా పదోన్నతి కల్పించగా, వారిలో 35 మంది చంద్రబాబు సామాజిక వర్గానికి చెందినవారే ఉన్నారని సాక్షాత్తూ పార్లమెంట్ ముందు వైసీపీ నేతలు పచ్చి అబద్ధాలు చెప్పారు.
- చంద్రబాబు పాలనలో రూ.6 లక్షల కోట్ల అవినీతి జరిగిందని అబద్ధాలతో కూడిన పుస్తకాన్ని అచ్చేసి పంచిపెట్టారు. ఒక్క పైసా అవినీతిని కూడా రుజువు చేయలేకపోయారు.
- విద్యుత్ చార్జీలు పెంచేది లేదని ప్రమాణ స్వీకార సభలో చెప్పిన జగన్ ఈ ఐదేళ్లలో 9 సార్లు పెంచారు.
- మద్య నిషేధం చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్.. ప్రభుత్వ దుకాణాలు తెరిపించి జే-బ్రాండ్లతో జనం ఇల్లూ.. ఒళ్లూ గుల్ల చేశారు.

6 మాఫియాలు

- ఇసుక మాఫియా
- ల్యాండ్ మాఫియా
- మైనింగ్ మాఫియా
- గంజాయి మాఫియా
- లిక్కర్ మాఫియా
- ఎర్ర చందనం మాఫియా

(వీటి ద్వారా 3 లక్షల కోట్లకుపైగా దోపిడీకి పాల్పడినట్లు అంచనా)

ఈ దౌర్జన్యాలు మరిచిపోగలరా?

- సొంత పార్టీకి చెందిన ఎంపీ రఘురామ కృష్ణంరాజును జ్యుడీషియల్ కస్టడీలోనే చిత్రహింసలు పెట్టి, ఎదిరిస్తే సొంత పార్టీ వారైనా వదలబోమనే హెచ్చరికలు పంపారు.
- ఆపరేషన్ చేయించుకున్న ప్రతిపక్షనేత అచ్చెన్నాయుడిపై అక్రమ కేసులు పెట్టి తెల్లవారుజామున ఇంటిపై పడి అరెస్టు చేసి హింసించారు.
- స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా 48 చోట్ల ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థుల్ని కిడ్నాప్ చేశారు. 118 చోట్ల ప్రత్యర్థుల ఆస్తులను ధ్వంసం చేశారు. ముగ్గురిని హత్య చేశారు. 48 మందిపై హత్యాయత్నానికి పాల్పడ్డారు. 322 మందిపై అక్రమ కేసులు పెట్టారు.
- నిందలు, అక్రమ కేసులతో వేధించి శాసనసభ మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్ ఆత్మహత్యకు కారకులయ్యారు.
- మద్యం రేట్లను పెంచారని ప్రశ్నించినందుకు పుంగనూరులో ఓ దళిత యువకుడిని హత్య చేశారు.
- ఇసుక మాఫియాను ప్రశ్నించినందుకు తూర్పు గోదావరి జిల్లా రాజానగరంలో దళిత యువకుడు శివప్రసాద్‌కు శిరోముండనం చేశారు.
- పులివెందులలో ఓ మహిళపై హత్యాచారం చేశారు. ఆమెకు న్యాయం చేయాలని చలో పులివెందులకు పిలుపునిచ్చిన టీడీపీ మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత, ఎమ్మెల్సీ బీటెక్ రవిలపై అట్రాసిటీ కేసులు నమోదు చేశారు.
- పోలీసులు, వైసీపీ నేతల వేధింపుల వల్ల నంద్యాలలో అబ్దుల్ సలాం అనే మైనార్టీ వ్యక్తి నలుగురు కుటుంబ సభ్యులతో కలిసి రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డారు.
- జగన్ పాలనలో ఒక్క పల్నాడులోనే 18 మంది హత్యకు గురయ్యారు. పల్నాడులో ప్రతిపక్షనేతల ఇళ్లు, వాహనాలు, పార్టీ కార్యాలయాలపై దాడులు చేసి తగులబెట్టారు.
- జాతీయ చేనేత దినోత్సవం రోజునే కడప జిల్లా ప్రొద్దుటూరులో చేనేత వర్గానికి చెందిన నందం సుబ్బయ్యను హత్య చేశారు.
- సీఎం జగన్ ఇంటి సమీపంలో దళిత యువతి గ్యాంగ్‌రేప్ కేసులో ప్రధాన నిందితుడిని ఇంతవరకు అరెస్టు చేయలేదు.
- ప్రతిపక్షాలకు చెందిన సబ్బం హరి, అయ్యన్నపాత్రుడు, పల్లా శ్రీనివాస్, జూలకంటి బ్రహ్మారెడ్డి, రామచంద్రయాదవ్, కొమ్మారెడ్డి పట్టాభిరాం ఇళ్లను ధ్వంసం చేశారు. గీతం యూనివర్సిటీ నిర్మాణాలను కూల్చారు. తాడేపల్లిలో సీఎం జగన్ ఇంటికి విశాలమైన రోడ్డు వేయడం కోసం వందలాది పేదల ఇళ్లు కూల్చేశారు.
- గిరిజన మహిళ మంత్రూబాయిని వైసీపీ నేతలు ట్రాక్టర్‌తో తొక్కి చంపించారు.
- దళిత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు జగన్ అన్ని విధాలా అండగా నిలిచారు.



- అమరావతి, ఆంధ్రజ్యోతి

మళ్లీ జగన్ వస్తే పీల్చేగాలిపైనా పన్నేస్తాడు బామ్మర్దీ

నిజమే బావ.. అప్పులు తేవడానికి ఏం మిగిలిందని?

గోదావరి బావా బామ్మర్దుల సంవాదం



గోదారోళ్ల వెటకారమే వేరు. ఏదైనా ఉతికి ఆరేస్తారు. మాటలో మర్యాద తప్పరు. గురీ తప్పదు. ఎన్నికలప్రచారం రెండునెలలకుపైగానే రంజుగా సాగి చిన్నగా గూటికి చేరుకొంటోంది. దీంతో ఎన్నికలపైనా గోదావరి జిల్లాల్లో సెటైర్లు పేలుతున్నాయి. 'జగన్ ఏదో చేశాను....చేశాను....అని చెబుతున్నాడు.. అసలు అంతకు ముందున్న నాయకులు ఎన్‌టీఆర్, చంద్రబాబు, జగన్ తండ్రి వైఎస్ ఏమీ చేయలేదా?.. నిద్రపోయారంటావా బావా?' అంటూ మహావెటకారంగా కారం రాస్తున్నారు.

బావ : ఏంటి బామ్మర్ది.. ఎలచ్చన్లు మరీ దగ్గరకొచ్చేశాయ్. ఏంటీ కత..

బామ్మర్ది : బావ..ఏ మాట కామాటే చెప్పుకోవాలి. ఈసారి ఆంధ్రాలో ఎలచ్చన్లు మా రంజుగా ఉన్నాయ్. నువ్వేమంటావ్ బావా.

బావ : అదే బామ్మర్దీ.. వైఎస్ కొడుకు జగన్ తెలుసు కదా... సంక్షేమ పథకాలు చూసి ఓటేసెయ్‌మంటున్నాడు.. మరి నాకు తెలీక అడుగుతా.. ఆనాడు మన ఎన్‌టీరామారావు పెట్టిన సంక్షేమ పథకాల కన్నా గొప్పవా ఈయన పెట్టిన పథకాలు? చంద్రబాబు చేసిన దాని కన్నా గొప్పగా చేశాడా ఏంటి?

బామ్మర్ది : నువ్వన్నది నిజమే బావా.. నాకూ అలాగే అనిపిత్తాంది. అప్పుల మీద అప్పులు తెచ్చేసి.. మన నెత్తిన పెద్ద గుదిబండ ఎట్టేసి పథకాలు నడిపించేస్తున్నాడు. అన్నింటి మీద టాక్స్‌లనీ, అదనీ ఇదనీ ఎడాపెడా బాదేస్తున్నడు. మొన్న బట్టలు కొందామని వెళ్లా బావా, అక్కడ కూడా పన్నంట.. అదొక్కటేనా చెత్తకూ పన్ను అట.. మళ్లీ వచ్చాడనుకో గాలి పీల్చుకోవడానికి పన్ను అనేలా ఉన్నాడు బావోయ్. ఎందుకంటే సంక్షేమం అంటున్నాడు. అభివృద్ధి గాల్లో కలిపేశాడు. మళ్లీ వచ్చాడనుకో, ఇక అంతే బావోయ్.. అప్పులు తేవడానికి ఏం మిగిలిందని? ఇక పీల్చే గాలిపై కూడా పన్ను వేసేస్తాడు..

బావ : పాయింట్‌కొచ్చావ్ బామ్మర్దీ. తాకట్టు పెట్టడానికి ఏమీ మిగల్లేనప్పుడు, అప్పిచ్చే వాళ్లు మాత్రం ఏం చూసుకొని ఇస్తారంటావ్! అప్పుడు వీళ్లంటారు. మంచి చేస్తాం అప్పివ్వమంటే ఇవ్వట్లేదు....సంక్షేమ పథకాలు మీకివ్వకుండా మమ్మల్ని అడ్డుకుంటున్నారు.. అందుకే పీల్చే గాలిపై పన్ను వేస్తున్నా అంటాడు బామ్మర్ది. నిజం బామ్మర్ది.

బామ్మర్ది : ఔను బావ. అప్పు ఇవ్వకపోతే పాపం వీళ్లు ఏం చేస్తార్లే అనేలా గుడ్డిగా నమ్మించేసి.. పేదోళ్ల సానుభూతి కొట్టేస్తారు బావా. అది కూడా నిజమే బావోయ్.. జగన్ అంతటోడే!

బావ : బామ్మర్దీ.. నిజమైన ప్రజానాయకుడైతే, రాష్ట్రాన్ని ఎలా ప్రగతి పథంలో నడిపించాలా..ఎలా అభివృద్ధి చేయాలా... ఎలా పరిశ్రమలు తేవాలా... యువతకు ఎలా ఉద్యోగావకాశాలివ్వాలా....పేదోళ్లకు ఎలా ఉపాధి కల్పించాలనే వాటిమీద నిశితంగా ఆలోచిస్తాడు. బటన్ నొక్కేశా....బటన్ నొక్కేశా....అని పదే పదే బాకా ఊదేస్తుంటే వర్కవుట్ అయిపోతాదనుకుంటే ఎలా బామ్మర్ది. భ్రమ గానీ, మునుపట్లా కాదు బామ్మర్ది. వాళ్లూ ఆలోచించగలుగుతున్నారు. వివేకంతో చూడగలుగుతున్నారు బామ్మర్ది. అన్నట్టు ఈ మధ్య అదే పేరుతో యూట్యూబ్‌లో సినిమా కూడా వచ్చినట్టుంది బామ్మర్ది. మరీ కళ్లకు కట్టినట్లుందని జనం చెప్పుకొంటున్నారని కర్ణాకర్ణిగా విన్నా. ఐనా.. మనకెందుకు బామ్మర్దీ ఇవన్నీను. నోరు జారితే ఊరు జారుతుందంటారు. అసలే రోజులేం బాగాలేవు. మాటాడితే కేసంటున్నారు.. నువ్వు ఇలా పిచ్చిగా మాటాడితే నీ మీదా కేసు పెట్టేత్తారు..

బామ్మర్ది : మనకెందుకు అంటావేంటి బావా . తప్పుచేసినోడి గురించి పది మందికీ తెలియాలా వద్దా చెప్పు. ఇప్పుడూ మాట్లాడకపోతే ఇంకెప్పుడూ మాట్లాడలేం. ఎప్పుడూ ముందుకెళ్లలేవు. ఇప్పటికే చాలామంది చూస్సేరు బావా. అయినాసరే, ఆ వీడియోను అన్ని గ్రూపుల్లో పెట్టేస్తాను. ఓటర్లు అందరూ చూసేలా చేసేస్తాను. ముఖ్యంగా పేదోళ్లందరూ చూసేవరకూ వదలను.బావా. ఇదే నా శపథం.

బావ : నీ పిచ్చిగానీ, వాళ్లు నమ్ముతారంటావా?

బామ్మర్ది : బావా...నువ్వేమీ డౌటు పడకు. ఇప్పుడు వాళ్లంతా చాలా వివేకంతో ఉన్నారు బావా. మన ఆంధ్రోళ్లు చాలా మంచోళ్లు బావా.. గతం లో జగన్ అవినీతికి పాల్పడి కోట్లాది రూపాయలు దోచేశాడని కేసులున్నా ఒక్క చాన్స్ అంటే ఓటేశారు బావా.. ఐదేళ్ల పాలన చూసి జనం విసిగిపోయారు. ఇప్పుడు ఓటేస్తే, ఇంకేమైనా ఉందా అంటున్నారు.. ఎందుకంటే జగన్‌ను డైరెక్టుగా చూసేశారు బావా..

బావ : నువ్వు అసాధ్యుడివి బామ్మర్దీ.. మనం ఎటు ఉండాలో కూడా భలేగా చెప్పావ్...

-రాజమహేంద్రవరం కల్చరల్

సరైన నాయకుడిని ఎన్నుకోండి.. ధర్మాన్ని గెలిపించండి



నీతి నిజాయితీతో... ప్రజలకు మేలు చేయాలనే తలంపు ఉన్న నాయకులను ఎన్నుకోవాలి. మహిళలకు రక్షణ, యువతకు ఉద్యోగాలు, పేదలకు చేయూత ఇవ్వగలిగే నాయకులకు ఓటు వేయాలి. సరైన నాయకులను ఎన్నుకోకపోతే అభివృద్ధి మరింత కుంటుపడుతుంది. నేరం చేయడం ఎంత తప్పో... నేరాన్ని ప్రోత్సహించటం కూడా అంతే తప్పు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ధర్మాన్ని గెలిపించుకోవాలి. డబ్బుకు, మందుకు లొంగితే జీవితాంతం బానిసలుగా బతకాల్సి వస్తుంది. ఓటుని ఆయుధంగా మలచుకొని తెలుగునాట మార్పునకు మహిళా శక్తి దోహదపడాలి.

- గుంటూరు, ఆంధ్రజ్యోతి

కొండవీటి జ్యోతిర్మయి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త

కరణం వెంకటేశ్ బలాలు..

తండ్రి బలరాంకు నియోజకవర్గ ప్రజలతో ఉన్న పరిచయాలు.. వైసీపీ ఓటు బ్యాంకు.



బలహీనతలు..

గత నాలుగేళ్లలో పీఏ ద్వారా చోటుచేసుకున్న అవినీతి వ్యవహారాలు.. ఆమంచి కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తుండటం.

కొండయ్య యాదవ్ బలాలు..

సౌమ్యుడు.. వివాదరహితుడు.. బీసీ నేత కావడం.. మూడేళ్లుగా పార్టీ శ్రేణులతో మమేకం.. ఉద్యోగులు, బలహీనవర్గాలు, తటస్థుల్లో టీడీపీకి ఆదరణ పెరగడం.

బలహీనతలు..

తొలిసారి ఎన్నికల బరిలోకి దిగడంతో పోల్‌మేనేజ్ మెంట్‌పై అనుభవం లేకపోవడం



ఆమంచి బలాలు..

స్థానికుడు.. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా రాజకీయ అనుభవం.. నియోజకవర్గమంతటా పరిచయాలు.. పోల్ మేనేజ్‌మెంట్‌లో దిట్ట.



బలహీనతలు..

కక్షసాధింపు చర్యలకు పాల్పడడం.. అనుచరుల అరాచకాలు.. తరచూ పార్టీలు మారడంతో జనంలో వ్యతిరేకత.

ముక్కోణంలో చీరాల!

టీడీపీ X వైసీపీ X కాంగ్రెస్

- వైసీపీ తరపున బరిలో కరణం కుమారుడు
- టీడీపీ నుంచి బీసీ నేత కొండయ్య యాదవ్
- కాంగ్రెస్ అభ్యర్థిగా ఆమంచి కృష్ణమోహన్
- మాజీ ఎమ్మెల్యే పోటీతో వైసీపీ ఓట్లకు గండి?

సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన నియోజకవర్గాల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని చీరాల ఒకటి. తీరప్రాంతంలోని ఈ వాణిజ్య/వ్యాపార కేంద్రంలో బలహీనవర్గాలు అధికం. కొణిజేటి రోశయ్య, ప్రగడ కోటయ్య, సజ్జా చంద్రమౌళి వంటి ఉద్దండులను అసెంబ్లీకి పంపిన ఈ నియోజకవర్గంలో ఈ దఫా త్రిముఖ పోటీ నెలకొంది. తొలుత వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే కరణం బలరాం కుమారుడు కరణం వెంకటేశ్, టీడీపీ అభ్యర్థి ఎంఎం కొండయ్య యాదవ్ మధ్యే పోటీ ఉండేది. మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ కాంగ్రెస్‌లో చేరి ఆ పార్టీ తరపున బరిలో నిలవడంతో ముక్కోణపు పోటీగా మారింది. వైసీపీ ఓట్లనే ఆమంచి చీలుస్తారని.. అదే జరిగితే టీడీపీ విజయం తథ్యమని అంటున్నారు.

పదిసార్లు బీసీలకే పట్టం

చీరాలకు 1952 నుంచి ఇప్పటి వరకు 16 సార్లు ఎన్నికలు జరగ్గా.. 10 దఫాలు బీసీ, రెండేసి సార్లు వైశ్య, కాపు, కమ్మ సామాజికవర్గాల వారు గెలుపొందారు. గత ఎన్నికల్లో ఆమంచిపై ఉన్న వ్యతిరేకత బలరాం విజయానికి తోడ్పడింది. నియోజకవర్గంలో 2 లక్షల పైచిలుకు ఓటర్లు ఉండగా.. నాలుగో వంతు దళిత, బలహీనవర్గాలవే. సామాజికంగా చూస్తే పేద కుటుంబాలే అధికం. గతంలో వస్త్ర వ్యాపారానికి పేరున్నా ప్రస్తుతం ఆ ప్రాభవం కొంత తగ్గింది. చేనేతల పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంది. తీరప్రాంతం కావడంతో రొయ్యల సాగు పెరిగినా స్థానికుల్లో ఆర్థికంగా బలపడిన వారు అతికొద్దిమందే. ఈ నేపథ్యంలో పార్టీలకు తోడు రంగంలో ఉన్న అభ్యర్థుల సామాజికవర్గాల ప్రభావం కూడా ఎన్నికల్లో అధికంగా కనిపిస్తోంది. తమకు కంచుకోటలాంటి స్థానాల్లో చీరాల కూడా ఉందని నిన్నమొన్నటి వరకు వైసీపీ నేతలు కూడా అంచనా వేశారు. అయితే ఆమంచి బరిలో దిగడంతో తమ అవకాశాలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందని, ఆయన తమ ఓట్లను చీలుస్తారని వారు అంగీకరిస్తున్నారు. ప్రధానంగా వైసీపీకి అండగా ఉన్న దళిత, కాపు వర్గాల ఓట్లకు ఆయన గండికొట్టే అవకాశం ఉంది. ముస్లింలలోనూ ఆయన పక్షాన నిలిచేవారు ఉన్నారు. మత్స్యకారులు, చేనేతల్లోని పద్మశాలీల ఓట్లను రాబట్టుకునేందుకు కరణం ప్రయత్నిస్తున్నారు. అయితే టీడీపీ తరపున బీసీ అభ్యర్థి అయిన కొండయ్య యాదవ్ పోటీచేస్తుండడంతో వారితో పాటు దేవాంగులు కూడా టీడీపీ వైపే మొగ్గుచూపుతున్నారని వైసీపీ వర్గాలు అంటున్నాయి. ప్రధాన పోటీ వైసీపీ, టీడీపీ మధ్య ఉన్నట్లు కనిపిస్తున్నా.. ఆమంచి అనూహ్యంగా ముందు వరుసలోకి వస్తారా లేక వైసీపీని దెబ్బతీసేందుకే పరిమితమవుతారా అన్నది ఆసక్తిగా మారింది.

- ఒంగోలు, ఆంధ్రజ్యోతి



నియోజకవర్గ స్వరూపం..


(చీరాల, వేటపాలెం మండలాలు)

మొత్తం ఓటర్లు	2,02,711
పురుషులు	98,729
మహిళలు	1,03,958
ట్రాన్స్‌జెండర్లు	24

కీలక సామాజికవర్గాల ఓటర్లు..

పద్మశాలి-29 వేలు, దేవాంగ-26 వేలు, ఎస్సీలు-33 వేలు, యాదవ-26 వేలు, ఆర్యవైశ్య-22 వేలు, రెడ్లు-12 వేలు, కాపులు-11 వేలు, ముస్లింలు- 11 వేలు, ఎస్టీలు-10 వేలు, మత్స్యకారులు-9 వేలు.







కంచుకోట

పదిలమే!

హిందూపురంలో ఎదురులేని టీడీపీ

- బాలయ్య గెలుపు లాంఛనమే!
- వైసీపీ అభ్యర్థి దీపిక తరపున మంత్రి పెద్దిరెడ్డి మంత్రాంగం

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి కంచుకోట అంటే టక్కున గుర్తొచ్చేది హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ హయాం నుంచి ప్రస్తుతం ఆయన కుమారుడు నందమూరి బాలకృష్ణ వరకు నాలుగు దశాబ్దాలుగా ఇక్కడ సైకిల్‌కు ఎదురేలేదు. గత ఎన్నికల్లో రాష్ట్రమంతా వైసీపీ గాలివీచినా ఇక్కడ బాలకృష్ణ ఘనవిజయం సాధించారు. వరుసగా రెండు సార్లు గెలిచిన ఆయన మూడోసారీ నెగ్గి హ్యాట్రిక్ సాధించాలని భావిస్తున్నారు. వైసీపీ నుంచి ఈ నియోజకవర్గంతో సంబంధం లేని తిప్పేగౌడ నారాయణ దీపిక పోటీ చేస్తున్నారు. ఆమెను ముందుపెట్టి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెరవెనుక పావులు కదుపుతున్నారు.

ఏడోసారి నందమూరి కుటుంబీకులు..

టీడీపీ ఆవిర్భావం తర్వాత 1983లో తొలిసారి పార్టీ అభ్యర్థి పామిశెట్టి రంగనాయకులు గెలుపొందారు. 1985, 89, 94 ఎన్నికల్లో ఎన్టీఆర్, ఆయన మరణానంతరం ఉప ఎన్నికల్లో 1996లో నందమూరి హరికృష్ణ, 1999లో సీసీ వెంకటరాముడు, 2004లో రంగనాయకులు రెండోసారి, 2009లో అబ్దుల్ ఘనీ, 2014, 19ల్లో నందమూరి బాలకృష్ణ టీడీపీ నుంచి విజయం సాధించారు. హిందూపురం అభివృద్ధికి ఎన్టీఆర్ శ్రీకారం చుడితే.. ఆయన వారసత్వాన్ని బాలకృష్ణ కొనసాగించారు. పెద్దమొత్తంలో నిధులు తీసుకొచ్చి ప్రభుత్వ ఆస్పత్రికి కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేశారు. పట్టణంలో రోడ్లు అభివృద్ధి చేశారు. హంద్రీ-నీవా ద్వారా కృష్ణా జలాలతో చెరువులను నింపారు. నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారు. నియోజకవర్గంలో వాల్మీకి, మైనారిటీ ఓట్లు అధికం. వాల్మీకులు టీడీపీ వెంటే ఉన్నారు. ముస్లింలు కూడా బాలయ్య గెలుపు కోసం ప్రచారం చేస్తున్నారు. వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు భారీగా కొనసాగుతున్నాయి. ఇక వైసీపీ ఇక్కడ బెంగళూరులో స్థిరపడిన చిత్తూరు జిల్లా వాసి దీపికను బరిలోకి దించింది. 2014, 19లో రెండుసార్లు వైసీపీ అభ్యర్థులు ఓడిపోయారు. 2019లో బాలకృష్ణ చేతిలో ఓడిపోయిన మహమ్మద్ ఇక్బాల్‌ను ఆ పార్టీ హిందూపురం ఇన్‌చార్జిగా నియమించి, ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టింది. గతేడాది జూలైలో ఇక్బాల్‌ను తప్పించి దీపికకు అవకాశం ఇచ్చారు. ఈ నియామకం వెనుక మంత్రి పెద్దిరెడ్డి ఉన్నారు. పైగా ఆమె గెలుపు బాధ్యతలను కూడా ఆయనే తీసుకున్నారు. అయితే ఇక్కడ పార్టీలో నాలుగు వర్గాలు ఉన్నాయి. వీరి మధ్య విభేదాలు చల్లార్చడానికి ఆయన చేసిన యత్నాలు ఫలించలేదు. ఈ క్రమంలో ఇక్బాల్ టీడీపీలో చేరి వైసీపీకి షాకిచ్చారు. గెలవలేకపోయినా మెజారిటీ అయినా తగ్గించాలని వైసీపీ నేతలు భావిస్తున్నారు.

- పుట్టపర్తి, ఆంధ్రజ్యోతి

నందమూరి బాలకృష్ణ బలాలు

బలమైన పార్టీ కేడర్.. వరుసగా రెండు సార్లు విజయం.. ఎన్టీఆర్ వారసుడిగా హిందూపురంపై ప్రత్యేక ముద్ర.. ప్రజల దాహార్తి తీర్చేందుకు గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి రూ.194 కోట్లతో ప్రత్యేక పైపులైన్ ఏర్పాటు. రహదారుల అభివృద్ధి. ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో కార్పొరేట్ స్థాయి సౌకర్యాల కల్పన.. ఉచితంగా కేన్సర్ నిర్ధారణ పరీక్షలు, వైద్య సేవలు.. కరోనా కాలంలో సొంత నిధులతో ప్రజలకు సాయం.. వైద్య పరికరాలు అందజేత. రెండేళ్లపాటు అన్న క్యాంటీన్ నిర్వహణ.

బలహీనతలు..

సినిమా షూటింగ్‌ల కారణంగా నియోజకవర్గానికి పూర్తి సమయం కేటాయించకపోవడం.. స్థానికంగా అందుబాటులో ఉండకపోవడం.. పార్టీ కార్యకర్తలను నేరుగా కలవకపోవడం..

దీపిక బలాలు..

హిందూపురం నుంచి ప్రధాన పార్టీల తరపున బరిలో దిగుతున్న తొలి మహిళ.. ఆమె భర్త రెడ్డి సామాజికవర్గం కావడం. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముందుండి నడిపించడం..

బలహీనతలు..

రాజకీయాలకు కొత్త. నియోజకవర్గం ఆనుపానులు తెలియకపోవడం.. పార్టీలో నాలుగు వర్గాలు నాలుగు స్తంభాలాట. ఆమె చుట్టూ ఓ సామాజిక వర్గం కోటరీ.. అనుచరులపై చెరువు, దేవాలయ భూముల కబ్జా ఆరోపణలు.

నియోజకవర్గ స్వరూపం..

మండలాలు: హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు

మొత్తం ఓటర్లు: 2,48,18 పురుషులు: 1,24,219

మహిళలు: 1,23,89 ట్రాన్స్‌జెండర్లు: 19 మంది



కీలక సామాజిక వర్గాల ఓటర్లు

ముస్లింలు-46 వేలు, వాల్మీకి-41 వేలు, ఎస్సీలు-36 వేలు, పద్మశాలి-16 వేలు, కురుబ-13 వేలు, రెడ్లు-11 వేలు, వడ్డెర-10 వేలు, ఆర్యవైశ్యులు-9 వేలు, బలిజలు-8 వేలు


చంద్రబాబు కొనసాగివుంటే..

అమరావతిది మరో చరిత్రే!

మేఘాలయ నార్త్ ఈస్ట్రన్ వర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ శివాజీ



దోనేటి శివాజి



శివాజీ రచించిన విజనరీ చంద్రబాబూస్ టెక్-జర్నీ పుస్తకం

నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు రెండోసారి కొనసాగి ఉంటే అమరావతి చరిత్ర మరోలా ఉండేదని మేఘాలయ నార్త్ ఈస్టన్ హిల్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ దోనేటి శివాజీ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం మారడంతో ఆయన విజన్ ఆగిపోయిందన్నారు. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుపై 'విజనరీ చంద్రబాబు టెక్-జెర్నీ హైదరాబాద్ టూ సైబరాబాద్ అనే పుస్తకాన్ని శివాజీ రచించారు. శివాజీ స్వగ్రామం ఏలూరు జిల్లా నూజివీడుకు సమీపంలోని గొల్లపల్లి. అణగారిన వర్గానికి చెందిన ఈయన నూజివీడు డీఏఆర్ కళాశాలలో ఇంటర్, డిగ్రీ చదివి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పీజీ, ఎంఫిల్, పీహెచ్‌డీ చేశారు. స్వగ్రామం గొల్లపల్లి వచ్చిన ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. చంద్రబాబు విజన్ గురించి ఆయన ఏమన్నారంటే.. రాష్ట్ర విభజన అనంతరం చంద్రబాబు హైదరాబాద్‌ను విజంచిన స్థాయిలో అమరావతి నిర్మాణానికి చర్యలు చేపట్టారు. అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణం చేసే నాటికి రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్ ఉంది. రాజధాని అమరావతి నిర్మాణం కోసం ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ల్యాండ్ పూలింగ్ విధానాన్ని తీసుకువచ్చారు. సెల్ఫ్ ఫైనాన్స్ రాజధానిగా ప్రణాళిక రూపొందించి అమరావతిలో భవన నిర్మాణాలు శరవేగంగా చేపట్టారు. సచివాలయం, హైకోర్టు భవనాలు పూర్తయ్యాయి. ప్రభుత్వం మారడంతో ఆయన విజన్ నిలిచిపోయింది. చంద్రబాబు రెండోసారి కూడా ముఖ్యమంత్రిగా కొనసాగి ఉంటే నవ్యాంధ్ర భవిష్యత్తు మరో విధంగా ఉండేది. ఇప్పటికీ విజంచి పోయింది లేదు. మరో పది సంవత్సరాలపాటు ఆయన అధికారంలో ఉంటే నవ్యాంధ్ర పురోగతి సాధిస్తుంది. యువతకు ఉజ్వల భవిష్యత్‌తో పాటు పారిశ్రామికంగా కూడా రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది.

- నూజివీడు

కీలకం



ఆళ్లగడ్డలో ఏ జెండా?

రెండు రాజకీయ కుటుంబాల కీలక పోరు

- పట్టు నిలుపుకొనేందుకు వైసీపీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర యత్నాలు
- ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలని భూమా అఖిలప్రియ పంతం

ఫ్యాక్షన్ ప్రభావిత ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గానికి రాష్ట్రంలోనే ప్రత్యేక స్థానం ఉంది. ప్రతిచోటా పార్టీల బలాబలాలపై ఎన్నికలు జరిగితే.. ఇక్కడ మాత్రం వర్గాల మధ్య పోరు నడుస్తుంది. ఈ నియోజకవర్గంలో భూమా, గంగుల వర్గాల నడుమ మూడు దశాబ్దాలకుపైగా రాజకీయ, వ్యక్తిగత వైరాలు ఉన్నాయి. రెండు వర్గాలు వేర్వేరు పార్టీల్లో ఉండి బలాబలాలు తేల్చుకోవడం ఆనవాయితీ. 2014 నుంచి ఈ వర్గాల నుంచి కొత్తతరం ఎన్నికల యవనికపైకి వచ్చింది. 2014లో భూమా వర్గం నుంచి అఖిలప్రియ ఏకగ్రీవంగా ఎన్నికై.. టీడీపీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. 2019లో గంగుల వర్గం నుంచి వచ్చిన బ్రిజేంద్రనాథ్‌రెడ్డి వైసీపీ తరపున పోటీ చేసి ఆమెపై నెగ్గారు. తాజాగా వీరిద్దరూ మరోసారి తలపడబోతున్నారు.

భూమా కుటుంబానికి టీడీపీ బలం

ఆళ్లగడ్డలో వర్గ పోరు ఉన్నప్పటికీ ఇక్కడ టీడీపీకి పటిష్ఠమైన ఓటు బ్యాంకు ఉంది. భూమా కుటుంబం మొదట టీడీపీతోనే ప్రస్థానం సాగించింది. 1989లో భూమా శేఖరరెడ్డి ఆ పార్టీ తరపున గెలిచారు. ఆయన మరణానంతరం 1992లో ఆయన తమ్ముడు భూమా నాగిరెడ్డి గెలిచారు. 1997లో భూమా నాగిరెడ్డి సతీమణి శోభా నాగిరెడ్డి గెలిచారు. 2014 ఎన్నికలకు ముందు శోభా నాగిరెడ్డి, 2017లో భూమా నాగిరెడ్డిల అకాల మరణంతో వారి రాజకీయ వారసత్వాన్ని అఖిలప్రియ తీసుకున్నారు. 2019లో ఆమె ఓడిపోయినా ప్రజల్లోనే ఉన్నారు. ఆమె తమ్ముడు భూమా విఖ్యాత్‌రెడ్డి భూమా వారసుడిగా అభిమానాన్ని సంపాదించుకున్నారు. జనసేన నాయకుడు ఇరిగెల రాంపుల్లారెడ్డి భూమా కుటుంబంతో కలిసి సాగుతుండడం కీలక పరిణామం.

అరాచకాలు, అక్రమాలతో విసిగిపోయిన ప్రజలు

జగన్ ప్రభుత్వంపైన, ఎమ్మెల్యే బ్రిజేంద్రపైన ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొంది. ఎమ్మెల్యే అనుయాయులు ఇసుక, మట్టి, రేషన్ బియ్యం, చెరువుల కబ్జాలతో భారీగా ఆర్జించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలిప్పిస్తామని చెప్పి డబ్బులు దండుకున్నారన్న విమర్శలున్నాయి. మూడేళ్లుగా రెండో పంటకు నీరు అందలేదు. నియోజకవర్గంలో ఎవరు గెలవాలన్నా ఆళ్లగడ్డ పట్టణం, శిరివెళ్ల మండలం కీలకం. ఈ మండలంలో మైనారిటీలు ఎక్కువ.

- నంద్యాల, ఆంధ్రజ్యోతి

అఖిలప్రియ బలాలు

రాజకీయ కుటుంబ నేపథ్యం.. మంత్రిగా చేసిన అభివృద్ధి.. బలమైన అనుచర వర్గం..

బలహీనతలు

కార్యకర్తలను పట్టించుకోకపోవడం.. కుటుంబ సభ్యులు ప్రచారానికి దూరం.. భూమా కిశోర్‌రెడ్డి వైసీపీలో చేరడం.

బ్రిజేంద్రనాథ్‌రెడ్డి బలాలు..

ఆర్థికంగా పటిష్ఠంగా ఉండడం.. రాజకీయ కుటుంబ నేపథ్యం

బలహీనతలు..

అభివృద్ధి లేకపోవడం.. వైసీపీ నేతల దందాలు, అక్రమాలు.. వీటిలో కుటుంబ సభ్యుల పాత్ర.. సొంత కుటుంబంలోని వారే టీడీపీలో చేరడం.

నియోజకవర్గ స్వరూపం..

మండలాలు: శిరివెళ్ల, ఆళ్లగడ్డ, దొర్నిపాడు, ఉయ్యాలవాడ, చాగలమర్రి, రుద్రవరం

మొత్తం ఓటర్లు: 2,36,67 పురుషులు: 1,14,955

మహిళలు: 1,17,70 ట్రాన్స్‌జెండర్లు: 12



కీలక సామాజిక వర్గాల ఓటర్లు..

ముస్లింలు-49 వేలు, రెడ్లు-35 వేలు, ఎస్సీలు-33 వేలు, బలిజలు-28 వేలు, యాదవ-12 వేలు, వాల్మీకి-11 వేలు, కమ్మ-10 వేలు



కాకినాడే!

సిటీలో టీడీపీ, వైసీపీ హోరాహోరీ

- వైసీపీ అభ్యర్థిగా ద్వారంపూడి
- కూటమి తరపున బరిలో వనమాడి

కాకినాడ సిటీ నియోజకవర్గంలో ఈసారి పాత ప్రత్యర్థులే మళ్లీ తలపడుతున్నారు. టీడీపీ తరపున మాజీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు అలియాస్ కొండబాబు, వైసీపీ తరపున సిటింగ్ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మరోసారి బరిలోకి దిగారు. గత ఐదేళ్లలో సీఎం జగన్ సంపూర్ణ అండదండలతో ద్వారంపూడి ఆర్థికంగా బలమైన శక్తిగా ఎదిగారు. టీడీపీ అధినేత చంద్రబాబు నుంచి స్థానిక ప్రత్యర్థి వరకు ఎవరినైనా పచ్చిబూతులు తిడుతున్న ఆయనపై నియోజకవర్గ ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. అటు టీడీపీ అభ్యర్థి కొండబాబుకు సౌమ్యుడిగా పేరు. మత్స్యకార సామాజికవర్గానికి చెందిన బీసీ నేత. అయితే ఆర్థికంగా అంత బలవంతుడు కాదు. కాపులు, మత్స్యకారుల్లో ద్వారంపూడిపై తీవ్ర అసంతృప్తి తనకు లాభిస్తుందని అంచనా వేస్తున్నారు. ద్వారంపూడిని ఓడించేందుకు టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టడం కొండబాబుకు కలిసివచ్చే అంశం.

అక్రమాల ద్వారంపూడి

ఈ ఐదేళ్లలో ద్వారంపూడి రకరకాల అక్రమ వ్యాపారాలతో ఓ సామ్రాజ్యాన్నే స్థాపించారు. రేషన్ బియ్యం వ్యాపారం నుంచి అక్రమ మైనింగ్, సెటిల్‌మెంట్లు, దందాలు, రౌడీయిజంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మొత్తాన్నీ శాసించారు. రేషన్‌బియ్యం రీసైక్లింగ్ చేసి విదేశాలకు ఎగుమతి చేసి వందల కోట్లలో ఆర్జించారు. తన తండ్రికి రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ పదవి, తమ్ముడికి మిల్లర్ల సంఘం అధ్యక్ష పదవి తెచ్చుకున్నారు. గ్రావెల్ తవ్వుకుని రూ.500 కోట్లకుపైగా సంపాదించారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రత్తిపాడులో తన సోదరుడి రొయ్యల ఫ్యాక్టరీకి రూ.24 కోట్ల ప్రభుత్వ నిధులతో బ్రిడ్జి నిర్మించారు. పేకాట క్లబ్‌లతో రెండుచేతులా సంపాదించారు. ఉమ్మడి జిల్లాలో పేదల ఇళ్లకు భూముల కొనుగోళ్లలో రూ.250 కోట్లకుపైగా సంపాదించారు. ఇళ్లస్థలాల చదును కాంట్రాక్టులు కూడా ఆయనే చేశారు. టీడీఆర్ బాండ్ల పేరుతో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి వందల కోట్లు ఆర్జించారు. సీఎం అండదండలు చూసుకుని తరచూ చంద్రబాబు, పవన్, లోకేశ్‌లను దుర్భాషలాడుతూ వచ్చారు. దీంతో ఈసారి ఆయన ఎలా గెలుస్తారో చూస్తానని పవన్ గతేడాది వారాహి యాత్రలో హెచ్చరించారు.

కొండబాబు బలాలు..

సౌమ్యుడు.. మత్స్యకారుల్లో పట్టు, నిరంతరం ప్రజల్లో ఉండడం, బలమైన టీడీపీ కేడర్. పవన్ కాకినాడ పార్లమెంట్ పరిధిలో పోటీచేస్తుండడం.

బలహీనతలు..

ప్రతిపక్షంలో ఉండటం, ఆర్థికంగా బలంగా లేకపోవడం.



ద్వారంపూడి బలాలు..

ఆర్థికంగా సంపన్నుడు.. వైసీపీ ఓటు బ్యాంకు... పోల్ మేనేజ్‌మెంట్‌లో అనుభవం.

బలహీనతలు..

విచ్చలవిడి అవినీతి, అడ్డూఅదుపూలేని బూతులు, దూకుడు స్వభావం.





ఒకప్పుడు టీడీపీకి కంచుకోటే..

టీడీపీ ఆవిర్భావం నుంచి కాకినాడ సిటీ టీడీపీకి కంచుకోటగానే ఉంది. 1983 నుంచి పది సార్లు ఎన్నికలు జరిగితే ఐదు సార్లు ఆ పార్టీ గెలుపొందింది. 1983, 85ల్లో ముత్తా గోపాలకృష్ణ విజయం సాధించారు. 89 ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. 1994లో మళ్లీ ముత్తా గోపాలకృష్ణ, 1999లో వనమాడి వెంకటేశ్వరరావు టీడీపీ తరపున గెలిచారు. 2004లో గోపాలకృష్ణ కాంగ్రెస్‌లో చేరి గెలిచారు. 2009లో కాంగ్రెస్ నుంచి ద్వారంపూడి ఎన్నికయ్యారు. 2014లో టీడీపీ అభ్యర్థి వనమాడి ఆయన్ను ఓడించారు. 2019లో వనమాడి ఓడిపోయారు. టీడీపీ ఓట్లను జనసేన చీల్చడమే దీనికి ప్రధాన కారణం. ఈసారి రెండు పార్టీలూ కలిసి పోటీచేస్తుండటంతో గెలుపుపై ధీమా నెలకొంది.

- కాకినాడ, ఆంధ్రజ్యోతి

నియోజకవర్గ స్వరూపం..

(కాకినాడ కార్పొరేషన్‌లోని 43 వార్డులు)

మొత్తం ఓటర్లు: 2,49,297

పురుషులు: 1,19,49 మహిళలు: 1,29,660

ట్రాన్స్‌జెండర్లు: 103

కీలక సామాజిక వర్గాల ఓటర్లు...

కాపులు-54 వేలు, మత్స్యకారులు-48 వేలు, ఎస్సీలు-42 వేలు, శెట్టిబలిజలు-22 వేలు, ముస్లింలు-16 వేలు, బ్రాహ్మణులు-11 వేలు, ఆర్యవైశ్య-10 వేలు, యాదవ-8 వేలు.

షర్మిలను ఆశీర్వదించండి

ఎంపీగా గెలిపించండి

- కడప ప్రజలకు విజయలక్ష్మి పిలుపు
- ప్రచార పర్వం చివరి ఘడియల్లో అమెరికా నుంచి వీడియో సందేశం
- వైసీపీకి షాక్: రాజకీయ వర్గాలు



అమరావతి/కడప, మే 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఎన్నికల ప్రచార ఘట్టం ముగియడానికి కొద్ది సమయం ముందు శనివారం సాయంత్రం అనూహ్యంగా సీఎం జగన్ మాతృమూర్తి వైఎస్ విజయలక్ష్మి తెర మీదికి వచ్చారు. తన బిడ్డ, ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలను పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించాలని ఆమె కడప ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న విజయలక్ష్మి వీడియో సందేశం విడుదల చేశారు. "రాజశేఖర్‌రెడ్డిని అభిమానించే వారికి, కడప లోక్‌సభ ప్రజలందరికీ విన్నపం. రాజశేఖర్‌రెడ్డిని ఏ విధంగా అభిమానించారో, అక్కున చేర్చుకున్నారో, ఆయన్ను నిలబెట్టుకున్నారో.. అదే విధంగా షర్మిలమ్మ మీ ముందు నిలబడింది. ఆయన కూడా ప్రజా సేవలో ఊపిరి ఉన్నంత వరకు ఉన్నారు. ప్రజాసేవకే అంకితమయ్యారు, మీకు సేవచేస్తూనే ఆయన చనిపోయారు. అయన ముద్దు బిడ్డ షర్మిలమ్మ పార్లమెంటుకు పోటీ చేస్తోంది. షర్మిలను ఆశీర్వదించి పార్లమెంటుకు పంపండి. ఆయనలాగే మీకు సేవ చేసే అవకాశం ఇవ్వాలని కోరుతున్నా" అని విజయలక్ష్మి కోరారు.

జగన్‌కు ఎదురు దెబ్బ!

షర్మిలను గెలిపించాలంటూ వైఎస్ విజయలక్ష్మి ఇచ్చిన పిలుపు జగన్‌కు ఎదురుదెబ్బేనని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. పోలింగ్‌కు కొన్ని గంటల ముందు విజయలక్ష్మి చేసిన ప్రకటన జగన్‌కి భారీ షాక్ ఇస్తుందని అంటున్నారు. ఇప్పటిదాకా.. జగన్‌కు వ్యతిరేకంగా ఇద్దరు చెల్లెళ్లు షర్మిల, సునీతలు విస్తృతంగా ప్రచారం చేశారు. మరోవైపు ఇప్పటివరకు ఎన్నికల ప్రచారంలోకానీ.. వైసీపీ విషయంలో కానీ జోక్యం చేసుకోని విజయలక్ష్మి.. కుమార్తె విషయంలో చివరినిముషంలో స్పందించడం కడప రాజకీయ ముఖచిత్రాన్ని మార్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అంతేకాదు.. విజయలక్ష్మి తన వీడియోలో ఎక్కడా జగన్ గురించి ప్రస్తావించకపోవడం వైసీపీకి గట్టి ఎదురుదెబ్బేనని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

సీబీఐ చార్జిషీటులో.. వైఎస్ పేరును చేర్చింది మేం కాదు..!

- ఆయన పాదయాత్రే నా జోడో యాత్రకు స్ఫూర్తి: రాహుల్‌గాంధీ
- నా తండ్రితో వైఎస్ బంధం రాజకీయం కాదు
- వారు అన్నదమ్ముల్లా కలిసి ఉండేవారు
- షర్మిల నా చెల్లి.. పార్లమెంటుకు పంపండి
- కడప ప్రజలకు కాంగ్రెస్ అగ్ర నేత అభ్యర్థన





ఇడుపులపాయలో వైఎస్ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న రాహుల్ గాంధీ, షర్మిల, కేవీపీ రామచంద్రరావు, కడపలో నిర్వహించిన సభకు హాజరైన జనం

కడప, మే 11 (ఆంధ్రజ్యోతి): జగన్మోహన్‌రెడ్డిపై అక్రమాస్తుల కేసు చార్జిషీటులో దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును కాంగ్రెస్ పార్టీ చేర్చలేదని ఆ పార్టీ అగ్ర నేత రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. ఇది వారి (జగన్ అండ్ కో) స్వలాభం కోసం చేసిన పనిగా తేల్చిచెప్పారు. 'రాజశేఖర్‌రెడ్డి మా మనిషి. ఆయనకెప్పుడూ నష్టం రానివ్వం. రాజశేఖర్‌రెడ్డి సిద్ధాంతం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం. మేం బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతూనే ఉంటాం' అని తేల్చిచెప్పారు. ఆయన చేసిన పాదయాత్ర తన 'భారత్ జోడో యాత్ర'కు స్ఫూర్తిగా పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారమిక్కడ పుత్తా ఎస్టేట్స్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో రాహుల్ పాల్గొన్నారు. ఉదయం 11.30 గంటలకు ప్రత్యేక విమానంలో కడప చేరుకున్న ఆయన అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో ఇడుపులపాయ వచ్చారు. పీసీసీ అధ్యక్షురాలు, కడప లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి వైఎస్ షర్మిలారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత కేవీపీ రామచంద్రరావు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, షర్మిల భర్త బ్రదర్ అనిల్‌కుమార్‌తో కలిసి రాహుల్ వైఎస్ సమాధి వద్ద నివాళులు అర్పించారు. అనంతరం కడప సభావేదిక వద్దకు చేరుకున్నారు. తన తండ్రి రాజీవ్‌గాంధీ, రాజశేఖర్‌రెడ్డి సోదరులని తెలిపారు. వారిది చాలా సంవత్సరాల పురాతన స్నేహమన్నారు. 'రాజశేఖర్‌రెడ్డి కేవలం ఈ రాష్ట్రానికి మాత్రమే దారి చూపించలేదు, దేశానికి మొత్తం అయన మార్గదర్శకులయ్యారు. ఆయన చేసిన పాదయాత్రే నా భారత్ జోడో యాత్రకు స్ఫూర్తి. నా తండ్రి పోయాక రాజశేఖర్‌రెడ్డే నా మెంటార్‌గా వ్యవహరించారు. భారతదేశం మొత్తం పాదయాత్ర చేయాలని ఆయన నాతో అన్నారు. నేను నాయాత్ర ద్వారా విద్వేష వీధుల్లో ప్రేమ దుకాణాలు తెరిచానంటే.. అది ఆయన ప్రోద్బలం, ప్రోత్సాహం వల్లే' అని వివరించారు. పేదల కోసం, సామాజిక న్యాయం కోసం రాజశేఖర్‌రెడ్డి రాజకీయాలు చేశారని.. ఇప్పుడది రాష్ట్రంలో లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను విభజించినప్పుడు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు నెరవేరలేదని ఆక్షేపించారు. ఈరోజు రాష్ట్రాన్ని బీజేపీ బీ టీం నడిపిస్తోంది.

మేం రాగానే హామీల అమలు..

ఈ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం బీజేపీ ముందు తలవంచుకుని నిలబడిందని.. వాళ్ల అవినీతి కూపంలో మునిగిపోయారని రాహుల్ ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే చేసిన వాగ్దానాలు అమలు చేసేదన్నారు. '2024లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే పదేళ్ల ప్రత్యేకహోదా లభిస్తుంది, పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి తీరతాం, కడప స్టీల్‌ప్లాంట్ నిర్మిస్తాం. ప్రతి వాగ్దానం నెరవేర్చుతాం. అసెంబ్లీ ఎన్నికల్లో కూడా వాగ్దానాలు చేశాం. రూ.2 లక్షల రైతు రుణమాఫీ.. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య.. 2.25 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ.. నిరుపేదలకు రూ.5 లక్షలతో ఇంటి నిర్మాణం. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడగానే రెండు మూడు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోబోతున్నాం. దేశంలో ఉన్న ప్రతి పేద కుటుంబం జాబితాను తయారు చేస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఓ మహిళను ఎన్నుకుని ప్రతి నెలా రూ.8,500 చొప్పున ఆమె ఖాతాలో ఏటా లక్ష జమ చేయబోతున్నాం. కోట్లాది మందిని లక్షాధికారులను చేయాలనుకుంటున్నాం. సంక్షేమ పథకాలు ఇస్తే ప్రజలను సోమరిపోతులను చేస్తున్నారని మీడియా అంటోందని రాహుల్ ఆక్షేపించారు. కానీ మోదీ కొందరు పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్లు అప్పనంగా అప్పజెప్పితే మాత్రం.. విప్లవం జరుగుతోంది, అభివృద్ధి జరుగుతోందని మీరంతాఅంటారు. మీరందరూ అదానీ మీడియా..భారతదేశ మీడియా కానేకాదు'అని విమర్శించారు.

ప్రధానికి జగన్ భయపడుతున్నారు..

జగన్ ప్రభుత్వం ప్రధానికి భయపడుతోందని.. అది ఈ రాష్ట్రానికి మంచిది కాదని రాహుల్ అన్నారు. 'కాంగ్రెస్‌కు, రాజశేఖర్‌రెడ్డికి ఉన్న సంబంధం ఏంటంటే.. ఉభయులూ ఒక్కటే. రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్‌లో ఉన్నారు, కాంగ్రెస్ రాజశేఖర్‌రెడ్డిలో ఉంది. మా పార్టీ ఆయన ఆలోచనలకు వ్యతిరేకతంగా ఎప్పుడూ ప్రవర్తించదు. సీబీఐ చార్జిషీటులో కాంగ్రెస్ ఆయన పేరు చేర్చిందన్నది పూర్తిగా అబద్ధం.. ఈరోజు రాజశేఖర్‌రెడ్డి కుమార్తె, నా చెల్లెలు షర్మిల మీ ముందు నిలబడ్డారు. రాజశేఖర్‌రెడ్డి సైద్ధాంతిక ఆలోచనలు పార్లమెంటులో వినపడాలంటే ఆమె పార్లమెంటులో ఉండాలి. షర్మిలను మోదీ ఏమీ చేయలేరు. ఆమె ముందు సీబీఐ, ఈడీ నిలబడలేవు. ఆమెను లోక్‌సభకు పంపుతానని నాకు వాగ్దానం చేయండి' అని ప్రజలను కోరారు.

జగన్ ఊసరవెల్లి

- ఏది పడితే అది మాట్లాడుతున్నాడు: షర్మిల

అన్నా.. అక్కా మీరు ఏవైపు? కడప ప్రజలు న్యాయంవైపు నిలబడతారా.. నేరం వైపు నిలబడతారా..? న్యాయాన్ని గెలిపిస్తారా.. నేరాన్ని గెలిపిస్తారా అని దేశం కాదు.. ప్రపంచం మొత్తం చూస్తోందని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి అన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి ఊసరవెల్లిలా ఏదిపడితే అది మాట్లాడుతున్నారని విరుచుకుపడ్డారు. సొంత చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగి ఐదేళ్లు పూర్తయినా ఇంత వరకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ నిందితులను కాపాడుతున్నారని.. రాజకీయాల కోసం ఇంత దిగజారడం అవసరమా అని నిలదీశారు. అది భరించలేకనే న్యాయం కోసం ఎదురునిలబడ్డానని తెలిపారు. కడప సభలో ఆమె మాట్లాడుతూ.. పదేపదే రాజశేఖర్‌రెడ్డి పేరును సీబీఐ చార్జిషీట్‌లో కాంగ్రెస్ పార్టీ చేర్చిందని జగన్ చెబుతున్నారని.. అయితే అలా చేసింది కాంగ్రెస్ కాదని.. జగనేనని స్పష్టం చేశారు. "రాష్ట్రంలో ఎక్కడ చూసినా శాండ్, ల్యాండ్, లిక్కర్ మాఫియా. ఇవన్నీ సరిపోవన్నట్లు చిన్నాన్నను హత్య చేసిన వాళ్లను జగన్ పక్కనపెట్టుకుని తిరుగుతున్నాడు. జగన్ ఐదేళ్లుగా ముఖ్యమంత్రిగా ఉన్నారు.. ఇచ్చిన ఒక్క వాగ్దానమైనా నెరవేర్చారా? బీజేపీ మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానన్నాడు.. వచ్చిందా అన్నా.. వచ్చిందా అక్కా (జనం లేదు లేదని నినదించారు)..? మనకుందా రాజధాని..?" అని షర్మిల ప్రశ్నించారు. కాగా, కడప సభలో షర్మిల హావభావాలు, ప్రసంగం ఆద్యంతం వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని తలపించాయి. ఆమె వేదిక పైకి ఎక్కి మాట్లాడుతూ చేయి ఊపడం, ప్రజలకు అభివాదం చేయడం అంతా తండ్రిలానే ఉండడం జనాన్ని బాగా ఆకట్టుకుంది.

న్యాయం కోసం ఐదేళ్లుగా పోరాడుతున్నాం

- మీ ఆడబిడ్డలం... కొంగుచాచి అడుగుతున్నాం
- షర్మిలను ఎంపీగా గెలిపించండి: సునీత వినతి



కడప(కలెక్టరేట్), మే 11: వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితులకు శిక్షపడాలని ఐదేళ్ల న్యాయపోరాటం చేస్తున్నామని వివేకా కుమార్తె డాక్టర్ వైఎస్ సునీత తెలిపారు. కడప నగర శివారులోని జయరాజ్ గార్డెన్‌లో శనివారం ఆమె పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. 'ప్రజలకు న్యాయం చేయాల్సిన ముఖ్యమంత్రే అవినాశ్‌ను, నిందితులను వెనకేసుకొచ్చారు. అవినాశ్‌రెడ్డి చిన్నపిల్లాడని జగన్ పదే పదే అనడం, నిందితుడి భవిష్యత్తు గురించి ఆలోచించడం విడ్డూరంగా ఉంది. సీఎంగా న్యాయం ధర్మం, శాంతి భద్రతలు కాపాడాల్సింది పోయి నిందితుడిని వెనకేసుకు రావడం ఒక ఎత్తయితే.. వివేకా హత్య కేసులో ఏ-5 దేవిరెడ్డి శంకరరెడ్డిని అవినాశ్ రెడ్డి సమర్థించడం చూస్తుంటే వారంతా ఒక కూటమిగా ఏర్పడ్డారని స్పష్టంగా తెలుస్తోంది. న్యాయం గెలవాలని ఇంట్లోవాళ్లను ఎదిరించి పోరాడుతున్నాం. వైఎస్ బిడ్డ షర్మిల కడప ఎంపీగా బరిలో ఉన్నారు. షర్మిలను గెలిపించి కడప జిల్లా ప్రజలు న్యాయం వైపు నిలిచారని చరిత్రలో చెప్పుకొనేలా తీర్పునిస్తారని మీ నలుగురు ఆడబిడ్డలం కొంగుచాచి అడుగుతున్నా' అని ప్రజలను ఆమె వేడుకున్నారు. షర్మిల, తాను చేస్తున్న న్యాయ పోరాటాన్ని ఓటు ద్వారా గెలిపిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. తక్కువ సమయంలో ఎన్నికల్లో పోటీ చేయాల్సి వచ్చిందని, వివేకా, వైఎస్ అభిమానులు, శ్రేయోభిలాషులు చాలామందిని కలిశానని వివరించారు. సమయం లేనందున ఇంటింటికీ వెళ్లి కలవలేకపోయానన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా ఈ ప్రభుత్వంలో పులివెందులలోనే కాదు... రాష్ట్రమంతా ప్రజల్లో భయం ఉందని ఎన్నికల ప్రచారంలో చూశానన్నారు. ఎన్నికలు దగ్గర పడే కొద్దీ ప్రజల భయం తగ్గిందని చెప్పారు. 13న ఓటింగ్ జరుగుతుందని, పోలింగ్ బూత్‌లో మీకు ఎవరూ అడ్డురారని, మీ మనస్సాక్షితో న్యాయం గెలిచేలా ఓటు వేయాలని కోరారు. షర్మిల గెలిపించాలని మీ ఆడబిడ్డలమైన వైఎస్ విజయమ్మ, సౌభాగ్యమ్మ, షర్మిల, తాను జిల్లా ప్రజలను కొంగుచాచి అడుగుతున్నామన్నారు. షర్మిలకు విజయమ్మ మద్దతు సంపూర్ణంగా ఉందని చెప్పారు.

రూ.7 కోట్ల నగదు సీజ్

- డబ్బు తరలిస్తున్న వ్యాన్ బోల్తా
- రైతు ఇచ్చిన సమాచారంతో నగదు వెలుగులోకి

నల్లజర్ల/మండపేట, మే 11: తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం అనంతపల్లి ఎర్రకాల్వ బ్రిడ్జిపై శనివారం ఉదయం జరిగిన వ్యాన్ బోల్తాపడిన ఘటనలో.. అందులో రవాణా చేస్తున్న రూ.7 కోట్ల నగదు బయటపడింది. ఆ సొమ్మును నల్లజర్ల పోలీసులు, ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ సీజ్ చేసి ఇన్‌కంట్యాక్స్ అధికారులకు అప్పగించారు. కొవ్వూరు డీఎస్పీ రామారావు కథనం ప్రకారం.. హైదరాబాద్ నాచారంలోని న్యూకాంటినెంటల్ కెమికల్ ఎర్త్ సంస్థ నుంచి కోనసీమ జిల్లాలోని మండపేట బైపాస్ రోడ్‌లో ఉన్న మాధవి ఎడిబుల్ బ్రాస్ ఆయిల్ సంస్థకు సరుకు తరలిస్తున్నట్టు ఇన్‌వాయిస్‌లు కలిగి ఉన్న వ్యాన్ బయలుదేరింది. తీరా అనంతపల్లి ఎర్రకాల్వ బ్రిడ్జి వద్ద వెనుక నుంచి లారీ ఢీకొట్టడంతో వ్యాన్ బోల్తా పడింది. దీంతో అందులో కెమికల్ పౌడర్ బస్తాల మధ్యలో దాచిన రూ.7 కోట్ల నగదు ఉన్న బాక్సులు బయటపడ్డాయి. స్థానిక రైతు ఒకరు ఆ బాక్సులను పరిశీలించి హైవే అధికారులకు చెప్పగా వారు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఈనేపథ్యంలో మండపేటలోని బ్రాస్ ఆయిల్ పరిశ్రమ భాగస్వామి ఒకరు మండపేట వైసీపీకి చెందిన కీలక నేత కావడంతో పట్టుబడిన నగదు ఆ పార్టీకి చెందినదనే ప్రచారం జరుగుతోంది. ఆర్వో ఎల్లారావు శనివారం మండపేట బైపాస్‌రోడ్డులో ఉన్న ఈ పరిశ్రమలో సోదాలు చేసి రూ.8.3 లక్షలు గుర్తించారు. అయితే ఆ నగదు పరిశ్రమలోని సిబ్బంది వేతనాలు, మెయింట్‌నెన్స్ కోసం ఉంచినట్టు పరిశ్రమ నిర్వాహకులు చెప్పారు.

డబ్బు ఇవ్వలేదని వైసీపీ నేత ఇంటిపై మహిళల దాడి

తాడేపల్లి టౌన్, మే 11: గుంటూరు జిల్లా తాడేపల్లి పట్టణం అంజిరెడ్డి కాలనీలో ఓట్లకు డబ్బులు ఇవ్వలేదని ఆ కాలనీ మహిళలు స్థానిక వైసీపీ నేత ఇంటిపై శనివారం దాడికి దిగారు. దీంతో ఆ నేత పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు సమాచారం. గత 4 రోజులుగా తాడేపల్లిలో వైసీపీ నేతలు వార్డుల్లో ఓటుకు రూ.4 వేల చొప్పున పంపిణీ చేస్తున్నట్టు సమాచారం. అయితే ఈ డబ్బులు అందని వారు కోపంతో ఉన్నారు.

రూ.2.07 కోట్ల గోవా మద్యం పట్టివేత

- ఎరువుల బస్తాల మాటున లారీలో తరలింపు



పోలీసులు స్వాధీనం చేసుకున్న గోవా మద్యం

మహబూబ్‌నగర్/బాలానగర్, మే 11: ఏపీ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు పెద్దఎత్తున గోవా మద్యం తరలించేందుకు చేస్తున్న ప్రయత్నాలకు తెలంగాణలోని పాలమూరు పోలీసులు చెక్‌పెట్టారు. గోవా నుంచి రాజమండ్రికి సినీఫక్కీలో పలుచెక్‌పోస్టులు, పోలీస్ స్టేషన్లు దాటుకుంటూ తరలిస్తున్న 2000 మద్యం బాక్సులున్న లారీని మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ జాతీయ రహదారిపై పోలీసులు పట్టుకున్నారు. మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు కథనం మేరకు.. గోవాలో జాకబ్ అనే వ్యక్తి లారీలో రూ.2.07 కోట్ల విలువల చేసే 2000 బాక్సుల క్వార్టర్ సీసాల మద్యం రాజమండ్రికి తరలించేందుకు లోడ్ చేసి పంపించారు. తొలుత బెల్గాం వరకు వచ్చిన డ్రైవర్లు.. అక్కడ మరో ఇద్దరు డ్రైవర్లకు లారీని అప్పగించారు. లారీలో ఏమున్నదో కూడా డ్రైవర్లకు చెప్పకుండా రాజమండ్రి వెళ్లిన తరువాత జాకబ్ అనే వ్యక్తికి ఫోన్ చేయాలని నంబర్ ఇచ్చారు. అయితే ముందస్తు సమాచారం రావడంతో శుక్రవారం అర్ధరాత్రి 11 గంటల తరువాత బాలానగర్ పోలీసులు, రంగారెడ్డి జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎక్సైజ్ సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో లారీ రాగానే ఆపి స్టేషన్‌కు తరలించారు. అందులో పైన ఎరువుల బస్తాలు, కింద మద్యం బాక్సులు ఉండడంతో సీజ్ చేసి డ్రైవర్లు లాల్ భరత్‌రావు, ఉద్ధవ్ పాండులను అదుపులోకి తీసుకున్నారు. తమకు ఏమీ తెలియదని, రాజమండ్రి వెళ్లాక జాకబ్ అనే వ్యక్తికి ఫోన్ చేస్తే ఎక్కడికి తీసుకెళ్లాలో చెబుతారని మాత్రమే వారు చెప్పారన్నారు. జాకబ్‌కు ఫోన్ చేస్తే ఆయన ఫోన్ స్విచాఫ్ చేసి ఉండటంతో.. పట్టుకున్న మద్యాన్ని ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. దీనిపై దర్యాప్తు చేసి వివరాలు వెల్లడిస్తామని డీఎస్పీ తెలిపారు.

భారీగా ప్రలోభాల పర్వం

- అన్నివర్గాలకూ విస్తరించిన ఓటుకు నోటు

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

'మా వీధిలో బోరు వేయించండి. గుడి నిర్మాణానికి సాయం చేయండి. మాకు రోడ్డు వేయించండి' ఒకప్పుడు ఓట్లు అడగడానికెళ్లే అభ్యర్థులకు ఇలాంటి డిమాండ్లు ఎదురయ్యేవి. కానీ గత కొన్నాళ్లుగా రాష్ట్రంలో ట్రెండ్ మారింది. వ్యక్తిగతంగా ఓటుకు నోట్లు పంచే సంస్కృతి పెరిగింది. అది కూడా గతంలో కొన్ని వర్గాలకు మాత్రమే ఓటుకు నోటు విధానం ఉండేది. కానీ 2019 నుంచి ట్రెండ్ పూర్తిగా మారిపోయింది. సామాజిక వర్గం, మతం, పేద, ధనిక తేడా లేకుండా ప్రతి ఓటరుకూ నోటు ఇవ్వాలనే లక్ష్యంతో అభ్యర్థులు పనిచేస్తున్నారు. గత ఎన్నికల్లో సగటున లక్షన్నర ఓట్లకు నగదు పంపిణీ చేస్తే ఈ ఏడాది మరో 20వేల ఓట్లకు పంపిణీ పెరిగింది. ప్రస్తుతం ఒక్కో నియోజకవర్గంలో సగటున 2.3లక్షల ఓట్లు ఉన్నాయి. అందులో 70 నుంచి 75శాతం మందికి అంటే సుమారు 1.7 లక్షల ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసేలా అభ్యర్థులు ప్లాన్ చేసుకున్నారు. ఇప్పటికే అందులో దాదాపు సగం మందికి పంపిణీ పూర్తయిపోయింది. మొత్తంగా ఈ ఎన్నికలు చాలా ఖరీదైనవిగా మారాయి. కేవలం ఓటర్లకే రూ.9వేల కోట్ల మేర పంపిణీ జరుగుతోంది. ఇక ఖర్చులు కూడా కలిపితే మొత్తం ఎన్నికల ఖర్చు రూ.12వేల కోట్లు దాటుతోంది. పదేళ్ల కిందట ఓటుకు ఇచ్చే డబ్బులు వందల్లోనే ఉండేవి. కానీ, ఎలాగైనా గెలవాలి అనే ఏకైక లక్ష్యంతో 2019 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు డబ్బులు కుమ్మరించారు. మిగిలిన పార్టీలకు వారితో పోటీపడక తప్పని పరిస్థితిని ఆ పార్టీ అభ్యర్థులు కల్పించారు. ఇప్పుడు గతంలో కంటే కొంత ఎక్కువగా పంపిణీ చేస్తున్నా రు. కోస్తా, రాయలసీమల్లో పంపిణీ భారీగా పెరిగినా ఉత్తరాంధ్ర మాత్రం ఓటుకు నోటులోనూ వెనకబడిపోయింది. గత ఎన్నికల్లో రూ.500 ఇచ్చిన అభ్యర్థులు ఇప్పుడు కూడా అంతే ఇస్తున్నారు. విశాఖ జిల్లాలోనూ ఓటుకు రూ.వెయ్యి పంపిణీ చేస్తున్నారు. శ్రీకాకుళంలో సగటున రూ.వెయ్యి చొప్పున ఇస్తున్నారు. కుటుంబంలో ఉన్న ఓట్ల ఆధారంగా రేటు నిర్ణయిస్తున్నారు. ఒక్కరే ఓటరు ఉంటే రూ.1500 వరకు ఇస్తున్నారు.

తీసుకోకపోయినా ఇబ్బందే

నగదు పంపిణీ అందరికీ విస్తరించగా, ఎక్కడైనా కొందరు నగదు తీసుకోకూడదు అనుకున్నా కూడా వారికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఎవరైనా ఓటుకు నోటు వద్దంటే వారిని అనుమానించే పరిస్థితులు నెలకొన్నాయి. నగదు పంపిణీలో పలు రకాలున్నాయి. ఉదాహరణకు చాలా చోట్ల తమ పార్టీకే ఓట్లు వేస్తారనుకుంటే డబ్బులు ఇస్తారు. కొన్నిచోట్ల రెండు వైపులా నగదు పంపిణీ చేస్తారు. రెండు పార్టీల్లో ఒక పార్టీ నుంచి తీసుకోకపోయినా, ఒక్క పార్టీయే నగదు ఇస్తుంటే అక్కడ వద్దన్నా వారి ఓట్లు మనకు పడవు అని పార్టీలు భావించే పరిస్థితి ఉంటుంది. దీంతో ఇచ్చినంత తీసుకుని 'మీకే ఓటేస్తాం' అని చెప్పే అలవాటు ఓటర్లలో పెరిగింది.

భర్త వద్దన్నా భార్య పట్టు

పల్నాడు జిల్లాలోని ఓ నియోజకవర్గంలో అధికార పార్టీకి చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంతైనా వెనుకాడకుండా ఖర్చు చేస్తున్నారు. అయితే ఎంత ఖర్చుపెట్టినా గెలవడం కష్టం అని గత వారం పది రోజుల నుంచి ప్రచారం మొదలైంది. దీంతో డీలా పడిపోయినా ఆ ఎమ్మెల్యే పెట్టినవరకు చాలని, ఇక పంపిణీలు ఆపేద్దాం అని ఓ నిర్ణయానికొచ్చారు. అయితే అభ్యర్థి సతీమణి మాత్రం పట్టు వదల్లేదు. ఒకసారి రాజకీయాల్లోకి వచ్చాక అటో ఇటో తేల్చుకోవాల్సిందేనని, రూ.వంద కోట్లు పోయినా ఫరవాలేదని పంపిణీని కొనసాగిస్తున్నారు. డిమాండ్ ఆధారంగా ఓటుకు రూ.5వేలు కూడా ఇస్తున్నారు. కూటమి ప్రభుత్వం వస్తే రెండో రోజే టీడీపీలో చేరిపోతారని ప్రచారం జరుగుతోంది.

టెక్నాలజీనీ వాడేస్తున్నారు..

2019లో కోస్తాంధ్రలో సగటున ఒక్కో అభ్యర్థి రూ.50 కోట్లు ఖర్చు చేశారు. ఈసారి అది రూ.60కోట్లు దాటుతోంది. 1.7లక్షల మందికి ఓటుకు రూ.2వేలు చొప్పున ఇస్తే రూ.35 కోట్లు అవుతుంది. ఎలాగైనా చంద్రబాబు, లోకేశ్‌లను ఓడించాలనే లక్ష్యంతో ఉన్న వైసీపీ...కుప్పం, మంగళగిరి నియోజకవర్గాల్లో ఓటుకు రూ.5వేలు పంపిణీ చేస్తోంది. ఇక, ఓట్ల కొనుగోలుకు అభ్యర్థులు టెక్నాలజీని వినియోగించుకుంటున్నారు. ఎవరికి నగదు అందిందో అభ్యర్థి రియల్‌టైమ్‌లో చూసుకునే టెక్నాలజీని వాడుకుంటున్నారు. ఇక పలుచోట్ల నగదు పంపిణీకి అవుట్‌సోర్సింగ్ విధానంలో టీమ్‌లను పెట్టుకున్నారు. టీమ్‌లు పంపిణీ చేసిన తర్వాత స్థానిక నాయకులు వాటిని క్రాస్ చెక్ చేస్తున్నారు.

'బటన్'పై జగన్ వింత బాణి

- ఢిల్లీ సాయంతో తనపై బాబు కుట్ర చేస్తున్నారని సీఎం జగన్ విసుర్లు



పిఠాపురంలో సీఎం జగన్ ప్రసంగిస్తుండగానే తిరుగుముఖం పట్టిన ప్రజలు

కాకినాడ, ఏలూరు/కైకలూరు, మే 11(ఆంధ్రజ్యోతి) చిలకలూరిపేట: 'బటన్' నొక్కుడుపై సీఎం జగన్ బాణి మార్చేశారు. ఆన్‌గోయింగ్ పథకాల నిధులను కుట్రపూరితం గా నిలిపివేయించారని ప్రచార సభల్లో చంద్రబాబుపై ఆక్రోశిస్తున్న జగన్.. పిఠాపురంలో దానికి విరుద్ధంగా మాట్లాడారు. తాను నొక్కిన బటన్‌లకు డబ్బులు ఎన్నికలు అయ్యాక ఇచ్చినా ఫర్వాలేదన్నారు. 60 నెలల పాలనావ్యవధి ఉన్నా, 57 నెలలకే తన గొంతు నొక్కేస్తున్నారని దొంగ ఏడ్పు ఏడ్చారు. తనకు ఉన్న 'బటన్' నొక్కుడు అధికారాన్ని ఢిల్లీ పెద్దల సహకారంతో చంద్రబాబు మూడు నెల ల ముందే కుట్రపూరితంగా నొక్కివేశారన్నారు. ఎన్నికల ప్రచారం చివరిరోజు అయిన శనివారం పల్నాడు జిల్లా చిలకలూరిపేట, ఏలూరు జిల్లా కైకలూరు, కాకినాడ జిల్లా పిఠాపురం సభల్లో సీఎం జగన్ పాల్గొన్నారు. పిఠాపురంలో మాట్లాడుతూ.. సీఎం అయ్యాక రాష్ట్రంలో 2.30లక్షల ఉద్యోగాలు ఇచ్చానని, అందులో 1.35లక్షలు గ్రామ సచివాలయాల ఉద్యోగులున్నారని చెప్పిన జగన్.. మెగా డీఎస్సీని ఎగ్గొట్టిన విషయం మాత్రం చెప్పలేదు. ఢిల్లీ నుంచి ఒత్తిడి తెచ్చి ఇంటికి వలంటీర్లు వచ్చి ఇచ్చే పెన్షన్లు ఆపివేయించారన్న జగన్.. వలంటీర్లు లేకపోయినా ఇంటి వద్దే పంపిణీ చేయడానికి సరిపడా ప్రభుత్వ సిబ్బంది ఉన్నా వినియోగించని వైనాన్ని చెప్పలేదు. పవన్ కల్యాణ్ నలుగురు భార్యలను మార్చారంటూ విసుర్లు విసిరారు. చంద్రబాబు 2014లో పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన పథకాలను ప్రస్తావిస్తూ...'ఇవన్నీ మీకు దక్కాయా' అన్నప్పుడు జనం నుంచి స్పందన రాలేదు. కాగా, అసలే మండుటెండ. పైగా కైకలూరు సభకు సీఎం గంట ఆలస్యంగా రావడంతో అప్పటికే గంటల తరబడి వేసి ఉన్న జనం మెల్లగా సర్దుకోవడం కనిపించింది.

డిప్యూటీ సీఎంకు బదులు డిప్యూటీ సీఐ

పిఠాపురం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగాగీత తనకు తల్లి, అక్కలాంటిది అని జగన్ పేర్కొన్నారు. వంగా గీతను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. గెలిపిస్తే డిప్యూటీ సీఐ పదవి ఇస్తానని ప్రకటించారు. దీంతో డిప్యూటీ సీఐ పదవి ఎక్కడ సృష్టించారంటూ అక్కడున్న వారంతా నవ్వుకున్నారు. డిప్యూటీ సీఎం పదవికి బదులు డిప్యూటీ సీఐ అని జగన్ పలికారని పార్టీ నేతలు చెబుతున్నారు. కానీ ఈలోపే జగన్ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107, Editor : K. Srinivas, RNI No:3470/1960, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.





నగరంలో పర్యాటక స్థలాలు తక్కువే. రాజధాని ప్రాంతంగా పేరుతెచ్చుకున్నా పర్యాటకంగా మాత్రం అంతంతే. ఉన్న కొన్ని పర్యాటక ప్రాంతాల్లో ప్రముఖంగా చెప్పుకునేది మాత్రం భవానీ ద్వీపం మాత్రమే. గత టీడీపీ ప్రభుత్వం రాజధాని ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలనే తలంపుతో రూ.కోట్లు ఖర్చు పెట్టి భవానీ ద్వీపాన్ని అభివృద్ధి చేసింది. మౌలిక సదుపాయాలు కల్పించి పర్యాటకులను ఆకర్షించింది. అనంతరం కాలంలో ప్రభుత్వం మారటంతో భవానీద్వీపం మరుగున పడిపోయింది. విజయవాడ నగరానికే ఐకాన్‌గా నిలిచిన ద్వీపం వద్ద ఏర్పాటు చేసిన స్థూపం నామరూపాల్లేకుండా తయారైంది. పట్టించుకునే వారు లేక పార్కులోని కళాకృతులు తుప్పుపట్టి కళావిహీనంగా మారిపోయాయి. కృష్ణానదిలో విహారానికి ఏర్పాటు చేసిన బోట్లు శిథిలమై షెడ్డుకు చేరాయి.







కూటమి అభ్యర్థులకే మద్దతు

● విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస చక్రవర్తి

గవర్నర్‌పేట: విశ్వబ్రాహ్మణులకు మంచిచేస్తున్న ఎన్డీఏ కూటమికే తమ మద్దతు ఉంటుందని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు గొర్తి శ్రీనివాస చక్రవర్తి తెలిపారు. శనివారం సీతారామపురంలోని సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఐదేళ్లుగా విశ్వ బ్రాహ్మణులకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళసూత్రం తయారీ తమకే ఇస్తామని నమ్మపలికారని, ఒక్క ఎమ్మెల్సీ కూడా ఇవ్వకుండా అన్యాయం చేశారన్నారు. కూటమి విడుదల చేసిన మానిఫెస్టోలో బీసీలకు పెద్ద పీట వేశారని, టీడీపీ జయహో బీసీ సభలో బీసీలకు న్యాయం చేసేలా అనేక వాగ్దానాలు చేశారని గుర్తు చేశారు. ఆదరణ పథకాన్ని పునరుద్ధరకు చంద్రబాబు హామీ ఇచ్చారని, ప్రధాని మోదీ విశ్వకర్మ యోజన ద్వారా చేతివృత్తుల వారికి నిధులు మంజూరు చేశారన్నారు. విశ్వబ్రాహ్మణులకు మంచి చేస్తున్న ఎన్డీయే కూటమికే తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ పెదప్రోలు బ్రహ్మం, నేతలు ధర్మవరపు చంద్రమౌళి, మునవర్తి సుబ్రహ్మణ్యం, నాగాచారి, జ్యోతిబాబు, బాలు, జగన్, రామకృష్ణప్రసాద్, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

కూటమితోనే చిత్ర పరిశ్రమ మనుగడ

● ఏపీ ఫిలిం ఛాంబర్ డిస్ట్రిబ్యూటర్స్ సెక్టార్ ఉపాధ్యక్షుడు

గవర్నర్‌పేట: తెలుగు చలన చిత్ర పరిశ్రమ మనుగడ సాగించాలంటే చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికే చిత్ర పరిశ్రమ మద్దతుగా నిలవాలని ఏపీ ఫిలిం ఛాంబర్ డిస్ట్రిబ్యూటర్స్ సెక్టార్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజనాల రాజేంద్ర ప్రసాద్ (కాకినాడ ప్రసాద్) శనివారం ఒక ప్రకటనలో కోరారు. వైసీపీ అరాచక పాలన కారణంగా తెలుగు చలన చిత్ర పరిశ్రమ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొందని, కష్టనష్టాలు చవిచూసిందన్నారు. అలాగే పరిశ్రమ పెద్దల పట్ల వైసీపీ అధినేత వ్యవహరించిన వైఖరి సరిగాలేదని, జనసేన అధినేత పవన్ పట్ల ప్రభుత్వం అవలంబించిన నిరంకుశ వైఖరి పరిశ్రమ వర్గాలను తీవ్ర మానసిక వేదనకు గురిచేసిందన్నారు. పరిశ్రమ మనుగడకు చంద్రబాబు తిరిగి అధికారంలోకి రావాలని చిత్ర పరిశ్రమ ఎదురుచూస్తోందన్నారు.

ప్రజల ఆస్తులను కాజేసేందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్

● నకళ్లను దహనం చేసిన టీడీపీ నేతలు

విద్యాధరపురం: రాష్ట్రంలో ప్రజల భూములను కాజేసేందుకే జగన్‌రెడ్డి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తెచ్చాడని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ అన్నారు. ఆటోనగర్‌లోని టీడీపీ జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ రాష్ట్రంలోనూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను అమలు చేయలేదని జగన్‌రెడ్డి ఈ యాక్ట్ అమలుకు ఎందుకు తొందర పడుతున్నారని ప్రశ్నించారు. ఇప్పటికే ఈ చట్టానికి జీవో తెచ్చారని భూపక్ష చట్టంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకం వచ్చిందని ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఇంకా మార్గదర్శకాలను విడుదల చేయలేదంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారన్నారు. ప్రజల ఆస్తులకు ప్రజలే యజమానులుగా ఉండాలన్నా, భూములకు రక్షణ కలగాలన్న తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. పోలింగ్ తేదీ నాడు సైకిల్, గ్లాస్, కమలం గుర్తులకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ నకళ్లను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. పామర్తి కిషోర్ బాబు, బత్తుల దుర్గారావు పాల్గొన్నారు.

వైసీపీ ముసుగులో ముస్లిం సంఘాలు

వన్‌టౌన్: వైసీపీ ముసుగులో ముస్లిం సంఘాలున్నాయని పశ్చిమ నుంచి పోటీ చేస్తున్న ఎంసీపీఐ (యు) అభ్యర్థి ఎస్ కే ఖాదర్ బాషా అన్నారు. 50, 53 నుంచి 56 డివిజన్లలో శనివారం ఆయన పర్యటించి ప్రచారం చేశారు. వైసీపీ భజనపరులైన కొందరు ముస్లింలు, గెలిచేపార్టీ వైసీపీయేనని, ఓడిపోయే పార్టీలకు ఓటు వేయవద్దని ఫత్వా జారీ చేశారన్నారు. అంటే వాళ్ల దృష్టిలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఓడిపోతారనా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో ముస్లిం మైనార్టీలపై దాడులు జరిగితే వీళ్ల నోళ్లు పడిపోయాయా అని తీవ్రంగా ఆగ్రహించారు. వైసీపీ ముసుగులో ఉన్న ముస్లింల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పలువురు ఎంసీపీఐ (యు) నేతలు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తపై వైసీపీ నేతల

మూకుమ్మడి దాడి

● రోడ్డు పక్కన నిలబడితే దాడి చేసి నగదు, సెల్‌ఫోన్ లాక్కున్నారని బాధితుడి ఆవేదన

● తలపై బలమైన గాయమవడంతో ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలింపు

● కేసు నమోదు చేసిన హనుమాన్ జంక్షన్ పోలీసులు



బాధితుడు (ఇన్‌సెట్‌లో) రవికుమార్‌ను ఏలూరు ఆసుపత్రికి తీసుకెళుతున్న అంబులెన్స్ సిబ్బంది

హనుమాన్‌జంక్షన్ రూరల్, మే 11: టీడీపీ శ్రేణులను భయపెట్టేందుకు కొద్దిరోజులుగా వైసీపీ శ్రేణులు దాడులు చేస్తున్న నేపథ్యంలో పెరికీడులో రోడ్డు పక్కన నిల్చుని ఉన్న టీడీపీ కార్యకర్త చింతల రవికుమార్‌పై స్థానిక వైసీపీ నేతలు శనివారం మధ్యాహ్నం మూకుమ్మడి దాడికి తెగబడ్డారు. బాధితుడు రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం రవికుమార్‌కు ఉన్న బొలేరో వాహనాన్ని కొండపల్లిలోని వ్యక్తి అమ్మగా వచ్చిన అడ్వాన్స్ నగదు రూ.50వేలతో పెరికీడులోని వైన్‌షాపునకు ఎదురుగా రోడ్డు పక్కన నిల్చొని ఫోన్ చూసుకుంటుండగా మమ్మల్నే వీడియో తీస్తావా అంటూ పండు నాగార్జున అనే స్థానిక వైసీపీ నేత తన చెంపపై కొట్టి దుర్భాషలాడుతూ తోసివేయగా కింద పడిపోయినట్లు వివరించారు. పడిపోయిన తనను పండు నారప్ప అలియాస్ నారాయణ, పండు దుర్గారావు, ప్రత్తిపాటి జోగేశ్వరరావు, బొత్స సురేష్ అనే వ్యక్తులు మూకుమ్మడిగా దాడిచేసి కొట్టడంతో తలకు గాయమై రక్తం కారడంతో భయపడి కేకలు వేయగా పారిపోయారన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. బాధితుడిని అంబులెన్స్‌లో ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై జనార్ధన్ తెలిపారు.

దాడులను సహించేది లేదు: దయాల

కొద్దిరోజులుగా మండలంలో టీడీపీ శ్రేణులపై కావాలనే వైసీపీ నేతల ప్రోద్బలంతో దాడులు జరుగుతున్నాయని టీడీపీ మండలాధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరికీడులో వైసీపీ దాడిలో గాయపడిన టీడీపీ కార్యకర్త చింతల రవికుమార్‌ను పోలీస్‌స్టేషన్‌లో పరామర్శించారు. తమ అధినేత చంద్రబాబు సూచన మేరకు టీడీపీ శ్రేణులు శాంతియుతంగా ప్రచారం చేస్తున్నామన్నారు. ఓటమి భయంతో వైసీపీ నేతలు దాడులకు తెగబడటం దారుణమన్నారు. బాధితుడిని వేగిరెడ్డి పాపారావు, బేతాళ ప్రమీలారాణి, రేఖ, కొత్తూరి ఆంజనేయులు, ఆరేపల్లి సుబ్బారావు పరామర్శించి భరోసా కల్పించారు.



కేంద్ర మాజీ మంత్రి సయ్యద్ షానవాజ్ హుస్సేన్‌కు స్వాగతం పలుకుతున్న బీజేపీ నేతలు

కేంద్ర మాజీ మంత్రి హుస్సేన్‌కు ఘనస్వాగతం

గన్నవరం, మే 11: కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సయ్యద్ షానవాజ్ హుస్సేన్‌కు గన్నవరం విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. ఢిల్లీ నుంచి ఎయిరిండియా విమానంలో శనివారం ఉదయం ఇక్కడికి విచ్చేశారు. బీజేపీ నేతలు షేక్ బాజీ, కిలారి దిలీప్, షేక్ అబ్దుల్ ఖుద్దూస్, సయ్యద్ భాషా, షేక్ రఫీ స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం రోడ్డు మార్గాన విజయవాడ వెళ్లారు.

రైల్వేస్టేషన్‌లో 12కిలోల గంజాయి స్వాధీనం

● ఇద్దరు నిందితుల అరెస్టు

రైల్వేస్టేషన్, మే 11: స్థానిక ప్రధాన రైల్వే స్టేషన్‌లో శనివారం తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసులు ఇద్దరు వ్యక్తుల నుంచి 12కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, వారిని అరెస్టు చేసి కోర్టుకు హాజరుపర్చగా రిమాండ్ విధించారు. రైల్వే డీఎస్పీ బీవీఎన్ నాగేశ్వరరావు ఆదేశాలతో జీఆర్పీ ఎస్ఐ ఖాదర్ హుసేన్, ఆర్పీఎఫ్ ఎస్ఐ మకబూల్ నాయక్, దిలీప్ నేతృత్వంలో జరిగిన తనిఖీల్లో ఒడిశాలోని కందమాల్ జిల్లాకు చెందిన ఆలోక్ గిగల్ (32), కన్నుస్వాము ప్రవీణ్‌ను అనుమానాస్పదరీతిలో ఉండడాన్ని పరిశీలించారు. తనిఖీల్లో వారి వద్ద నుంచి 6 కిలోల చొప్పున గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.



నూతన కార్యవర్గంను సత్కరిస్తున్న ఎన్‌జీవో నేతలు

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గానికి అభినందన

వన్‌టౌన్, మే 11: ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నగర శాఖకు కోఆప్షన్ విధానంలో ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్‌జీవో హోమ్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఎన్‌జీవో నేతలు అభినందించారు. జిల్లా ఎన్‌జీవో సంఘం అధ్యక్షుడు ఏ విద్యాసాగర్ మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన కార్యవర్గం నగరశాఖ ప్రతిష్ఠను ఇనుమడింపజేసేలా పనిచేయాలన్నారు. ఎన్‌జీవో నేతలు ఎం డా.ఇక్బాల్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగావైద్యారోగ్యశాఖకు చెందిన సీవీఆర్ ప్రసాద్ (మలేరియా), సహాధ్యక్షుడిగా బి రాజశేఖర్ (సహకార శాఖ), కార్యదర్శిగా ఎస్‌కే నజరుద్దీన్ (జలవనరులశాఖ) కోశాధికారిగా శ్రీనివాస్ (వ్యవసాయశాఖ), సంయుక్త కార్యదర్శిగా ఎం శ్రీనివాస్ (పంచాయతీ రాజ్) ఎన్నికయ్యారు. వీరందరినీ ఎన్‌జీవో నేతలు అభినందించారు. నగరంలో ఉన్న ఉద్యోగులకు న్యాయం చేసేలా పనిచేయాలని సూచించారు. కొత్త కార్యవర్గాన్ని దుశ్శాలువాతో సాదరంగా సత్కరించారు. నగరశాఖ మాజీ అధ్యక్షుడు జి.నారాయణరావు, సత్యనారాయణ, రాజారావు జే స్వామి పాల్గొన్నారు.

అవినాశ్.. తెలుసుకో!

● దళితుల భూమి కబ్జాతోనే మీ రాజకీయప్రస్థానం మొదలు

● టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాణిక్యాలరావు

పటమట, మే 11: దళితుల భూమి కబ్జాతోనే మీ రాజకీయ ప్రస్థానం మొదలైందన్న విషయం వైసీపీ తూర్పు అభ్యర్థి దేవినేని అవినాశ్ తెలుసుకోవాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాలరావు సూచించారు. గురునానక్ కాలనీ కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సున్నా ఆదాయం ఉన్న దేవినేని అవినాష్ తన కుటుంబాన్ని ఎలా పోషిస్తున్నారు, ఇన్ని ఆస్తులెలా వచ్చాయో? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం గుణదలలో ఆయనుండే ఇంటి స్థలం సెటిల్‌మెంట్ ద్వారా ఆక్రమించుకున్నదేనని, అది క్రిస్టియన్ సంస్థకు చెందిన ఆస్తి అని, చర్చి పాస్టర్ సీఎస్ఐకు ఆ స్థలం ఇస్తే అతడిని బెదిరించి ఆ స్థలం లాక్కున్నారన్నారు. గుణదల దొడ్డి అంటే సెటిల్‌మెంట్‌లకు అడ్డా అని, హైదరాబాద్ ఎల్‌వీప్రసాద్ ఆసుపత్రి పక్కన మూడెకరాలు స్థలం ఎలా కొన్నారో వివరించాలన్నారు. బీసెంట్ రోడ్డులోని సౌత్ ఇండియా షాపింగ్ కాంప్లెక్సు, నిడమానూరులో బెస్ట్‌ప్రైస్ నాలుగెకరాల స్థలం కూడా కబ్జా చేసిందేనని, అవినాష్‌కున్న ఆస్తులన్నీ బెదిరించి బ్లాక్ మెయిల్ చేసి సంపాదించుకున్నవేనని పిల్లి మాణిక్యాలరావు ఆరోపించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తెచ్చిందే భూములు నొక్కేయడం కోసమేనని, 40ఏళ్ల క్రితం ల్యాండ్ గ్రాబింగ్ యాక్టును దేవినేని నెహ్రూ విజయవాడలో అమలు చేశారన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యాలయంపై రౌడీమూకలతో దాడి చేయించింది, పట్టాభి ఇంటిపై దాడి చేయించిందీ అవినాష్ అని అన్నారు. అవినాష్ లాంటి అరాచక వ్యక్తి కావాలో అందరికీ అందుబాటులో ఉండే గద్దె రామ్మోహన్ కావాలో తూర్పు నియోజకవర్గ ప్రజలు తేల్చుకోవాలని సూచించారు.

నగదు ప్రలోభాల పర్వం

● బాపులపాడులో ఓటుకు రూ.3వేలు పంపిణీ చేసిన వైసీపీ

హనుమాన్‌జంక్షన్, మే 11: ఎన్నికల ప్రచారపర్వం శనివారం సాయంత్రంతో ముగిసింది. గ్రామాల్లో ఓటర్లను ప్రలోభపరిచే దిశగా నేతలు సన్నాహాలు చేపట్టారు. అందులో భాగంగా అధికార వైసీపీ నేతలు ఓటర్లను మద్యం, డబ్బుతో ప్రలోభపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. డబ్బు పంపిణీలో అధికార వైసీపీ ముందు వరుసలో ఉంది. బాపులపాడు మండలంలో వైసీపీ నేతలు ఆయా గ్రామాల్లో అర్ధరాత్రి 2గంటల నుంచి తెల్లారేలోపు డబ్బు పంపిణీ చేశారు. ఓటుకు రూ.3వేలు చొప్పున వైసీపీ అభ్యర్థి తరుపున నేతలు పంపిణీ చేసినట్టు తెలిసింది. డబ్బుతో పాటు మందుబాబులకు మద్యం కూడా పంపిణీ చేశారు. కొన్ని గ్రామాల్లో వైసీపీకి ఓటు వేయరని తెలిసిన వారితో పాటు టీడీపీ, జనసేన అభిమానులను నేతలు ముందుగానే ఓట్ల జాబితాలో టిక్ మార్క్ పెట్టి డబ్బు పంపిణీ చేయడంతో విమర్శలకు దారితీసింది. అలాగే డబ్బు పంపిణీలో అందరి చూపు గన్నవరం నియోజకవర్గం పైనే ఉంది. ఇక్కడ అందరికంటే డబ్బు పంపిణీ ఎక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. ప్రజలు అనుకున్నట్టే ఓటుకు రూ.5వేలివ్వడానికి వైసీపీ అభ్యర్థి ఉన్నట్లు పార్టీ కార్యకర్తలు, నేతలు శుక్రవారం రాత్రి ప్రచారం చేశారు. ప్రత్యర్థి అభ్యర్థి డబ్బుల పంపిణీపై ఆధారపడి డబ్బు పంపిణీ ఉంటుందని విస్తృతంగా ప్రచారం చేశారు. ఓటర్లను ముందుగానే తమవైపు తిప్పుకోవాలన్న ఆశతో శనివారం తెల్లవారు జామునే డబ్బు పంపిణీ చేసి ప్రలోభాలకు వైసీపీ తెరతీసింది. దీని ప్రభావం తీవ్రంగా ఉంటుందని అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో ప్రధాన పార్టీలైన టీడీపీ, వైసీపీ సహా ఇండియా కూటమి సీపీఎం అభ్యర్థి పోటీలో ఉన్నారు. ఓటర్లను డబ్బుతో ప్రలోభపరిచేందుకు ఇతర పార్టీల కంటే వైసీపీ ముందుండటం చర్చనీయాంశంగా మారింది.

జగన్‌కు మించిన సైకోలెవ్వరూ ఉండరు

● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య

వన్‌టౌన్, మే 11: జగన్‌కు మించిన సైకోలెవ్వరూ ఉండరని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. పిఠాపురంలో జగన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు స్పందనగా ఆయన బదులిస్తూ అక్క చెల్లెమ్మలంటూ జగన్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశాడన్నారు. ఓటమి కళ్ల ఎదుట కనిపిస్తుండడంతో జగన్‌రెడ్డి నైతిక విలువలను గాలికి వదిలేశాడన్నారు. విపక్షాలపై దిగజారుడు దూషణలకు దిగుతున్నాడన్నారు. పిఠాపురంలో జగన్‌రెడ్డి తన ప్రసంగంలో కూటమి అభ్యర్థి జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌పై వ్యక్తిత్వ హననానికి పాల్పడడం సిగ్గు చేటన్నారు. బహిరంగ వేదికలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడంటే జగన్ ఎంతగా దిగజారిపోయాడో తెలుస్తోందన్నారు. పవన్ కల్యాణ్ వ్యక్తిగత అంశాలను పదే పదే ప్రస్తావించి అతడి ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీసేందుకు జగన్‌రెడ్డి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాడన్నారు. ఇది సీఎం పీఠానికే అవమానకరమని వ్యాఖ్యానించారు. జగన్ తన సహజ నేరస్వభావంతో అక్క చెల్లెమ్మల సౌశీల్యంపైన వ్యాఖ్యలు చేయడం సీఎం హోదాకే అవమానకరమన్నారు. పవన్ వైవాహిక జీవనంపై చెత్త వ్యాఖ్యలు చేయడాన్ని ప్రజలు ఈసడించుకుంటున్నారన్నారు. మహిళలను అవమానించే హక్కు జగన్‌కు ఎవరిచ్చారన్నారు. అతను చేసిన వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ స్పందించి ఎన్నికల నియమావళి ఉల్లంఘన కింద జగన్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలన్నారు.

ధర్మబద్ధంగా విధులు నిర్వహించండి

రాష్ట్ర స్పెషల్ పోలీసు పరిశీలకుడు మిశ్రా



మాట్లాడుతున్న దీపక్ మిశ్రా, చిత్రంలో కలెక్టర్ ఢిల్లీరావు

వన్‌టౌన్, మే 11: ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలీసులు, పోలీసు అధికారులు ధర్మబద్ధంగా విధులు నిర్వహించాలని రాష్ట్ర స్పెషల్ పోలీస్ పరిశీలకుడు దీపక్ మిశ్రా అన్నారు. కలెక్టరేట్ సమావేశపు మందిరంలో శనివారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. భద్రత, బందోబస్తు సేవలను మిళితం చేసి రాజ్యాంగస్ఫూర్తితో శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా ఎన్నికలను నిర్వహించవచ్చునన్నారు. కులం, మతం రాజకీయాలతో సంబంధం లేకుండా, నిర్లక్ష్యానికి తావు లేకుండా ధర్మబద్ధంగా విధులు నిర్వహించాలన్నారు. ఫిర్యాదులపై తక్షణ స్పందన ఉంటే మంచి ఫలితాలు వస్తాయన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ అనుమతి లేనందున తగుచర్యలు తీసుకోవాలన్నారు. అక్కడ ప్రశాంత వాతావరణం ఉండేలా చూడాలన్నారు అసాంఘిక శక్తుల కట్టడికి చర్యలు తీసుకోవాలన్నారు.

ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ 13న జరిగే పోలింగ్ సందర్భంగా తీసుకున్న చర్యలను సోదాహరణంగా వివరించారు. 17, 04,077 మంది ఓటర్లకు 16,81,670 ఓటర్ స్లిప్పులను పంపిణీ చేసినట్టు తెలిపారు. జిల్లా పరిధిలో 1792 పోలింగ్ కేంద్రాలున్నాయన్నారు. సీపీ పీహెచ్‌డీ రామకృష్ణ పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో పోలీసుల విధి విధానాలు, శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలను వివరించారు. మార్చి 16 నుంచి ఈనెల 11 వరకు రూ.13.63 కోట్లు నగదు, రూ 1.14 కోట్లు విలువైన 18,327 లీటర్ల మద్యం, మొత్తంగా రూ 17.92 కోట్ల మేర సీజర్లు జరిగాయన్నారు. 950 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు 319 అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. మోడల్ కోడ్ ఉల్లంఘనలకు సంబంధించి 98 కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, డీఆర్వో శ్రీనివాసరావు, 16 విభాగాల నోడల్ అధికారులు, అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు (లా అండ్ ఆర్డర్) శంఖబ్రత బాగ్చీ, జిల్లా పరిశీలకులు మంజూ రాజ్‌పాల్, నరీందర్ సింగ్ బాలి, విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ పోలీసు పరిశీలకుడు ప్రీతీందర్ సింగ్, ఎన్నికల వ్యయపరిశీలకుడు వి జస్టిన్, అసెంబ్లీ నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు సౌరభ్‌శర్మ, మదన్‌కుమార్ పాల్గొన్నారు.

రైల్వే డివిజన్ కార్యాలయంలో

వ్యూహాత్మక విభాగం ప్రారంభం



స్ట్రాటజిక్ వింగ్‌ను ప్రారంభిస్తున్న డీఆర్ఎం

రైల్వేస్టేషన్, మే 11: రైల్వే డివిజన్ కార్యాలయ పర్సనల్ విభాగంలో వ్యూహాత్మక విభాగం (స్ట్రాటజిక్ వింగ్)ను శుక్రవారం సాయంత్రం డీఆర్ఎం నరేంద్ర ఏ పాటిల్ ప్రారంభించారు. ఈ విభాగంలో ఉద్యోగుల విధులను క్రమబద్ధీకరించడం సేవలను సమర్థవంతంగా అందించడం వంటి వాటికి పనిచేస్తుంది. కారుణ్య నియామకాలు, వైద్యపరంగా డీ కేటగిరి ఎంప్లాయీస్‌కు స్క్రీనింగ్ సెలక్షన్లు, సెకండరీ ఫ్యామిలీ విభాగం పెన్షన్ మొత్తం 4విభాగాలను ఈ వింగ్‌లో ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా డీఆర్ఎం మాట్లాడుతూ ఉద్యోగులు వారి కుటుంబాల ప్రయోజనాల కోసం రైల్వే శాఖ కట్టుబడి ఉందన్నారు. డివిజన్ సీనియర్ పర్సనల్ అధికారి కట్టా ఆనంద్ విభాగాల పనితీరును వివరించారు. అధికారులు, విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

రాజమండ్రి స్టేషన్‌లో తనిఖీలు

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ వావిలపల్లి రాంబాబు ఆధ్వర్యంలోని బృందం ఈనెల 10న ఉదయం 5నుంచి రాత్రి 10గంటల వరకు రాజమండ్రి రైల్వే స్టేషన్‌లో తనిఖీలు నిర్వహించింది. రూ.3.64 లక్షల పెనాల్టీని వసూలు చేశారు. ప్లాట్‌ఫారాలు, టాయ్‌లెట్లు, విశ్రాంతి హాలు, మౌలిక సదుపాయాలు, లైటింగ్, సూచికలు, నీటి సరఫరా వంటి వాటిని రాంబాబు నిశితంగా పరిశీలించారు. క్యాటరింగ్ స్టాళ్లలో నాణ్యతా ప్రమాణాలను, ఆహార ప్యాకింగ్‌పై గడువు తేదీలు, మంచినీటి సీసాల లభ్యత పరిశీలించారు. ప్రయాణికుడి సంతృప్తి ధ్యేయంగా పనిచేయాలన్నారు. నిడదవోలు రైల్వేస్టేషన్‌లో కొనసాగుతున్న పనులు, ఆంధ్రా షుగర్స్ సైడింగ్, అమృత్ భారత్ స్టేషన్ రూపకల్పన పనులను పరిశీలించారు. 45 మంది టికెట్ చెకింగ్ సిబ్బంది చేసిన తనిఖీల్లో 604 కేసులను నమోదు చేసి 3.64 లక్షల జరిమానా వసూలు చేశారు. మొత్తం 28 రైళ్లలో తనిఖీలు చేశారు.

నేడు ఆదిశంకరాచార్య జయంతి



అవుదూడను లాలిస్తున్న ఈవో రామారావు

వన్‌టౌన్, మే 11: దుర్గగుడిలో ఆదిశంకరాచార్య జయంతిని ఆదివారం నిర్వహించనున్నారు. ప్రధానాలయం ఎదుట ఉన్న రావిచెట్టు వద్ద పూజాధికాలను ఉదయం 8.30 నుంచి నిర్వహించనున్నారు. సాయంత్రం 5 గంటలకు ఆదిశంకరాచార్య ఉత్సవమూర్తితో నగరోత్సవం జరుగుతుంది. మహామండపం, రథం సెంటర్, కెనాల్ రోడ్డు, వినాయకుడి గుడి వద్దకు వెళ్లి యూ టర్న్ తీసుకుని కొండపైకి చేరుకుంటుంది.

స్వర్ణతాపడానికి, నిత్యాన్నదానానికి విరాళాలు

దుర్గగుడిలో జరుగుతున్న నిత్యాన్నదానానికి, స్వర్ణతాపడానికి హైదరాబాద్ ఎర్రమంజిల్‌కు చెందిన బండారు విశ్వనాథ్ తన కుటుంబ సభ్యులతో కలిసి శనివారం ఆలయానికి విచ్చేసి నిత్యాన్నదానానికి రూ.లక్ష, స్వర్ణ తాపడ పనులకు ఆన్‌లైన్‌లో మరో రూ.లక్ష విరాళంగా అందజేశారు. అలాగే కరెన్సీనగర్‌కు చెందిన సీ ఏడుకొండలు, తన కుటుంబ సభ్యులతో కలిసి శనివారం ఆలయానికి విచ్చేసి రూ.1,00,116 విరాళాన్ని చెక్కురూపంలో అధికారులకు అందచేశారు. దాతలకు దుర్గమ్మ దర్శనానంతరం చిత్రపటం, ఆశీస్సులు. ప్రసాదం, శేషవస్త్రం అందచేశారు.

గోశాలలో వసతులపై పరిశీలన

ఆలయ ప్రాంగణంలోని గోశాలలో ఆవు, దూడలకు కల్పిస్తున్న సదుపాయాలను ఈవో రామారావు శనివారం పరిశీలించారు. వీటి సంరక్షణకు చక్కని సదుపాయాలను అందజేయాలన్నారు. విరాళాల కౌంటర్‌లోనూ పరిశీలన చేసి తగు సూచనలిచ్చారు.

పురుగు మందు కొట్టమంటే... పైరు చంపేస్తారా..!

» ఓటమి నిర్ధారణతో వైసీపీ అబద్ధాలు: బీజేపీ

అమరావతి, మే 11(ఆంధ్రజ్యోతి): 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్... పొలానికి పురుగు మందు కొట్టమంటే పైరు చచ్చే మందు కొట్టినట్లుంది. ఎన్నికల్లో ఓడిపోతున్నామనే స్పష్టత రావడంతో జగన్ అబద్ధాలపై అబద్ధాలు వల్లెవేస్తూ ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేయాలని చూస్తున్నారు. అయినా ఉపయోగం లేదు' అని బీజేపీ వ్యాఖ్యానించింది. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ నేతలు పాతూరి నాగభూషణం, లంకా దినకర్, సాదినేని యామినీ శర్మ విలేకర్లతో మాట్లాడారు. 'అన్ని వర్గాలకు అన్యాయం చేసిన జగన్‌రెడ్డి అబద్ధాలతో ప్రతిపక్షాలపై నిందలేయడం తగదు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు కేంద్రం తెచ్చిందని చెప్పడం అతిపెద్ద అబద్ధం. అధికారులకు బాధ్యతలు ఉండాలని నీతి ఆయోగ్ చెప్పిన చోట... ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి లాంటి భూ కబ్జాదారులకు చోటు కల్పించేలా సవరణ చేశారు. అందుకనే ఆ చట్టాన్ని ఆమోదించే ప్రసక్తే లేదని కేంద్రం తిప్పి పంపింది. జగన్ తన పాలనలో రాష్ట్రంపై మోపిన అప్పుల భారం ఎంత? ఇసుక, మైనింగ్, లిక్కర్ ద్వారా తాను దోచుకున్నది ఎంత? అనేది ప్రజలకు చెబితే కనీస ప్రాయశ్చితం జరుగుతుంది. మార్చిలో బటన్ నొక్కి, పోలింగ్ ముందు బ్యాంకు ఖాతాలో డబ్బులు వేయాలన్న అధికార పార్టీ కుట్రకు సీఎస్ వంత పాడటం ఆయన స్థాయికి తగదు' అని ఆ నేతలు అన్నారు.

పాస్‌బుక్‌పై ఫొటో, సర్వేరాళ్లపై పేరు... కేంద్రమే చెప్పిందా?: జేపీ వల్లూరు

'సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్.. అనేది బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ నినాదం. అందరినీ దోచుకో.. అయిన వారితో పంచుకో.. అనేది రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వ విధానం. ఇలాంటి వాళ్లు చెప్పే అబద్ధాలు నమ్మే పరిస్థితిలో ఆంధ్రులు లేరు' అని జాతీయ లేబర్ బోర్డు చైర్మన్ వల్లూరు జయప్రకాశ్ నారాయణ అన్నారు. ఈమేరకు ఆయన శనివారం ఓ ప్రకటన చేస్తూ, 'ప్రజల ఆస్తులు లాక్కోమని కేంద్రం చెబుతుందా? పట్టాదారు పాసు పుస్తకాలపై ఫొటో వేసుకోమని కేంద్రం చెప్పిందా? సర్వే రాళ్లపై పేర్లు వేసుకోమని కేంద్రం చెప్పిందా? రైతు భరోసాలో మోదీ ఇచ్చే రూ.ఆరు వేలు కలిపేసుకోమని చెప్పిందా? కేంద్రమిచ్చే ఉచిత రేషన్ పంపిణీ వాహనాలపై స్టిక్కర్ వేసుకోమని వైసీపీ పెద్దలకు చెప్పిందా?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.

లాలూ తరహాలో జగన్ దోపిడీ: షానవాజ్

» రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్‌ను ఓడించండి: సుజనా

అమరావతి, మే 11(ఆంధ్రజ్యోతి): ఒకప్పటి లాలూ ప్రసాద్ యాదవ్ తరహాలో జగన్‌రెడ్డి దోపిడీకి రాచబాట వేసుకున్నారని బీజేపీ నేత, కేంద్ర మాజీ మంత్రి షానవాజ్ హుస్సేన్ వ్యాఖ్యానించారు. విజయవాడ పశ్చిమ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి తరపున ప్రచారం చేసేందుకు వచ్చిన ఆయన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. భారీ మెజారిటీతో ప్రధానిగా నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రిగా చంద్రబాబు జూన్ 4 తర్వాత ప్రమాణం చేయబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఐదేళ్లలో అభివృద్ధి చేయమని ప్రజలు ఓటేస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేయవచ్చని జగన్ నిరూపించారంటూ సుజనా చౌదరి అన్నారు. రాజ్యాంగ వ్యవస్థల్ని లెక్క చేయకుండా, పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేసి రాష్ట్రాన్ని అరాచకాంధ్రప్రదేశ్‌గా మార్చేశారని మండిపడ్డారు. ప్రచారంలో బెజవాడ ప్రజల పరిస్థితి చూస్తోంటే ఇంత అధ్వాన్నంగా పరిపాలన సాగించారా? అనిపించిందని సుజనా అన్నారు.

బొబ్బిలి కోటలో పోలీసుల హడావుడి



బొబ్బిలి కోటలో తనిఖీ చేస్తున్న పోలీసులు

బొబ్బిలి, మే 11: విజయనగరం జిల్లా బొబ్బిలిలో ఎన్‌డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్‌వీఎస్‌కేకే రంగారావు (బేబీ నాయన) నివాసముంటున్న బొబ్బిలి కోటలో శనివారం పోలీసులు తనిఖీల పేరిట హడావుడి చేశారు. పోలింగ్‌కు 48 గంటలు ఉందనగా ప్రత్యర్థులు చేసిన తప్పుడు ఫిర్యాదులతో తనిఖీలకు వెళ్లారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు బొబ్బిలి కోటలో డబ్బులు, మద్యం, ఇతర సామగ్రి భద్రపర్చారని వారికి ఫిర్యాదు అందింది. ఆ మేరకు కోటలోకి ప్రవేశించి అన్ని గదుల్లో అణువణువునా పరిశీలించారు. అయితే అక్కడ ఎలాంటి నగదు, మద్యం దొరకలేదు. దీనిపై సీఐ మలిరెడ్డి నాగేశ్వరరావు వివరణ ఇస్తూ.. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు బొబ్బిలి కోటలో డబ్బు, మద్యం వంటివి పంపిణీ చేస్తున్నట్లు ఫిర్యాదు రావడంతో తనిఖీలు నిర్వహించామని, అయితే అక్కడ ఏమీ లభ్యం కాలేదని తెలిపారు.

అక్కచెల్లమ్మలంటూనే అనుచిత వ్యాఖ్యలా?: వర్ల

అమరావతి, మే 11(ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఓటమి కళ్ల ముందు కనిపిస్తుండటంతో భయాందోళనకు గురవుతున్న జగన్‌రెడ్డి.. నైతిక విలువలు వదిలేసి, విపక్షాలపైన, అక్కచెల్లెమ్మల మీద దిగజారుడు దూషణలకు పాల్పడుతున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మండిపడ్డారు. 'పిఠాపురం ప్రచార సభలో సీఎం జగన్.. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. రాష్ట్రంలోని మహిళల శీలాన్ని శంకించేలా అనుచిత వ్యాఖ్యలు చేశారు' అని వర్ల అన్నారు.

దొంగ ఓట్లకు వైసీపీ స్కెచ్: కనకమేడల

న్యూఢిల్లీ, మే 11(ఆంధ్రజ్యోతి): తిరుపతి ఉప ఎన్నికలో వైసీపీ ఏ విధంగానైతే దొంగ ఓట్లు వేసిందో.. ఈ సారి అలానే దొంగ ఓట్లు వేయాలని చూస్తోందని టీడీపీ మాజీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ ఆరోపించారు. ప్రైవేటు సిబ్బంది, గుండాలను పెట్టుకొని ఓట్లు వేసుకోవాలని వైసీపీ స్కెచ్ గీసిందని ఆరోపించారు. శనివారం ఢిల్లీలో కనకమేడల మాట్లాడుతూ.. 'ఎన్నికలు సవ్యంగా జరుగుతాయో లేదో అని జగన్ అంటున్నారని.. ఆయన అలా అన్నారంటే ఎన్నికలలో ఏదో చేయబోతున్నారని అనుమానం వ్యక్తం చేశారు. సొంత చెల్లెలను వైసీపీ సోషల్ మీడియాతో జగన్ పచ్చిబూతులు తిట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి జరగడంతో పాటు అమరావతి, పోలవరం పూర్తిఅవుతాయని అన్నారు.

ఏయూ అధికారుల కోడ్ ఉల్లంఘన

» విద్యార్థులకు భారీగా ఉద్యోగాలు కల్పించినట్టు పోస్టర్

» అధికార పార్టీకి లాభించేలా ఎన్నికల ముందు విడుదల

విశాఖపట్నం, మే 11(ఆంధ్రజ్యోతి): ఆంధ్ర విశ్వవిద్యాలయం అధికారులు అధికార పార్టీ సేవలో తరిస్తున్నారు. ఎన్నికల్లో వైసీపీకి మేలు చేద్దామనే రీతిలో వ్యవహరిస్తున్నారు. వర్సిటీలో పెద్దఎత్తున ఉద్యోగాలను కల్పించామంటూ వైస్ చాన్సలర్ పీవీజీడీ ప్రసాదరెడ్డి, ఇతర అధికారులు శనివారం ఒక పోస్టర్ విడుదల చేశారు. ఇది ఒక రకంగా అధికార పార్టీకి ప్రయోజనం చేకూర్చే ప్రయత్నమేనని, ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వర్సిటీ అధికారులు వ్యవహరిస్తున్నారని విపక్షాలు విమర్శలు గుప్పించాయి. దీనిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నాయి. గడచిన ఐదేళ్లలో నిరుద్యోగులకు తీరని అన్యాయం చేసిందన్న విమర్శ వైసీపీ ప్రభుత్వంపై ఉంది. ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్న జగన్మోహన్‌రెడ్డి ఒక్కసారి కూడా ఆ పని చేయలేకపోయారు. అదేవిధంగా ఐదేళ్లలో ఒక్క పర్యాయం కూడా ఉపాధ్యాయుల నియామకం చేపట్టలేకపోయారు. ఈ నేపథ్యంలో వైసీపీ ప్రభుత్వంపై నిరుద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొని ఉంది. ఇటువంటి తరుణంలో రికార్డు స్థాయిలో ఉద్యోగాలు కల్పించామంటూ పోలింగ్‌కు రెండు రోజుల ముందు ఏయూ అధికారులు ప్రకటన విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది.

పాక్ సరిహద్దుల్లో 'దృష్టి-10' నిఘా

న్యూఢిల్లీ, మే 11: పాకిస్థాన్ సరిహద్దు వెంబడి నిఘాను పెంచే దిశగా భారత్ అడుగులు వేస్తోంది. భారత ఆర్మీ, నేవీ కోసం దృష్టి-10 డ్రోన్‌గా పిలిచే నాలుగు హెర్మెస్-900 స్టార్‌లైనర్ డ్రోన్లను కొనుగోలు చేసింది. అదానీ డిఫెన్స్ సిస్టమ్స్ ఈ డ్రోన్లను సరఫరా చేస్తుంది. తొలి డ్రోన్‌ను ఇప్పటికే ఈ ఏడాది జనవరిలో నావికాదళానికి అందించగా.. రెండో డ్రోన్‌ను జూన్ 18న హైదరాబాద్‌లో ఆర్మీ దళానికి అప్పగించనున్నారు. ఆ తర్వాత మిగిలిన రెండు డ్రోన్లలో ఒకదాన్ని నేవీకి, మరొకదాన్ని ఆర్మీకి సరఫరా చేస్తారని రక్షణ శాఖ అధికారులు తెలిపారు. భారత ఆర్మీ ఈ డ్రోన్లను భటిండా సైనిక స్థావరం వద్ద మోహరించనుందని, అక్కడి నుంచి పాకిస్థాన్‌తో ఉన్న మొత్తం పశ్చిమ సరిహద్దు ప్రాంతంపై నిఘా పెట్టవచ్చని వారు పేర్కొన్నారు. భారత ఆర్మీ ఇప్పటికే హెరాన్ మార్క్ 1, మార్క్ 2 డ్రోన్లను వినియోగిస్తోంది.

సొంతవారిని ముంచి.. పొరుగు సేవ!

రాష్ట్రంలోని స్థానిక డెయిరీలను దెబ్బకొట్టడానికి రంగంలోకి అమూల్
కమీషన్ల కోసం బైజూస్‌తో ఒప్పందం

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

రాష్ట్ర ప్రజలు, విద్యార్థులు, సంస్థల ప్రయోజనాలు అసలు పట్టవు. పైగా రాష్ట్రానికి చెందిన సంస్థలకు నష్టం చేకూర్చి, పొరుగు రాష్ట్రాల కంపెనీలకు మేలు చేయడం. కమీషన్లు దండుకుని ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించడం. ఇదీ జగన్ సర్కారు విధానం. బైజూస్, అమూల్ సేవలో తరించడమే ఇందుకు ఉదాహరణ. స్థానిక డెయిరీలను, ముఖ్యంగా చంద్రబాబు కుటుంబానికి చెందిన హెరిటేజ్ డెయిరీని దెబ్బతీయడానికి గుజరాత్‌కు చెందిన అమూల్‌ను తీసుకొచ్చారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల అమూల్‌కు అయాచిత లబ్ధి కలిగింది కానీ పాడి రైతులకు ఎలాంటి ప్రయోజనం కలగలేదు. ఇక విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ పేరిట కర్ణాటకకు చెందిన బైజూస్‌ను తీసుకొచ్చారు. బైజూస్‌కు మేలు చేయడంతో పాటు ట్యాబ్‌ల కొనుగోళ్లలో ప్రభుత్వ పెద్దలు కమిషన్లు దండుకున్నారు. కానీ విద్యార్థులకు పెద్దగా ప్రయోజనం కలగలేదు.

అమూల్‌పై ప్రత్యేక ప్రేమ

రాష్ట్రంలో సంగం, కృష్ణా, కర్నూలు, విజయ వంటి డెయిరీలు ఉన్నాయి. జగన్ అధికారంలోకి వచ్చాక స్థానిక డెయిరీలను దెబ్బతీయడానికి కుట్ర పన్నారు. ఇందుకోసం ఎక్కడో వేరే రాష్ట్రం నుంచి అమూల్‌ను తీసుకొచ్చారు. అమూల్ కోసం 3,600 కోట్లు ప్రజాధనం ఖర్చు చేసి మరీ మౌలిక సదుపాయాలు కల్పించారు. పాడి రైతులు అమూల్‌కే పాలు పోయాలని అధికారుల ద్వారా ఒత్తిడి చేశారు. సహకార రంగాన్ని పునరుద్ధరిస్తామని, సహకార డెయిరీకి పాలు పోసే పాడి రైతులకు లీటర్‌కు రూ.4 బోనస్ ఇస్తామని ఎన్నికల ముందు జగన్ ఇచ్చిన హామీని కూడా విస్మరించారు. ఖాయిలా పడ్డ ఒక్క సహకార డెయిరీని కూడా ఈ ఐదేళ్లలో పునరుద్ధరించలేదు. పాడిరైతులకు ఎలాంటి ప్రయోజనం కలగలేదు. గుజరాత్‌కు చెందిన అమూల్ సేవలో జగన్ సర్కారు తరిస్తోంది. సహకార రంగంలోని చిత్తూరు, ఒంగోలు డెయిరీలను అమూల్‌కు ధారాదత్తం చేసింది.

బైజూస్ కోసమే పథకం

కేవలం బైజూస్ కంపెనీకి మేలు చేయడం కోసం జగన్ సర్కారు ట్యాబ్‌ల పథకాన్ని ప్రవేశపెట్టింది. నాలుగు నుంచి పదో తరగతి విద్యార్థులకు కంటెంట్ ఇవ్వడం దీని ఉద్దేశం. దీనివల్ల ఏటా ప్రభుత్వంపై రూ.500 కోట్లు భారం పడుతోంది. బైజూస్ కంపెనీకి మాత్రం యూజర్లను భారీగా పెంచింది. యూజర్లను పెంచుకోవడం ద్వారా దేశవ్యాప్తంగా వ్యాపారం మెరుగుపరుచుకోవాలని బైజూస్ ప్రయత్నిస్తే... ట్యాబ్‌ల కొనుగోలుతో అధికార పార్టీ నేతల జేబులు నిండాయి. రూ.10,800కే ఇస్తామని ఓ కంపెనీ ముందుకొచ్చినా ప్రభుత్వం పట్టించుకోకుండా, ఎక్కువ రేటుతోనే బైజూస్ నుంచి కొనుగోలు చేసింది. ఏటా నేతలు రూ.50 కోట్లు కమీషన్ల రూపంలో జేబులు నింపుకొన్నారు.

అన్నొచ్చిండు!

15 ఏళ్ల తర్వాత కనౌజ్ నుంచి అఖిలేశ్ పోటీ

» గతంలో 3 సార్లు ఇక్కడ గెలిచిన ఎస్పీ చీఫ్

» ఈసారి చివరి నిమిషంలో ఎన్నికల బరిలోకి



"పార్టీ తరపున ఇక్కడ ఎవరిని నిలిపినా గెలిపిస్తాం.. ఈసారి భయ్యాజీ (అన్నయ్య) తిరిగొచ్చిండు. ఇక విజయం మాదే".. ఇదీ యూపీలోని కనౌజ్ నియోజకవర్గం సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) శ్రేణుల మాట. అత్తరు పరిశ్రమకు పేరుగాంచిన ఈ స్థానం ఎస్పీకి కంచుకోట. ఆ పార్టీ ఆవిర్భావం తర్వాత తొమ్మిదిసార్లు ఎన్నికలు జరిగితే ఏడుసార్లు గెలిచింది. ఎస్పీ వ్యవస్థాపకుడు ములాయంసింగ్ యాదవ్ ఒకసారి, ఆయన కుమారుడు, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ వరుసగా మూడుసార్లు గెలిచారు. అఖిలేశ్ భార్య డింపుల్ రెండుసార్లు నెగ్గారు. గత ఎన్నికల్లో ఆమె.. బీజేపీ అభ్యర్థి సుబ్రత్ పాఠక్ చేతిలో ఓడారు. 2009లో గెలిచిన అఖిలేశ్.. 2012లో యూపీ సీఎం కావడంతో రాజీనామా చేశారు. 15 ఏళ్ల సుదీర్ఘ విరామం అనంతరం ఈసారి కనౌజ్ బరిలో నిలిచారు. ఈ నియోజకవర్గంలో 13న సోమవారం పోలింగ్ జరగనుంది.

'ఇది ఇండియా-పాక్ ప్రపంచ కప్ మ్యాచ్'

అఖిలేశ్ రాకతో కనౌజ్‌లో ఎన్నికల వాతావరణం మారిపోయింది. పోటీని అఖిలేశ్ వర్సెస్ పాఠక్, అఖిలేశ్ వర్సెస్ మోదీగా పేర్కొంటున్నారు. దీనిని మరింత వేడెక్కించేలా బీజేపీ సిటింగ్ ఎంపీ సుబ్రత్ పాఠక్ వ్యాఖ్యలు చేశారు. 2009, 2012 (ఉప ఎన్నిక), 2014లో హ్యాట్రిక్ ఓటములు మూటగట్టుకున్న ఆయన 2019లో డింపుల్‌పై నెగ్గి ప్రతీకారం తీర్చుకున్నారు. అఖిలేశ్‌తో పోటీని ఏకంగా ఇండియా-పాకిస్థాన్ ప్రపంచ కప్ మ్యాచ్‌గా అభివర్ణించారు. కాగా, సుబ్రత్‌పై 2014లో డింపుల్ 19,907 ఓట్లతో నెగ్గారు. ఆమెను సుబ్రత్ గత ఎన్నికల్లో 12,353 ఓట్లతో ఓడించారు. ఈసారీ ఎవరు గెలిచినా ఆధిక్యం మాత్రం స్వల్పమేనని అత్తరు వ్యాపారి ధీరేంద్ర విశ్రా తెలిపారు. ఎస్పీ, బీజేపీ మాత్రం లక్షన్నర నుంచి 2 లక్షల ఓట్ల మెజారిటీతో తాము గెలుస్తామని చెప్పుకొంటున్నాయి. కనౌజ్, ఔరయా, కాన్పూర్ దెహత్‌లో విస్తరించిన ఉన్న కనౌజ్ నియోజకవర్గంలో 19 లక్షల మంది ఓటర్లున్నారు. ముస్లింలు 3 లక్షలు, బ్రాహ్మణులు, యాదవులు 2.5 లక్షల చొప్పున ఉన్నారు. కానీ, 4 లక్షల పైగా ఉన్న దళితులే గెలుపు నిర్ణేతలు. కానీ, ఇక్కడినుంచి బీఎస్పీ ఒక్కసారి కూడా గెలవకపోవడం గమనార్హం. దళితులు కులాన్ని బట్టి కాక, అభివృద్ధికి ఓటేయడమే దీనికి కారణం. బీఎస్పీ ఇమ్రాన్ బిన్ జాఫర్‌కు టికెటిచ్చింది. ఈయన ముస్లిం ఓట్లను చీల్చే చాన్సుంది.

\- సెంట్రల్ డెస్క్

అబ్బాయ్‌ని కాదని బాబాయ్..

కనౌజ్ టికెట్‌ను ఎస్పీ తొలుత ములాయం పెద్దన్న మనవడు తేజ్‌ప్రతాప్ సింగ్ యాదవ్‌కు కేటాయించింది. కానీ, చివరి నిమిషంలో అబ్బాయిని కాదని బాబాయ్ అఖిలేశ్ రంగంలోకి దిగారు. దీంతో ఎస్పీ శ్రేణుల్లో ఉత్సాహం వచ్చింది. "తేజ్‌ప్రతాప్ అయినా గెలిచేవారే. కానీ, కనౌజ్ అంటే భయ్యాజీ అఖిలేశే" అని సీనియర్ కార్యకర్త విజయ్‌సింగ్ యాదవ్ హర్షాతిరేకం వ్యక్తం చేశాడు. కాగా, నియోజకవర్గంలో అఖిలేశ్‌ను అభిమానించే యువత కూడా అధికమే. నియోజకవర్గంలో వీధికి ఒక్కరైనా ములాయం కుటుంబంతో వ్యక్తిగత పరిచయం ఉన్నవారే. వీరిలో వీధి వ్యాపారుల నుంచి ఉన్నత వర్గాల వారి వరకు ఉండడం గమనార్హం.

టెంపో బిలియనీర్ల చేతిలో ప్రధాని తోలుబొమ్మ రాజు

» రాహుల్ గాంధీ విమర్శ



న్యూఢిల్లీ, మే 11: ప్రధాని మోదీపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మరోసారి విమర్శనాస్త్రాలు సంధించారు. ఆయన "టెంపో బిలియనీర్ల" చేతిలో "తోలుబొమ్మ రాజు" అంటూ ఎద్దేవా చేశారు. అదానీ, అంబానీల నుంచి కాంగ్రెస్ టెంపోల్లో నగదు పొందుతున్నట్టు ప్రధాని వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఆయనపై రాహుల్ గాంధీ శనివారం మరోసారి విరుచుకుపడ్డారు. శుక్రవారం లఖ్‌నవూలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగం సారాంశాలతో కూడిన ఒక వీడియోను 'ఎక్స్'లో ఆయన పంచుకున్నారు. "నరేంద్ర మోదీ ప్రధాని కాదు.. ఆయన ఒక రాజు. టెంపో బిలియనీర్ల చేతిలో ఆయన తోలుబొమ్మ రాజు" అంటూ హిందీలో పోస్ట్ చేశారు. లఖ్‌నవూలో జరిగిన కార్యక్రమంలోనూ మోదీ ప్రధాని కాదు రాజు అంటూ రాహుల్ గాంధీ ఆరోపించారు. కాగా లోక్‌సభ ఎన్నికలపై బహిరంగ చర్చకు ఇద్దరు మాజీ జడ్జిలు, హిందూ పత్రిక మాజీ ఎడిటర్ ఎన్.రామ్ ఆహ్వానించడాన్ని స్వాగతిస్తున్నట్టు శనివారం రాహుల్ గాంధీ తెలిపారు. ఇది ప్రధాన రాజకీయ పార్టీలు తమ దార్శనికతను ఒక వేదిక ద్వారా దేశానికి తెలియజేసేందుకు దోహదపడే సానుకూల చొరవగా ఆయన అభివర్ణించారు. ఈ చర్చలో తాను లేదా తమ పార్టీ చీఫ్ ఖర్గే పాల్గొంటామని, ఇందులో ప్రధాని కూడా పాల్గొంటారని ఆశిస్తున్నామన్నారు. ప్రధాని మోదీ చర్చలో పాల్గొనాలని దేశం ఆశిస్తోందని 'ఎక్స్'వేదికగా రాహుల్ పోస్ట్ చేశారు. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శనివారం ప్రధానిపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి ముకేష్ అంబానీ, గౌతమ్ అదానీలు నల్లధనాన్ని పంపుతుంటే మోదీ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. అంబానీ, అదానీల విషయంలో కాంగ్రెస్ మౌనంగా లేదని, నిజాలను ప్రజలకు చెప్తోందని అన్నారు.

మొగ్గు మాకంటే మాకు

ఎన్డీఏకు మెజారిటీ రాదంటున్న ఇండియా.. 350 సీట్లు ఖాయమంటున్న బీజేపీ శిబిరం




న్యూఢిల్లీ, మే 11(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా మూడు దశల ఎన్నికలు ముగిశాయి.. సగం పైగా స్థానాల్లో పోలింగ్ అయిపోయింది..! మరి.. రాజకీయ వాతావరణం ఎలా ఉంది? బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ కూటమిపై ప్రభుత్వ వ్యతిరేకత ప్రభావం పడనుందా? కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ఇండియా కూటమి గాలి వీస్తోందా? దీనిపై ఆ రెండు పక్షాలు తమతమ వాదనలు వినిపిస్తున్నాయి. 'దేశంలో ఇండియా కూటమి సునామీ వీస్తోంది. బీజేపీకి మెజారిటీ సీట్లు లభించే అవకాశం లేదు' అని యూపీలో రాహుల్‌గాంధీ నొక్కి చెప్పారు. కాషాయ పార్టీకి గతం కంటే కనీసం వంద సీట్లు తగ్గుతాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ స్పష్టం చేశారు. అయితే, "కాంగ్రెస్ 50 సీట్లు కూడా నెగ్గదు. ఎన్డీఏ అన్ని రికార్డులు అధిగమించి 400 పైగా స్థానాలు సాధిస్తుంది" అని ప్రధాని మోదీ చెప్తున్నారు. ఈ నేపథ్యంలో ఎవరి అంచనా సరైనదవుతుంది? అన్న ప్రశ్న ప్రతి ఒక్కరి మనసులో మెదులుతోంది. 543 లోక్‌సభ స్థానాలకు గాను ఇప్పటికి 3 దశల్లో 283 సీట్లకు ఓటింగ్ పూర్తయింది. సోమవారం 96 చోట్ల ఎన్నికలున్నాయి.

మోదీ మాట మారింది.. అదే నిదర్శనం

ఇండియా కూటమిలో ఏ నేతను కదిలించినా బీజేపీకి మెజారిటీ సీట్లు రావని చెబుతున్నారు. మూడు దశల పోలింగ్‌ను బట్టి ఇది స్పష్టమైందని, అభివృద్ధి, రామ మందిరం ఎన్నికల ప్రధానాంశాలుగా భావించిన ప్రధాని మోదీ.. ఓటమి భయంతో హిందూ-ముస్లిం, ఇతర అప్రధాన అంశాలను లేవనెత్తి సొమ్ము చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారని పేర్కొంటున్నారు. యూపీలోనే కాదు, ప్రతి రాష్ట్రంలోనూ ఎన్డీఏకు సీట్లు తగ్గుతాయని వివరిస్తున్నారు. బిహార్‌లో బీజేపీతో చేతులు కలిపిన నితీశ్‌కుమార్ పార్టీ జేడీయూ, మహారాష్ట్రలో ఏక్‌నాథ్ శిందే శివసేన, అజిత్‌పవార్ ఎన్సీపీని ప్రజలు తిరస్కరిస్తారని పేర్కొంటున్నారు. ఇక ప్రజ్వల్ రాసలీలల వీడియోలు బయటపడిన తర్వాత కర్ణాటకలో బీజేపీ-జనతాదళ్(ఎస్) గ్రాఫ్ పడిపోయిందని విశ్లేషిస్తున్నారు.

ఎన్డీఏకు దెబ్బ పడేది ఇక్కడే..

ఇండియా కూటమి నేతల లెక్కల ప్రకారం.. ప్రత్యర్థి కూటమికి యూపీలో 10, మహారాష్ట్రలో 20, బిహార్‌లో 20, రాజస్థాన్‌లో 10, కర్ణాటకలో 15, హరియాణాలో 5, పంజాబ్‌లో 4, ఢిల్లీలో 4, జార్ఖండ్‌లో 4, మధ్యప్రదేశ్‌లో 5, గుజరాత్‌లో 2, ఛత్తీస్‌గఢ్‌లో 2, ఈశాన్య రాష్ట్రాల్లో 10 సీట్లు (మొత్తం 111) తగ్గుతాయి. యూపీలో బీసీలు, మైనారిటీలు సమాజ్‌వాది పార్టీ-కాంగ్రెస్ వైపు సంఘటితం అవుతున్నారని చెబుతున్నారు. హరియాణ, పంజాబ్, గుజరాత్, ఢిల్లీ తదితరచోట ప్రతి రాష్ట్రంలోనూ బీజేపీ 2 నుంచి 5 సీట్లు కోల్పోతుందని అంచనా వేస్తున్నారు.

యూపీని స్వీప్ చేస్తాం..!

విపక్ష కూటమి వాదనను బీజేపీ నేతలు గట్టిగా తిప్పికొడుతున్నారు. రామ మందిర నిర్మాణంతో యూపీలో మోదీ ప్రభంజనం వీస్తోందని, రాష్ట్రంలో శాంతిభద్రతలు నెలకొన్న రీత్యా 75 సీట్లు గెలుచుకున్నా ఆశ్చర్యం లేదని చెబుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీకి పాతిక సీట్ల దాక వచ్చినా రావొచ్చని విశ్లేషిస్తున్నారు. సందేశ్‌ఖాలీ ఉదంతంతో రాష్ట్రంలో హిందుత్వ ప్రభంజనం వీస్తోందని, సీఎం మమతా బెనర్జీ ప్రభుత్వ అవినీతిపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని అంటున్నారు. కొన్ని రాష్ట్రాల్లో ఒకటో, రెండో సీట్లు తగ్గిన ప్పటికీ.. ఒడిశా, తెలంగాణ, ఏపీ, తమిళనాడులో పెరుగుతాయని వివరిస్తున్నారు.

తగ్గడం కాదు.. బలపడుతున్నాం

ఇప్పటికే అత్యధిక స్థానాలు సాధించిన రాష్ట్రాల సంగతి పక్కపెడితే.. కొత్తచోట్ల తాము బలపడనున్నామని బీజేపీ నేతలు పేర్కొంటున్నారు. ఒడిశాలో నవీన్ పట్నాయక్ ప్రభుత్వాన్ని తమిళనాడుకు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పాండ్యన్ నియంత్రించడంపై వ్యతిరేకత వస్తోందని, ప్రజలు తమ పార్టీ వైపు చూస్తున్నారని అంటున్నారు. ఈ రాష్ట్రంలో గతంలోని 9 సీట్లు 14కు పెరుగుతాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో 6 నుంచి 8, ఏపీలో 3 నుంచి 5 సీట్లు వస్తాయని చెప్పుకొస్తున్నారు. ఈ లెక్కన ప్రముఖ ఆర్థికవేత్త సుర్జీత్‌భల్లా అంచనా వేసినట్లు 350 సీట్లు వచ్చే అవకాశాలూ లేకపోలేదని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు.

రస్కిన్ బాండ్‌కు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం



న్యూఢిల్లీ, మే 11 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ ఆంగ్ల రచయిత రస్కిన్ బాండ్‌కు కేంద్ర సాహిత్య అకాడమీ ఫెలోషిప్‌ను ప్రదానం చేసింది. కేంద్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడు మాధవ్ కౌశిక్, కార్యదర్శి కృత్తివెంటి శ్రీనివాసరావు శనివారం ముస్సోరిలో రస్కిన్ బాండ్ నివాసానికి వెళ్లి ఆయనకు ఈ ఫెలోషిప్‌ను అందజేశారు. హిమాచల్‌ప్రదేశ్‌లోని కసౌలీలో 1934 మేలో జన్మించిన రస్కిన్ బాండ్ గత 50 ఏళ్లుగా సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో రచనలు చేస్తున్నారు. పలు కథా సంకలనాలు, వ్యాసాలు, పిల్లల పుస్తకాలు రచించారు. వాగ్రంట్స్ ఇన్ ద వ్యాలీ, వన్స్ అపాన్ ఎ మాన్‌సూన్ టైమ్, యాంగ్రీ రివర్, స్ట్రేంజర్స్ ఇన్ ద నైట్, ఆల్ రోడ్స్ లీడ్స్ గంగా.. మొదలైనవి ఆయన ప్రముఖ రచనలు, 1857 సిపాయిల తిరుగుబాటుపై ఆయన రచించిన చారిత్రక నవల ఆధారంగా జునూన్ అనే చలన చిత్రాన్ని రూపొందించారు. ఆయన రచనలపై అనేక టీవీ సీరియల్స్ వెలువడ్డాయి.

అఫ్గాన్‌లో వరదలు 300 మంది మృతి

ఇస్లామాబాద్, మే 11: ఆకస్మిక వరదలతో అఫ్గానిస్థాన్ అతలాకుతలమవుతోంది. వరదల ధాటికి సుమారు 300 మంది చనిపోయారని, దాదాపు 1000పైగా గృహాలు ధ్వంసమయ్యాయని శనివారం ఐక్యరాజ్యసమితి తెలిపింది. భీకర వానకు ఉత్తర అఫ్గానిస్థాన్ తీవ్రంగా ప్రభావితమైంది. బఘ్లాన్, ఘోర్, హెరాత్, బదాక్షన్ ప్రావిన్సులు దారుణంగా దెబ్బతిన్నాయి. వర్షాలకు పలు ఇళ్లు నేలమట్టమయ్యాయి. వరదల ధాటికి వాహనాలు కొట్టుకుపోయాయి. రహదారులు, వీధులలో బురద పేరుకుపోయింది. ప్రాణ నష్టం భారీగా ఉండడంతో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు.

లిక్విడ్ రామ్‌జెట్ ఇంధన పరీక్ష విజయవంతం

న్యూఢిల్లీ, మే 11: బ్రహ్మోస్ తరహాలో భారత్ సొంతంగా అభివృద్ధి చేస్తున్న సూపర్‌సోనిక్ క్రూయిజ్ మిస్సైల్ తయారీలో డీఆర్‌డీవో మరో కీలక ముందడుగు వేసింది. కాన్పూర్‌లోని డిఫెన్స్ మెటీరియల్, స్టోర్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఎంఎస్ఆర్‌డీఈ), డీఆర్‌డీవో దీనికోసం దేశీయంగా అభివృద్ధి చేసిన లిక్విడ్ రామ్‌జెట్ ఇంధనాన్ని ఈ నెల 8న విజయవంతంగా పరీక్షించింది. బ్రహ్మోస్ క్షిపణిని డీఆర్‌డీవో, రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. ఈ రెండింటి మధ్య ఒప్పందం ప్రకారం బ్రహ్మోస్ క్షిపణిలోని రామ్‌జెట్ ఇంజన్లు, దాని ఇంధనం, ఇతర భాగాలను రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. అయితే డీఆర్‌డీవో ఇప్పుడు దేశీయంగా సొంతంగా లిక్విడ్ రామ్‌జెట్ ఇంధన(ఎల్ఎఫ్ఆర్‌జే) ఇంజిన్, లాంగ్ రేంజ్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణిని అభివృద్ధి చేసే పనిలో నిమగ్నమైంది. ఈ క్రమంలో దానిలో ఉపయోగించే లిక్విడ్ రామ్‌జెట్ ఇంధనాన్ని విజయవంతంగా పరీక్షించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

దానం కాదు.. పింఛను హక్కు

రిటైర్డ్ ఉద్యోగులకు పూర్తి పెన్షన్ ఇవ్వండి

» జాప్యం జరిగినందుకు 6% వడ్డీ కూడా ఇవ్వాలి

» రెండు వారాల్లో చెల్లింపులు పూర్తి చేయాలి

» తెలుగు అకాడమీలకు హైకోర్టు ఆదేశాలు

» సర్వీసు రికార్డులను ఇరు రాష్ట్రాలు మార్చుకోవాలని సూచన

హైదరాబాద్, మే 11 (ఆంధ్రజ్యోతి): తెలుగు అకాడమీలో పనిచేసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు హైకోర్టు భారీ ఊరట కలిగించింది. వారికి పెన్షన్ బకాయిలతో పాటు, జాప్యం జరిగినందుకు వడ్డీ చెల్లించాలని ఆదేశించింది. ఈ ప్రక్రియను రెండు వారాల్లో పూర్తి చేయాలని స్పష్టం చేసింది. పింఛను అనేది రిటైర్డ్ ఉద్యోగులకు ఇచ్చే దానమో, వరమో కాదని.. రాజ్యాంగబద్ధమైన హక్కు అని స్పష్టం చేసింది. ఫిర్యాదిదారైన బి.వరలక్ష్మి సహా మరో 14 మంది ఉమ్మడి రాష్ట్ర తెలుగు అకాడమీలో వివిధ పోస్టుల్లో ఉద్యోగాలు చేసి 2014 జూన్ 2 (అపాయింటెడ్ డే) తర్వాత రిటైర్ అయ్యారు. ఉమ్మడి తెలుగు అకాడమీ విభజన వివాదాలు పెండింగ్‌లో ఉండటం, నిధులు, ఉద్యోగుల పంపకాలు తేలకపోవడంతో పింఛన్లు సక్రమంగా చెల్లించలేదు. దాంతో వారు 2020లో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వాదనలు విన్న హైకోర్టు.. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు రెండు నెలల్లో పిటిషనర్‌లు సహా ఉద్యోగుల విభజనను పూర్తిచేయాలని ఆదేశాలు జారీచేసింది. ఆస్తులు - అప్పులను 58శాతం, 42 శాతం నిష్పత్తిలో రెండు రాష్ట్రాలు పంచుకోవాలని పేర్కొంది. ఈ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని సుప్రీంకోర్టు చెప్పడంతో ఏపీ, తెలంగాణ ఉద్యోగుల విభజన, నిధులు, పెన్షన్ నిధుల విభజనపై ఒప్పందానికి వచ్చాయి. ఈ ఒప్పందం ప్రకారం పింఛనర్లకు వారి స్థానికత ఆధారంగా ఆయా అకాడమీలు నేరుగా చెల్లింపులు చేయాలని నిర్ణయించారు. ఆ తర్వాత 2022 మే 1న తెలుగు అకాడమీని ఇరురాష్ట్రాల మధ్య విభజించి.. ప్రత్యేక తెలుగు అకాడమీలు ఏర్పాటు చేశారు. ఒప్పందం ప్రకారం తెలంగాణ 11 మందికి.. ఏపీ నలుగురికి పూర్తిస్థాయి పింఛను చెల్లించాల్సి ఉంది. దీనిపై తెలంగాణ తెలుగు అకాడమీ అభ్యంతరం తెలిపింది. విభజన చట్టం ప్రకారం పింఛనర్లు ఏ రాష్ట్రానికి కేటాయించినా.. 42 శాతం తెలంగాణ, మిగతా 58 ఏపీ చెల్లించాలని.. వారిని ఏ రాష్ట్రానికి కేటాయించారనేదాంతో సంబంధం లేదని పేర్కొంది. ఏపీ మాత్రం స్థానికత కలిగిన వారికి పూర్తిస్థాయి చెల్లింపులు చేస్తామని పేర్కొంది. ఈ వివాదం నేపథ్యంలో తమకు పూర్తిస్థాయి పింఛను రావడం లేదని పేర్కొంటూ పిటిషనర్‌లు మళ్లీ 2023 డిసెంబర్‌లో హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ తుకారాంజీల ధర్మాసనం.. సుప్రీంకోర్టు ఎదుట ఇరు రాష్ట్రాలు అంగీకరించిన ఒప్పందం ప్రకారం.. రెండు రాష్ట్రాలు వారి వైపు నుంచి లాంఛనాలను పూర్తిచేయాలని స్పష్టం చేసింది. ఉద్యోగుల కేటాయింపులకు అనుగుణంగా 15 రోజుల్లోగా ఉద్యోగులు, పింఛనర్ల సర్వీసు రికార్డులు, రిజిస్టర్లను ఒకరికొకరు బదిలీ చేసుకోవాలని పేర్కొంది. పిటిషనర్‌ల పింఛన్లను మళ్లీ లెక్కగట్టి.. మిగిలిన బకాయిలను రెండువారాల్లో చెల్లించాలని తెలిపింది. ఆలస్యం చేసినందుకు ఆరు శాతం వడ్డీని అదనంగా చెల్లించాలని పేర్కొంది. ఇరు రాష్ట్రాల తెలుగు అకాడమీలు ఈ ఆదేశాలను అమలు చేసి జూన్ 24 లోపు హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)కు నివేదికను సమర్పించాలని తెలిపింది. నివేదికలను ఇచ్చిందీ లేనిదీ పరిశీలించడానికి కేసును జూన్ 27న మళ్లీ లిస్ట్ చేయాలని సూచించింది.

కరీనాకు కోర్టు నోటీసు



బాలీవుడ్ హీరోయిన్ కరీనా కపూర్ ఓ వివాదంలో చిక్కుకున్నారు. ఆమె రాసిన 'కరీనా కపూర్స్ ప్రెగ్నెన్సీ బైబిల్' అనే బుక్ టైటిలే ఇందుకు కారణం. ఈ టైటిల్‌పై అభ్యంతరాలు వక్తం చేస్తూ క్రిస్టోఫర్ ఆంటోని అనే ఓ వ్యక్తి మధ్యప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్ హై కోర్టు ఆమె నుంచి వివరణ కోరుతూ శనివారం ఆమెకు లీగల్ నోటీసు జారీ చేసింది. అలాగే, ఈ పుస్తకాల అమ్మకాలపై నిషేధం విధించాలని క్రిస్టోఫర్ కోరగా, ప్రచురణ సంస్థకూ కోర్టు నోటీసు జారీ చేసింది. "క్రైస్తవులకు అత్యంత పవిత్ర గ్రంథమైన 'బైబిల్'ను మహిళల ప్రెగ్నెన్సీ విషయంలో వాడటం సముచితం కాదు. ఇది క్రైస్తవ మత విశ్వాసాలను, సెంటిమెంట్లను కించపరిచేలా ఉంది. పబ్లిసిటీ కోసమే కరీనా కపూర్ ఇలాంటి పనులు చేశారు" అని క్రిస్టోఫర్ పిటిషన్‌లో ఆరోపించారు. కాగా, కరీనా 2021లో ఈ పుస్తకాన్ని రాశారు. ఇందులో ప్రెగ్నెన్సీ దశలో తను ఎదుర్కొన్న అనుభవాలతో పాటు ఆ సమయంలో ఆడవారు ఎదుర్కొనే సమస్యలకు తగిన పరిష్కారాలు, జాగ్రత్తలు సూచించారు.

అంచనాలను భారీగా దెబ్బ తీసిన షాన్



ధర్మేంద్ర, అమితాబ్ బచ్చన్ నటించిన 'షోలే' చిత్రం ఘన విజయం సాధించి, బాక్సాఫీసు చరిత్రను తిరగరాసింది. ఈ చిత్రవిజయంతో ఉత్సాహాన్ని తెచ్చుకున్న దర్శకుడు రమేశ్ సిప్పీ నాలుగేళ్ల గ్యాప్ తీసుకుని తన తదుపరి చిత్రం 'షాన్'ను ప్రారంభించారు. జేమ్స్‌బాండ్ తరహా చిత్రాన్ని హిందీలో తీయాలని ఆయన ఖర్చు విషయంలో వెనుకాడలేదు. 'షోలే' చిత్ర నిర్మాణ వ్యయం రూ 3 కోట్లు అయితే, దానికి రెట్టింపు బడ్జెట్‌తో 'షాన్' చిత్రాన్ని రూపొందించారు. అప్పట్లో రూ. ఆరు కోట్లు అంటే బాలీవుడ్‌లో అదే హయ్యెస్ట్ బడ్జెట్. అమితాబ్ బచ్చన్, సునీల్ దత్, శశి కపూర్, శత్రుఘ్న సిన్హా, రాఖీ, పర్వీన్ బాబీ, బిందియా గోస్వామి, కుల్‌భూషణ్ కర్బందా.. ఇంత మంది నటీనటులు నటించినా కథలో విషయం లేకపోవడంతో 'షాన్' బాక్సాఫీసు వద్ద బోల్తా పడింది. 1980లో విడుదలైన ఈ చిత్రంతో కోట్లాది రూపాయల వసూళ్లు వస్తాయని ఆశపడిన రమేశ్ సిప్పి కేవలం రూ. 8 కోట్ల కలెక్షన్లతోనే సరిపుచ్చుకోవాల్సిన వచ్చింది.

నా వృత్తిని గౌరవించాలి



'ద క్రూ' చిత్రంతో 2024ను సూపర్ హిట్‌తో ఆరంభించారు కృతి సనన్. కరీనా కపూర్, కృతి సనన్, టబూ నటించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపించింది. ఈ మూవీ సక్సెస్ జోష్‌ను ఆస్వాదిస్తున్న కృతి.. ఇటీవలే ఆంగ్ల మీడియాతో ముచ్చటించి పలు విషయాలపై ఆసక్తికర కామెంట్స్ చేశారు.

"ఇండస్ట్రీలో మగవారికి, ఆడవారికి రెన్యుమరేషన్ విషయంలో చాలా వ్యత్యాసం ఉంటోంది. పదేళ్లుగా హిట్ లేని నటుడికి కూడా ఈ విషయంలో పదింతల రెన్యుమరేషన్ ఎందుకిస్తున్నారో అర్థం కాని విషయం. ఇందుకు గల కారణాన్ని బడ్జెట్ రికవరీ అని నిర్మాతలు అంటుంటారు. మేల్ యాక్టర్స్ వల్ల శాటిలైట్, డిజిటల్ రైట్స్ ఎక్కువ పలుకుతాయని నిర్మాతల అభిప్రాయం. అందుకే మహిళలే ప్రధాన పాత్రధారులుగా సాగే సినిమాల్లో బడ్జెట్ విషయంలో నిర్మాతలు సంకోచిస్తుంటారు. 'ది క్రూ' సినిమా బడ్జెట్ విషయంలోనూ ఇదే జరిగింది. ఇకపోతే పెళ్లి ఎప్పుడని అందరూ అడుగుతున్నారు. నా జీవితంలోకి భర్తగా వచ్చే వ్యక్తి నన్ను అర్థం చేసుకోవాలి. జీవిత భాగ్యస్వామిగా నా వృత్తిని గౌరవించాలి. నిజాయితీగా ఉంటూనే నవ్వించాలి, ఎక్కువ సమయం నాతోనే గడపాలి. అలా అని అన్ని విషయాల్లో నాతో సరితూగాలనే పట్టింపులు లేవు. నిరంతరం ప్రేమను చూపిస్తూ బాగా చూసుకుంటే చాలు" అని చెప్పారు. ప్రస్తుతం ఆమె 'దో పత్తి' అనే క్రైమ్ థ్రిల్లర్‌లో నటిస్తున్నారు. ఈ సినిమాతో ఆమె నిర్మాతగానూ మారుతుండటం విశేషం.

ప్రత్యేక గీతాలకు పచ్చజెండా

మంచి ఐటం సాంగ్ పడితే సినిమాకు స్పెషల్ అట్రాక్షన్. అందుకే అగ్ర దర్శకులు అంతా తమ సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ తప్పనిసరి చేస్తున్నారు. సమంత 'పుష్ప' చిత్రం కోసం 'ఊ అంటావా మావా' సాంగ్‌లో నర్తించాక ప్రత్యేక గీతాలకు మరింత ఊపు వచ్చింది. పలువురు అగ్ర కథానాయికలు సైతం అదే బాటలో నడిచి, ప్రత్యేక గీతాల్లో తమ టాలెంట్ చూపారు. ఇప్పుడు అగ్రహీరోలు నటిస్తున్న పలు చిత్రాల్లో ప్రత్యేక గీతాలు కనువిందు చేయనున్నాయి. అందులో ఆడి పాడే ముద్దుగుమ్మల కోసం చిత్రబృందాలు జరుపుతున్న అన్వేషణలో పలువురు టాప్ హీరోయిన్ల పేర్లు వినిపిస్తున్నాయి.





బన్నీ జోడీ ఎవరో

టాప్ హీరోయిన్లతో ఐటం సాంగ్స్ చేయించడం టాలీవుడ్‌లో చాలా కాలంగా నడుస్తోన్న ట్రెండే అయినా ముదురు భామలు, బాలీవుడ్ కథానాయికలు ఆ తరహా గీతాల్లో ఎక్కువ కనిపించేవారు. కానీ ఇప్పుడు మన అగ్ర కథానాయికలు సైతం ప్రత్యేక గీతాలకు పచ్చజెండా ఊపుతున్నారు. దీంతో తమ అభిమాన కథానాయికలను ఐటం సాంగ్స్‌లో చూసి అభిమానులు మురిసిపోతున్నారు.



సమంత 'పుష్ప' చిత్రంలో చేసిన ప్రత్యేకగీతం ఓ సంచలనమే సృష్టించింది. బీట్ పరంగానే కాదు పాటలో సమంత పరువాలను ప్రదర్శించిన తీరు అభిమానులకు షాక్ ఇచ్చింది. ఇప్పుడు 'పుష్ప 2' చిత్రం కోసం మరోసారి అల్లు అర్జున్‌తో ప్రత్యేక గీతంలో సమంత నర్తించబోతున్నారని టాక్.

దర్శకుడు సుకుమార్ తన సినిమాల్లో ప్రత్యేక గీతాలపై ప్రత్యేక శ్రద్ధ పెడతారు. ఇప్పుడు సీక్వెల్‌లో సైతం మాంచి మసాలా సాంగ్‌ను ఆయన తెరకెక్కించబోతున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ అవకాశం మరోసారి సమంతనే వరిస్తుందా లేదా అనేది తెలియాల్సి ఉంది. అలాగే 'పుష్ప 2'లో ఐటం సాంగ్ కోసం బాలీవుడ్ ఐటం బాంబ్ ఊర్వశీ రౌతేలాను రంగంలోకి దించబోతున్నారనే మాట కూడా పరిశ్రమలో వినిపించింది. అయితే ఇప్పుడు ఈ అవకాశం శ్రీలీలను వరించిందంటున్నాయి పరిశ్రమ వర్గాలు. టాలీవుడ్‌లో బన్నీ డాన్స్ టాలెంట్ ఏంటో అందరికీ తెలిసిందే. ఇక హీరోయిన్లలో శ్రీలీల సైతం మొదట్నుంచి తన సినిమాల్లో పాటల్లో తన దూకుడుతో టాలీవుడ్ హీరోలకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. బన్నీ, శ్రీలీల కాంబో గనుక సెట్టయితే ప్రేక్షకులకు ఆ పాట నిజంగానే ప్రత్యేకగీతంగా నిలుస్తుందనడంలో సందేహం లేదు.

మరి ఈ అవకాశం సమంత, రౌతేలా, శ్రీలీలలో ఎవరిని వరిస్తుందో తెలియాలంటే కొన్నాళ్లు వేచి చూడాల్సిందే.

వర్షం జంట మళ్లీ


ప్రభాస్ కథానాయకుడిగా ప్రశాంత్‌నీల్ తెరకెక్కించిన 'సలార్' చిత్రం ఘన విజయం అందుకోవడం దానికి రెండో భాగాన్ని తెరకెక్కిస్తున్నట్లు ప్రకటించడం తెలిసిందే. జూన్‌లో ఈ చిత్రం సెట్స్‌పైకి వెళ్లనుంది. ఇందులో ప్రశాంత్‌నీల్ ఓ ప్రత్యేకగీతాన్ని ప్లాన్ చేశారట. దీనికోసం పలువురు కథానాయికల పేర్లు వినిపిస్తున్నాయి. 'వర్షం' చిత్రంతో హిట్ కొట్టిన ప్రభాస్, త్రిష జోడీ మరోసారి ఈ ప్రత్యేక గీతంలో మెరవబోతున్నారనే మాట వినిపిస్తోంది. అలాగే బాలీవుడ్ అగ్ర కథానాయిక కియారా అద్వాణీ పేరు ప్రచారంలో ఉంది. అయితే ఆమె ఇందులో కథానాయికగా నటిస్తున్నారనీ, అలాంటిదేం లేదు ప్రత్యేక గీతం మాత్రమే చేస్తున్నారంటూ ప్రచారం జరుగుతోంది. త్రిష, కియారాల్లో ఎవరికి ఈ అవకాశం దక్కుతుందో చూడాలి.

ఐటం సాంగ్‌తో కోలీవుడ్ ఎంట్రీ?

కోలీవుడ్ స్టార్ విజయ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'గోట్ (ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్)'. వెంకట్ ప్రభు దర్శకుడు. మీనాక్షి చౌదరి కథానాయిక. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతోంది. ఇందులో టాలీవుడ్ హీరోయిన్ శ్రీలీల ప్రత్యేక గీతంలో నర్తించనున్నట్లు కోలీవుడ్ టాక్. విజయ్ మంచి డాన్సర్ కావడంతో ఆయన ఎనర్జీని మ్యాచ్ చేయడం శ్రీలీలకు మాత్రమే సాధ్యమని అభిమానులు అంటున్నారు. మరి టాలీవుడ్‌లో ఫుల్ బిజీగా ఉన్న శ్రీలీల ఈ ఆఫర్‌కు ఎస్ చెబుతారా లేదా అనేది వేచిచూడాలి. పైగా ఇప్పటివరకూ శ్రీలీల తమిళ చిత్రం చేయలేదు. మరి ఐటం సాంగ్‌తో తమిళ ఎంట్రీకి శ్రీలీల సిద్ధపడతారా అనేది డౌటే. వరుస విజయాలతో జోరుమీదున్నారు హీరోయిన్ సంయుక్త. ఆమెను సైతం 'గోట్' చిత్రబృందం ప్రత్యేక గీతం కోసం సంప్రదించిందట. భారీ పారితోషికం ఆఫర్ చేసినా కానీ సంయుక్త నో చెప్పారని కోలీవుడ్ టాక్.







పూజా ప్రత్యేకంగా కనిపిస్తారా?

కొన్నాళ్లపాటు టాలీవుడ్‌లో అగ్ర కథానాయికగా తిరుగులేని హవా కొనసాగించారు పూజాహెగ్డే. ఇక్కడ వరుసగా సినిమాలు ఫ్లాప్ అవ్వడంతో గ్యాప్ వచ్చింది. ప్రస్తుతం బాలీవుడ్‌లో సినిమాలు చేస్తున్నారు. అయితే ఎన్టీఆర్ కథానాయకుడిగా నటిస్తున్న 'దేవర' చిత్రంలో పూజాహెగ్డే స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలవబోతున్నారని సమాచారం. మరి 'దేవర'తో పూజా మళ్లీ తెలుగు తెరపై కనిపిస్తారో లేదో చూడాలి. పవన్ కల్యాణ్ 'ఓజీ', నాని 'సరిపోదా శనివారం' చిత్రాల్లో కథానాయికగా నటిస్తున్నారు ప్రియాంక మోహన్. హీరోయిన్‌గా ఎక్కడా హద్దులు దాటకుండా ఒద్దికగా కనిపించే ఈ అమ్మడు సైతం ఇప్పుడు ఓ ప్రత్యేక గీతానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ధనుష్ హీరోగా రూపొందుతున్న తమిళ చిత్రం 'ఎన్మేల్ ఎన్నడీ కోబం' సినిమాలో స్పెషల్ సాంగ్‌లో ప్రియాంక మోహన్ కనిపించనున్నారు.


టాలీవుడ్‌లో అవకాశాలు తగ్గడంతో ప్రస్తుతం బాలీవుడ్‌పై ఫోకస్ పెట్టి సినిమాలు, వెబ్ సిరీస్‌లతో కాలం గడుపుతున్నారు తమన్నా. రజనీకాంత్ నటించిన 'జైలర్' చిత్రంలో 'నువ్వే కావలయ్యా..'అంటూ సాగే ప్రత్యేక గీతంలో ఒద్దికగా అందాల విందు చేశారు. ఇప్పుడు మరో ప్రత్యేక గీతానికి ఆమె ఓకే చెప్పారు. రాజ్‌కుమార్ రావు హీరోగా రూపొందుతున్న హిందీ చిత్రం 'స్త్రీ 2'లో ఆమె ప్రత్యేక గీతంలో మెరవబోతున్నారు.

'బాహుబలి' నిర్మాతల యక్షిణి

'బాహుబలి' చిత్రాన్ని అందించిన ఆర్కా మీడియా వర్క్స్ సంస్థ అధినేతలు శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని తాజాగా 'యక్షిణి' పేరుతో ఓ వెబ్ సిరీస్ నిర్మిస్తున్నారు. వేదిక, మంచు లక్ష్మి, రాహుల్ విజయ్, అజయ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ సిరీస్‌కు తేజ మార్ని దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటి వరకూ వచ్చిన సోషియో ఫాంటసీ సినిమాలు, వెబ్ సిరీస్‌కు భిన్నమైన కాన్సెప్ట్‌తో 'యక్షిణి' ని రూపొందించినట్లు దర్శకుడు చెప్పారు. తెలుగు సహా తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ద్వారా స్ట్రీమింగ్ కానుంది.



గుండమ్మ కథ.. ముందడుగు





అగ్ర కథానాయకులు ఎన్టీఆర్, ఏయన్నార్ హీరోలుగా విజయా ప్రొడక్షన్స్ నిర్మించిన అద్భుత సాంఘిక చిత్రం 'గుండమ్మ కథ'. ఇది ఎన్టీఆర్‌కు నూరవ సినిమా, అక్కినేనికి 99 వ చిత్రం కావడం విశేషం. సావిత్రి, జమున కథానాయికలుగా నటించారు. అగ్ర హీరోలకు తండ్రిగా ఎస్వీ రంగారావు నటించారు. ఇద్దరు అగ్ర కథానాయకులు నటించిన చిత్రానికి వారి పరంగా టైటిల్ పెట్టకుండా, సినిమాలో కీలక పాత్ర పోషించిన సూర్యకాంతం పాత్రను హైలైట్ చేస్తూ 'గుండమ్మ కథ' అని పేరు పెట్టడం చిత్ర నిర్మాతలలో ఒకరైన చక్రపాణి చేసిన చమత్కారం. అందుకు అభ్యంతరం చెప్పకపోవడం ఎన్టీఆర్, ఏయన్నార్ సంస్కారం.


'గుండమ్మ కథ' చిత్రం తర్వాత మళ్లీ అంతగా రూపుదిద్దుకున్న మరో మల్టీస్టారర్ 'ముందడుగు'. ఇందులో కృష్ణ, శోభన్‌బాబు హీరోలుగా నటించారు. అప్పటికే వారిద్దరూ టాప్ పొజిషన్‌లో ఉన్నారు. అందుకే సినిమాలో ఒకరి పాత్ర ఎక్కువ, మరొకరి పాత్ర తక్కువ అని లేకుండా రెండూ సమానస్థాయి కలిగి ఉంటాయి. ఈ విషయంలో రచయితలు పరుచూరి బ్రదర్స్ ప్రతిభను ప్రశంసించాలి. వారి మాటలు తూటాల్లా పేలాయి. సురేశ్ సంస్థలో 'ముందడుగు' వారికి తొలి సినిమా.

ఈ చిత్రంలో కోటీశ్వరుడైన చక్రవర్తిగా శోభన్‌బాబు, లారీ డ్రైవర్ బాలగంగాధర తిలక్‌గా కృష్ణ నటించారు. అద్భుతంగా నటించి ఆ పాత్రలకు న్యాయం చేకూర్చారు. కృష్ణ కు అద్భుతమైన డైలాగులు, శోభన్‌బాబుకి మంచి పాటలు కుదిరాయి. హీరోయిన్లుగా జయప్రద, శ్రీదేవి నటించారు. అయితే జయప్రద కంటే శ్రీదేవి పాత్రే ఈ సినిమాలో హైలైట్ అయింది.

కథ మీద, కథనం మీద నిర్మాత రామానాయుడు, దర్శకుడు కె.బాపయ్య ప్రత్యేక దృష్టి పెట్టి, ఇద్దరి హీరోల అభిమానులను సంతృప్తి పరుస్తూ ఆద్యంతం ఆసక్తికరంగా సినిమా తీశారు.

18 కేంద్రాల్లో వంద రోజులు, 6 కేంద్రాల్లో 25 వారాలు ఆడింది 'ముందడుగు' చిత్రం. అంతేకాదు మల్టీస్టారర్ చిత్రాల్లో గోల్డెన్ జూబ్లీ జరుపుకొన్న ఏకైక చిత్రం ఇదే.

వెబ్ సిరీస్‌లో రామ్ పోతినేని



వరుస చిత్రాలు చేస్తూనే ఓ వైపు వెబ్ సిరీస్‌లకూ ఓటేస్తున్నారు కథానాయకులు. తాజాగా ఆ లిస్ట్‌లోకి ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని చేరేలా ఉన్నారు. ఆయన ప్రస్తుతం పూరి జగన్నాథ్ దర్శకత్వంలో 'డబుల్ ఇస్మార్ట్' సినిమా చేస్తున్నారు. ఇది 2019లో విడుదలై బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌ను అందుకున్న 'ఇస్మార్ట్ శంకర్'కు సీక్వెల్. ఈ సినిమా తరువాత రామ్ ఏ సినిమాలో నటిస్తారనేది తెలియాల్సి ఉంది. అయితే రామ్ తదుపరి నటించబోయేది వెబ్ సిరీస్‌లో అని తెలుస్తోంది. ఈ వెబ్ సిరీస్‌ను నెట్‌ఫ్లిక్స్ నిర్మించనుందని.. ప్రస్తుతం దీనికి సంబంధించిన చర్చలు జరుగుతున్నాయనే టాక్ వినిపిస్తోంది. త్వరలోనే ఈ వెబ్ సిరీస్ గురించి అధికారిక ప్రకటన వెలువరించి..వచ్చే ఏడాది సెట్స్‌పైకి తీసుకెళ్లామనుకుంటున్నారట.

ఫిల్మ్ స్టార్‌గా అనన్య



బాలీవుడ్ చిత్రం 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్' చిత్రంతో సినిమాల్లో అడుగుపెట్టారు అనన్య పాండే. ఆ తర్వాత పలు బాలీవుడ్ చిత్రాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించారు. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో విజయ్ దేవరకొండ నటించిన 'లైగర్'తో తెలుగులోనూ సందడి చేశారు. ప్రస్తుతం 'కంట్రోల్', 'శంకర' వంటి వరుస చిత్రాలతో జోరు మీదున్న ఆమె.. మరో చిత్రంలోనూ ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు. విక్కీ కౌశల్, 'యానిమల్' బ్యూటీ త్రిప్తి దిమ్రి ఇందులో నటిస్తున్నారు. ఈ సినిమాలో అనన్య ఫిల్మ్ స్టార్‌గా కనిపించనున్నారు. ఇటీవలే ఈ పాత్ర షూటింగ్‌లో కూడా ఆమె పాల్గొన్నారు. ఆనంద్ తివారీ ఈ సినిమాకు దర్శకుడు. కరణ్ జోహార్ నిర్మిస్తున్న ఈ చిత్రం జూలై 19న విడుదలవుతోంది.

ఆంధ్రజ్యోతి
దిక్సూచి
విజయవాడ ● ఆదివారం 12 మే 2024
diksuchi@andhrajyothy.com

నిమ్హాన్స్‌లో బీఎస్సీ, డిప్లొమా

బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్ (నిమ్హాన్స్)- బీఎస్సీ, పోస్ట్ బేసిక్ డిప్లొమా, సర్టిఫికెట్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. బీఎస్సీ ప్రోగ్రామ్‌లలో ఎంట్రెన్స్ టెస్ట్ ద్వారా; మిగిలిన ప్రోగ్రామ్‌లలో అడ్మిషన్ కమిటీ నిర్ణయం ప్రకారం ప్రవేశాలు కల్పిస్తారు.

బీఎస్సీ ఇన్ నర్సింగ్
- ప్రోగ్రామ్ వ్యవధి నాలుగేళ్లు. తరవాత ఏడాది ఇంటర్న్‌షిప్ ఉంటుంది. ఆలిండియా కేటగిరీలో 35 సీట్లు ఉన్నాయి.
- **అర్హత:** ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, ఇంగ్లీష్ ప్రధాన సబ్జెక్టులుగా కనీసం 45 శాతం మార్కులతో ఇంటర్/పన్నెండోతరగతి/తత్సమాన కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.

బీఎస్సీ ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నాలజీ
- ప్రోగ్రామ్ వ్యవధి మూడేళ్లు. తరవాత ఏడాది ఇంటర్న్‌షిప్ ఉంటుంది. ఆలిండియా కేటగిరీలో నాలుగు సీట్లు ఉన్నాయి.
- **అర్హత:** ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మేథమెటిక్స్ ప్రధాన సబ్జెక్టులుగా కనీసం 45 శాతం మార్కులతో ఇంటర్/పన్నెండోతరగతి/తత్సమాన కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. లేదా డయాగ్నస్టిక్ రేడియోగ్రఫీ స్పెషలైజేషన్‌తో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.

బీఎస్సీ ఇన్ అనెస్తీషియా టెక్నాలజీ
- ప్రోగ్రామ్ వ్యవధి మూడేళ్లు. ఏడాది ఇంటర్న్‌షిప్ ఉంటుంది. ఆలిండియా కేటగిరీలో నాలుగు సీట్లు ఉన్నాయి.
- **అర్హత:** సైన్స్ గ్రూప్‌తో ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.

బీఎస్సీ ఇన్ క్లినికల్ న్యూరోఫిజియాలజీ టెక్నాలజీ
- ఇది మూడేళ్ల ప్రోగ్రామ్. తరవాత ఏడాది ఇంటర్న్‌షిప్ ఉంటుంది. ఆలిండియా కేటగిరీలో రెండు సీట్లు ఉన్నాయి.
- **అర్హత:** సైన్స్/మేథ్స్ గ్రూప్‌తో ఇంటర్/తత్సమాన కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.



పోస్ట్ బేసిక్ డిప్లొమా
- ప్రోగ్రామ్ వ్యవధి ఏడాది. ఇందులో రెండు స్పెషలైజేషన్‌లు ఉన్నాయి. సైకియాట్రిక్/మెంటల్ హెల్త్ నర్సింగ్‌లో 45 సీట్లు, న్యూరోసైన్సెస్ నర్సింగ్‌లో 9 సీట్లు ఉన్నాయి.
- **అర్హత:** స్టేట్ నర్సింగ్ కౌన్సిల్‌లో నర్సుగా గుర్తింపు పొంది ఉండాలి. స్టాఫ్ నర్సుగా ఏడాది అనుభవం తప్పనిసరి.

సర్టిఫికెట్ కోర్స్ ఇన్ న్యూరోపాథాలజీ టెక్నాలజీ
- ప్రోగ్రామ్ వ్యవధి ఏడాది. రెండు సీట్లు ఉన్నాయి.
- **అర్హత:** డీఎంఎల్‌టీ ఉత్తీర్ణతతోపాటు ఏడాది అనుభవం ఉండాలి. బీఎస్సీ(ఎంఎల్‌టీ/లైఫ్‌సైన్సెస్) ఉత్తీర్ణులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

ఎంట్రెన్స్ టెస్ట్ వివరాలు
- ఇందులో 100 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. ప్రశ్నకు ఒక మార్కు. చొప్పున మొత్తం మార్కులు 100. సమాధానాన్ని తప్పుగా గుర్తిస్తే పావు మార్కు కోత విధిస్తారు. పరీక్ష సమయం గంటన్నర. పరీక్ష కేంద్రం బెంగళూరు.

ముఖ్య సమాచారం
- 2024 సెప్టెంబరు 1 నాటికి అభ్యర్థి వయసు: బీఎస్సీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి అభ్యర్థులకు 17 నుంచి 25 ఏళ్ల మధ్య వయసు ఉండాలి. సర్టిఫికెట్ కోర్సులో ప్రవేశానికి 40 ఏళ్లు మించకూడదు. పోస్ట్ బేసిక్ డిప్లొమాలో ప్రవేశానికి వయోపరిమితి నిబంధనలు లేవు.
- **దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.1000; ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.750; దివ్యాంగులకు ఫీజు లేదు.
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జూన్ 6
- **బీఎస్సీలో ప్రవేశానికి ఎంట్రెన్స్ టెస్ట్ తేదీ:** జూలై 21
- **ఫలితాలు విడుదల:** జూలై 27
- **ఎంపికైన అభ్యర్థుల లిస్ట్ విడుదల:** జూలై 27
- **బీఎస్సీ, సర్టిఫికెట్ కోర్సుల అడ్మిషన్స్:** ఆగస్టు 1
- **డిప్లొమా కోర్సుల అడ్మిషన్స్:** ఆగస్టు 2
- **ప్రోగ్రామ్‌లు ప్రారంభం:** సెప్టెంబరు 1 నుంచి
- **వెబ్‌సైట్:** www.nimhans.ac.in

తెలంగాణ మోడల్ స్కూళ్లలో ఇంటర్ అడ్మిషన్స్

తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్స్/జూనియర్ కాలేజెస్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్- రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 194 మోడల్ స్కూళ్లలో ఇంటర్ మొదటి సంవత్సర ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. పదోతరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పదోతరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా అడ్మిషన్స్ ఇస్తారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూప్‌లు అందుబాటులో ఉన్నాయి. ప్రతి మోడల్ స్కూల్‌లో గ్రూప్‌నకు 40 సీట్లు ఉన్నాయి. ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుంది. పూర్తి సమాచారం కోసం ప్రాంతాలవారీగా ఉన్న మోడల్ స్కూళ్ల వెబ్‌సైట్లను చూడవచ్చు.

ముఖ్య సమాచారం
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** మే 25
- **వెబ్‌సైట్:** www.tsmodelschools.com

ఐఐహెచ్‌టీలో డిప్లొమా

సేలంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ(ఐఐహెచ్‌టీ)- 'డిప్లొమా(హ్యాండ్‌లూమ్ అండ్ టెక్స్‌టైల్ టెక్నాలజీ)' ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ప్రోగ్రామ్ వ్యవధి మూడేళ్లు. రెగ్యులర్, లేటరల్ ఎంట్రీ విధానాల్లో అడ్మిషన్స్ ఇస్తారు. లేటరల్ ఎంట్రీ ద్వారా రెండో సంవత్సరంలో ప్రవేశాలు కల్పిస్తారు. రెగ్యులర్ ప్రోగ్రామ్‌లో 47 సీట్లు, లేటరల్ ఎంట్రీలో 24 సీట్లు చొప్పున మొత్తం 71 సీట్లు ఉన్నాయి. 20 శాతం సీట్లను నేత కార్మికుల వర్గాలకు కేటాయించారు.

సంస్థలు-సీట్లు
- ఐఐహెచ్‌టీ, సేలం(తమిళనాడు)- రెగ్యులర్ 30, లేటరల్ ఎంట్రీ 7
- కేహెచ్‌టీఐ, గదగ్(కర్ణాటక)- రెగ్యులర్ 8, లేటరల్ ఎంట్రీ 9
- ఐఐహెచ్‌టీ, కన్నూరు(కేరళ)- రెగ్యులర్ 5, లేటరల్ ఎంట్రీ 4
- ఎస్‌పీకేఎం ఐఐహెచ్‌టీ, వెంకటగిరి(ఆంధ్రప్రదేశ్)- రెగ్యులర్ 4, లేటరల్ ఎంట్రీ 4

అర్హత
- రెగ్యులర్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. 2024 జూలై 1 నాటికి జనరల్ అభ్యర్థులకు వయసు 23 ఏళ్లు; ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 25 ఏళ్లు మించకూడదు.
- లేటరల్ ఎంట్రీకి మేథ్స్, ఫిజిక్స్ కెమిస్ట్రీ ప్రధాన సబ్జెక్టులుగా ఇంటర్ ఉత్తీర్ణులు; ఇంటర్‌తో పాటు రెండేళ్ల ఐటీఐ కోర్సు ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. పదోతరగతితోపాటు రెండేళ్ల ఐటీఐ ఉత్తీర్ణులు; టెక్స్‌టైల్ విభాగంలో ఇంటర్ ఒకేషనల్ కోర్సు పూర్తిచేసినవారు కూడా అర్హులే. వీరు మేథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులలో ఐఐహెచ్‌టీ నిర్వహించే బ్రిడ్జ్ కోర్సు పూర్తిచేయాల్సి ఉంటుంది. 2024 జూలై 1 నాటికి జనరల్ అభ్యర్థుల వయసు 25 ఏళ్లు; ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 27 ఏళ్లు మించకూడదు.


స్టయిపెండ్
- అడ్మిషన్ పొందిన వారికి నెలకు రూ.2500ల స్టయిపెండ్ ఇస్తారు. ఇందులో 50 శాతాన్ని ఐఐహెచ్‌టీ, మిగిలిన 50 శాతాన్ని సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తాయి.

ముఖ్య సమాచారం
- **దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ:** జూన్ 5
- **వెబ్‌సైట్:** iiht-salem.edu.in



ఏపీ ఏకలవ్య గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాలు

గుంటూరు జిల్లా-తాడేపల్లిలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ(ఏపీటీడబ్ల్యూఆర్ఈఐఎస్)- పదకొండో తరగతిలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 19 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్లలో అడ్మిషన్స్ ఇస్తారు. ఎటువంటి ఎంట్రెన్స్ రాయనవసరం లేదు. పదో తరగతి మార్కుల ఆధారంగా ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈపీ గ్రూప్‌లలో ప్రవేశాలు కల్పిస్తారు. ఈఎంఆర్ఎస్ విద్యార్థులకు ప్రథమ ప్రాధాన్యం ఉంటుంది. సీట్లు మిగిలిన పక్షంలో మాత్రమే ఇతరులకు అవకాశం కల్పిస్తారు. బోధన, వసతి ఉచితం. అభ్యర్థుల ఆసక్తి మేరకు జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు సంబంధించి ప్రత్యేక శిక్షణ అందిస్తారు.



సీట్ల వివరాలు

ప్రతి ఈఎంఆర్ స్కూల్లో గ్రూప్‌నకు 30 సీట్లు ఉన్నాయి. ఒక్కో గ్రూప్‌లో 570 సీట్లు చొప్పున మొత్తం 1,710 సీట్లు ఉన్నాయి. వీటిలో 80 శాతం సీట్లను ఎస్టీ అభ్యర్థులకు ప్రత్యేకించారు. మిగిలిన సీట్లను రిజర్వ్‌డ్ వర్గాలు, అనాథలు, వితంతువుల పిల్లలు, దివ్యాంగుల పిల్లలకు కేటాయించారు.

గ్రూప్‌లు-సబ్జెక్టులు

ఎంపీసీ సబ్జెక్టులు: ఇంగ్లీష్, ఫిజిక్స్ కెమిస్ట్రీ, మేథమెటిక్స్, కంప్యూటర్ సైన్స్/బయాలజీ/హిందీ/రీజనల్ లాంగ్వేజ్/ఏదేని ఇతర సబ్జెక్ట్

బైపీసీ సబ్జెక్టులు: ఇంగ్లీష్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, కంప్యూటర్ సైన్స్/హిందీ/రీజనల్ లాంగ్వేజ్/ఏదేని ఇతర సబ్జెక్ట్

హ్యూమానిటీస్ సబ్జెక్టులు: ఇంగ్లీష్, హిస్టరీ; ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, హిందీ నుంచి రెండు సబ్జెక్టులు; రీజనల్ లాంగ్వేజ్/ఏదేని ఇతర సబ్జెక్టు

అదనంగా ఆరో సబ్జెక్టు కింద ఈఎంఆర్ఎస్ అందిస్తున్న వాటిలో ఒకదాన్ని ఎంచుకోవచ్చు.

ఎంపిక
- ఎంపీసీ గ్రూప్‌లో ప్రవేశానికి పదోతరగతిలో సాధించిన టోటల్ మార్కులు; సైన్స్, మేథమెటిక్స్‌లో సాధించిన మార్కులను పరిగణనలోకి తీసుకుంటారు.
- బైపీసీ గ్రూప్‌లో ప్రవేశానికి పదోతరగతిలో సాధించిన టోటల్ మార్కులు, సైన్స్ మార్కులను పరిగణనలోకి తీసుకుంటారు.

ముఖ్య సమాచారం
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** మే 18
- **వెబ్‌సైట్:** www.aptwgurukulam.ap.gov.in

జాబ్ కార్నర్

టీహెచ్ఎస్‌టీఐలో ప్రాజెక్ట్ రీసెర్చ్ స్టాఫ్

ఫరీదాబాద్(హరియాణా)లోని ప్రభుత్వరంగ సంస్థకు చెందిన ట్రాన్స్‌లేషనల్ హెల్త్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్(టీహెచ్ఎస్‌టీఐ)...కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 6

పోస్టుల వివరాలు
1. ప్రాసెస్ డెవలప్‌మెంట్ సైంటిస్ట్: 1 పోస్టు
2. సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్: 1 పోస్టు
3. ప్రాజెక్ట్ రీసెర్చ్ సైంటిస్ట్-1: 2 పోస్టులు
4. ప్రాజెక్ట్ రీసెర్చ్ సైంటిస్ట్-2: 1 పోస్టు
5. ప్రాజెక్ట్ టెక్నికల్ సపోర్ట్-3: 1 పోస్టు

అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.
దరఖాస్తు ఫీజు: ఎస్సీ/ఎస్టీ/మహిళలు/దివ్యాంగ అభ్యర్థులకు రూ.118. ఇతరులకు రూ.236. ఎంపిక : రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు చివరి తేదీ: మే 23
వెబ్‌సైట్: https://thsti.res.in/

సీఎంఎస్ఎస్‌లో ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్స్

సీఎంఎస్ఎస్ ప్రధాన కేంద్రం, సీఎంఎస్ఎస్ వేర్‌హౌస్‌లలో ఒప్పంద ప్రాతిపదికన కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్ ఇండియా లిమిటెడ్(బేసిల్) దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

మొత్తం ఖాళీలు: 13

పోస్టుల వివరాలు
1. ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్(అడ్మినిస్ట్రేషన్/ప్రొక్యూర్‌మెంట్/లాజిస్టిక్స్ అండ్ సప్లయి చైన్/క్వాలిటీ అస్యూరెన్స్/ఫైనాన్స్): 11 పోస్టులు
2. జూనియర్ ఫార్మసిస్ట్: 2 పోస్టులు

అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా, డిగ్రీ, పీజీ ఉత్తీర్ణతతోపాటు పని అనుభవం ఉండాలి.
వయోపరిమితి: 50 సంవత్సరాలు మించకూడదు
జీతం: నెలకు రూ.30,000
ఎంపిక ప్రక్రియ: రాత పరీక్ష, ఇంటర్వ్యూ, డాక్యుమెంట్ వెరిఫికేషన్ తదితరాల ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: మే 14
వెబ్‌సైట్: https://www.becil.com/vacancies

ఎన్‌హెచ్‌పీసీలో అప్రెంటిస్‌లు




చంపావత్(ఉత్తరాఖండ్)లోని నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ ప్రయివేట్ లిమిటెడ్(ఎన్‌హెచ్‌పీసీ)... కింద పేర్కొన్న ట్రేడ్‌లలో అప్రెంటిస్ శిక్షణకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీలు: 64

పోస్టు: ట్రేడ్ అప్రెంటిస్
ట్రేడులు: సీఓపీఏ, వెల్డర్, స్టెనోగ్రాఫర్ అండ్ సెక్రటేరియల్ అసిస్టెంట్, ప్లంబర్, ఎలక్ట్రానిక్ మెకానిక్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మెకానిక్, వైర్‌మ్యాన్, టర్నర్, మెషినిస్ట్.
అర్హత: 10వ తరగతి, సంబంధిత ట్రేడులో ఐటీఐ 2019, 2020, 2021, 2022, 2023, 2024 ఏడాదిలో ఉత్తీర్ణులై ఉండాలి.
శిక్షణ వ్యవధి: ఏడాది
వయోపరిమితి: 18-25 సంవత్సరాల మధ్య ఉండాలి
ఎంపిక ప్రక్రియ: ఐటీఐలో సాధించిన మార్కులు తదితరాల ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: మే 30
దరఖాస్తు స్వీకరణకు చివరి తేదీ: జూన్ 6
వెబ్‌సైట్: https://www.nhpcindia.com/welcome/job.htm

లిటిల్స్



తగిన బుద్ధి

ఒక పట్టణంలో రాజు అనే ఓ వ్యక్తి ఉండేవాడు. అతడికి పల్లెలంటే ఇష్టం. ఎక్కడికి వెళ్లినా చేపలు పట్టడం అతనికి అలవాటు. ఎవరినీ లెక్క చేసేవాడు కాదు. చేపలు పట్టడం కోసం మంచి నీటి కుంట అయినా మడుగు అయినా విపరీతంగా పాడు చేసేవాడు. రాళ్లు వేసేవాడు. చెట్ల కొమ్మలు వేసేవాడు. ఇలా అతనికి చేయటం అతనికి సరదా.

ఒకరోజు తన పట్టణానికి దూరంగా యాభై కిలోమీటర్లు కారులో వెళ్లాడు. అక్కడ చిన్న వాగులు, వంకలు ఉన్నాయి. అక్కడ చేపలు పట్టాడు. ఆ తర్వాత ఒక మంచి నీటి కుంట దగ్గరకు వెళ్లాడు. అక్కడ చేపలు రుచిగా ఉంటాయని దారిన వెళ్లేవారు చెప్పారు. దీంతో అక్కడే కూర్చున్నాడు. ఎర తీసుకుని చేపలు పట్టడం ప్రారంభించాడు. ఒక్క చేప కూడా పడలేదు. దీంతో చాలా కోప్పడ్డాడు. తనలాంటి గొప్ప ఫిషర్‌మాన్‌కే చేపలు దొరకటం అవమానమే? అనుకున్నాడు మనసులో. మళ్లీ ప్రయత్నించాడు. చేపలు దొరకలేదు. ఎప్పటిలానే అప్రయత్నంగా ఆ మంచి నీటి కుంటలో కాళ్లు పెట్టాడు. మట్టి పైకి వచ్చినా అలానే నడిచాడు. చెట్ల కొమ్మలు, బండరాళ్లు అందులోకి వేశాడు.


చెట్లకొమ్మలు వేస్తున్నప్పుడు దారింటా ఓ రైతు చూశాడు. 'నువ్వు ఎవరివి? ఎందుకు ఇలా చేస్తున్నావు? ఇది పద్ధతి కాదు. ముందు దీన్ని శుభ్రం చేయి' అన్నాడు. 'నువ్వెవరు చెప్పటానికి?' అని అడిగాడు. 'నేను ఈ ఊరి వాన్ని. మంచి నీళ్లు ఇలా గలీజు పడుతున్నాయంటే ఊరుకుంటానా?' అన్నాడు. 'నేను చేపలు పట్టడానికి వచ్చాను. ఇక్కడి మంచి నీటి కుంటలో చేపలు రుచిగా ఉంటాయని విన్నాను' అన్నాడు. 'ఈ చిన్న కుంటను మేం జాగ్రత్తగా చూసుకుంటాం. అయినా నువ్వు ఇలా ఎందుకు చేశావు?' అని అడుగుతుంటే.. అవేమీ పట్టించుకోకుండా నీళ్లను మరింత మురికి చేశాడు. రైతు కోపంతో తిట్టుకుంటూ వెళ్లిపోయాడు. ఇతను మళ్లీ చేపలు పట్టడంలో నిమగ్నమయ్యాడు.

పదే పది నిమిషాల్లో ఆ రైతు ఇద్దరు వస్తాదుల్ని తీసుకొచ్చాడు. వారు చూడటానికి 'ఎముకలు సున్నం' చేసేవారిలా ఉన్నారు. వెంటనే చేపలు పట్టడం ఆపేసి ఆ రైతు కాళ్లా వేళ్లా పడ్డాడు. 'నేను చేసింది తప్పే. క్షమాపణలు' అని చెప్పాడు. క్షణాల్లో ఆ దరిదాపుల్లో లేకుండా కారులో వెళ్లిపోయాడు. 'ఇలాంటి వారికి తగిన బుద్ధి చెబితే కానీ అర్థం కాదు' అన్నాడా రైతు.









డైలీ సుడోకు - 305

	9					6	3	
5								2
			9			5		7
	6		2					8
4		8	7		6	9		5
2					1		6	
9		1			3			
6								3
	3	2					5	

సుడోకు - 304 సమాధానం

6	1	4	3	5	9	7	2	8
3	5	2	7	8	1	4	6	9
7	9	8	6	2	4	3	5	1
1	3	6	8	9	7	5	4	2
2	8	7	5	4	3	1	9	6
9	4	5	2	1	6	8	7	3
8	2	1	4	6	5	9	3	7
5	7	9	1	3	2	6	8	4
4	6	3	9	7	8	2	1	5

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.